సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+32 పేజీల ఆదివారం అనుబంధం

వెల: ₹ 8.00

సంపుటి: 18

సంచిక: 291

ఆదివారం 11-1-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

'గ్రామాల్లో సంపద పెరగాలి. పెరిగిన సంపద గ్రామీణ ప్రజలకే చెందాలి'

సోనోవిజన్ సంక్రాంతి డిస్కౌంట్ సేల్

సంక్రాంతికు సోనోవిజన్ అందించే డిస్కౌంట్‌లో అన్ని పెద్ద కంపెనీల LED, వాషింగ్‌మెషిన్స్, రిఫ్రిజిరేటర్స్, AC, ఎయిర్ కూలర్స్, మొబైల్స్ & ల్యాప్‌టాప్స్ Premium మోడల్స్ సోనోవిజన్‌లో లభిస్తున్నాయి. ముఖ్యంగా సోనోవిజన్‌లో సంక్రాంతి పండగ సందర్భంగా పెద్ద మొత్తంలో లభించే క్యాష్‌బ్యాక్స్ పట్ల కొనుగోలుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తెలుగు వారి పెద్ద పండగ సంక్రాంతి శుభాకాంక్షలు

అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్ అందించే అతిపెద్ద ఎలక్ట్రానిక్ స్టోర్

సోనోవిజన్ సంక్రాంతి సేల్

LG 195 Cm (77") OLED — Flexi EMI : 6999/-
SAMSUNG 189 Cm (75") 4K QLED — Flexi EMI : 2990/-
SONY 164 Cm (65") LED 4K Ultra HD Smart — Flexi EMI : 2995/-
LG 164 Cm (65") LED 4K UHD — Flexi EMI : 2999/-
Haier 139 Cm (55") LED 4K HD Smart — Flexi EMI : 1994/-
TCL 139 Cm (55") Mini LED — EMI : 3500/-
LLOYD 108 Cm (43") LED 4K UHD — EMI : 2059/-

vivo 5G X - 300 Pro, 8/0, 12/0, 24/0 Schemes Available, 10% Cash Back — EMI : 4666/-
oppo F-31, F-31 PRO 5G, 8/0, 9/0 Schemes & 12/1 Scheme Available — EMI : 2500/-
iPhone 17, 17 Pro, 4000/- Cash Back, 12/0, 24/0 & 24/8 Schemes Available. Selected Bank Cards (Exchange Bonus 8000/-). iPhone 16 EMI : 3454/-, iPhone 16+ EMI : 3745/-
SAMSUNG S-25 Ultra Mobile, 12000/- Cash Back, 24/0 Scheme Available — EMI : 4875/-
ONEPLUS 15 5G, Ram Expandable, Instant Cash Back, ICICI Credit Card, 12/4 Scheme Available — EMI : 3750/-
realme 15 - 5G, 6/0, 8/2, 10/3 Schemes Available, Selected Models — EMI : 3700/-
Redmi 5G Note 15 Series, 6/0, 8/0, 10/2, 12/4 Schemes Available
Smart Watch, Ear Buds, Mobile Accessories — Boat, Realme, Fastrack, Hapipola

hp 12/4 Scheme Available — EMI : 4333/-
Lenovo 12/4 Scheme Available — EMI : 4166/-
DELL 15/5 Scheme Available — EMI : 4583/-
ASUS 12/4 Scheme Available — EMI : 3960/-
MacBook 24/0 Scheme Available — EMI : 4166/-
boAt JBL Sound Bar

LG 5 & 3 Star Inverter A.C — Starting EMI : 2709/-
LLOYD 5 & 3 Star Inverter A.C — Starting EMI : 2625/-
BLUE STAR 5 & 3 Star Inverter A.C — Starting EMI : 2792/-
VOLTAS 5 & 3 Star Inverter A.C — Starting EMI : 2584/-
DAIKIN 5 & 3 Star Inverter A.C — Starting EMI : 2750/-
Godrej 5 & 3 Star Inverter A.C — Starting EMI : 2417/-
HITACHI 5 & 3 Star Inverter A.C — Starting EMI : 2667/-
Haier 5 & 3 Star Inverter A.C — Starting EMI : 2625/-

LG FL W/M 12/7 Kg 100% Dryer — EMI : 4709/-
LG FL W/M 9-Kg — EMI : 2692/-
SAMSUNG FL W/M 12-Kg — EMI : 2900/-
BOSCH FL W/M 7-Kg — EMI : 2742/-
LG TL W/M 7-Kg — EMI : 1435/-
Whirlpool TL W/M 7-Kg — EMI : 1267/-
IFB TL W/M 7-Kg — EMI : 1617/-
LG Semi W/M 7-Kg — EMI : 884/-
LLOYD Semi W/M 7-Kg — EMI : 850/-

LG RF SBS 635 Ltrs — EMI : 4999/-
SAMSUNG RF SBS 650 Ltrs — EMI : 5750/-
LG RF FF 466 Ltrs — EMI : 2555/-
LG RF FF 272 Ltrs — EMI : 1833/-
Godrej RF FF 270 Ltrs — EMI : 1791/-
LG RF FF 246 Ltrs — EMI : 1833/-
Haier RF FF 240 Ltrs — EMI : 1899/-
Whirlpool RF FF 235 Ltrs — EMI : 1800/-
LG RF DC 210 Ltrs — EMI : 1708/-
VOLTAS beko RF DC 175 Ltrs — EMI : 1250/-
LLOYD RF DC 188 Ltrs — EMI : 1160/-

KITCHEN SMALL APPLIANCES
Water Dispenser — Starting Price Rs: 9500/-
Water Purifier RO — Starting Price Rs: 13000/-
Water Geyser 10 Litres — Starting Price Rs: 6700/-
Microwave Oven — Starting Price Rs: 7500/-
Air Chimney — Starting Price Rs: 8100/-
3 Burner Glass Cooktop — Starting Price Rs: 5000/-
Wet Grinder — Starting Price Rs: 3100/-
Rice Cooker — Starting Price Rs: 1650/-
Mixer Grinder 3 Jar, 750 Watts — Starting Price Rs: 2900/-
Juicer, Air Fryer, Kettle, Iron Box, Blender
T & C Apply

BAJAJ BUILT FOR LIFE | Preethi | Prestige | HAVELLS | morphy richards | KENT Mineral RO | EUREKA FORBES | FABER | pureit | V-GUARD | Sunflame | Crompton | AO Smith | Butterfly | Vidiem

అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్‌తో అందరి అభిమానం పొందిన షోరూం సోనోవిజన్

విశాఖపట్నం
డైమండ్‌పార్క్-1, ద్వారకా నగర్, వైజాగ్. - 8333924946
డైమండ్‌పార్క్ - 2 ద్వారకా నగర్, వైజాగ్ 9246667474, 8333924929
ద్వారకానగర్ 2వ లైన్, పోలక్స్‌స్కూల్ ఎదురు, వైజాగ్. 8712635857, 858, 859.
దువ్వాడ స్టేషన్ రోడ్, కుర్మన్నపాలెం. 8712416261, 62, 63.
శ్రీకన్య థియేటర్ ఎదురు, గాజువాక 9246667575, 9154281127
న్యూ గాజువాక జంక్షన్,గాజువాక. 9440804187, 9100991705
న్యూ సుకన్య థియేటర్,గోపాలపట్నం 9100991704, 9154281129
భారత్ పెట్రోల్ బంక్ ఎదురు, గోపాలపట్నం. 8712635833
కార్‌షెడ్ జంక్షన్, మధురవాడ. 9246666214, 9390006613

తూర్పు గోదావరి
కోటిపల్లి బస్టాండ్, రాజమండ్రి. 9246662288, 9246666212
జె.యన్.రోడ్, రాజమండ్రి. 9100991700, 9154281119
ఇన్నస్‌పేట, రాజమండ్రి. 9154281197, 98, 99
రాజమండ్రి - 4. కోటిపల్లి బస్టాండ్ వి.టి.కాలేజ్ రోడ్ - 9246666212.
రామయ్య స్ట్రీట్, కాకినాడ. 9246665511, 9246666201
సర్పవరం జంక్షన్, కాకినాడ. 7331149376, 77, 78
శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా
చెన్నయ్ బస్టాండ్ దగ్గర, నెల్లూరు. 9246666206, 9154279913
ముత్తుకూరు గేట్, మిని బైపాస్ రోడ్, నెల్లూరు.- 8712600519, 20, 21
ఒంగోలు, బాపూజి మార్కెట్. 9246666329, 9154279911

పశ్చిమ గోదావరి
జువ్వల పాలెం రోడ్, భీమవరం. 8333924936, 9154281175
బడేటి పార్క్ ఎదురు, ఏలూరు. 9246666205, 9154281172
అశోక్ నగర్, ఏలూరు. 9390006620, 9154281112
అంజికాదేవి టెంపుల్, సత్రంపాడు, ఏలూరు - 8712635838, 839
పైడిపర్రు రోడ్, తణుకు. 8333924938, 9154281115
తాడేపల్లిగూడెం, గొల్లగూడెం సెంటర్. 8712635854, 55, 56
అమలాపురం, కె.యన్.ఎఫ్. రోడ్. 8712416257, 58, 59.
విజయనగరం
3 లాంతర్ల సెంటర్. 9246666208, 9154281239
ఐస్ ఫ్యాక్టరి జంక్షన్. 8712600523, 8712600535
శ్రీకాకుళం, రామలక్ష్మణ్ జంక్షన్. జి.టి.రోడ్. - 9154281140, 41

విజయవాడ ఎన్.టి.ఆర్. జిల్లా, కృష్ణా జిల్లా
రామ మందిరం దగ్గర. ఏలూరు రోడ్, విజయవాడ. 9440804182, 9246666202
కంట్రోల్ రూమ్ దగ్గర. యం.జి.రోడ్, విజయవాడ. 9440804183, 9246666209
ఆల్ ఇండియా రేడియో ఎదురు, యం.జి.రోడ్, విజయవాడ. 9246666203, 9154281640
మోహన్‌దాస్ థియేటర్ దగ్గర. పటమట, విజయవాడ. 9246661616, 9100991702
దుర్గా ప్లాజా, యం.జి.రోడ్, పటమట, విజయవాడ. 8712417841, 42, 43.
రింగ్ రోడ్, విజయవాడ. 8712600531, 532, 533
పాయకాపురం, విజయవాడ. 8712648704, 05, 06.
విజయప్లాజా (విజయటాకీస్) ఏలూరు రోడ్, విజయవాడ. 9154281648, 649, 650.
ప్రియదర్శిని థియేటర్ బిల్డింగ్, అరండల్‌పేట, విజయవాడ. 9100991701, 9246666664
ఎనికేపాడు - 1, విజయవాడ. 9100991703, 9154281626
ఎనికేపాడు - 2, ఏలూరు రోడ్, విజయవాడ. 8712416250, 51, 52.
గొల్లపూడి, విజయవాడ. 8333924930, 9154281628
కానూరు, యం.జి.రోడ్, విజయవాడ. 8712600536, 8712600537
మెయిన్ రోడ్ సెంటర్, పోరంకి 9154281645, 46, 47
గుడివాడ, ఏలూరు రోడ్. 9100991708, 9154281178, 79
మచిలీపట్నం, కోనేరు సెంటర్, మునిసిపల్ పార్క్ ఎదురు, 7331149379, 80, 81

గుంటూరు జిల్లా
జిన్నాటవర్ సెంటర్, గుంటూరు. 9154279910, 9440804185
లక్ష్మీపురం, మెయిన్ రోడ్, గుంటూరు. 9246667373, 9154867822, 23, 24
లక్ష్మీపురం, గుంటూరు. 9246666204, 9154279905
బ్రాడిపేట్, గుంటూరు. 9246666215, 9100991706
రత్నాటాకీస్ దగ్గర, తెనాలి. 8333924937, 9154279903
టౌన్ చర్చ్ ఎదురు, బోస్ రోడ్, తెనాలి. 9246666211, 9154279901
మునిసిపల్ ఆఫీస్ ఎదురు, రేపల్లె. 9390006609, 9154281200
కనకదుర్గమ్మ వారధి దగ్గర, తాడేపల్లి - 7331149366, 367, 368
బాపట్ల మెయిన్ రోడ్, బాపట్ల. 9246666207.
నరసరావుపేట
రైల్వేస్టేషన్ రోడ్, అరండల్‌పేట. 8712648710, 11, 12.

రాయలసీమ
న్యూ బాలాజి కాలని, ఎయిర్ బైపాస్ రోడ్. తిరుపతి - 7331149370, 371, 372
అలిపిరి రోడ్, లీలామహల్ జంక్షన్. తిరుపతి - 9100991707, 9154279918
నేతాజి రోడ్, తిరుపతి. 9440804186, 9154279916
ఎగ్జిబిషన్ గ్రౌండ్ ఎదురు, పార్క్ రోడ్, కర్నూలు - 9154281642, 43,
అమ్మా హాస్పిటల్ సెంటర్, సి-క్యాంప్ ఆఫీస్, కర్నూలు - 8333924947, 48
అంబేద్కర్ నగర్ స్ట్రీట్, ఆదోని. 8712416853, 54, 55.
హెచ్.పి.పెట్రోల్ బంక్ ప్రక్కన, సుభాష్ రోడ్, అనంతపురం - 9154281191, 92
రాజీవ్ గాంధి పార్క్ రోడ్, యన్.ఆర్.రాజీవ్ పార్క్ కడప - 9154281194, 96
పలమనేరు రోడ్, దర్గా ఎదురు, చిత్తూరు. 8712600528, 8712600530
తపోవనం స్కూల్ ఎదురు, వెల్లూరు రోడ్డు, చిత్తూరు. 8712635836, 46, 47
టి.టి.డి. కళ్యాణ మండపం ఎదురు, శ్రీనివాస నగర్ నంద్యాల - 8712600525, 526, 527

ఖమ్మం
కస్బాబజార్, ఖమ్మం. 9246666319, 9154281634
వైరా రోడ్, ఖమ్మం. 9100991709, 9154281635
పర్ణశాల ఎదురు, వైరారోడ్, ఖమ్మం. 8333924931, 9154281637, 38
కొత్తగూడెం
కొత్తగూడెం, భద్రాచలం రోడ్. 9154867825, 26, 27
సూర్యాపేట, కుడకుడ రోడ్. 8712648761, 62, 63
నల్గొండ, ప్రకాశం బజార్. 8712648715, 16, 17.
వరంగల్
అదాలత్ సర్కిల్, హనుమకొండ. 8712648718, 19, 20.
కరీంనగర్
వి. పార్క్ ఎదురుగా, జగిత్యాల రోడ్ 8712635843, 44, 45
వేములవాడ రోడ్, మంకమ్మతోట 8712635841, 42

హైదరాబాద్
పంజాగుట్ట, హైదరాబాద్. 9246663535, 9440804181
మెట్రోస్టేషన్ దగ్గర, కూకట్‌పల్లి. 9154281180, 9154281181
హైదర్ నగర్, హైదరాబాద్. 7331149363, 364, 365
మలక్‌పేట్, హైదరాబాద్. 8333924932 / 933
ఎల్.బి.నగర్, డి-మార్ట్ ఎదురు. 8333924943, 9154281188
బి.యన్.రెడ్డి నగర్, సాగర్ రోడ్. 8712648707, 708, 709
ప్యారడైస్ కాలని, షాద్‌నగర్. 8712648701, 02, 03.
మహబూబ్‌నగర్, మెట్టుగడ్డ గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర. 8712635851, 52, 53
నిజామాబాద్, వినాయక్ నగర్. 8712648766, 67, 68.
మిర్యాలగూడ, ఆర్‌బి సాగర్ రోడ్, వైష్ణవిగ్రాండ్ దగ్గర - 8712635848


'సంక్షేమ పథకాల అమలే సర్కారు పని తీరుకు కొలమానం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 8.00 | సంపుటి: 18 | సంచిక: 291

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

గ్రీన్‌లాండ్‌ను సొంతం చేసుకోవాలి

గ్రీన్‌లాండ్‌ను రష్యా, చైనా ఆక్రమించక ముందే.. మనమే సొంతం చేసుకోవాలని అమెరికన్లకు ట్రంప్ తేల్చిచెప్పారు.

వివరాలు 6లో ▸

ఓట్ల తొలగింపునకే 'సర్'

ఈసీ తెచ్చిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లక్ష్యం భారీగా ఓట్లను తొలగించడమేనని బెంగాల్ సీఎం మమత ఆరోపించారు.

వివరాలు 6లో ▸

దారి దోపిడీకి 'పచ్చ'జెండా!

సంక్రాంతి వేళ ప్రైవేట్ ట్రావెల్స్ ఆగడాలు

వాటికి తలాడిస్తున్న చంద్రబాబు ప్రభుత్వం

2లో

ప్రభుత్వ కీలక నేతతో పక్కా ఒప్పందం.. పెద్ద ఎత్తున ముడుపులు!

- ఫలితంగా ఆర్టీసీ సంక్రాంతి స్పెషల్ సర్వీసుల్లో భారీ కోత
- ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ఆధార పడేలా ఎత్తుగడ
- హైదరాబాద్, అంతర్రాష్ట్ర ప్రయాణికులపై ప్రధాన గురి
- మూడు నాలుగు రెట్ల చార్జీల పెంపుతో పన్నాగం
- రానూపోనూ కోటి మంది ప్రయాణికుల దోపిడీకి స్కెచ్

పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించిన వైఎస్సార్‌సీపీ నేతలు

సోమశిల సందర్శనపై

పోలీసుల ఉక్కుపాదం

వేకువజాము నుంచే వైఎస్సార్‌సీపీ నేతల ఇళ్లను చుట్టుముట్టిన పోలీసులు

- మాజీ మంత్రులు కాకాణి, నల్లపరెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, ఆనం విజయకుమార్‌రెడ్డి హౌస్ అరెస్ట్
- ప్రాజెక్టు వద్దకు వెళ్తే శాంతిభద్రతల సమస్య అంటూ నోటీసులు
- పొదలకూరు రోడ్డుపై వైఎస్సార్‌సీపీ నేతల బైఠాయింపు
- నేతలను నెట్టేసి.. కార్యకర్తలపై పోలీసుల లాఠీచార్జ్

10లో

తొలి దశ భూములిచ్చిన రైతులకే ఏమీ చేయలేదు

2లో

- అమరావతిలో రోడ్లు, కనెక్టివిటీ, ప్లాట్ల అభివృద్ధి లేదు.. ఇవి చేయకుండా రెండో దశకు ఎలా వెళ్తారు?
- చంద్రబాబు సృష్టించిన సమస్యలే రైతుల ప్రాణాలు తీస్తున్నాయి
- అమరావతిలో రైతుల ప్రయోజనాలే మా ప్రయార్టీ
- వైఎస్ జగన్ ప్రశ్నలకు జవాబివ్వకుండా కాట్ల కుక్కల్లా దాడి చేస్తారా?: వైఎస్సార్‌సీపీ నేత సజ్జల

కాలంతో పాటు బాధ్యతలు పెరుగుతాయి... అందుకే మీ బీమా రక్షణ కూడా పెరగాలి.

మీ జీవిత గమ్యాలతో పాటు పెరిగే ఒక ప్యూర్ రిస్క్ ప్లాన్

సమర్పిస్తున్నాం

ఎల్ఐసి వారి బీమా కవచ్

యుఐఎన్: 512N360V01 | ప్లాన్ నం.: 887

నాన్-పార్, నాన్-లింక్డ్, లైఫ్, ఇండివిడ్యువల్, ప్యూర్ రిస్క్ ప్లాన్

- బీమా మొత్తాన్ని స్థిరముగా లేదా పెంచుకొనే సౌలభ్యత
- సరళమైన ప్రీమియం చెల్లింపుల ఎంపికలు - సింగిల్, రెగ్యులర్ లేదా పరిమిత (5, 10 లేదా 15 సంవత్సరాలు)
- జీవితకాల బీమా భద్రత (100 సంవత్సరాల వరకు)
- నిర్ధారిత జీవిత దశలలో జీవిత బీమా రక్షణ పెంచుకునే సౌలభ్యత*

ప్లాన్ ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో ఉంది

*40 సంవత్సరాల కంటే తక్కువ లేదా సమానమైన వయస్సు (చివరి పుట్టినరోజు) ఉన్న ప్రామాణిక జీవితానికి, రెగ్యులర్ ప్రీమియం చెల్లింపుతో లెవల్ సమ్ అష్యూర్డ్ ఆప్షన్ కింద మాత్రమే లభిస్తుంది.

LIC లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా LIFE INSURANCE CORPORATION OF INDIA

ప్రతి క్షణం మీకు తోడుగా

సందర్శించండి: licindia.in | కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827 | మా వాట్సాప్ నం. 8976862090 'Hi' చెప్పండి

వివరాల కొరకు, మీ ఏజెంట్‌ని/సమీపంలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి/www.licindia.inని సందర్శించండి.

మమ్మల్ని ఫాలో అవ్వండి: LIC India Forever | IRDAI Regn No.: 512

LIC/R1/2025-26/24/Tel

ROYAL ENFIELD

350cc OF PURE MOTORCYCLING.

ధర ₹1.37 లక్షల నుండి ప్రారంభం.* కాల్ చేయండి 8657 04 8657.

reown

Visit your nearest Royal Enfield Store to avail loyalty benefits of ₹ 5000. Available in select stores only.* *T&C Apply.

క్లుప్తంగా...

సెలవు రోజుల్లోనూ పనిచేయాల్సిందే

సచివాలయాలకు ఆదేశాలు జారీ చేసిన మున్సిపల్ కమిషనర్లు

సాక్షి, అమరావతి: సంక్రాంతి పండుగ నేపథ్యంలో వరుసగా ఐదు రోజులు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు వచ్చినప్పటికీ.. సచివాలయాలు మాత్రం పనిచేయాల్సిందేనని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ మేరకు పలు జిల్లాల్లో మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని వార్డు సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలకు లిఖితపూర్వక, మౌఖిక ఆదేశాలిచ్చారు. సంక్రాంతి పండుగ రోజులతో పాటు శని, ఆదివారాల్లో సచివాలయంలో ఎవరైనా ఒక ఉద్యోగి తప్పనిసరిగా ఉండేలా విధులు కేటాయించాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, సెలవు రోజుల్లో పనిచేసే ఉద్యోగులకు.. ఇతర పని దినాల్లో తిరిగి సెలవు తీసుకునే వెసులుబాటు కల్పించకపోవడాన్ని గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగ సంఘాలు తప్పు పడుతున్నాయి.

'జీ రామ్ జీ' పథకంపై ప్రచారానికి ప్రణాళిక

సీఎం చంద్రబాబుతో ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్, మంత్రి దుర్గేష్ భేటీ

సాక్షి, అమరావతి: మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం స్థానంలో వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన్–గ్రామీణ్ (వీబీ జీ రామ్ జీ)' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించిందని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ పథకంపై ప్రజలకు, లబ్ధిదారులకు వివరించేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు సూచించారు. సీఎం చంద్రబాబుతో బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్, జనసేన తరపున మంత్రి కందుల దుర్గేష్ శనివారం భేటీ అయ్యారు. ఈ భేటీలో జీ రామ్ జీ పథకం అమలు, పథకం ద్వారా రాష్ట్రానికి, పేదలకు ఎలాంటి మేలు జరుగుతుందన్న అంశాలపై చర్చించారు. సీఎం మాట్లాడుతూ.. మార్పులు చేసిన కొత్త పథకం వల్ల పాత పథకంతో పోలిస్తే పేదలకు ఏడాదికి అదనంగా 25 రోజులపాటు ఎక్కువ ఉపాధి కల్పించే అవకాశం లభించిందన్నారు. ఈ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ కృషి చేయాలన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌తోనూ మూడు పార్టీల నేతలు సమావేశమై సూచనలు తీసుకోవాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యునిగా సత్యనారాయణరాజు

అధికార ప్రతినిధిగా వీరశేఖరరెడ్డి

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కమిటీలో సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (సీఈసీ) సభ్యునిగా అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గానికి చెందిన కుందరాజు సత్యనారాయణరాజు, రాష్ట్ర అధికార ప్రతినిధిగా నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన గుడపురెడ్డి వీరశేఖరరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం శనివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసింది.

సచివాలయం అండర్ అరెస్ట్

బైరెడ్డిపల్లె: విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించకపోవడంతో సచివాలయానికి సంకెళ్లు వేసిన ఘటన చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లె సచివాలయం–2లో చోటుచేసుకుంది. శుక్రవారం సచివాలయానికి హాజరైన ఉద్యోగులు సాయంత్రం విధులు ముగించుకొని వెళ్లే సమయంలో తలుపుకు తాళం వేయడం మర్చిపోయారు. దీన్ని గమనించిన స్థానికులు శనివారం ఉదయం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఖైదీలకు వేసే సంకెళ్లతో తలుపులను బంధించారు. విధి నిర్వహణలో ఉద్యోగుల నిర్లక్ష్యంపై స్థానికులు మండిపడుతున్నారు.

''మీ స్పీడ్ చూస్తుంటే త్వరలో రాష్ట్రం పేరు 'ఆంధ్రప్రైవేట్'లా మార్చేలా ఉన్నారు''

దారి దోపిడీకి 'పచ్చ'జెండా!

సంక్రాంతి వేళ ప్రైవేట్ ట్రావెల్స్ ఆగడాలకు తలాడిస్తున్న ప్రభుత్వం

ప్రభుత్వ కీలక నేతతో పక్కా ఒప్పందం.. రూ.వంద కోట్ల ముడుపులు!

ప్రైవేటు ట్రావెల్స్ బాదుడు ఇలా (రూ.లలో)

సర్వీసు	సాధారణ రోజుల్లో చార్జి	సంక్రాంతి చార్జి
విజయవాడ- హైదరాబాద్ (ఏసీ)	800	1,500-3,000
హైదరాబాద్ -భీమవరం (ఏసీ)	1,000	2,000-3,500
హైదరాబాద్ -రాజమండ్రి (ఏసీ)	1,000	2,500-4,000
హైదరాబాద్- విశాఖపట్నం (నాన్ ఏసీ)	950	2,500-3,000
హైదరాబాద్- విశాఖపట్నం (ఏసీ)	1,200	3,000-4,500
హైదరాబాద్- విశాఖపట్నం (స్లీపర్)	1,500	4,000-5,500
విజయవాడ- రాయలసీమ (ఏసీ)	1,200	1,500-3,000

సాక్షి, అమరావతి: సంక్రాంతి పండగ నేపథ్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ 'దారి' దోపిడీకి చంద్రబాబు సర్కారు డూడూ బసవన్న తరహాలో తలాడిస్తోంది. ప్రభుత్వ కీలక నేతకు రూ.వంద కోట్ల ముడుపుల మూట ముట్టజెప్పేందుకు పక్కా డీల్ కుదరడంతో అడ్డగోలు దందాకు సర్కారు పచ్చ జెండా ఊపింది. దీనికోసం ఆర్టీసీ స్పెషల్ సర్వీసుల్లోనూ భారీగా కోత విధించింది. ప్రయాణికులు అనివార్యంగా ప్రైవేటు ట్రావెల్స్‌పై ఆధార పడాల్సిన పరిస్థితి కల్పించింది. దీంతో ప్రైవేటు ట్రావెల్స్ మాఫియా కోటి మంది ప్రయాణికులను దోచుకునేందుకు పథక రచన చేసింది. రూ. వందల కోట్లు దండుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వంలో ప్రయాణ వ్యవహారాలు చూసే కీలక మంత్రి మాఫియాకు అండగా నిలిచినట్టు సమాచారం. సంక్రాంతి అంటే ఆంధ్రనాట పెద్ద పండగ. ఉద్యోగ, వ్యాపార రీత్యా ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారు, విద్యార్థులు సొంత ఊళ్లకు తరలివస్తారు. బంధు మిత్రులతో పండగ మూడు నాలుగు రోజులూ ఆనందంగా గడిపి తిరిగి కార్యస్థానాలకు వెళ్తారు. ఏటా సంక్రాంతికి దాదాపు 75 లక్షల మంది సొంతూళ్లకు వస్తారని అంచనా. వీరిలో సొంత వాహనాలు, రైళ్లు, ఆర్టీసీ బస్సుల్లో వచ్చే వారిని మినహాయిస్తే దాదాపు 40 లక్షల మంది ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లోనే ప్రయాణిస్తారు. కాగా, ఈ ఏడాది ఆర్టీసీ సర్వీసుల్లో భారీ కోత విధించడంతో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో 50 నుంచి 60 లక్షల మంది ప్రయాణించక తప్పదని స్పష్టమవుతోంది. ఏటా సంక్రాంతికి వచ్చి వెళ్లే వారిలో 40 శాతం మంది హైదరాబాద్‌వాసులే ఉంటారు. అందుకే టీడీపీ సిండికేట్ హైదరాబాద్ బస్ సర్వీసులను ప్రధాన లక్ష్యంగా చేసుకుంది. ఆర్టీసీ సర్వీసులను కుదించేలా పావులు కదిపింది.

ఆర్టీసీ దొంగాట

ఏటా సంక్రాంతి స్పెషల్ బస్సు సర్వీసుల వివరాలను ఆర్టీసీ ఎండీ విలేకరుల సమావేశం నిర్వహించి మరీ వెల్లడించేవారు. అయితే ఈ ఏడాది ప్రభుత్వ కీలక నేతతో డీల్ కుదరడంతో సంక్రాంతి స్పెషల్ బస్సులపై కేవలం చిన్న నోట్ విడుదల చేసి ఆర్టీసీ చేతులు దులిపేసుకుంది. అందులో హైదరాబాద్ నుంచి కేవలం 240 సర్వీసులే నిర్వహిస్తామని వెల్లడించడం గమనార్హం. దీనిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో ఆర్టీసీ కనికట్టు చేసేందుకు యత్నించింది. హైదరాబాద్‌నుంచి ఏటా మాదిరిగానే సంక్రాంతి స్పెషల్ బస్సులు నడుపుతామని మరో చిన్న ప్రకటన మొక్కుబడిగా ఇచ్చింది. కానీ మొదటి ప్రకటనలో పేర్కొన్నట్టుగా వివిధ ప్రాంతాల నుంచి సంక్రాంతి స్పెషల్ బస్ సర్వీసుల పట్టిక ఇవ్వక పోవడం గమనార్హం. అంటే టీడీపీ ట్రావెల్స్ సిండికేట్ దోపిడీకి వత్తాసు పలుకుతున్నట్టేనని ఆర్టీసీ వర్గాలే వ్యాఖ్యానిస్తున్నాయి.

గతంలో హైదరాబాద్ నుంచి 2,500 సర్వీసులు

కొన్నేళ్లుగా ఏటా సంక్రాంతి సీజన్‌లో హైదరాబాద్ నుంచి ఆర్టీసీ 2,500 బస్ సర్వీసులు నడిపింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సంక్రాంతికి ముందు ఐదు రోజులపాటు రోజుకు 2,500 బస్ సర్వీసులు.. సంక్రాంతి తర్వాత తిరుగు ప్రయాణాల కోసం మూడు రోజులపాటు రోజుకు 2 వేల బస్ సర్వీసులు నిర్వహిస్తూ వచ్చింది. గత ఏడాది కూడా ఆర్టీసీ అధికారులు హైదరాబాద్‌కు 2,100 బస్ సర్వీసులు నడిపారు. అయితే ఈసారి టీడీపీ సిండికేట్ అక్కడే దెబ్బ కొట్టింది. ఇందులో భాగంగానే ఆర్టీసీ 240 బస్ సర్వీసులను మాత్రమే నడుపుతామని తొలుత ప్రకటించింది. ఇక హైదరాబాద్ తర్వాత అత్యంత డిమాండ్ ఉన్న బెంగళూరు నుంచి కూడా కేవలం 102 బస్ సర్వీసులు, చెన్నై నుంచి కేవలం 15 బస్ సర్వీసులు నడపాలని ఆర్టీసీ నిర్ణయించడం గమనార్హం. రాష్ట్రంలోని 28 జిల్లా కేంద్రాలు, ప్రధాన పట్టణాల మధ్య కేవలం 3,500 బస్ సర్వీసులనే నడుపుతున్నట్టు ఆర్టీసీ ప్రకటించడం మాఫియాతో ప్రభుత్వం డీల్ విమర్శలకు బలం చేకూరుస్తున్నాయి.

మూడు నాలుగు రెట్ల చార్జీల బాదుడు

ప్రభుత్వంతో డీల్ కుదరడంతో టీడీపీ ప్రైవేట్ ట్రావెల్స్ మాఫియా భారీ దోపిడీకి తెగబడుతోంది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్ సర్వీసుల్లో జనవరి 11 నుంచి 18 వరకు రానూపోనూ టికెట్లను జనవరి 1 నాటికే బ్లాక్ చేసేసింది. తద్వారా కృత్రిమ కొరత సృష్టించి ప్రయాణికులను హడలెత్తించింది. ఆ వెంటనే టికెట్ల రేట్లను ఐదు రెట్లు పెంచేసింది. ఆర్టీసీ బస్సుల కోతతో హీనపక్షంగా 50 లక్షల మంది ప్రైవేటు బస్సులపై ఆధార పడతారని అనుకున్నా.. రానుపోను అంటే కోటి మంది దోపిడీకి ప్రైవేటు మాఫియా పథక రచన చేసింది. ఇందుకోసం ప్రైవేట్ ట్రావెల్స్ సిండికేట్‌కు దన్నుగా నిలుస్తున్న ప్రభుత్వంలో కీలక నేతకు భారీగా ముడుపులు ముట్టజెప్పినట్టు తెలుస్తోంది. గతేడాది సంక్రాంతి సీజన్‌లోనే ఆయనకు రూ.50 కోట్ల వరకు ముట్టజెప్పినట్టు ప్రభుత్వ వర్గాలే చెబుతున్నాయి. ప్రయాణికులు రెట్టింపు కావడంతో ముడుపుల మూట కూడా రెట్టింపు చేసినట్టు సమాచారం.

సమాధానం చెప్పలేకే తిట్ల దండకం!

చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి, చీకటి ఒప్పందాలపై వైఎస్ జగన్ ప్రశ్నాస్త్రాలు

వీటిలో ఏ ఒక్కదానికి బదులివ్వని సీఎం చంద్రబాబు, మంత్రులు

రాయలసీమ ఎత్తిపోతల నుంచి రాజధాని వరకూ అన్నింటా అదే తీరు

వైఎస్ జగన్ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిందే అంటున్న మేధావులు, రాజకీయ పరిశీలకులు, ప్రజా సంఘాల నేతలు

ఆత్మరక్షణలో పడిన ప్రభుత్వం.. ప్రజల దృష్టి మళ్లించేందుకే మరో డైవర్షన్ డ్రామా

అందులో భాగంగానే ఎల్లో మీడియాతో కలిసి వైఎస్ జగన్‌పై దూషణలంటున్న రాజకీయ విశ్లేషకులు

సాక్షి, అమరావతి: టీడీపీ కూటమి ప్రభుత్వ వైఫల్యాలు.. అవినీతి.. చీకటి ఒప్పందాలను సాక్ష్యాధారాలతో బట్టబయలు చేస్తూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంధించిన ప్రశ్నాస్త్రాలకు సమాధానం చెప్పలేక ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు తిట్ల దండకం అందుకున్నారని మేధావులు, రాజకీయ పరిశీలకులు, ప్రజా సంఘాల నేతలు స్పష్టం చేస్తున్నారు. వైఎస్ జగన్ సంధించిన ప్రశ్నల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి సీఎం చంద్రబాబు, మంత్రులు, టీడీపీ నేతలు తమకు అలవాటైన రీతిలో పోటీ పడి దూషణలకు దిగుతున్నారంటూ ఆక్షేపిస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా, ప్రజాభ్యుదయమే పరమావధిగా, ప్రజాధనం దుర్వినియోగం కాకూడదనే ఉద్దేశంతో ప్రతిపక్ష నేతగా చిత్తశుద్ధితో ప్రజల తరపున వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని నిలదీస్తే.. చిత్తశుద్ధితో సీఎం చంద్రబాబు, మంత్రులు వాటికి సమాధానాలు చెప్పాల్సిందిపోయి, దూషణల పర్వానికి దిగడం ద్వారా తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడుతున్నారు. ఏపీ సీఎం చంద్రబాబుతో ఏకాంతంగా సమావేశమై రాయలసీమ ఎత్తిపోతలను ఆపేయించానంటూ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు, భోగాపురం ఎయిర్‌పోర్టు క్రెడిట్ చోరీ, రాష్ట్రంలో పారిశ్రామిక పురోగతిపై ఆర్‌బీఐ నివేదిక, పారిశ్రామిక ప్రగతి పేరిట చేస్తున్న అవినీతి, అప్పుల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్, పన్నుల పేరిట బాదుడే బాదుడు తోపాటు.. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయానికి గండికొడుతూ చేస్తున్న అవినీతిపై సాక్ష్యాధారాలతో గురువారం వైఎస్ జగన్ మీడియా సమావేశంలో ప్రభుత్వానికి ప్రశ్నాస్త్రాలను సంధించిన విషయం తెలిసిందే. ఇదే సమావేశంలో మీడియా అడిగిన ప్రశ్నలకు వైఎస్ జగన్ స్పందిస్తూ.. రాజధానికి తొలి దశ భూ సమీకరణ కింద భూములు ఇచ్చిన రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వకుండా, వారికి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రెండో దశలో మళ్లీ 50 వేల ఎకరాలు సమీకరిస్తుండటంపై ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆ మీడియా సమావేశంలో వైఎస్ జగన్ ప్రశ్నించిన ఏ ఒక్క ప్రశ్నకు కూడా సీఎం చంద్రబాబు, మంత్రులు సమాధానాలు చెప్పలేక నీళ్లు నములుతూ తమకు అలవాటైన రీతిలో తిట్ల దండకాన్ని అందుకున్నారు. వారితో పాటు ఎల్లో మీడియా సైతం పోటీ పడి దూషణల పర్వానికి దిగింది.

స్వలాభం కోసం ఎందాకైనా బాబు సిద్ధం

- స్వలాభం కోసం ప్రజలకు ఎంతటి మోసాన్ని చేయడానికైనా సీఎం చంద్రబాబు వెనుకాడరన్నది రాయలసీమ ఎత్తిపోతలపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలే నిదర్శనమని వైఎస్ జగన్ ఎత్తిచూపడంతో చంద్రబాబు సర్కార్ ఆత్మరక్షణలో పడింది.
- 2014–19 మధ్య భూ సేకరణను కోర్టు కేసులతో సంక్లిష్టం చేసి చంద్రబాబు సర్కార్ చేతులెత్తేస్తే 130 కేసులను పరిష్కరించి, 2019–24 మధ్య 2,700 ఎకరాల భూమిని సేకరించి.. రూ.960 కోట్లతో మూడు గ్రామాల ప్రజలకు పునరావాసం కల్పించి.. భోగాపురం ఎయిర్‌పోర్టు పనులను ప్రారంభించింది వైఎస్ జగన్. 2026 నాటికి ఎయిర్‌పోర్టు సిద్ధమవుతుందని అప్పుడే చెప్పిన అంశాన్ని వైఎస్ జగన్ గుర్తు చేస్తూ చంద్రబాబు క్రెడిట్ చోరీ నిర్వాకాన్ని సాక్ష్యాధారాలతోసహా బట్టబయలు చేయడంతో బాబు అబాసుపాలయ్యారు.
- 2019–24 మధ్య రూ.3.31 లక్షల కోట్లు అప్పు చేస్తే.. అందులో సంక్షేమ పథకాల ద్వారా డీబీటీ రూపంలో రూ.2.73 లక్షల కోట్లను ప్రజల ఖాతాల్లో జమ చేశామని.. ఎవరెవరి ఖాతాల్లో ఏ పథకం కింద ఎంత వేశామన్నది ఆధార్ కార్డులతో సహా ఇస్తామని వైఎస్ జగన్ చెప్పారు. కానీ.. చంద్రబాబు సర్కార్ అధికారంలోకి వచ్చిన 19 నెలల్లోనే రూ.3.02 లక్షల కోట్లు అప్పు చేసినా.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ పథకాలు అమలు చేయలేదని.. అప్పుగా తెచ్చిన ఆ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్లిందని వైఎస్ జగన్ నిలదీయడంపై కూడా వారెవరూ జవాబు చెప్పలేదని మేధావులు స్పష్టీకరిస్తున్నారు.
- ఇసుక నుంచి క్వార్ట్జ్ వరకూ ఎడాపెడా దోచేస్తూ.. మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని టీడీపీ నేతలు జేబుల్లోకి వేసుకుంటున్నారని గణాంకాలతోసహా ఎత్తిచూపితే ఎందుకు వాటిపై స్పందించరని మేధావులు నిలదీస్తున్నారు.

అమరావతి మదర్ ఆఫ్ స్కామ్స్ కాదా?

- బెంగుళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో అత్యంత అధునాతన సదుపాయాలతో చదరపు అడుగు రూ.4 వేల చొప్పున భవనాలను నిర్మిస్తుంటే.. రాజధానిలో చదరపు అడుగు రూ.పది వేలతో నిర్మిస్తున్నారని ఎత్తిచూపుతూ ఈ వ్యవహారంలో భారీ ఎత్తున అవినీతి చోటుచేసుకుందని వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రహదారులను కి.మీ రూ.20 కోట్ల నుంచి రూ.25 కోట్ల చొప్పున నిర్మిస్తుంటే.. రాజధాని అమరావతిలో కిలోమీటర్‌కు రూ.180 కోట్లు వెచ్చించి రహదారి నిర్మిస్తున్నారని ఎత్తిచూపుతూ.. భారీ ఎత్తున దోచుకుంటున్నారని ప్రభుత్వాన్ని నిలదీశారు. అధిక వడ్డీలకు అప్పుగా తెచ్చిన నిధులను కాంట్రాక్టర్లతో కలిసి నీకింత–నాకింత అంటూ దోచుకుంటున్నారని నిగ్గదీసి అడిగారు. దీనిపై కూడా సమాధానం రాలేదు.
- గుంటూరు జిల్లా తుళ్లూరు, తాడేపల్లి, మంగళగిరి మండలాల్లోని 29 గ్రామాల పరిధిలో 50 వేల ఎకరాల ప్రాంతాన్ని రాజధానిగా 2015లో ప్రభుత్వం ప్రకటించింది. లోతట్టు ప్రాంతమైన ఆ భూమిలో రోడ్లు, విద్యుత్, తాగునీరు, మురుగు నీటి వ్యవస్థ వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించడానికే ఎకరానికి రూ.2 కోట్లు చొప్పున రూ.లక్ష కోట్లు అవసరమని కేంద్రానికి చంద్రబాబు సర్కార్ డీపీఆర్ (సమగ్ర ప్రాజెక్టు నివేదిక) సమర్పించింది. ఇప్పుడు మరో 50 వేల ఎకరాలు సేకరిస్తోంది. దీని అభివృద్ధికి మరో రూ.లక్ష కోట్లు కావాలి. మొత్తంగా రూ.రెండు లక్షల కోట్లు. అంతపెద్ద ఎత్తున అప్పు తెచ్చి ఎవరైనా రాజధాని నిర్మిస్తారా? అని వైఎస్ జగన్ అడిగిన ప్రశ్నకూ సమాధానం లేదు.
- 'మచిలీపట్నంలో పోర్టును నిర్మిస్తున్నారు. ఇప్పటికే విజయవాడ వెస్ట్రన్ బైపాస్ పూర్తయింది. గన్నవరం ఎయిర్‌పోర్టు ఉంది. విజయవాడ–గుంటూరు మధ్యలో రహదారికి సమీపంలో లేదా విజయవాడ–మచిలీపట్నం మధ్య రహదారికి సమీపంలో రాజధానిని నిర్మించి ఉంటే తక్కువ ఖర్చుతో ఈ పాటికే మహానగరంగా అభివృద్ధి చెంది ఉండేది కాదా?' అని వైఎస్ జగన్ సంధించిన ప్రశ్నకూ వారి నుంచి సమాధానం లేదు.

సమాధానం చెప్పేందుకు నోరు పెగలట్లేదెందుకు?

- రాజ్యాంగంలో ఎక్కడైనా రాజధాని ప్రస్తావన ఉందా? వైఎస్ జగన్ చెప్పినట్టుగా సీఎం, మంత్రులు ఎక్కడ కూర్చొని కార్యకలాపాలు నిర్వహిస్తే అదే రాజధాని. ఇది అబద్ధమని సాక్ష్యాధారాలతో ఒక్కరైనా సమాధానం చెప్పగలిగారా?
- రివర్ బేసిన్‌లో, ముంపు ప్రాంతంలో రాజధాని అమరావతిని నిర్మిస్తున్నారని.. ఎక్కడైనా లోతట్టు ప్రాంతం, వరద ముప్పు ఉండే ప్రాంతంలో రాజధాని నిర్మించారా? అన్న వైఎస్ జగన్ ప్రశ్నకు సూటిగా సమాధానం ఎందుకు చెప్పడం లేదు?
- కొండవీటి వాగు, పాల వాగు వరద వల్ల తరచుగా రాజధాని ప్రాంతం ముంపునకు గురవుతుండటం నిజం కాదా. ఈ వరద ముప్పును తప్పించడానికే శాఖమూరు, కృష్ణాయపాలెం, నీరుకొండ వద్ద 3 రిజర్వాయర్లు నిర్మిస్తున్న మాట వాస్తవం కాదా? కొండవీటి వాగు వరద నీటిని ప్రకాశం బ్యారేజీలోకి ఎత్తిపోయడానికి ఇప్పటికే 5 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో ఉండవల్లి వద్ద ఎత్తిపోతల చేపట్టలేదా? తాజాగా 8,400 క్యూసెక్కులను ఎత్తిపోసేందుకు మరో ఎత్తిపోతల చేపట్టింది వాస్తవం కాదా?
- రాజధానికి తొలి దశ భూ సమీకరణ కింద రైతులు భూములు ఇచ్చి 11 ఏళ్లు పూర్తయినా, ఇప్పటికీ అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వకపోవడం నిజం కాదా? రైతులకు అభివృద్ధి చేయకుండా ఇచ్చిన ప్లాట్లను కూడా చెరువుల్లో, వాగుల్లో, వంకల్లో ఇవ్వడం నిజం కాదా?
- తాజాగా సీడ్ యాక్సిస్ రోడ్డు, ఎన్–8 రోడ్డు వంటి రోడ్ల విస్తరణ పేరుతో రైతుల ఇళ్లను కూడా సమీకరణ కింద ప్రభుత్వం లాక్కుంటుంటే.. ఈ అన్యాయంపై మంత్రి నారాయణను రైతు రామారావు ప్రశ్నిస్తూ ఆవేదనతో గుండె పగిలి చనిపోవడం నిజం కాదా?
- రెండో దశ భూ సమీకరణ చేసేందుకు వడ్లమానులో నిర్వహించిన గ్రామసభలో ఇదే అంశంపై మంత్రి నారాయణను రైతులు నిలదీయడం వాస్తవం కాదా?

అమరావతిలో తొలి దశ భూములు ఇచ్చిన రైతులకే

ఏమీ చేయలేదు

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

సాక్షి, అమరావతి: రాజధాని అమరావతి తొలి దశలో భూమిలిచ్చిన రైతులకు ఏమీ చేయకుండానే రెండో దశ భూ సేకరణకు సిద్ధమైన చంద్రబాబు ప్రభుత్వ తీరుపై వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. ఆయన శనివారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. అమరావతిలో రైతులే తమకు టాప్ ప్రయారిటీ అని, అమరావతికి తాము వ్యతిరేకం కాదని, ఆ పేరుతో జరుగుతున్న అవినీతినే ప్రశ్నిస్తున్నామని స్పష్టం చేశారు. భూములిచ్చిన రైతులకు ప్లాట్లు, రోడ్లు, కనెక్టివిటీ అభివృద్ధి చేయకుండా రెండో దశకు ఎలా వెళ్తారని వైఎస్ జగన్ అడిగిన ప్రశ్నలకు బదులివ్వకుండా.. కాట్ల కుక్కల మాదిరిగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాయలసీమ లిఫ్ట్ స్కీమ్‌ని నిలిపివేసి అడ్డంగా బుక్కైన చంద్రబాబు.. దాన్నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి, రాజధాని పేరుతో వక్రీకరణ చేస్తూ వైఎస్ జగన్ మీద బూతులతో దాడి చేయిస్తున్నారని మండిపడ్డారు. తప్పు చేసి దొరికిన ప్రతిసారీ చంద్రబాబు ఆర్గనైజ్డ్ మీడియా టెర్రరిజాన్ని క్రియేట్ చేస్తున్నారని దుయ్యబట్టారు. సజ్జల రామకృష్ణారెడ్డి ఇంకా ఏమన్నారంటే..

ఎవరు సిన్సియర్‌గా ఉన్నట్టు?

రాజధానిపై పార్టీ అభిప్రాయాన్ని గతంలో కూడా చెప్పాం. వైఎస్ జగన్ రాజధాని ప్రాంతాన్ని అభిమానిస్తారు. దానికి వ్యతిరేకం కాదు. మనస్ఫూర్తిగా అమరావతిని రాజధానిగా అంగీకరించారు. 2019 ఎన్నికలకు ముందే ఈ ప్రాంతంలో ఇల్లు, పార్టీ ఆఫీసు నిర్మించారు. కానీ చంద్రబాబు పదేళ్ల తర్వాత ఇప్పుడు ఇల్లు ప్రారంభించారు. ఎవరు సిన్సియర్‌గా ఉన్నట్టు? వైఎస్ జగన్ అభివృద్ధి వికేంద్రీకరణలో కూడా అమరావతిని తగ్గించలేదు. అప్పుడున్న పరిస్థితుల్లో గ్రోత్ డ్రైవర్‌గా వైజాగ్ పనిచేస్తుంది కాబట్టి.. హెడ్ ఆఫ్ ది గవర్నమెంట్ అక్కడ ఉంటే అంతర్జాతీయ నగరంగా పెరుగుతుందని ఆలోచన చేశారు. ఇవాళ చంద్రబాబు కూడా వైజాగ్‌లోనే అంతా చేస్తున్నారు.

చంద్రబాబు ఈ ప్రశ్నల నుంచి తప్పించుకోలేరు..

రాజధాని రైతులకు న్యాయం చేయని చంద్రబాబు ప్రభుత్వాన్ని వైఎస్ జగన్ నిలదీశారు. తొలి దశలో సేకరించిన 50 వేల ఎకరాల రైతులకు ఏ రకమైన న్యాయం చేయలేదు. వైఎస్ జగన్ 2019లో కూడా ఇవే అంశాలను ప్రస్తావించారు. మౌలిక సదుపాయాల కల్పనకు ఎకరాకు రూ.2 కోట్ల చొప్పున తొలి దశకు రూ.లక్ష కోట్లు ఖర్చవుతుంది. మరోవైపు అమరావతి వ్యవహారంలో రకరకాల స్కామ్‌లు బయటపడిన నేపథ్యంలో మిగిలిన ప్రాంతాలకు న్యాయం జరిగేలా అభివృద్ధి వికేంద్రీకరణ ప్రతిపాదన చేశాం. అది గతించిన వ్యవహారం. చంద్రబాబు ఇప్పుడు అమరావతికి మరో 50 వేల ఎకరాలు కావాలంటున్నారు. ఆ గ్రామాల వారితో రూ.1.50 లక్షల వరకు రుణ మాఫీ చేస్తామని చెబుతున్నారు. లక్ష ఎకరాల అభివృద్ధికి రూ.2 లక్షల కోట్లు కావాలి. ఎక్కడ నుంచి తెస్తారు? మొత్తం ప్రయారిటీ అంతా అమరావతి మీదే పెడుతున్నారు. భవనాలకు టెండర్లు పిలుస్తున్నారు. రూ.3 – 4వేల కోట్లు ఎత్తిపోతలకు వాడుతున్నారు. రాజధాని కోసం రూ.40 వేల కోట్లు అప్పు చేస్తున్నారు. ఢిల్లీలో పార్లమెంటు నూతన భవనాన్ని పెరగబోయే సభ్యుల సంఖ్యను, భద్రతను దృష్టిలో పెట్టుకుని అన్ని హంగులతో 7 లక్షల చదరపు అడుగుల్లో నిర్మించారు. ఇక్కడ అంతకన్నా పెద్దగా సచివాలయం, అసెంబ్లీ ఎందుకు? గతంలో ఎవరి దగ్గరైతే చంద్రబాబు కిక్ బ్యాక్స్ (ముడుపులు) తీసుకున్నారని ఆదాయ పన్ను శాఖ నోటీసులు జారీ చేసి, ఆయన పీఏ మీద కేసు పెట్టిందో.. అవే కంపెనీలకు ఇప్పుడు పనులు కేటాయిస్తున్నారు. నిర్మాణ ఖర్చు కూడా చదరపు అడుగుకు రూ.10 వేలు, రూ.11వేలు. భారీగా మొబిలైజేషన్ అడ్వాన్సులు. ఇలా చేస్తే రూ.40 వేల కోట్లు కూడా చాలవు. ఇన్ని చేస్తున్నా రైతులకు మాత్రం న్యాయం జరగడం లేదు. లక్షల కోట్ల అప్పులు ఎక్కడికి పోతున్నాయో తెలియడం లేదు. వీటినే వైఎస్ జగన్ ప్రశ్నిస్తే.. తట్టుకోలేక అత్యంత దారుణంగా దాడికి దిగారు. ఇంత పెద్ద స్కామ్‌ను ప్రశ్నించకపోతే రాష్ట్రానికి ఇంతకన్నా ద్రోహం ఉండదు.

అర్ధరాత్రి హైదరాబాద్ వదిలి..

వైఎస్ జగన్ చెబుతున్నది ఒక్కటే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వ భూమి ఉన్న చోటే తీసుకోవాలని చెప్పారు. పదేళ్లు హైదరాబాద్‌లో ఉండే అవకాశం ఉన్నా ఓటుకు కోట్లు కేసులో ఇప్పుడున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి క్యాష్ బ్యాగుతో అడ్డంగా దొరికిపోతే.. రాత్రికి రాత్రే చంద్రబాబు ఏపీకి పరిగెత్తికుని వచ్చాడు. ఎవరూ లేని చోట నో మ్యాన్ ల్యాండ్ లా ఇక్కడ పెట్టారు. తాత్కాలిక అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు ఉన్నందున భారం పెరగకుండా ఎలా చేయాలన్నది ఆలోచన చేయాలి. ఈ ప్రక్రియలో విజయవాడ– గుంటూరు మధ్య పనులు మొదలుపెట్టి మాస్టర్ ప్లాన్ ప్రకటిస్తే ఎలాంటి అదనపు ఖర్చు లేకుండానే ఈ ప్రాంతం సహజంగానే అభివృద్ధి చెందుతుంది. అమరావతి పనులు ఎలాగూ జరుగుతూనే ఉంటాయి. రైతులు కూడా అభివృద్ధి చెందుతారు. మేమడిగిన అమరావతి నిర్మాణ వ్యయం, అప్పుల గురించి సమాధానం చెప్పకుండా ఇతర అంశాలపైకి మళ్లిస్తున్నారు. చంద్రబాబు దాదాపు రూ.7,500 చొప్పున 25 వేల గజాలు కొన్నారు. అక్కడ అంతే ధర ఉందా? అప్పుడు ఎకరా భూమి ధర దాదాపు రూ.4 కోట్లు. కానీ బయట చెబుతున్న రూ.60 వేలు గజం ధర అబద్ధమా? రూ.60 వేలు నిజమైతే మిగిలిన డబ్బు ఏ రూపంలో చెల్లించారు? రాయలసీమ ఎత్తిపోతలపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన మాట వాస్తవమా? కాదా? అన్న దానిపై చంద్రబాబు మాట్లాడరు. మన నీటి హక్కును పరిరక్షించుకోవడానికి చర్యలు చేపట్టకపోవడం చంద్రబాబు రాష్ట్రానికి అన్యాయం చేయడమే.

మీ అజ్ఞాత పర్యటనల రహస్యం ఏమిటి?

బాధ్యత గల పదవుల్లో ఉన్న చంద్రబాబు, ఆయన కుమారుడు అజ్ఞాత పర్యటనల గురించి ఎందుకు సమాధానం చెప్పడంలేదు? 2019 నుంచి 2024 వరకు పరిపాలనాపరమైన పనులు, పిల్లల కోసం తప్ప పూర్తి సమాచారం ఇచ్చే వైఎస్ జగన్ బయటకు వెళ్లారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, ముఖ్యంగా కోవిడ్ టైంలో చంద్రబాబు ఏమయ్యారు? ఇప్పుడు అధికారంలో ఉండీ, కరకట్ట నివాసాన్ని కోట్లాది రూపాయలు పెట్టి బాగు చేసినా, ప్రజలకు అందుబాటులో ఉండకుండా ఎందుకు హైదరాబాద్‌కి వెళ్తున్నారు? ఎవరు సమాధానం చెప్పాలి? పారదర్శకంగా ఉన్న వైఎస్ జగనా.. లేక అధికారంలో ఉన్న చంద్రబాబా?

అధికారులకు జనగణన పర్యవేక్షణ బాధ్యతలు

సాక్షి, అమరావతి: జనగణన–2027కు సంబంధించి జిల్లాలు, మున్సిపల్ కార్పొరేషన్ల వారీగా విధుల నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలను అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) కె.విజయానంద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాల్లో కలెక్టర్లు ముఖ్య జనాభా గణన అధికారులుగా, అదనపు ముఖ్య గణన అధికారులుగా జాయింట్ కలెక్టర్లు, కార్పొరేషన్లలో మున్సిపల్ కమిషనర్లు వ్యవహరించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి జిల్లా గణన అధికారిగా, సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలు సబ్ డివిజన్ గణన అధికారులుగా వ్యవహరించాలని పేర్కొన్నారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు, డిప్యూటీ తహసీల్దార్లు తమ పరిధిలో జనాభా గణన అధికారులుగా ఉంటారని పేర్కొన్నారు.

ప్రభుత్వ మానవ వనరుల నిర్వహణకు 'యంత్రాంగం'

సాక్షి, అమరావతి: అన్ని స్థాయిల్లో ప్రభుత్వ మానవ వనరుల నిర్వహణకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయానంద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకోసం రాష్ట్ర సచివాలయ శాఖలు, విభాగాలు, కలెక్టరేట్లు, నోడల్ అధికారుల కార్యాలయాలలో కేడర్ నిర్వహణకు మేనేజర్లను నియమించారు. ఉద్యోగుల పరిపాలన సామర్థ్యం పెంపుతో పాటు ప్రజాసేవలు సజావుగా అందించడానికి మానవ వనరులను క్రమబద్ధంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సామర్థ్యం పెంపుదల, మెరుగైన ఇంటర్–ఇంట్రా డిపార్ట్‌మెంటల్ సమన్వయం, సలహా విభాగాలకు సజావుగా యాక్సెస్, ప్రాసెస్ రీ ఇంజినీరింగ్, ఉన్న ప్రక్రియల ఆటోమేషన్, ట్రాకింగ్ సిస్టమ్ మొదలైనవి అవసరమని ప్రభుత్వం గుర్తించి, ఈ మేరకు నిర్వహణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది.

రాజకీయ పలుకుబరికి రెడ్ కార్పెట్

హైకోర్టు రికార్డు కోసం అక్కడక్కడ చిన్న బరులు ధ్వంసం

- న్యాయస్థానం ఉత్తర్వుల పేరుతో మొక్కుబడిగా చర్యలు
- ప్రతి నియోజకవర్గంలో పెద్ద బరుల ఏర్పాట్లు ముమ్మరం
- ఏలూరు జిల్లాలో ఏడు చిన్న బరులను దున్నేసిన పోలీసులు
- పశ్చిమగోదావరిలో కనీసం కన్నెత్తి చూడని వైనం

కోడి పందేల బరిని ధ్వంసం చేసినట్టు ఫొటో దిగుతున్న పోలీసులు

"సంక్రాంతికి జూద క్రీడలు వద్దు.. సంప్రదాయ క్రీడలే ముద్దు.. కబడ్డీ, ఖోఖో, ముగ్గుల పోటీలు నిర్వహించండి" అంటూ పోలీసులు ఫ్లెక్సీలతో హడావుడికి తెర తీశారు. ఇదంతా నిజంగా కోడిపందేలను కట్టడి చేయడానికి తీసుకుంటున్న చర్యలు అనుకుంటే పొరపాటే. కేవలం హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో ఏం చేశామో వివరించడానికి చేస్తున్న హంగామా. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో చిన్న బరులను ధ్వంసం చేసి, పందేలను కట్టడి చేశామని కోర్టుకు నివేదించడానికి తీసుకుంటున్న చర్యలు. మినీ స్టేడియం తరహాలో భారీ బరులు సిద్ధమైనా పోలీసులు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం.

సాక్షి ప్రతినిధి, ఏలూరు: సంక్రాంతి కోడి పందేలు, జూద క్రీడలకు ఉమ్మడి పశ్చిమగోదావరి సన్నద్ధమైంది. అన్ని నియోజకవర్గాల్లో టీడీపీ కూటమి నేతలే నిర్వాహకులు. రూ.25 లక్షల నుంచి రూ.కోటి వరకు పందేలు వేసేలా మినీ స్టేడియాలను తలపించే రీతిలో 5–10 ఎకరాల విస్తీర్ణంలో భారీ బరులు సిద్ధం చేశారు. మరో 10 ఎకరాలను పార్కింగ్‌కు కేటాయించారు. ప్రేక్షకుల కోసం గ్యాలరీలు, ప్రతి బరిలో ఐదారు చోట్ల పందేలు వేసేలా, 10కి తక్కువ కాకుండా పేకాట, గుండాట, కోతాట శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈసారి భారీ బరుల్లో ఏసీ సౌకర్యంతో మూడు ముక్కల పేకాట శిబిరాలను నిర్వహించనుండడం గమనార్హం. పెద్ద ఎత్తున బరులు, వాటి పనుల పురోగతి, ఏయే రోజుల్లో ఏయే పందేలు ఉంటాయి, అత్యధిక పందేలు ఇవే అంటూ సోషల్ మీడియాలో పందేల రాయుళ్లు హోరెత్తిస్తున్నా పోలీస్ యంత్రాంగం పట్టించుకోవడం లేదు. ఇవన్నీ పొలిటికల్ బరులు కావడంతో అటు కన్నెత్తిచూడకుండా ముందస్తు వ్యవహారాలు చక్కదిద్దుకునే పనిలో నిమగ్నమయ్యారు. ప్రధానంగా దెందులూరు నియోజకవర్గం దుగ్గిరాల, ఉంగుటూరు నియోజకవర్గం నారాయణపురం, బాదంపూడి, గొల్లగూడెం, తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రి సమీపంలో పైబోయిన వెంకట్రామయ్య బరి, నూజివీడు నియోజకవర్గం మీర్జాపురంలో భారీ బరి, ఉండి నియోజకవర్గం సీసలి, పెద అమిరం, భీమవరం గొల్లవానితిప్ప రోడ్డులోని దేగాపురం, పాలకొల్లు బైపాస్, తణుకులో భారీ బరులు తుది దశకు వచ్చాయి. ఒక్కొక్కదానికి సగటున రూ.70 లక్షల నుంచి అన్ని ఖర్చులూ (పొలిటికల్, పోలీస్) కలిపి రూ.2.50 కోట్ల వరకు ఖర్చు పెట్టారు. కీలక బరుల్లో స్థానిక ప్రజాప్రతినిధులే ప్రధాన భాగస్వాములు.

కోర్టు రికార్డు కోసం

కోడి పందేలు, జూద క్రీడలను కట్టడి చేశామని ఏటా పోలీస్ శాఖ కోర్టుకు నివేదించాల్సి ఉంటుంది. దీని కోసం మొక్కుబడిగా పదుల సంఖ్యలో బైండోవర్లు, నియోజకవర్గంలో నాలుగైదు పందెం బరులను ధ్వంసం చేస్తుంటారు. ఇవి కూడా అధికార పార్టీ నేతలవి కాకుండా స్థానికంగా ఎవరైనా అత్యుత్సాహంతో ఎకరం, అరెకరంలో వేసేవి, అవి కూడా లేకపోతే దున్నేసిన పొలాలను మళ్లీ దున్ని గ్రూప్ ఫొటోలు దిగి నివేదిక సమర్పిస్తారు. ఈ క్రమంలో భాగంగా శనివారం నూజివీడు మండలం పాతరావిచర్ల, నూజివీడు టౌన్‌లోని గొడుగువారిగూడెం, చాట్రాయి మండలం కృష్ణారావుపాలెం, ఆగిరిపల్లి మండలం చొప్పరమెట్లలో చిన్న పందెంబరులను ధ్వంసం చేశారు. పోలవరం మండలం పట్టిసీమ, భీమడోలు సర్కిల్ ద్వారకా తిరుమల మండలంలోని పంగిడిగూడెం, పి.కన్నాపురం, లయన్ గోపాలపురం గ్రామాల్లోని మూడు బరులను, కామవరపుకోట మండలం తడికలపూడిలోని బరులను కూడా చెదరగొట్టారు. పశ్చిమ గోదావరిలో అయితే వేటిపైనా కన్నెత్తి చూడలేదు.

క్లుప్తంగా...

చెన్నై శ్రీవారి ఆలయానికి రూ.3కోట్ల విరాళం

సాక్షి, చెన్నై: స్థానిక టినగర్ వెంకటనారాయణ రోడ్డులోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయానికి మలేషియాలోని పెనాంగ్‌కు చెందిన మురుగన్ దొరస్వామి అలియాస్ తాన్ రమేష్ రూ.3 కోట్లు విరాళం అందజేశారు. దాతను టీటీడీ స్థానిక ఏఈవో డి.ధనుంజయ శనివారం అభినందించారు.

ఎర్ర స్మగ్లర్లకు సహకరించిన హెడ్ కానిస్టేబుల్ అరెస్ట్

తిరుపతి అన్నమయ్య సర్కిల్: ఎర్రచందనం స్మగ్లర్లకు సహకరించిన హెడ్ కానిస్టేబుల్ టి.సత్తిరాజును టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఇతను తిరుపతి టాస్క్‌ఫోర్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ స్మగ్లర్లకు సహకరిస్తున్నాడని సమాచారం అందడంతో అధికారులు ఆ వ్యక్తిపై నిఘా పెట్టి, నిర్ధారించుకొని, సాక్ష్యాలను సేకరించారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేశారు. టాస్క్‌ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. తప్పు చేస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనుమానాస్పదంగా కనిపించే ఉద్యోగులపైనా నిఘా ఉంటుందన్నారు. ఉద్యోగులు నిజాయితీగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు.

పంటపొలాలపై కొనసాగుతున్న ఏనుగుల దాడి

మామిడి తోపులో విరిచేసిన కొమ్మలు

పులిచెర్ల(కల్లూరు): చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలంలో పంట పొలాలపై ఏనుగుల దాడి కొనసాగుతోంది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఏనుగుల వరుస దాడులతో ఇబ్బంది పడుతున్న రైతుల పంటలపై శనివారం తెల్లవారు జామున మరోసారి దాడి చేశాయి. మండలంలోని పాళెం పంచాయతీ లోని కోటపల్లెకు చెందిన రైతు వీరభద్రకు చెందిన కొబ్బరి, మామిడి చెట్లను విరిచేశాయి. ఫారెస్టు అధికారులు స్పందించి పంట పొలాలపైకి ఏనుగులు రాకుండా చూడాలని కోరుతున్నారు.

లౌకిక దేశంలో మతోన్మాదం దుర్మార్గం

పౌర హక్కుల సంఘం నేతలు

అమర వీరుల స్థూపం వద్ద నివాళులు అర్పిస్తున్న పౌర హక్కుల సంఘ నేతలు, సభ్యులు

తిరుపతి కల్చరల్: లౌకిక దేశంలో మతోన్మాదం పేట్రేగడం దుర్మార్గమని పౌర హక్కుల సంఘం నేతలు తెలిపారు. పౌర హక్కుల సంఘం తలపెట్టిన రెండు రోజుల 53వ రాష్ట్ర మహాసభలు తిరుపతిలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అమర వీరుల స్థూపం వద్ద పౌర హక్కుల సంఘ నేతలు, సభ్యులు నివాళులు అర్పించారు. ప్రొఫెసర్ హరగోపాల్, పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక చంద్రశేఖర్ మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ వాదులు, భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ ఈ సభను అడ్డుకునేందుకు ప్రయత్నించారని, ఓ కార్యకర్త పొరపాటున ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని సాకుగా చూపి క్రాంతిచైతన్యపై దేశ ద్రోహం కేసు నమోదు చేయడం విడ్డూరమన్నారు. పోలీసులు మతోన్మాదులకు సహకరించడం బాధాకరమని తెలిపారు. పౌర హక్కుల సంఘం మహాసభలను సజావుగా జరుపుకునేందుకు సహకరించాలని ప్రభుత్వాన్ని కోరామని, ప్రభుత్వం సహకరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

యూరియా పంపిణీలో 'పచ్చ'పాతం

టోకెన్ రాస్తున్న టీడీపీనేత సదాశివారెడ్డి

డబ్బు వసూలు చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు

యూరియా పంపిణీ చేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

నంద్యాల: ఖరీఫ్ సీజన్ యూరియా బాధలు ఇంకా కొనసాగుతున్నాయి. రబీలోనైనా యూరియా కొరత లేకుండా రైతులకు సక్రమంగా అందుతుందంటే ఇప్పుడూ అదే పరిస్థితి నెలకొంది. యూరియా బస్తాల పంపిణీలో అధికారులు ఆదిలోనే చేతులెత్తేశారు. గ్రామానికి యూరియా చేరుకోగానే దగ్గరుండి పంపిణీ చేయాల్సిన వ్యవసాయాధికారులు టీడీపీ నేతల చేతుల్లో పెడుతున్నారు. నంద్యాల జిల్లా గోస్పాడు మండలం జిల్లెళ్ల గ్రామానికి 532 యూరియా బస్తాలు వచ్చాయి. ఈ బస్తాలను వ్యవసాయాధికారులు శుక్రవారం గ్రామ టీడీపీ నేతల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం విమర్శలకు తావిస్తోంది. గ్రామానికి చెందిన టీడీపీ నేతలు చంద్రశేఖర్‌రెడ్డి, సదాశివారెడ్డి, టీడీపీ మద్దతుదారుడైన ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు దగ్గరుండి కార్యకర్తలకు యూరియా పంపిణీ చేయడం ఆశ్చర్యానికి గురి చేసింది. సదాశివారెడ్డి ఎరువుల టోకెన్ రాస్తే, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు యూరియా కోసం వచ్చిన వారి నుంచి డబ్బులు తీసుకోవడం, మరో నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి టోకెన్లు, డబ్బులు రసీదు చూసి దగ్గరుండి యూరియా బస్తాలు ఎత్తించారు. పాత్రికేయులు ఈ దృశ్యాలను చిత్రీకరిస్తున్నా వారు ఏమాత్రం భయపడకుండా తమపని తాము చేసుకోవడం విశేషం. కాగా, యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

శ్రీవారి సేవలో ఇస్రో చైర్మన్

తిరుమల/శ్రీకాళహస్తి/సూళ్లూరుపేట: ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ శాస్త్రవేత్తలతో కలసి శనివారం తిరుమల శ్రీవారిని, అనంతరం శ్రీకాళహస్తిలో జ్ఞానప్రసూనాంబ సమేత వాయులింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ నెల 12వ తేదీన పీఎస్ఎల్వీ–సీ62 రాకెట్ ద్వారా ఈఓఎస్–ఎన్1ను గగనతలంలోకి పంపనున్న సందర్భంగా రాకెట్ల ప్రయోగం విజయవంతం కావాలని ఉపగ్రహ నమూనాను తిరుమలలో శ్రీవారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో రాకెట్ నమూనాలకు, ఇస్రో చైర్మన్ నారాయణన్‌కు వేదపండితులు వేద ఆశీర్వచనం అందించారు. శ్రీకాళహస్తిలో దక్షిణ గోపురం వద్ద పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఆలయ అధికారులు ఇస్రో చైర్మన్‌కు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

రేపు పీఎస్ఎల్వీ– సీ 62 ప్రయోగం

తిరుమల ఆలయం వెలుపల ఇస్రో చైర్మన్ నారాయణన్ మాట్లాడుతూ 12వ తేదీ ఉదయం 10:21 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి పీఎస్ఎల్వీ–సీ62 రాకెట్‌ను ప్రయోగించనున్నామని తెలిపారు.

ఆలయం వెలుపల ఇస్రో చైర్మన్ నారాయణన్, శాస్త్రవేత్తలు ఏకే పాత్ర, యశోద, వీర ముద్వేల్

- ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ సూళ్లూరుపేట చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. పీఎస్ఎల్వీ సీ62 ప్రయోగం విజయవంతం కావాలని పూజలు చేశారు.

జీఎస్టీ మోసాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

- నకిలీ ఇన్‌వాయిస్‌లతో రూ.5.83 కోట్ల ఇన్‌పుట్ క్రెడిట్
- ప్రోగ్రెసివ్ ప్రాజెక్ట్స్ మేనేజింగ్ పార్ట్‌నర్‌ని అరెస్ట్ చేసిన డీజీజీఐ
- ఈ కేసులో మొత్తంగా రూ.32.9 కోట్ల మోసం బట్టబయలు

విశాఖ డీజీజీఐ కార్యాలయం

సాక్షి, విశాఖపట్నం: విశాఖ కేంద్రంగా భారీ జీఎస్టీ కుంభకోణాన్ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ (డీజీజీఐ) అధికారులు బట్టబయలు చేశారు. ఎలాంటి వస్తువులు కొనుగోళ్లు, అమ్మకాలు జరపకుండానే నకిలీ బిల్లులు సృష్టించి ప్రభుత్వాన్ని మోసం చేస్తూ ఇన్‌పుట్ ట్యాక్స్ కొట్టేసిన వ్యవహారాన్ని ఛేదించారు. జీఎస్టీ పేరుతో ప్రభుత్వ ధనాన్ని కొల్లగొడుతున్న పాత్రధారిని 3 వారాల క్రితం అరెస్ట్ చేసిన డీజీజీఐ అధికారులు ఇప్పుడు అసలు సూత్రధారిని పట్టుకున్నారు. డీజీజీఐ అధికారులు వెల్లడించిన వివరాలు..డమ్మీ కంపెనీల పేరుతో ఎలాంటి వ్యాపారం జరగకపోయినా జరిగినట్లుగా రికార్డులు సృష్టించిన మల్లికార్జున మనోజ్‌కుమార్‌ను డిసెంబర్ 22న అరెస్ట్ చేశారు. ఇతడు వర్క్స్ కాంట్రాక్ట్ సేవలు, మ్యాన్ పవర్ సప్లై, సిమెంట్ వంటి నిర్మాణ సామాగ్రిని సరఫరా చేసినట్లు నకిలీ ఇన్ వాయిస్‌లను జారీ చేసేవాడు. వీటి ద్వారా ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులను ఎగ్గొట్టి అక్రమంగా రూ.27.07 కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ని క్లెయిమ్ చేసుకున్నట్లు గుర్తించారు. మరో రూ.15.30 కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ని ఇతరులకు బదిలీ చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఇన్‌వాయిస్ మొత్తంలో 3 శాతాన్ని కమిషన్‌గా ఉంచుకుని, మిగిలిన డబ్బును పలు ఖాతాల ద్వారా మళ్లించి చివరకు నగదును విత్ డ్రా చేసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. నెట్‌వర్క్ ఆపరేటర్‌గా వ్యవహరించిన మనోజ్‌కుమార్ ఎవరెవరకు బదిలీ చేశారన్న విషయాలపై ఆరా తీశారు. ఈ తరుణంలో..ప్రోగ్రెసివ్ ప్రాజెక్ట్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ డీఎన్ శ్రీనివాస రెడ్డిని డీజీజీఐ అధికారులు శనివారం అరెస్ట్ చేశారు. కాగితాలకే పరిమితమైన సంస్థల నుంచి నకిలీ ఇన్‌వాయిస్‌లు సృష్టించి రూ.5.83 కోట్ల మేర అక్రమంగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ని శ్రీనివాసరెడ్డి పొందినట్లు గుర్తించామని డీజీజీఐ అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంలో శ్రీనివాసరెడ్డి ప్రధాన లబ్ధిదారుడిగా ఉన్నట్లు చెప్పారు. శ్రీనివాసరెడ్డి కూడా తాను చేసిన అక్రమ లావాదేవీలను అంగీకరించినట్లు సమాచారం. నిందితుడిపై సీజీఎస్టీ చట్టం–2017లోని పలు సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

ఉద్యోగం నుంచి తొలగించారని మనస్తాపంతో కండక్టర్ మృతి

మురళి (ఫైల్)

వాకాడు: చిన్న పొరపాటుకే ఉద్యోగం నుంచి తొలగించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ ఆర్టీసీ కండక్టర్ మంచం పట్టి శనివారం తుది శ్వాస విడిచారు. తిరుపతి జిల్లా వాకాడు ఆర్టీసీ డిపోలో కె.మురళి అనే కండక్టర్ కోట–ముత్తుకూరు రూట్ బస్సు సర్వీసులో విధులు నిర్వర్తిస్తున్నాడు. మూడు నెలల కిందట అదే రూట్‌లో స్క్వాడ్ అధికారులు బస్సులో తనిఖీలు నిర్వహించారు. రెండు టికెట్లు తేడా వచ్చాయని అధికారులు గుర్తించారు. కండక్టర్ మురళి టికెట్లకు డబ్బులు తీసుకుని ప్యాసింజర్లకు ఇవ్వలేదంటూ స్క్వాడ్ అధికారులు కేసు నమోదు చేశారు. అయితే ఉచిత బస్సు పథకం కారణంగా నెలకొన్న రద్దీ నేపథ్యంలో ఇద్దరు ప్రయాణికులు టికెట్లు తీసుకోలేదు. ఆ నేరం కండక్టర్‌పై వేసి, ప్యాసింజర్లు తప్పించుకున్నారు. అయితే డిపో మేనేజర్ ఎంసీ పెంచలయ్య కండక్టర్ మురళి వాదనలు పరిగణనలోకి తీసుకోలేదు. ఎలాంటి విచారణ జరపకుండానే నిర్దాక్షిణ్యంగా ఉద్యోగం నుంచి తొలగించారు. అప్పటి నుంచి తాను ఎలాంటి తప్పు చేయలేదని ఉన్నతాధికారులకు మొర పెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. దీంతో మురళీ కుటుంబ పోషణ కష్టంగా మారింది. ఓ పక్క తన తప్పు లేకుండా ఉద్యోగం నుంచి తొలగించారని, మరో పక్క ఇబ్బందిగా మారిన కుటుంబ పోషణతో మనస్తాపం చెందిన మురళీ అనారోగ్యంతో మంచం పట్టి మృతి చెందాడు. ప్రతి చిన్న విషయానికి డిపో మేనేజర్ ఎంసీ పెంచలయ్య కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ కడుపు కొడుతున్నారని పలువురు ఆర్టీసీ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కండక్టర్ మురళి మృతితో ఆ కుటుంబం వీధిన పడింది.

గాలిపటం ఎగరేస్తూ బాలుడి మృతి

శ్రీనివాస్ మృతదేహం

గాలివీడు: అన్నమయ్య జిల్లాలోని గాలివీడులో శనివారం గాలిపటాలు ఎగరేస్తూ ఆడుకుంటున్న కొమ్మెద్ది ఆనంద్ శ్రీనివాస్ (2) విద్యుత్ షాక్‌కు గురై ఘటనాస్థలంలోనే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం మేరకు.. గోరాన్ చెరువు గ్రామం బుచ్చేవాండ్లపల్లెకు చెందిన కొమ్మెద్ది ప్రసాద్, గాయత్రి దంపతులు గాలివీడులో నివాసం ఉంటున్నారు. గల్ఫ్‌కు వెళ్లిన ప్రసాద్ రెండు మాసాల క్రితం స్వదేశానికి తిరిగి వచ్చారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా శనివారం ఉదయం 10 గంటల సమయంలో కుమారుడు ఆనంద్ శ్రీనివాస్ తోటి పిల్లలు గాలిపటాలు ఎగరేస్తుండగా, ఓ గాలిపటం విద్యుత్ తీగలకు చిక్కుకుంది. అయితే ప్రమాదాన్ని ఊహించని బాలుడు చివరి అంతస్తు వరండాలో నిలబడి ఇంటిని శుభ్రపరిచే చీపురు చివర ఉన్న ఇనుప పైపుతో గాలిపటాన్ని తీసే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో తీగలను తాకిన పైపునకు విద్యుత్ ప్రసరించడంతో బాలుడు ఒక్కసారిగా షాక్‌కు గురై కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఇదే సమయంలో గాలిపటం తీసే ప్రయత్నం చేసిన మరో బాలిక కూడా స్వల్పంగా విద్యుత్ షాక్‌కు గురై గాయాలపాలైంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పిల్లలకు అల్మాంట్-కిడ్ సిరప్ వాడొద్దు

సాక్షి, హైదరాబాద్: పిల్లల కోసం వినియోగించే అల్మాంట్-కిడ్ సిరప్‌లో మోతాదుకు మించి ప్రమాదకర ఇథిలీన్ గ్లైకాల్ అనే రసాయనం ఉన్నట్లు తెలంగాణ ఔషధ నియంత్రణ మండలి (డీసీఏ) గుర్తించింది. ఈ సిరప్‌ను ఇక ముందు వాడొద్దని డీసీఏ ప్రజలను హెచ్చరించింది. బిహార్‌కు చెందిన ట్రిడస్ రెమెడీస్ సంస్థ తయారు చేసిన ఎఎల్–24002 బ్యాచ్‌కు చెందిన సిరప్‌లలో కల్తీ జరిగినట్లు బెంగాల్‌లో గుర్తించారు. ఈ బ్యాచ్ సిరప్ ఎవరి వద్దనైనా ఉంటే వెంటనే వాడకం ఆపేయాలని, మార్కెట్‌లో దీని విక్రయాలను నిలిపివేయాలని తెలంగాణ డీసీఏ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం ఆదేశించారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై రాడ్లతో దాడి

చికిత్స పొందుతున్న సాల్మన్

పిడుగురాళ్ల : చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను టార్గెట్ చేస్తూ విచ్చలవిడిగా దాడులకు తెగబడుతున్నారు. పల్నాడు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో తాజాగా ఓ వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై ఇనుప రాడ్లతో దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. బాధితుని బంధువుల కథనం ప్రకారం.. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పచ్చమూకలు దాడులకు పాల్పడుతుండడంతో వైఎస్సార్‌సీపీకి చెందిన సుమారు 1100 కుటుంబాలు పిన్నెల్లి గ్రామాన్ని విడిచి ఇతర గ్రామాలకు వెళ్లిపోయారు. వీరిలో కొంతమంది ఏడాది తర్వాత గ్రామానికి చేరుకున్నారు. ఇప్పటికీ సుమారు 350 కుటుంబాల వారు పొరుగు గ్రామాల్లో, ఇతర రాష్ట్రాల్లో కూలీనాలి చేసుకుంటూ ఉంటున్నారు. ఈ క్రమంలో మందా సాల్మన్ అనే వ్యక్తి కూడా బ్రాహ్మణపల్లి గ్రామంలో కూలి పనులు చేసుకుంటున్నాడు. తన భార్య కుమారికి అనారోగ్యంగా ఉండటంతో ఆమెను చూసేందుకు శుక్రవారం రాత్రి పిన్నెల్లి గ్రామానికి వచ్చాడు. ఉదయాన్నే తిరిగి బ్రాహ్మణపల్లి వెళ్లేందుకు ఇంట్లో నుంచి బయటకు వస్తుండగా టీడీపీ కార్యకర్త పేతూరు ఇతన్ని గమనించి ఇనుప రాడ్డుతో ఒక్కసారిగా సాల్మన్‌పై దాడిచేశాడు. దాడిలో తలకు తీవ్రమైన గాయాలు కావటంతో సాల్మన్ అపస్మారక స్థితికి వెళ్లాడు. బంధువులు హుటాహుటిన అతన్ని పిడుగురాళ్లలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు గుంటూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే తలభాగంలో బలంగా దెబ్బ తగలడంతో పరిస్థితి విషమంగా ఉంది. బాధితునికి భార్యతోపాటు నలుగురు పిల్లలు ఉన్నారు.



ఒకరినొకరు ప్రేమించుకొనుట
అను నిరంతర ఋణము తప్ప,
మరి ఏ ఋణమూ మిగిలి ఉండకూడదు.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, పుష్య మాసం,
తిథి: బ.అష్టమి ప.12.23 వరకు, తదుపరి నవమి,
నక్షత్రం: చిత్త రా.8.20 వరకు, తదుపరి స్వాతి,
వర్జ్యం: రా.2.28 నుండి 4.13 వరకు,
దుర్ముహూర్తం: సా.4.14 నుండి 4.58 వరకు,
అమృత ఘడియలు: ప.1.31 నుండి 3.14 వరకు.

సూర్యోదయం : 6.38
సూర్యాస్తమయం : 5.39
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

అమర్త్య సేన్ (నోబెల్ ఆర్థికవేత్త)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

ఇష్టమైన ప్రయాణాలకు, ఇష్టమైన మనుషుల్ని కలవటానికి సాకులు వెతుక్కోవడం బాగుంటుంది. బలంగా లేని సాకులు మనల్ని దొంగలా పట్టివ్వటం మరింత బాగుంటుంది.

"స్కూల్‌కి ఎందుకు వెళ్లనంటున్నావ్ అమ్మా బాబూ" అని అడిగేవారట అమ్మ, నా చిన్నప్పుడు.

"నాకు తెలీదు. నువ్వే చెప్పమ్మా" అనేవాడినట నేను... అమ్మ ఒడిలోకి దూకేస్తూ!

"దొంగ..." అని అమ్మ ఒకటే నవ్వట!

జనవరి 16 మధ్యాహ్నం 12 గంటలకు విచారణకు హాజరు కావాలని ఈసీ నుంచి నాకు నోటీసు! బెంగాల్ వెళ్లేందుకు వెతుక్కో నక్కర్లేని ఒక సాకు దొరకటం నా 92 ఏళ్ల వయసును ఉత్సాహపరిచే సంగతే!

ఇండియా వెళ్లినప్పుడు, శాంతి నికేతన్‌లో నేనుండే నా పూర్వీకుల నివాసానికి పొరుగునే ఉంటాడు నా కజిన్ శాంతాభాను సేన్!

ఇండియా పొరుగున బంగ్లాదేశ్ ఉండటం నాకెంత సంతోషమో, శాంతాభాను నా పొరుగున ఉండటం నాకంత సంతోషం.

మనసుకు నచ్చినవాళ్లు, మనం చెయ్యెత్తితే చూసి పలకరింపుగా నవ్వేంత దూరంలో ఉండటం ఎంత సంపద, ఎంత ఆరోగ్యం మనిషికి!

ఈసీ అధికారులు నాకు ఇవ్వవలసిన నోటీసును, నేను అక్కడ లేనందువల్ల శాంతాభాను చేతికి అందజేసి వెళ్లారట.

85 ఏళ్లు దాటినవారు విచారణ కోసం ఈసీ ఆఫీసుకు వెళ్లనవసరం లేదనీ, ఈసీనే ఆ వయసు దాటినవారి ఇంటికి వెళ్లాలనీ నిబంధన. అలాగైతే విచారణ కోసం ఈసీ అధికారులు ప్రస్తుతం కేంబ్రిడ్జ్‌లో నేను ఉంటున్న ఇంటికి రావాలి.

కొన్ని లాజిక్‌లు అంతదూరం రాలేవు. కొంత దూరం మాత్రమే వచ్చి ఆగిపోతాయి.

బెంగాల్ ఓటర్ల రికార్డులలో అమ్మకు, నాకు మధ్య ఏజ్ డిఫరెన్స్ 15 ఏళ్ల కంటే తక్కువ ఉందనీ, అదెలా సాధ్యమో లాజిక్‌కి అందటం లేదనీ ఈసీ!

బెంగాల్లో ఓటర్ల జాబితాను గట్టిగా సవరిస్తున్నారు. ఆ సవరణల్లో ఈ 'లాజికల్ డిస్క్రిపెన్సీ' బయట పడిందట! రెండు నెలల్లో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు.

నిజానికీ, అమ్మకూ నాకూ మధ్య 19 సంవత్సరాలకు పైగా వ్యత్యాసం ఉంది. ఆ ఒరిజినల్ డాక్యుమెంట్స్‌ను చూపిస్తే నా ఓటు ఉంటుంది. నేను బెంగాల్ వెళ్లి, ఓటేయొచ్చు.

రికార్డులలో ఏది ఫీడ్ అవుతుందో, ఆ ఫీడ్ అయిందే లాజిక్కు. రికార్డులను దాటుకుని లాజిక్కులు బయటికి రాలేవు.

"సేన్! మీరు లాజికల్‌గా ఆలోచించటం లేదు. పేదలు... పేదలు అంటూ ఆర్థికశాస్త్రాన్ని కారుణ్యంతో నింపి, 'మదర్ థెరెసా ఆఫ్ ఎకనామిక్స్'లా తయారవుతున్నారు" అంటుంటారు నా తోటి ఎకనమిస్టులు.

ఆర్థికశాస్త్రం కఠినంగానే ఉండాలి. కానీ, ఆర్థికశాస్త్రానికి మనసెందుకు ఉండకూడదు? లాజిక్ తప్పిపోతుందనా?

"నేను స్కూలుకు వెళ్లను" అని, ఆఖరి నిమిషంలో స్కూల్ బాక్స్‌ను పక్కన పెట్టేసి, అమ్మ ఒడిలోకి దూకేసినప్పుడు అమ్మ నన్ను తన కడుపులోకి కూడదీసుకుని నా బుగ్గపై ముద్దు పెట్టడం నాకు గుర్తుంది.

స్కూలు కఠినంగా ఉంటుందని, అమ్మ కూడా కఠినంగానే ఉండాలా? పేదల విషయంలో ఆర్థికశాస్త్రం కూడా అమ్మలానే ఉండాలంటాను నేను. ఆర్థికశాస్త్రం మాత్రమే కాదు, ఓటర్ల విషయంలో ఈసీ కూడా!

ఓటర్ల జాబితాను సవరిస్తున్నప్పుడు 'జీవించే ఉన్నారా?' అని చూస్తున్న ఈసీ, ఎవరెక్కడ జీవిస్తూ ఉన్నా ప్రాణాలు మాత్రం ఇక్కడే కదా ఉంటాయి అన్నది కూడా ఆలోచించాలి. కేంబ్రిడ్జిలో ఉంటున్నంత మాత్రాన, బెంగాల్‌లో లేనట్లు కాదు.

నాకైతే, విచారణ సాకుతో హార్వర్డ్ క్యాంపస్‌లోని 'ఆర్నాల్డ్ ఆర్బోరెటమ్' పూలతోటల నుంచి వీచే తీపి సువాసనలను ఓ నాలుగు రోజులు సెలవడిగి, బెంగాల్ వెళదామనే ఉంది!

శాపనార్థాలే సమాధానాలా?

జనతంత్రం

వర్ధెల్లి మురళి

'వినదగు నెవ్వరు చెప్పిన...' అన్నాడు సుమతీ శతకకారుడు. విన్న తర్వాత అందులోని నిజానిజాలేమిటో నిర్ధారించుకొని ఒక నిర్ణయం తీసుకోవాలంటాడు. సంఘ జీవనంలో మనుషుల మధ్య సంబంధాల గురించి చెప్పిన హితోక్తి ఇది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏర్పడిన ప్రభుత్వాలు తప్పనిసరిగా పాటించవలసిన నీతిపాఠం. ప్రభుత్వ చర్యలను, నిర్ణయాలను ప్రజల తరఫున ప్రతిపక్షాలు ప్రశ్నిస్తాయి. అది వాటి బాధ్యత. ఆ ప్రశ్నలకు ప్రభుత్వాలు సూటిగా సమాధానాలు చెప్పి తీరాలి. అలా చెప్పకుండా దాటవేయడం మొదలుపెడితే ఆ ప్రభుత్వాలు ఏదో దాచిపెడుతున్నట్టు లెక్క. ప్రస్తుత ఏపీ సర్కార్ దాటవేసే దశను కూడా దాటిపోయింది. ఎదురు దాడినే ఆయుధంగా ప్రయోగిస్తున్నది. అందులోనూ పూనకాల దశకు చేరుకున్నది. జరగరానిదేదో జరుగుతున్నదని దీని అర్థం. చేయగూడని తప్పులేవో ప్రభుత్వం చేస్తున్నదని అర్థం. ప్రజలకు బాధ్యత వహించవలసిన పవిత్ర కర్తవ్యాన్ని ఏపీ సర్కార్ ఈ రకంగా ఎగతాళి చేస్తున్నది.

ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి గురువారం నాడు మీడియా సమావేశంలో మాట్లాడారు. వివిధ అంశాల మీద ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించారు. అంతే, మిడతల దండు దాడి చేసినట్టు, తోడేళ్ల మంద దండెత్తి వచ్చినట్టుగా ఉన్నది కూటమి రియాక్షన్. కనీసం పదిమంది మంత్రులు జగన్‌పై ఎదురుదాడికి దిగారు. అందులో ఒక వయసు మళ్లిన మంత్రి స్థిమితం కోల్పోయి మాట్లాడారు. యెల్లో మీడియా ఛానల్స్ అన్ని రకాల మర్యాదల్నీ అతిక్రమించాయి. యెల్లో పత్రికలు యథావిధిగా వక్రీకరణకు పూనుకున్నాయి. కానీ, ఆయన లేవనెత్తిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పే సాహసాన్ని ప్రభుత్వం కానీ, దాని తాబేదార్లు కానీ చేయలేదు. అసలు విషయాన్ని దాచేసి కొసరు సంగతులపై షాడో బాక్సింగ్ చేసే సంస్కృతిని యెల్లో కూటమి బాగా వంటపట్టించుకున్నది. విషయ పరిజ్ఞానం లేని పదిమంది తుత్తురుగాళ్లతో మాట్లాడించి, గత్తరలేపే వ్యూహాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నది.

ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఒక ప్రకటన చేశారు. తాను ఏపీ ముఖ్యమంత్రితో ఒక క్లోజ్డ్ డోర్ మీటింగ్‌లో మాట్లాడి 'రాయలసీమ ఎత్తిపోతల పథకం' పనులను ఆపేయించాననీ, కావాలంటే ఎవరైనా సరే చెక్ చేసుకోవచ్చనీ ఆయన అన్నారు. ఇది రెండు రాష్ట్రాల మధ్య సున్నితమైన అంశం. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రారంభించిన ఈ ఎత్తిపోతలపై తెలంగాణకు అభ్యంతరాలున్నాయి. కానీ రాయలసీమ అవసరాల రీత్యా ఏపీకిది వరదాయిని. ఇటువంటి అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి ప్రకటన నేపథ్యంలో వైసీపీ సహా మరికొన్ని రాజకీయ పక్షాల ఏపీ ప్రభుత్వ స్పందనను డిమాండ్ చేశాయి. జగన్‌మోహన్‌రెడ్డి కూడా తన మీడియా సమావేశంలో ఈ అంశాన్ని లేవనెత్తారు. ఎవరూ అడక్కుండానే ప్రభుత్వం ఈ అంశంపై ఒక ప్రకటన చేసి ఉండవలసింది.

కానీ, ఇప్పటివరకూ ఈ వ్యవహారం మీద ఏపీ ప్రభుత్వం సూటిగా స్పందించలేదు. రేవంత్‌రెడ్డి, తాను క్లోజ్డ్ డోర్ మీటింగ్‌లో ఈ విషయం మాట్లాడుకున్నారా లేదా అనే సంగతి తప్ప అనేక ఇతర విషయాలు చంద్రబాబు మాట్లాడారు. ఒకవేళ రేవంత్ రెడ్డి చెప్పింది తప్పయితే దాన్ని ఖండించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ఇబ్బంది ఏమిటో అర్థం కాని విషయం. రేవంత్ రెడ్డి చెప్పింది నిజమే అయితే, అటువంటి రహస్య నిర్ణయం తీసుకోవలసి రావడం వెనుక కీలకమైన జాతీయ భద్రతా అంశాలు దాగి ఉన్నాయని చెప్పవచ్చు. కానీ అసలు విషయాన్ని వదిలేసి ఉపవాచకాలను పఠించడం, ఉక్రోషాన్ని ప్రదర్శించడం యెల్లో కూటమి బలహీనతల్ని ఎత్తి చూపింది.

అదే మీడియా సమావేశంలో అమరావతి వ్యవహారంలో ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను కూడా జగన్ ఎత్తిచూపారు. బాధ్యత కలిగిన ప్రభుత్వమైతే వాటికి సమాధానం చెప్పాలి. కానీ, ఆయన మాట్లాడిన మిగిలిన అన్ని విషయాలను వదిలేసి, ఈ ఒక్క అంశాన్నే పట్టుకుని అమరావతి మీద జగన్‌మోహన్‌రెడ్డి విషం కక్కుతున్నారంటూ ఒక చౌకబారు ప్రచారాన్ని దిగజారుడు భాషలో వండి వార్చి వడ్డించడం మొదలుపెట్టారు. ఒక్క జగన్‌మోహన్‌రెడ్డికే కాదు, అమరావతి విషయంలో ప్రభుత్వం వేస్తున్న కుప్పిగంతులపై చాలామంది మేధావులకూ, స్థానిక ప్రజలకూ పలురకాల అనుమానాలున్నాయి. వాటిని నివృత్తి చేయకుండా నిందారోపణలు చేయడం వల్ల పవిత్రులమైపోతామనుకుంటే పప్పులో కాలేసినట్టే!

వరద ముంపునకు అవకాశముండే ప్రాంతంలో నగర నిర్మాణం పట్ల నిపుణులందరికీ అభ్యంతరాలున్నాయి. వెయ్యి కోట్ల ఖర్చుతో రెండు ఎత్తిపోతల పథకాలను పెట్టి, రెండు రిజర్వాయర్లు నిర్మించి అమరావతిని వరద ముప్పు నుంచి కాపాడేందుకు ప్రయత్నిస్తున్న సంగతి నిజమే కదా! ఇంత ఆయాసం దేనికి, వరదముప్పు లేని ప్రాంతంలో నిర్మించుకోవచ్చు కదా! అక్కడ ముందుగానే పాలక పెద్దల అనుయాయులు భూములు కొనుగోలు చేసినందువల్లనే ఎంత ప్రయాసైనా సరే అక్కడనే రాజధాని ఉండాలని ఆరాటపడుతున్నారని అనుమానం రావడంలో తప్పేముంది! వరదముప్పు పొంచి ఉన్నచోటనే నగర నిర్మాణం ఎందుకన్న సూటి ప్రశ్నకు ప్రభుత్వం దగ్గర సరైన సమాధానం ఉన్నదా?

మొదట సేకరించిన 54 వేల ఎకరాల్లోనే అభివృద్ధి పనులు ప్రారంభం కాకుండా ఇంకో 50 వేల ఎకరాలు కావాలని అడగడం దేనికి? అందులో తక్షణమే 20 వేల ఎకరాల సమీకరణకు రంగం సిద్ధం చేయడంలో పారదర్శకత ఏమైనా వున్నదా? ఎవరూ అడగకుండానే ప్రభుత్వం దీని మీద వివరణ ఇవ్వవలసింది. కానీ, అడిగినవారి మీద ఎదురుదాడికి దిగడం వెనుక ఏదో గూడుపుఠాణీ ఉన్నదనే కదా అర్థం? సీఆర్‌డీఏ వెబ్‌సైట్‌లో పొందుపరిచిన వివరాల ప్రకారం తొలి దశ 54 వేల ఎకరాల్లో పార్కులు, రోడ్లు, చెరువులు వగైరాలు తీసేసిన అనంతరం 29 వేల పైచిలుకు భూములు అందుబాటులో ఉంటాయి. రైతులకు అభివృద్ధి చేసి ఇవ్వాల్సిన ప్లాట్లు, ఇప్పటి వరకు జరిపిన కేటాయింపులు, ప్రభుత్వ భవనాల అవసరాలు తీసివేసినా ఇంకా 18 వేల ఎకరాలకు పైగా సీఆర్‌డీఏ చేతిలో ఉన్నాయి.

మరి రైతులకు ఇవ్వాల్సిన ప్లాట్లను చెరువుల్లో, శ్మశానాల్లో ఎందుకు వేస్తున్నారు? ఈ కారణం వల్లనే రామారావు అనే రైతు గుండె పగిలి చనిపోయిన ఉదంతాన్ని విస్మరించగలమా? అమ్ముకోవడానికి ప్రభుత్వం చేతిలో 18 వేల ఎకరాలు స్థిరంగా ఉండగా ఇంత ఆదరా బాదరాగా ఇంకో 20 వేల ఎకరాల సేకరణలోని ఔచిత్యాన్ని ఎవరైనా అడిగితే వాళ్ల మీద 'అమరావతి ద్రోహులు', 'అభివృద్ధి నిరోధకులు' అనే ముద్రలు వేయడానికి యెల్లో కూటమి సర్వసన్నద్ధంగా ఉన్నది. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ రాజధాని అవుతుందనీ, ప్రభుత్వం పైసా ఖర్చు చేయనవసరం లేదనీ చెప్పిన ప్రస్తుత ముఖ్యమంత్రి ఏడాదిన్నరలోనే అమరావతి ఖాతాలో 50 వేల కోట్ల అప్పును ఎందుకు చేయవలసి వచ్చిందో వివరించాలని అడిగితే కూడా అమరావతి ద్రోహులవుతారా?

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కూటమి సర్కార్ సూటిగా సమాధానం చెప్పవలసిన ప్రశ్నలు చాలానే ఉన్నాయి. కానీ వాటిని అడిగిన వారి మీద శాపనార్థాలు ప్రయోగిస్తూ బండి లాగిస్తున్నారు. పద్దెనిమిది నుంచి అరవయ్యేళ్లలోపు వయసున్న మహిళలందరికీ నెలకు రూ.1,500 ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించరాదు. నిరుద్యోగులకు నెలకు మూడువేల రూపాయల భృతి సంగతి ఏమిటని అడగరాదు. అడిగితే అభివృద్ధికి అడ్డుపడినట్టు. ఏపీ అంటే... 'ఏ ఫర్ అమరావతి', 'పీ ఫర్ పోలవరం' అని ప్రచారం చేసుకున్న బాబు సర్కార్ పోలవరం ప్రాజెక్టుకు చేసిన ద్రోహాన్ని కూడా ఎవ్వరూ ప్రశ్నించకూడదు. గోదావరి ప్రవాహాన్ని మళ్లించే విధంగా స్పిల్‌వే, స్పిల్ ఛానల్, అప్రోచ్ ఛానల్, పైలట్ ఛానల్, ఎగువ దిగువ కాఫర్ డ్యామ్‌లు పూర్తి చేయకుండా, ఏవో ప్రయోజనాల కోసం పునాది డయాఫ్రమ్ వాల్ వేసి, వరద కారణంగా అది దెబ్బతినడానికి

> అమరావతి పేరిట మొదట సేకరించిన 54 వేల ఎకరా ల్లోనే అభివృద్ధి పనులు ప్రారంభం కాకుండా ఇంకో 50 వేల ఎకరాలు కావాలని అడగడం దేనికి? అందులో తక్షణమే 20 వేల ఎకరాల సమీకరణకు రంగం సిద్ధం చేయడంలో పారదర్శకత ఏమైనా వున్నదా? ఎవరూ అడగకుండానే ప్రభుత్వం దీని మీద వివరణ ఇవ్వవల సింది. కానీ, అడిగిన వారి మీద ఎదురుదాడికి దిగడం వెనుక ఏదో గూడుపుఠాణీ ఉన్నదనే కదా అర్థం? సీఆర్‌డీఏ వెబ్‌సైట్‌లో పొందు పరిచిన వివరాల ప్రకారం తొలి దశ 54 వేల ఎకరాల్లో పార్కులు, రోడ్లు, చెరువులు వగైరాలు తీసేసిన అనంతరం 29 వేల పైచిలుకు భూములు అందు బాటులో ఉంటాయి. రైతులకు అభివృద్ధి చేసి ఇవ్వాల్సిన ప్లాట్లు, ఇప్పటివరకు జరిపిన కేటాయింపులు, ప్రభుత్వ భవనాల అవసరాలు తీసివేసినా ఇంకా 18 వేల ఎకరాలకు పైగా సీఆర్‌డీఏ చేతిలో ఉన్నాయి. మరి రైతులకు ఇవ్వాల్సిన ప్లాట్లను చెరువుల్లో, శ్మశానాల్లో ఎందుకు వేస్తున్నారు? ఈ కారణం వల్లనే రామారావు అనే రైతు గుండె పగిలి చనిపోయిన ఉదంతాన్ని విస్మరించగలమా?

కారణమయ్యారని వారిని అధిక్షేపించరాదు. ఈ చారిత్రక తప్పిదం వల్ల ఆ ప్రాజెక్టు ఇంకెంతకాలం కుంటుతుందో కూడా ఎవరూ చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. పైగా కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యతలతో నిర్మించాల్సిన ఈ ప్రాజెక్టును కేవలం తమ వారికి కాంట్రాక్టు పనిని అప్పగించడం కోసం ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టి మరీ నెత్తినెత్తుకున్నారన్న అభియోగం నిజం కాదని నిరూపించగలరా? చివరికి కేంద్రం ఒత్తిడికి లొంగిపోయి, దాని ఎత్తు తగ్గించి బరాజ్ స్థాయికి కుదించలేదా? ఈ విషయం నిజమా... కాదా?

ఏ ఫర్ అమరావతి. పీ ఫర్ పోలవరం... ఈ రెండింటిలోనూ పారదర్శకత కనిపించడం లేదు. ఈ రెండింటిలోనూ గోల్‌మాల్ జరుగుతున్నదనే ఆరోపణలు నిజమైతే విభజిత రాష్ట్రానికి అంతకంటే పెద్ద ద్రోహం ఇంకేమన్నా ఉంటుందా? ఇవే కాదు, రాష్ట్రంలో కూటమి సర్కార్ అమలు చేస్తున్న విధానాలు పేదలు, మధ్యతరగతి ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నాయని ఇవాళ రాష్ట్రంలో ఎవరిని కదిలించినా చెబుతున్నారు. ఏ ప్రయోజనాల్ని ఆశించి ప్రైవేట్ పెట్టుబడికి ఊడిగం చేసే పాత్రను పోషిస్తున్నారు? విశాఖ నగరానికి ఇంతకాలం ఆయువుపట్టుగా నిలిచిన విశాఖ ఉక్కు, విశాఖ పోర్టులను దెబ్బతీయడం కోసమే మిట్టల్ స్టీల్స్‌కు సముద్రతీరం వెంబడి మూడు కిలోమీటర్ల పొడవునా ప్రైవేట్ పోర్టును కేటాయించారనీ, క్యాప్టివ్ మైన్స్ ఇప్పించడం కోసం కేంద్రం దగ్గరికి ఎంపీలను పంపించారనీ వచ్చిన ఆరోపణలు నిజమా, కాదా? సూటిగా సమాధానం చెప్పగలరా? ప్రపంచంలోని నాగరిక దేశాలన్నీ విద్య, ఆరోగ్య రంగాలను ప్రజల ప్రాథమిక హక్కుగా గుర్తిస్తుంటే కూటమి ప్రభుత్వం మాత్రం అంగడి సరుకుగా మార్చిందనడానికి ఈ పందొమ్మిది నెలల పాలన రుజువు కాదా? ప్రజల మనసుల్లో ఇటువంటి ప్రశ్నలు ఇంకా చాలా ఉన్నాయి. కానీ ఇందులో దేనికీ కూటమి సర్కార్ సూటిగా సమాధానం చెప్పే అవకాశం లేదు. కనుక ఈ శేష కాలాన్ని శాపనార్థాలతోనే వారు గడిపేస్తారని భావించవచ్చు.

vardhelli1959@gmail.com

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ-మెయిల్: editpage@sakshi.com
ఎడిట్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలను ఆ యా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలుగా గమనించాలి.

మద్యప్రవాహానికి అడ్డుకట్టే లేదా?

అభిప్రాయం

డా॥ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు

ఆంగ్ల నూతన సంవత్సర ఆరంభ వేళ యావత్ భారతావని సిగ్గుతో తలదించుకోవాల్సిన దృశ్యాలు దేశవ్యాప్తంగా ఆవిష్కృతమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీ మొదలుకొని హైదరాబాద్, విజయవాడ వరకు నగరాలన్నీ ఒకే రకమైన అనాగరిక ప్రవర్తనకు వేదికలయ్యాయి. ఫుల్లుగా మద్యం సేవించిన మందుబాబులు రోడ్లపై వేసిన వీరంగం చూస్తే వెనుకబడిన దేశాల్లో కూడా ఇలాంటి వికృత చేష్టలు ఉండవేమోనన్న భావన కలుగుతుంది. పీకల దాకా తాగి తామేమి చేస్తున్నామో కనీస స్పృహ లేకుండా ఫుట్‌పాత్‌లపై పడిపోవడం, వాంతులు చేసుకోవడం, శాంతిభద్రతలు పరిరక్షించే పోలీసులతో వాగ్వాదానికి దిగడం వంటి దృశ్యాలు వీక్షకులకు తీవ్ర ఇబ్బంది కలిగించాయి.

కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించడం అంటే కేవలం మద్యం, గంజాయి, ఇతర మత్తు పదార్థాల్లో మునిగిపోవడమేనా? దేశంలోని 29 రాష్ట్రాల గణాంకాలను పరిశీలిస్తే, డిసెంబర్ 31న జరిగిన మద్యం అమ్మకాల్లో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలవగా, ఆంధ్రప్రదేశ్ ద్వితీయ స్థానాన్ని ఆక్రమించింది. డిసెంబర్ 30 నుంచి జనవరి 1 వరకు కేవలం మూడు రోజుల్లోనే తెలంగాణలో రూ. 1,671 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. ఇందులో గ్రేటర్ హైదరాబాద్ వాటానే అత్యధికం. ఒక నిమిషానికి తెలంగాణలో 95 బాటిళ్లు, ఆంధ్రప్రదేశ్‌లో 93 బాటిళ్ల చొప్పున అమ్ముడయ్యాయంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పెట్టుబడుల ఆకర్షణలో పోటీ పడాల్సిన రాష్ట్రాలు, మద్యం అమ్మకాల్లో పోటీ పడటం శోచనీయం.

యువత భవితవ్యం ప్రశ్నార్థకం

మద్యం అలవాటు క్రమంగా గంజాయి, ఇతర ప్రమాదకర మత్తుపదార్థాల వైపు మళ్లుతోంది. విదేశీ వికృత సంస్కృతికి అద్దం పట్టే రేవ్ పార్టీలు ఇప్పుడు నగరాల శివార్లలోని ఫామ్‌హౌస్‌లలో గుట్టుచప్పుడు కాకుండా సాగిపోతున్నాయి. పోలీసులు దాడులు చేసి కేసులు పెడుతున్నా, డ్రగ్స్ మహమ్మారిని అరికట్టడం సాధ్యం కావడం లేదు. కేవలం మద్యం తాగడానికే పరిమితం కాకుండా, యువత మాదక ద్రవ్యాల చీకటి వ్యాపారంలో కూరుకుపోతోంది. అంతర్జాతీయ ముఠాల ప్రమేయంతో సరిహద్దులు దాటి మత్తు పదార్థాలు దేశంలోకి దిగుమతి అవుతున్నాయి.

మరీ దారుణమైన విషయం ఏమిటంటే, స్కూల్ పిల్లలు ఇష్టంగా తినే చాక్లెట్లలో కూడా మత్తు పదార్థాలు కలిపి విక్రయిస్తున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. భావి భారత పౌరులుగా ఎదగాల్సిన విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే ఇలాంటి వ్యసనాలకు బానిసలైతే దేశ భవిష్యత్తు ఏమవుతుంది? తమ కష్టార్జితాన్ని పిల్లల చదువుల కోసం వెచ్చిస్తున్న తల్లిదండ్రులకు తమ

> ◆ మత్తు పదార్థాల ద్వారా వచ్చే ఆదాయాన్ని రాబడిగా పరిగణించ కూడదని భారత రాజ్యాంగం స్పష్టం చేస్తోంది. మద్యపానం మనిషి శారీరక, నైతిక, మేధాపరమైన పతనానికి దారి తీస్తుందని మహాత్మా గాంధీ ఎప్పుడో హెచ్చరించారు. అయినా మద్యం ఏరులై పారుతోంది.

బిడ్డలు మత్తులో జోగుతున్నారని తెలిస్తే వారి గుండెలు పగిలిపోవా?

మాదక ద్రవ్యాల సరఫరాను అడ్డుకోవడానికి అత్యాధునిక సాంకేతికత, సుశిక్షితులైన పోలీసు యంత్రాంగం అవసరం. కానీ అనేక రాష్ట్రాల్లో అటువంటి ప్రత్యేక నియంత్రణ వ్యవస్థలు లోపించాయి. పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో వ్యవసాయం ముసుగులో గంజాయి సాగు చేస్తూ, దేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసే కుట్రలు జరుగుతున్నాయి. మానవ వనరులను నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా సాగుతున్న ఈ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉంది.

ప్రభుత్వాల ద్వంద్వ ప్రమాణాలు

మరోవైపు ప్రభుత్వాల ద్వంద్వ నీతి కూడా విమర్శలకు తావిస్తోంది. మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రభుత్వాలు, మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం కోసం ఎందుకు పాకులాడుతున్నాయి? మద్యం కూడా ఒక మత్తు పదార్థమే కదా! దానివల్ల కలిగే అనర్థాల గురించి ఎందుకు ప్రచారం చేయడం లేదు? ఆదాయం కోసం ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టడం ఏ రకమైన అభివృద్ధి?

మత్తు పదార్థాల ద్వారా వచ్చే ఆదాయాన్ని రాబడిగా పరిగణించకూడదని భారత రాజ్యాంగం స్పష్టం చేస్తోంది. మద్యపానం మనిషి శారీరక, నైతిక, మేధాపరమైన పతనానికి దారితీస్తుందని మహాత్మా గాంధీ ఎప్పుడో హెచ్చరించారు. గాంధీ పుట్టిన గుజరాత్‌లో మద్యపాన నిషేధం అమలులో ఉన్నప్పటికీ, దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో మద్యం ఏరులై పారుతోంది.

ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న మద్యంలో పదో వంతు భారతదేశంలోనే వినియోగం అవుతున్నట్లు 'లాన్‌సెట్' నివేదికలు చెబుతున్నాయి. కల్తీ సారా, గుడుంబా వంటి ప్రాణాంతక పదార్థాల వల్ల ఎంతో మంది అకాల మృత్యువాత పడుతున్నారు. మద్యం తయారీ పరిశ్రమ శీఘ్రగతిన అభివృద్ధి చెందుతోందని 'అసోసియేషన్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ' వెల్లడించడం దేశ ఆరోగ్య స్థితిగతులకు అద్దం పడుతోంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా స్పందించి, మత్తు ప్రవాహాన్ని అరికట్టడానికి ఉమ్మడి కార్యాచరణను రూపొందించాలి. లేనిపక్షంలో 2047 నాటికి మనం కలలుగంటున్న 'వికసిత్ భారత్' కాస్తా 'మద్యపాన భారత్'గా మారే ప్రమాదం ఉంది. అభివృద్ధి అంటే కేవలం భవనాలు, పరిశ్రమలే కాదు, ఆరోగ్యవంతమైన సమాజం కూడా అని గుర్తించాలి. మన ప్రయాణం ఏ దిశగా సాగుతోందో ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

వ్యాసకర్త కేంద్ర మాజీ మంత్రి,
ఏపీ శాసన పరిషత్ సభ్యులు

ప్రగతికి నాడే పునాది

ఇన్ బాక్స్

భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ మరణించిన తర్వాత, దేశంలో ఒక రకమైన రాజకీయ సంక్షోభం ఏర్పడింది. ఆ సమయంలో లాల్‌బహదూర్ శాస్త్రి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు(1964–66). నెహ్రూ విధానాలను కొనసాగిస్తూనే పాలనకు నైతికతను, సరళ విధానాలను జోడించారు.

1960ల మధ్యలో భారతదేశం తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంది. ఆహార కొరత, ఆర్థిక బలహీనత, బాహ్య భద్రతా ముప్పులు ఎదుర్కొంటున్న సమయంలో శాస్త్రి ఇచ్చిన నినాదం 'జై జవాన్ – జై కిసాన్'. ఇది కేవలం నినాదంగా మాత్రమే మిగలలేదు, ఒక జాతీయ వ్యూహంగా మారింది. సరిహద్దుల్లో సైనికుడి ధైర్యం, పొలాల్లో రైతు కష్టానికి సమాన గౌరవం ఇవ్వాలన్న దృక్కోణాన్ని అది ప్రతిబింబించింది. వ్యవసాయ రంగంలో స్వయంసమృద్ధి సాధించాలన్న సంకల్పంతో లాల్‌బహదూర్ శాస్త్రి ప్రభుత్వం హరిత విప్లవానికి దారి వేసింది. అధిక దిగుబడి విత్తనాలు, ఎరువులు, సాగునీటి సదుపాయాలపై పెట్టుబడులు పెంచి ఆహార భద్రతను జాతీయ ప్రాధాన్యంగా మార్చింది. నేడు భారతదేశం ధాన్యోత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించిందంటే కారణం ఆయన వేసిన పునాదే.

లాల్ బహదూర్ శాస్త్రి

నెహ్రూ అనంతరం అధికారంలోకి వచ్చిన లాల్‌బహదూర్‌ను పాకిస్తాన్ మొదట తేలికగా అంచనా వేసింది. కానీ యుద్ధం ప్రారంభమైన కొద్ది కాలంలోనే ఆ అంచనాలు తారుమారయ్యాయి. భారత సైన్యానికి శాస్త్రి ఇచ్చిన పూర్తి స్వేచ్ఛ, గతంలో చైనాతో జరిగిన యుద్ధంలో ఓడిపోయి, కుంగిపోయి ఉన్న సైన్యానికి ఆయన ఇచ్చిన ఉత్తేజం... పాకిస్తాన్‌పై విజయానికి కారణాలయ్యాయి. ఈ విజయం రష్యా మధ్యవర్తిత్వం కోసం పాకిస్తాన్ చేతులు చాచేలా చేసింది. శాస్త్రి తీసుకున్న 'తాష్కెంట్ ఒప్పంద' నిర్ణయం, ప్రపంచ శాంతికి ఒక చిహ్నం. యుద్ధంలో విజయం సాధించినా శాంతి చర్చలకు ముందుకు రావడం ఆయన పరిపక్వ నాయకత్వానికి నిదర్శనంగా పాకిస్తాన్‌తో పాటు ప్రపంచ దేశాలు గుర్తించాయి.

ఒకప్పుడు దిగుమతులపై ఆధారపడిన దేశానికి ఇప్పుడు వ్యవసాయం కేవలం జీవనాధారం మాత్రమే కాదు, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉంది. భారత్ ప్రపంచ ఆహార భద్రతకు కీలక భాగస్వామిగా రూపాంతరం చెందింది. అదేవిధంగా 1965 భారత్–పాకిస్తాన్ యుద్ధం భారత సైన్యంలో ఉన్న లోపాలను వెలుగులోకి తెచ్చినా, దేశ రక్షణ సంకల్పాన్ని బలపరిచింది. 1971 యుద్ధంలో సాధించిన ఘనవిజయం భారతదేశాన్ని దక్షిణాసియాలో కీలక సైనికశక్తిగా నిలిపింది. లాల్ బహదూర్ శాస్త్రి వంటి నాయకుల పనితనాన్ని భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

– డా॥ ఎ. శంకర్ | రాజనీతి శాస్త్ర విభాగం, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం (నేడు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి)

అది కేవలం ఓ ఎత్తిపోతల పథకం కాదు..

తరతరాలుగా అన్యాయానికి గురై నరకయాతన అనుభవిస్తున్న కరువు సీమ ఆర్తి..

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యం పెంచినా.. ఆ తర్వాత తెలంగాణ 'పథకాల'తో సీమ ఆశలు ఆవిరయ్యాయి.

మనకు వాటాగా దక్కాల్సిన జలాలు కూడా 2014–19 మధ్య అధికారంలో ఉన్న 'నీరో' చంద్రబాబు వల్ల నాశనమయ్యాయి.

777 అడుగుల నుంచి 825 అడుగుల మధ్య రోజుకు 8 టీఎంసీలను తెలంగాణ తరలించుకుపోతుండడంతో సీమ నేల నెర్రెలిచ్చింది.

కల్లోలాలెన్ని వచ్చినా, కరోనాలు బాధించినా 2019–24 మధ్య రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుభాగాన నిలిపిన వైఎస్ జగన్ రాయలసీమనూ సస్యశ్యామలం చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నారు.

తెలంగాణ స్కీములన్నిటినీ దాటుకుని కృష్ణమ్మ సీమ గొంతు తడిపేందుకు ఎంతో కృషిచేశారు. అందులో భాగమే రాయలసీమ ఎత్తిపోతల పథకం.

800 అడుగుల వద్ద కూడా రోజుకు 3 టీఎంసీలు సీమ వైపు పరుగులు పెట్టేలా లిఫ్టులకు రూపకల్పన చేశారు.

మళ్లీ చంద్రబాబు రావడంతో సీమకు గ్రహణం పట్టింది. తెలంగాణ సీఎంతో చేతులు కలిపి రాయలసీమకు ద్రోహం చేసినట్టు సాక్ష్యాలతో సహా రుజువయ్యింది.

నిజానికి ద్రోహం చిన్నమాట.. ఇందుకు మరో పదం కనిపెట్టాలి..

పుట్టిన గడ్డకు ఇలా ద్రోహం చేసిన నాయకుడు ప్రపంచంలో బహుశా మరొకరు లేరేమో..

ఈ రకంగా రాయలసీమను ప్రపంచ పటంలో పెట్టి చంద్రబాబు ఆనందిస్తున్నారనుకుంటా..

రాయలసీమ కోసం జగన్ ఎంత కృషి చేశారో రేవంత్‌రెడ్డి చెబితేగానీ ఏపీ ప్రజలకు తెలియలేదు.. రాయలసీమ ఎత్తిపోతల పథకం కోసం జగన్ ఎంత ఖర్చుపెట్టారో పసుపుచొక్కా నిమ్మల రామానాయుడు చెబితే గానీ ప్రపంచానికి బోధపడలేదు..

ఇవిగో వాటికి సజీవ సాక్ష్యాలు..

- ఏపీ సెంట్రల్ డెస్క్

ఇది సీమకే 'లిఫ్ట్'!

ఈ జల కళ జగన్ పుణ్యమే..

1 రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు కాలువలే ఇవి... నిండుగా ఉన్న బ్యాక్ వాటర్

2 ఎత్తిపోసేందుకు భగీరథ యత్నం | పంపింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన పైప్‌లైన్లు ఇవి...

3 జలధారల దారులివే.. పంపింగ్ కోసం మోటర్‌ను ఏర్పాటు చేయడానికి భూమిలో 800 అడుగుల మేర టన్నెల్స్

4 జగన్ జలదీక్షకు నిదర్శనాలివే.. | నాడు వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో వేగంగా సాగుతున్న పనులు (ఫైల్)

5 సీమకు చంద్ర 'గ్రహణం'తో ఇలా.. | పనులు నిలిపివేయడంతో నిర్మానుష్యంగా మారిన రాయలసీమ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు ప్రాంతం

ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ డిమాండ్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ డిమాండ్ చేసింది. విశ్రాంత ఉపాధ్యాయులకు గ్రాట్యుటీ విడుదల చేయాలని, డీఏ ఎరియర్లు, సరెండర్ లీవ్ ఇవ్వాలని గిల్డ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.చిట్టిబాబు, ఎల్‌కే చిన్నప్ప, ప్రతినిధి ప్రభాకర్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. అలాగే సంక్రాంతి కానుకగా రెండు డీఏలు, ఐఆర్ ప్రకటించాలన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని.. కారుణ్య నియామకాలు చేపడుతూ జీవో ఇవ్వాలని కోరారు. ఎయిడెడ్ స్కూళ్ల విద్యార్థులకు కూడా.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో సమానంగా అన్నీ సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు.

పదోన్నతుల్లో న్యాయం చేయాలి

సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్ల డిమాండ్

సాక్షి, అమరావతి: పదోన్నతుల్లో తమకు అన్యాయం జరుగుతుందంటూ గ్రామ సచివాలయాల్లో పనిచేసే డిజిటల్ అసిస్టెంట్లు (గ్రేడ్–6 పంచాయతీ కార్యదర్శులు) వాపోయారు. శనివారం విజయవాడలోని గొల్లపూడిలో ఏపీ డిజిటల్ అసిస్టెంట్‌ల అసోసియేషన్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఇందులో సంఘం ప్రతినిధులు మాట్లాడారు. డిజిటల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించడానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో గ్రేడ్- 5 పంచాయతీ కార్యదర్శుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. అయితే, తమకు పదోన్నతులు కల్పించిన పక్షంలో తిరిగి వారి స్థానంలో కొత్త వారిని నియమించాల్సి వస్తుందని ప్రభుత్వం ఖాళీలున్నా పదోన్నతులు కల్పించకుండా అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. గ్రామ పంచాయతీల పునఃవర్గీకరణకు ముందే అన్ని జిల్లాల్లో గ్రేడ్–5 పంచాయతీ కార్యదర్శుల ఖాళీలను నిర్ధారించి, వాటిని డిజిటల్ అసిస్టెంట్లతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల పునఃవర్గీకరణ తర్వాత మిగులు డిజిటల్ అసిస్టెంట్ ఉద్యోగులను అడిషనల్ పీడీవోలు లేదా గ్రామ పంచాయతీల్లో జూనియర్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల ఆకలి కేకలు

రెండు వారాలైనా వేతనాలు ఇవ్వని చంద్రబాబు ప్రభుత్వం

సాక్షి, అమరావతి: చంద్రబాబు పాలనలో ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా మారింది. రెండు వారాలవుతున్నా వేతనాలు అందక చిరుద్యోగులు అలమటిస్తున్నారు. నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ ఇలా వరుస వేడుకలతో అందరి కుటుంబాల్లో సంతోషం నెలకొంటే వైద్య శాఖలోని నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల ఇళ్లల్లో మాత్రం ఆకలి కేకలు వినిపిస్తున్నాయి. జనవరి 10వ తేదీ గడిచినా ఎన్‌హెచ్‌ఎంలో పని చేసే 60 వేల మంది శాశ్వత, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పూర్తి స్థాయిలో ప్రభుత్వం వేతనాలు అందించలేదు. ఈ నేపథ్యంలో డేటా ఎంట్రీ ఆపరేటర్, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్ వంటి చిరుద్యోగులు పండుగపూట తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ఇవ్వకపోవడంతో ఉద్యోగులకు వేతనాలు జమ కాలేదని తెలుస్తోంది. రెండు వారాలైనా వేతనాలు అందకపోవడంతో ఇంటి అద్దెలు, నిత్యావసరాల కొనుగోలు, ఇతరత్రా అవసరాలకు అప్పులు చేయాల్సి వస్తోందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకటో తేదీనే ఉద్యోగులకు వేతనాలు ఇస్తున్నామని ప్రభుత్వం ప్రచారం చేస్తోందని అయితే ఏ ఒక్క నెల కూడా ఒకటో తేదీన వేతనం వేసిన దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జీతాలు రాక గురుకుల టీచర్ల అవస్థలు

సంక్రాంతిలోగా వేతనాలు చెల్లించకుంటే ఉద్యమిస్తాం: వైఎస్సార్‌టీఏ

సాక్షి, అమరావతి: మెగా డీఎస్సీ–2025 ద్వారా గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూళ్ల (గురుకులం)ల్లో ఉపాధ్యాయులుగా చేరినవారికి రెండు నెలలుగా ప్రభుత్వం జీతాలు ఇవ్వకపోవడం దారుణమని వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ ఓ ప్రకటనలో ఆక్షేపించింది. కనీసం సంక్రాంతి పండుగకు కూడా జీతాలు రాక ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వారికి వేతనాలు విడుదల చేయాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశవరపు జాలిరెడ్డి, షేక్ జంషీద్ డిమాండ్ చేశారు. జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్ స్కూల్స్ ఉపాధ్యాయుల్లాగే నిధి పోర్టల్, 010 పద్ధతిలో వీరికి జీతాలు రావడంలేదన్నారు. మెగా డీఎస్సీలో అందరూ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించారని, కానీ ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఉపాధ్యాయులకు మాత్రం జీతాలు ఇవ్వకపోవడం ఏంటని వారు ప్రశ్నించారు. సర్వీస్ రూల్స్ సక్రమంగా లేకే ఈ గందరగోళ పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే బాధిత ఉపాధ్యాయుల తరఫున వైఎస్సార్‌టీఏ ఉద్యమిస్తుందని వారు హెచ్చరించారు.

సంక్రాంతికైనా ఐఆర్ ప్రకటించాలి

ఏపీటీఎఫ్ అమరావతి

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం ఈ సంక్రాంతికైనా తాత్కాలిక ప్రాతిపదికన 27 శాతం తగ్గకుండా ఐఆర్ ప్రకటించాలని ఏపీటీఎఫ్ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు సీవీ ప్రసాద్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. పీఆర్సీ ముగిసిన ఆర్నెల్లలోగా కొత్త కమిటీని నియమించాల్సి ఉండగా ఆ ఆనవాయితీని చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న 3 డీఏలపై కూడా తక్షణమే నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయ ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిన ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఉద్యోగులకు నగదు రహిత వైద్య సేవలు అందడం లేదన్నారు. డబ్బులు పెట్టి వైద్యం చేయించుకున్నా నగదు చెల్లింపులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితిలో ఉద్యోగులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటం

సంక్రాంతిలోపు 12వ పీఆర్సీ కమిషన్‌ను నియమించాలి
యూటీఎఫ్ రాష్ట్ర నాయకత్వం

గుంటూరు ఎడ్యుకేషన్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చే విధంగా సంక్రాంతిలోపు 12వ వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ)ను నియమించాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నక్కా వెంకటేశ్వర్లు, కేఎస్ఎస్ ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఈనెల 20 నుంచి ఉద్యమానికి దిగుతామని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 51వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను శనివారం గుంటూరులోని ఏసీ కళాశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యూటీఎఫ్ కార్యకర్తలుగా మన ఊరుబడిని కాపాడుకుందామని.. అప్పుడే పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులపై విద్యాశాఖ కమిషనర్ వ్యవహరిస్తున్న అధికార దర్పం, వ్యవహార శైలి మార్చుకోవాలని, బోధన కంటే బోధనేతర కార్యక్రమాలు ఎక్కువ కావడం వల్ల నాణ్యమైన విద్య అందించడంపై శ్రద్ధ వహించలేకపోతున్నారని అన్నారు.

విద్యారంగంలోనూ పీపీపీపై ఆగ్రహం

పీడీఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పీపీపీ విధానాన్ని మెడికల్ కళాశాలలతో పాటు విద్యారంగంలోనూ ప్రవేశపెట్టాలని చూస్తున్నారని, దీన్ని తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. కార్పొరేట్లకు విద్యారంగాన్ని దోచిపెట్టడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంతకుముందు గుంటూరు నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. 12వ పీఆర్సీ కమిషన్ నియమించడంలో వైఫల్యంతో పాటు ప్రభుత్వ విధానాలతో సర్కారు బడుల నిర్వీర్యం, ఉపాధ్యాయులపై మోయలేని పనిభారం తదితర అంశాలకు నిరసనగా వందలాది టీచర్లు ప్రదర్శనలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీలు ఐ.వెంకటేశ్వరరావు, కేఎస్ లక్ష్మణరావు, యూటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఖరికి నిరసనగా గుంటూరులో ఉపాధ్యాయుల భారీ ర్యాలీ

రాయలసీమకు చంద్రబాబు ద్రోహం

- బాబు, రేవంత్‌రెడ్డి చీకటి ఒప్పందంతో రాయలసీమ ఎడారిగా మారుతుంది
- రేవంత్ వ్యాఖ్యలపై చంద్రబాబు ఎందుకు నోరు మెదపట్లేదు?
- సీమ ఎత్తిపోతలతో ప్రయోజనం లేదన్న జలవనరుల మంత్రి వ్యాఖ్యలు దారుణం
- టీడీపీ నేతలు కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు
- మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ధ్వజం

బొమ్మలసత్రం: రాయలసీమకు చంద్రబాబు తీరని ద్రోహం చేస్తున్నారని మాజీ ఆర్థిక మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత బుగ్గన రాజేంద్రనాథ్ తీవ్ర

ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆపివేసేందుకు సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కుదుర్చుకున్న చీకటి ఒప్పందం వల్ల సీమ ప్రాంతం ఎడారిగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం నంద్యాలలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబుతో మాట్లాడి రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను ఆపివేయించానని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారని గుర్తుచేశారు. కావాలంటే ప్రతిపక్ష నేతలతో నిజనిర్ధారణ కమిటీ వేసి రాయలసీమ ఎత్తిపోతల వద్దకు వెళ్లి చూసుకోవచ్చని కూడా రేవంత్ చెప్పారన్నారు. ఈ వ్యాఖ్యలపై ఎందుకు నోరు మెదపడం లేదని చంద్రబాబును బుగ్గన ప్రశ్నించారు. బాధ్యతగా మాట్లాడాల్సిన జలవనరుల మంత్రి వెకిలి నవ్వులు నవ్వుతూ.. సరైన అవగాహన లేకుండా.. సీమ ఎత్తిపోతలతో ప్రయోజనం లేదని చెప్పడం దారుణమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో బచావత్ ట్రిబ్యునల్, బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ ఒప్పందాలు జరుగుతుండగానే కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు కృష్ణా జలాల తరలింపు కోసం అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాయన్నారు. అయినా చంద్రబాబు ఎన్నడూ నోరు మెదపలేదని మండిపడ్డారు. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రాయలసీమ కోసం జలయజ్ఞంలో భాగంగా పలు ప్రాజెక్టులు తెచ్చారని వివరించారు. అప్పట్లో వైఎస్సార్ పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ సామర్థ్యం పెంచుతుండగా టీడీపీ నేతలు అడ్డుపడటం వాస్తవం కాదా? అని నిలదీశారు. అలాగే వైఎస్ జగన్ పోతిరెడ్డిపాడు సామర్థ్యం మరింత పెంచుతూ రోజుకు 3 టీఎంసీల నీరు తరలించేలా పనులు చేపట్టారని గుర్తు చేశారు. దీన్ని అడ్డుకునేందుకు శ్రీనివాస్ అనే వ్యక్తితో కేసు వేయించి.. దాన్ని వాదించేందుకు టీడీపీ నేతలకు సన్నిహితుడైన శ్రావణ్ కుమార్ అనే అడ్వొకేట్‌కు అప్పగించారని మండిపడ్డారు. బాబు అండ్ కో.. రాయలసీమ ప్రజలను ఏ స్థాయిలో మోసం చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చన్నారు. ఏ సీఎం అయినా తన రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే ప్రయత్నం చేస్తారు గానీ.. చంద్రబాబులా ఇతర రాష్ట్రాల కోసం ప్రాజెక్టులను ఆపివేయరని దుయ్యబట్టారు. ప్రజలు పోరాడకపోతే భవిష్యత్‌లో సీమ ఎడారిగా మారుతుందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, గంగుల బిజేంద్రనాథ్‌రెడ్డి, కాటసాని రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్‌తోనే రాయలసీమ సస్యశ్యామలం

రాయలసీమ మేధావుల ఫోరం సమన్వయకర్త పురుషోత్తంరెడ్డి

తిరుపతి సిటీ: రాయలసీమ ఎత్తిపోతల పథకంపై తెలంగాణ ముఖ్యమంత్రి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై మన రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు సీమకు నష్టం కలిగించేలా ఉన్నాయని రాయలసీమ మేధావుల ఫోరం సమన్వయకర్త మాకిరెడ్డి పురుషోత్తంరెడ్డి అన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చేస్తున్న వ్యాఖ్యలు సరికాదన్నారు. రాయలసీమ ఎత్తిపోతలతోనే సీమ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ఆయన స్పష్టంచేశారు. రాయలసీమ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (రాణా), రాయలసీమ ఇంటెలెక్చువల్ ఫోరం (ఆర్ఐఎఫ్) ఆధ్వర్యంలో శనివారం తిరుపతిలోని ఓ హోటల్‌లో 'రాయలసీమ లిఫ్ట్ ఆవశ్యకత, ప్రాజెక్టులు, తాగు, సాగునీటి సమస్యల పరిష్కారం' అనే అంశంపై చర్చావేదిక నిర్వహించారు. ప్రధాన వక్తగా హాజరైన పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ

మాట్లాడుతున్న పురుషోత్తంరెడ్డి

రాలయసీమ ఎత్తిపోతల పథకం ఖర్చు దాదాపు 2వేల కోట్లు అని, దీనివల్ల వరద సమయంలో సీమకు 50 టీఎంసీల నీటిని తీసుకోవచ్చని పురుషోత్తంరెడ్డి తెలిపారు. కానీ, ఈ ప్రక్రియ వృథా అంటున్న ప్రభుత్వం... రూ.లక్ష కోట్లు పెట్టి రాయలసీమకు గోదావరి నీటిని 100 టీఎంసీలు తీసుకొస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సమావేశంలో 'రాణా' ప్రతినిధి డాక్టర్ హరి సింగం ప్రొఫెసర్ జయచంద్రారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు గోపి, సీనియర్ జర్నలిస్ట్ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏదో ఒకనాడు.. బుర్ఖా ధరించిన మహిళ ప్రధాని అవుతారు: ఒవైసీ

ముంబై: దేశ రాజ్యాంగం అన్ని మతాలకు సమాన అవకాశాలను కల్పిస్తున్నందున..ఏదో ఒకనాడు భారత ప్రధాని పీఠాన్ని బుర్ఖా ధరించిన మహిళ అధిరోహిస్తారని ఏఐఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యానించారు. మహారాష్ట్రలోని సోలాపూర్‌లో జరిగిన స్థానిక ఎన్నికల ర్యాలీలో ఎంపీ ఒవైసీ మాట్లాడారు. పొరుగుదేశం పాకిస్తాన్‌లో మాత్రం ఒకే ఒక మతానికి చెందిన వారికే అత్యున్నత ప్రధాని, అధ్యక్ష పదవులను చేపట్టే అవకాశం ఉందన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి మొదలుకుని ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి, నగర మేయర్ పదవుల వరకు భారత పౌరులెవరైనా అర్హులేనని మన రాజ్యాంగంలో స్పష్టంగా ఉందన్నారు. అందుకే, ఇప్పటికి కాకున్నా భవిష్యత్తులో బుర్ఖా ధరించిన మహిళ దేశానికి ప్రధాని అవుతారని తనకు నమ్మకం ఉందన్నారు.

'పరీక్షా పే చర్చ' రికార్డు

4 కోట్లకు పైగా రిజిస్ట్రేషన్లు

సాక్షి, న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఏటా జరిగే 'పరీక్షా పే చర్చ–2026'సరికొత్త రికార్డు సృష్టించింది. గత ఏడాది నెలకొల్పిన గిన్నిస్ వరల్డ్ రికార్డును బద్దలు కొట్టింది. ఈ ఏడాది ఏకంగా 4 కోట్ల మందికి పైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. ఈ విషయాన్ని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం వెల్లడించారు. పరీక్షల సమయం దగ్గరపడుతున్న వేళ విద్యార్థులను ఒత్తిడి నుంచి దూరం చేసేందుకు ప్రధాని మోదీ నేరుగా వారితో సంభాషించే ఈ కార్యక్రమం.. ఇప్పుడు ఒక వార్షిక చర్చగా మాత్రమే కాకుండా, దేశవ్యాప్త ఉద్యమంగా మారిందని మంత్రి అభివర్ణించారు. గత ఏడాది 3.56 కోట్ల రిజిస్ట్రేషన్లతో గిన్నిస్ రికార్డు సృష్టించగా, ఈసారి జనవరి 8వ తేదీ నాటికే ఆ సంఖ్య 4 కోట్లు దాటింది. 2025 డిసెంబర్ 1న రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది.

3వేల మంది యంగ్ లీడర్స్‌తో రేపు ప్రధాని ముఖాముఖి

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 12వ తేదీన 3 వేల మందికిపైగా యువజనులతో ముఖాముఖి సమావేశం జరపనున్నారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే వికసిత్ భారత్(వీబీ)–యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమం జరగనుంది. ఇందులో దేశంలోని వివిధ ప్రాంతాలతోపాటు విదేశాల నుంచి కూడా పలువురు పాల్గొంటున్నారని ప్రధాని కార్యాలయం(పీఎంవో) శనివారం తెలిపింది. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జరుపుకునే జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా 12న జరిగే కార్యక్రమంలో ఎంపికైన యువ నేతలు 10 విభిన్న ఇతివృత్తాలకు సంబంధించిన తమ తుది ప్రజెంటేషన్లను ప్రధాని మోదీకి సమర్పిస్తారు. దేశాభివృద్ధికి సంబంధించి యువత దృక్పథం, వారి వినూత్న ఆలోచనలు, అమలు చేయదగ్గ ప్రణాళికలను నేరుగా ప్రధానితో పంచుకుంటారు. అనంతరం ప్రధాని 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ –2026' వ్యాస సంకలనాన్ని విడుదల చేస్తారు.

విమానం క్రాష్ ల్యాండింగ్

ఆరుగురికి గాయాలు

రూర్కెలా/భువనేశ్వర్/ముంబై: ఒడిశాలోని రూర్కెలా వద్ద ఓ 9 సీట్ల బుల్లి విమానం శనివారం మధ్యాహ్నం అత్యవసరంగా పొలాల్లోనే క్రాష్ ల్యాండింగ్ జరిపింది. ఇద్దరు పైలట్లతో పాటు అందులో ప్రయాణిస్తున్న నలుగురు గాయపడ్డారు. వారిని హుటాహుటిన ఐసీయూలో చేర్చి చికిత్స అందజేస్తున్నారు. వారిలో ఒకరి పరిస్థితి కాస్త విషమంగా ఉన్నట్టు సమాచారం. విమానం భువనేశ్వర్ నుంచి రూర్కెలా వెళ్తోంది. రూర్కెలాకు కేవలం 10 కి.మీ.ల దూరంలో ఉండగా విమానం అదుపు తప్పడంతో పైలట్ మే డే (అత్యవసర పరిస్థితి) కాల్ ఇచ్చారు. వెంటనే బహిరంగ ప్రదేశంలోనే విమానాన్ని క్రాష్ ల్యాండ్ చేశారు. అక్కడికి కొద్ది మీటర్ల దూరంలో జనావాసాలుండటంతో పెద్ద ప్రమాదమే తప్పింది.

అమెరికా వీసా ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజులు పెంపు

వాషింగ్టన్: అమెరికా వీసాల కోసం దరఖాస్తు చేసుకున్నవారిపై మరింత ఆర్థిక భారం పడనుంది. హెచ్–1బీ సహా ఇతర వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ రుసుములు పెంచుతున్నట్లు యూఎస్ సిటిజెన్‌షిప్, ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్(యూఎస్‌సీఐఎస్) ప్రకటించింది. పెంచిన రుసుములు మార్చి 1 నుంచి అమలుల్లోకి వస్తాయి. హెచ్–1బీ, ఎల్–1, ఓ–1, పీ–1, టీఎన్ వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజును 2,805 డాలర్ల నుంచి 2,965 డాలర్లకు పెంచారు. హెచ్–2బీ లేదా ఆర్–1 ఫీజు 1,685 డాలర్ల నుంచి 1,780 డాలర్లకు చేరుకుంది. ఫామ్ ఐ–140 ఇమ్మిగ్రెంట్ పిటిషన్ల ఫీజు 2,805 డాలర్ల నుంచి 2,965 డాలర్లకు చేరింది. ఇమ్మిగ్రెంట్ హోదా పొడిగింపు లేదా మార్పునకు కూడా ఫీజు పెంచారు. ఎఫ్–1, ఎఫ్–2 స్టూడెంట్స్, జే–1, జే–2 ఎక్స్ఛేంజ్ విజిటర్స్, ఎం–1, ఎం–2 వొకేషనల్ స్టూడెంట్స్‌కు సంబంధించిన ఫామ్ ఐ–539 అప్లికేషన్ల ప్రాసెసింగ్ ఫీజు 1,965 డాలర్ల నుంచి 2,075 డాలర్లకు పెంచారు. అలాగే ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ), స్టెమ్–ఓపీటీకి సంబంధించిన ఫామ్ ఐ–765 అప్లికేషన్ల ప్రాసెసింగ్ రుసుము 1,685 డాలర్ల నుంచి 1,780 డాలర్లకు చేరింది.

గ్రీన్‌లాండ్‌ను సొంతం చేసుకోవాల్సిందే

రష్యా, చైనాలు ఆక్రమించుకోకుండా నిరోధించాలి

- వీలైతే సులభంగా.. లేకపోతే కఠిన మార్గంలో విలీనం తథ్యం
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టీకరణ

వాషింగ్టన్: అరుదైన ఖనిజాలు, చమురు, సహజ వాయువు నిల్వలతో కూడిన గ్రీన్‌లాండ్‌ను సాధ్యమైనంత త్వరగా అమెరికాలో విలీనం చేసుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తహతహలాడుతున్నారు. గ్రీన్‌లాండ్‌ను రష్యా, చైనాలు ఆక్రమించుకోక ముందే సొంతం చేసుకోవాల్సిన అవసరం ఉందని అమెరికన్లకు ఆయన తేల్చి చెప్పారు. ట్రంప్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. గ్రీన్‌లాండ్ విషయంలో తన మనసులోని మాటను మరోసారి బయటపెట్టారు. వీలైతే సులభమైన మార్గంలో.. లేకపోతే కఠినమైన మార్గంలో ఆ ప్రాంతాన్ని అమెరికాలో కలిపేయక తప్పదని ఉద్ఘాటించారు. ఎవరికి నచ్చినా నచ్చకపోయినా తాము అనుకున్నది చేసి తీరుతామన్నారు. త్వరలో ఏదో ఒకటి చేయక తప్పదని వెల్లడించారు. గ్రీన్‌లాండ్ రక్షణ బాధ్యత తమపై ఉందన్నారు. లీజుకు తీసుకున్న ప్రాంతంపై యాజమాన్య హక్కుందని ఎలా అంటారని డెన్మార్క్‌పై అసహనం వ్యక్తంచేశారు. లీజు ఒప్పందాలతో ఎలాంటి ఉపయోగం ఉండదని, చట్టబద్ధంగా యాజమాన్య హక్కులు ఉండాలని వ్యాఖ్యానించారు.

విలీనాన్ని ఎవరూ ఆపలేరు

చైనా ప్రజలను, రష్యా ప్రజలను తాను చాలా అభిమానిస్తానని.. కానీ, వారు గ్రీన్‌లాండ్‌లో అమెరికాకు పొరుగువారిగా ఉండిపోవడం తమకు ఇష్టం లేదని ట్రంప్ అన్నారు. అలా జరగనివ్వబోనని పేర్కొన్నారు. ఈ విషయం అర్థం చేసుకోవాలని నాటోకు సూచించారు. మొత్తానికి గ్రీన్‌లాండ్ అనేది అమెరికాలో అంతర్భాగం కావడం తథ్యమని, అలా జరగడం ఎవరూ ఆపలేరని ట్రంప్ పరోక్షంగా స్పష్టంచేశారు. అమెరికా జాతీయ భద్రతకు గ్రీన్‌లాండ్ అత్యంత కీలకమని ట్రంప్ పదేపదే చెబుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం అక్కడ రష్యా, చైనా నౌకలు పాగా వేస్తున్నాయని, అది తమ భద్రతకు విఘాతం కలిగిస్తోందని అంటున్నారు. గ్రీన్‌లాండ్ వాయవ్య భాగంలో అమెరికాకు ఇప్పటికే సైనిక స్థావరం ఉంది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఇది ఏర్పాటయ్యింది. ప్రస్తుతం అక్కడ 100 మందికిపైగా అమెరికా జవాన్లు విధులు నిర్వర్తిస్తున్నారు.

అమ్మకానికి లేదు

గ్రీన్‌లాండ్ ప్రస్తుతం డెన్మార్క్‌లో భాగంగా కొనసాగుతోంది. పాక్షికంగా స్వయం ప్రతిపత్తి హోదాను అనుభవిస్తోంది. ఇక్కడి ప్రజలకు డెన్మార్క్ పౌరసత్వం ఉంది. డెన్మార్క్ నుంచి ప్రభుత్వ పథకాలు అందుకుంటున్నారు. గ్రీన్‌లాండ్‌ను డబ్బుతో కొనాలన్న ఆలోచన ఉన్నట్లు అమెరికా శ్వేతసౌధం అధికారులు ఇటీవలే ప్రకటించారు. ఆ ప్రయత్నం విఫలమైతే బలప్రయోగం తప్పదన్న సంకేతాలు ఇచ్చారు. సైన్యాన్ని రంగంలోకి దించాల్సి ఉంటుందని వెల్లడించారు. అమెరికా దురాక్రమణ ప్రయత్నాల పట్ల డెన్మార్క్, గ్రీన్‌లాండ్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. గ్రీన్‌లాండ్ అమ్మకానికి లేదని, డబ్బుతో కొనేయాలన్న ఆలోచన ఉంటే మానుకోవాలని డెన్మార్క్ నేతలు తేల్చిచెప్పారు. ఒకవేళ అమెరికా గనుక సైనిక చర్యకు దిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. 'నాటో'అంతమవుతుందని అన్నారు.

పార్లమెంట్‌లో తీర్మానం

అమెరికాలో తాము అంతర్భాగంగా మారే ప్రసక్తే లేదంటూ గ్రీన్‌లాండ్ పార్లమెంట్‌లో శుక్రవారం తీర్మానం చేశారు. పార్లమెంట్‌లోని అన్ని పార్టీలు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నాయి. అమెరికా నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నాయి.

గ్రీన్‌లాండ్ ఎప్పటికీ గ్రీన్‌లాండర్స్‌దే

గ్రీన్‌లాండ్ ప్రధానమంత్రి జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్‌తోపాటు అధికార, ప్రతిపక్ష నాయకులు శుక్రవారం ఒక ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. అమెరికా పౌరులుగా లేదా డెన్మార్క్ పౌరులుగా మారాలన్న కోరిక తమకు లేదని తేల్చిచెప్పారు. తమ దేశాన్ని స్వాహా చేయాలన్న ప్రయత్నాన్ని పక్కనపెట్టాలని అమెరికాను కోరారు. ఎప్పటికీ గ్రీన్‌లాండ్ పౌరులుగానే ఉంటామని, అందులో మరో మాటకు తావులేదని వెల్లడించారు.

విలీనం వెనుక ఎన్నో సవాళ్లు

బల ప్రయోగంతో గ్రీన్‌లాండ్‌ను విలీనం చేసుకోవాలన్న ఆరాటం ట్రంప్‌లో ఉన్నప్పటికీ అది అనుకున్నంత సులభం కాదని నిపుణులు అంటున్నారు. ఎన్నో సవాళ్లు ఎదురవుతాయని చెబుతున్నారు. సైనిక చర్యకు దిగితే అంతర్జాతీయ సమాజం వ్యతిరేకించే అవకాశం ఉంది. అమెరికాతో సంబంధాల విషయంలో విదేశాలు పునరాలోచించుకోవచ్చు. మొదట 'నాటో'కూటమిలో సంక్షోభం తలెత్తుతుంది. కూటమి విచ్ఛిన్నమైనా ఆశ్చర్యం లేదు. కొన్ని దేశాలు గ్రీన్‌లాండ్ రక్షణ కోసం ముందుకు రావొచ్చు. గ్రీన్‌లాండ్ సమీపంలో ఇప్పటికే రష్యా, చైనాల జలాంతర్గాములు, నౌకలు ఉన్నాయి. ఉమ్మడిగా సైనిక విన్యాసాలు కూడా నిర్వహిస్తున్నాయి. గ్రీన్‌లాండ్‌కు మద్దతుగా ఆ రెండు దేశాలు అమెరికాతో తలపడే అవకాశాలు లేకపోలేదు. అణ్వస్త్ర దేశాల మధ్య యుద్ధం వినాశనానికి దారితీయవచ్చు.

మొదట కాల్పులు, తర్వాతే మాటలు

గ్రీన్‌లాండ్‌పై ఎవరైనా దండయాత్ర చేస్తే కచ్చితంగా తిప్పికొడతామని డెన్మార్క్ హెచ్చరించారు. దురాక్రమణదారులపై తొలుత కాల్పులు జరుపుతామని, ఆ తర్వాతే చర్చిస్తామని పేర్కొంది. ఈ మేరకు డెన్మార్క్ ప్రభుత్వం తమ సైన్యానికి ఆదేశాలు జారీ చేసింది. గ్రీన్‌లాండ్ విషయంలో అమెరికా దూకుడుగా ముందుకెళ్తుండడం ఆందోళన కలిగిస్తోంది. అయితే, అమెరికాను ఢీకొట్టగల శక్తి డెన్మార్క్‌కు లేదు. వెనెజువెలా తరహా సైనిక ఆపరేషన్‌ను తట్టుకొనే బలం కూడా లేదు. అమెరికా భూభాగంలో డెన్మార్క్ పరిమాణం 0.44 శాతమే. సైనిక శక్తి అంతంతమాత్రమే. సైనిక సిబ్బంది వేల సంఖ్యలోనే ఉన్నారు. కానీ, నాటో సభ్యదేశాలపై ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

ఓట్ల తొలగింపుకే 'సర్'

ఈసీది అధికార పక్షపాతం ● సీఈసీకి మమత లేఖాస్త్రం

కోల్‌కతా: కేంద్ర ఎన్నికల సంఘం తలపెట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ మరోసారి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ''దాని లక్ష్యం ఓటర్ల జాబితాను సరిదిద్దడమో, కొత్త ఓటర్లను చేర్చడమో కాదు. దేశవ్యాప్తంగా ఇష్టానుసారంగా భారీ ఎత్తున ఓట్లను తొలగించడం మాత్రమే''అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌కు ఈ మేరకు శనివారం ఆమె మరో లేఖాస్త్రం సంధించారు. ఇది ఆయనకు మమత రాసిన మూడో లేఖ! సర్ ప్రక్రియలో ఈసీ ఆద్యంతం రాజకీయ పక్షపాతంతో, దుందుడుకు ధోరణితోనే వ్యవహరిస్తోందని, ఏ మాత్రమూ సున్నితత్వం లేకుండా ప్రజలను నానా అవస్థల పాలు చేస్తోందని మండిపడ్డారు. ''సర్ విచారణ ప్రక్రియను ఓ యాంత్రిక ప్రహసనంగా మార్చేశారు. అక్షర దోషాల వంటి అతి చిన్న పొరపాట్లకు కూడా ఎన్నికల అధికారులు దిన కూలీలను పనికి వెళ్లనీయకుండా రోజంతా విచారణ పేరుతో వేధిస్తున్నారు. వివాహానంతరం ఇంటిపేరు మార్చుకున్న మహిళలకు కూడా నోటీసులిచ్చి దారుణంగా అవమానిస్తున్నారు. ఇలాంటి వేధింపుల ఫలితంగా సర్ ప్రక్రియ ఇప్పటికే 77 మంది మరణానికి, నలుగురి ఆత్మహత్యకు, 17 మంది ఆస్పత్రి పాలయ్యేందుకు కారణంగా నిలిచింది. పని ఒత్తిళ్లను తట్టుకోలేక ఈసీ సిబ్బంది కూడా ఆస్పత్రి పాలయ్యారు'' అని మమత చెప్పుకొచ్చారు. ''నోబెల్ గ్రహీత అమర్త్యసేన్, ప్రఖ్యాత కవి జోయ్ గోస్వామి, నటుడు, ఎంపీ దీపక్ అధికారి, క్రికెట్ మహమ్మద్ షమీ వంటివారికి కూడా సర్ ప్రక్రియలో భాగంగా సమన్లు జారీ చేస్తున్నారు. దీన్నెలా సమర్థించుకుంటారు?''అని సీఈసీని ప్రశ్నించారు. ''మీరు బదులివ్వరని నాకు తెలుసు. అయినా సరే, విషయాలన్నింటినీ మీ దృష్టికి తేవాలని ఈ లేఖ రాస్తున్నాను''అని లేఖ చివర్లో మమత స్వదస్తూరీతో రాశారు.

కాంగ్రెస్ దేశవ్యాప్త 'సంగ్రామ్' షురూ

45 రోజులు కొనసాగనున్న ఆందోళన

న్యూఢిల్లీ: యూపీఏ హయాం నాటి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) రద్దును వ్యతిరేకిస్తూ 45 రోజుల దేశవ్యాప్త ఆందోళనను కాంగ్రెస్ పార్టీ శనివారం ప్రారంభించింది. ఇవి ఫిబ్రవరి 25 దాకా కొనసాగుతాయని పేర్కొంది. ఇందులో భాగంగా శనివారం అన్ని జిల్లా కేంద్రాల్లో పార్టీపరంగా మీడియా సమావేశాలు జరిగాయి. ఎంజీఎన్ఆర్ఈజీఏ స్థానంలో మోదీ సర్కారు తెచ్చిన వీబీ–జీ రామ్ జీ చట్టాన్ని తక్షణం వెనక్కు తీసుకుని ఉపాధి హామీ పథకాన్ని ఎప్పట్లా అమలు చేయాలని నేతలు డిమాండ్ చేశారు. ''ఆదివారం దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ ఒక రోజు నిరాహార దీక్షలుంటాయి. సోమవారం నుంచి జనవరి 29 దాకా అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రజలను విస్తృతంగా కలుస్తూ మోదీ సర్కారు నియంతృత్వ పోకడలను వివరిస్తాం'' అని తెలిపారు.

సుప్రీంకు చేరిన పంచాయితీ

దర్యాప్తును సీఎం అడ్డుకున్నారంటూ ఈడీ పిటిషన్

- పోటీగా కెవియట్ దాఖలుచేసిన బెంగాల్ రాష్ట్ర సర్కార్

న్యూఢిల్లీ: పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల సలహాలందించే వ్యూహ సంస్థ 'ఐప్యాక్'పై, ఐప్యాక్ డైరెక్టర్ ప్రతీక్ జైన్ నివాసాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆకస్మిక తనిఖీలు, సీఎం మమతా బెనర్జీ జోక్యం అంశం చివరకు సర్వోన్నత న్యాయస్థానానికి చేరింది. కోల్‌కతాలోని పలు ప్రాంతాల్లో ఇటీవల తమ విస్తృత తనిఖీల వేళ చట్టవ్యతిరేకంగా సీఎం మమత జోక్యంచేసుకుని కీలక ఆధారాలను వెంట తీసుకెళ్లారని, దర్యాప్తునకు ఆమె తీవ్ర ఆటంకం కల్గించారని పేర్కొంటూ సుప్రీంకోర్టులో శనివారం ఈడీ పిటిషన్ దాఖలుచేసింది. దీంతో ఈ అంశంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇవ్వొచ్చన్న ఆలోచనలతో బెంగాల్ ప్రభుత్వం వెనువెంటనే స్పందించింది. తమ వాదన వినకుండా ఏకపక్షంగా తమకు వ్యతిరేకంగా ఎలాంటి కఠిన ఉత్తర్వులు ఇవ్వొద్దని వేడుకుంటూ కెవియట్ పిటిషన్‌ను దాఖలుచేసింది.

దాడులు చేసిన ఈడీ అధికారులు ఎవరు?

ఐప్యాక్ చీఫ్ జైన్, ఆయన కార్యాలయాల్లో సోదాలు చేసిన ఈడీ అధికారుల వివరాలను ఆరా తీసే పనిలో బెంగాల్ పోలీసులు బిజీగా మారారు. ఈడీ అధికారులపై టీఎంసీ ప్రభుత్వం ఇచ్చిన ఫిర్యాదు మేరకు షేక్‌స్పియర్ సారణ్ పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. దీంతో సారణ్ స్టేషన్ పోలీసులను వెంటబెట్టుకుని డిప్యూటీ కమిషనర్ శనివారం ఐప్యాక్ చీఫ్ జైన్ ఇంటికొచ్చారు. 8వ తేదీన ఈడీ సోదాల వేళ నమోదైన సీసీటీవీ ఫుటేజీ, డీవీఆర్ రికార్డింగ్స్‌ను పట్టుకెళ్లారు. అక్కడి సెక్యూరిటీ, సిబ్బంది వాంగ్మూలాలను నమోదుచేశారు. సీసీటీవీ ఫుటేజీలో కన్పించే ఈడీ అధికారులను గుర్తించి వాళ్ల చిరునామాలకు పోలీస్‌లు నోటీస్‌లు పంపించనున్నారు.

నాగరికతకు నిలువెత్తు నిదర్శనం

- సోమనాథ్ ఆలయాన్ని కీర్తించిన ప్రధాని మోదీ
- శ్రీ సోమనాథ్ ట్రస్ట్ ఛైర్మన్ హోదాలో ఆలయ సందర్శన

వెరావల్(గుజరాత్): గతంలో విదేశీ రాజుల దండయాత్రల్లో పలుమార్లు ధ్వంసమైనాసరే తెగించి నిలబడిన భారతదేశ నాగరికతకు సోమనాథ్ ఆలయం నిదర్శనమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. మూడ్రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ శనివారం గిర్ సోమనాథ్ జిల్లాలోని ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని దర్శించుకున్నారు. శ్రీ సోమనాథ్ ట్రస్ట్ ఛైర్మన్ హోదాలో ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మోదీ తన సామాజిక మాధ్య 'ఎక్స్' ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు. '' నాగరికత, తెగువకు నిదర్శనంగా భాసిల్లుతున్న సోమనాథ్ ఆలయాన్ని దర్శించుకోవడం నిజంగా నాకు దక్కిన భాగ్యం. 1026లో తొలిదాడి మొదలు శతాబ్దాల కాలంలో ఎన్నో సార్లు విదేశీ రాజుల దాడులకు గురైనా సరే చెక్కుచెదరక భారతీయ నాగరికతా తెగువ నిదర్శనంగా నిలబడింది. ఇంతటి గొప్ప ఆలయంలోకి నాకు సాదర స్వాగతం పలికిన స్థానికులకు నా కృతజ్ఞతలు'' అని మోదీ అన్నారు. సోమనాథ్ ఆలయం తొలిసారిగా మొహమ్మద్ గజనీ సారథ్యంలో 1026 ఏడాదిలో దాడికి గురై 1,000 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సోమనాథ స్వాభిమాన్ పర్వ్ వేడుకల్లో పాల్గొనేందుకు మోదీ విచ్చేశారు. ఈ సందర్భంగా శ్రీ సోమనాథ్ ఆలయ ట్రస్ట్ చైర్మన్ హోదాలో సర్క్యూట్ హౌస్‌లో బోర్డ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, డెప్యూ సీఎం హర్ష్ సంఘ్వీ, ఇతర ట్రస్టీలు, అధికారులు పాల్గొన్నారు. వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చే వేలాది మంది భక్తులకు ఏమాత్రం అసౌకర్యం కల్గకుండా ఏర్పాట్లుచేయాలని అధికారులకు సూచించారు. ఆలయ ప్రాంగణంలో మరమ్మతుల, ఆధునీకరణ, మౌలికవసతుల మెరుగు తదితర పనుల పురోగతిపై సమీక్ష జరిపారు.

ఆకట్టుకున్న డ్రోన్ షో...

తర్వాత సాయంత్రం ఆలయం ప్రాంగణంలో ఓంకార మంత్రాన్ని పఠించే కార్యక్రమంలో పాల్గొన్నారు. తర్వాత రాత్రి చిమ్మచీకట్లో అరేబియా సముద్రంపై వినువీధిలో 3,000 చిన్నపాటి డ్రోన్లతో ఏర్పాటుచేసిన షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సౌర మండలం, సోమనాథ్ ఆలయం, భారీ శివలింగం, త్రిశూలం, ఢమరుకం ఆకృతుల్లో డ్రోన్లు ఎగిరి అందర్నీ సంభ్రమాశ్చర్యాలకు గురిచేశాయి. స్వాభిమాన్ పర్వ్ ఆదివారందాకా కొనసాగనుంది. ఆదివారం ఉదయాన్నే ఇక్కడ జరిగే శౌర్యయాత్రలో మోదీ పాల్గొంటారు. సోమనాథ్ ఆలయాన్ని కాపాడే క్రమంలో వీరమరణం పొందిన వాళ్లకు మోదీ నివాళులర్పిస్తారు. వీరుల త్యాగానికి ప్రతీకగా 108 అశ్వాలతో ర్యాలీ చేపట్టనున్నారు.

పలు కార్యక్రమాలతో మోదీ బిజీ..

తర్వాత మోదీ ఒక ప్రజాకార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత మోదీ రాజ్‌కోట్‌కు వెళ్తారు. అక్కడ కఛ్, సౌరాష్ట్ర ప్రాంతాల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన వైబ్రెంట్ గుజరాత్ రీజనల్ కాన్ఫరెన్స్ సదస్సులో ప్రసంగిస్తారు. తర్వాత అక్కడి పారిశ్రామిక ఉత్పత్తుల వస్తు ప్రదర్శనశాలను ఆవిష్కరిస్తారు. తర్వాత గుజరాత్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ ప్రాంగణంలో 14 గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ ఎస్టేట్‌లు, వైద్య ఉపకరణాల పార్క్ అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపన చేస్తారు. తర్వాత సాయంత్రం అహ్మదాబాద్ చేరుకుంటారు. అక్కడ సెక్టార్ 10ఏ నుంచి మహాత్మా మందిర్ వరకు నిర్మించిన అహ్మదాబాద్ మెట్రో ఫేస్2ను ప్రారంభిస్తారు.

సోమనాథ్ ఆలయ ప్రాంగణంలో త్రిశూలం, ఢమరుకంతో భక్తులకు మోదీ అభివాదం

నోబెల్ శాంతికి నేనే బెస్ట్: ట్రంప్

న్యూయార్క్/వాషింగ్టన్: గతేడాది నోబెల్ శాంతి బహుమతి తనకు దక్కలేదన్న అక్కసును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వెళ్లగక్కారు. అసలు ఆ పురస్కారానికి తనకంటే అర్హుడు చరిత్రలోనే మరెవరూ లేరని చెప్పుకున్నారు. వెనెజువెలా చమురు నిల్వలకు సంబంధించిన ప్రణాళికల గురించి చర్చించేందుకు చమురు, సహజవాయు కంపెనీల ఉన్నతాధికారులతో శుక్రవారం వైట్‌హౌస్‌లో జరిపిన సమావేశాన్ని ట్రంప్ ఇందుకు వేదికగా మార్చుకోవడం విశేషం. అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాకు ఏమీ చేయకపోయినా నోబెల్ శాంతి పురస్కారం దక్కిందంటూ ఈ సందర్భంగా ఆయన వాపోయారు. ''రెండోసారి అధ్యక్ష పీఠం ఎక్కాక కేవలం 8 నెలల వ్యవధిలోనే ప్రపంచ వ్యాప్తంగా ఏకంగా 8 అతి పెద్ద యుద్ధాలను ఆపాను. 36 ఏళ్లు, 32, 31, 28, 25 ఏళ్లుగా సాగుతున్న యుద్ధాలవి. తద్వారా లక్షలాది మంది ప్రజలు చనిపోకుండా కాపాడా''అన్నారు. అంతే కాదు, 'భారత్, పాకిస్తాన్ మధ్య పూర్తిస్థాయి యుద్ధం దిశగా వెళ్తున్న భారీ ఘర్షణను కూడా ఆపేశా'నని మరోసారి చెప్పుకున్నారు. రెండు అణ్వాయుధ దేశాల మధ్య యుద్ధాన్ని ఆపి లక్షలాదిగా ప్రాణ నష్టాన్ని నివారించినందుకు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇటీవల అమెరికా పర్యటన సందర్భంగా తనకు కృతజ్ఞతలు కూడా తెలిపారని గుర్తుచేశారు. భారత్, పాక్ మధ్య యుద్ధాన్ని ఆపానని ట్రంప్ చెప్పుకోవడం గత రెండు రోజుల్లో ఇది రెండోసారి. ''అసలు ఒబామాకు నోబెల్ పురస్కారం ఎందుకిచ్చారో ఇప్పటికీ కనీసం ఆయనకు కూడా తెలియదు. నాకు మాత్రం వాస్తవానికి నేను ఆపిన ప్రతి యుద్ధానికి ఒక నోబెల్ శాంతి బహుమతి చొప్పున ఇవ్వాలి''అని చెప్పుకున్నారు.

ఇరాన్‌లో నిరసనలు ఉధృతం

- ఉక్కుపాదంతో ఆందోళనను అణచేసేందుకు ఖమేనీ సర్కార్ యత్నం
- మూడో వారంలోకి అడుగుపెట్టిన ఆందోళనపర్వం
- దేశవ్యాప్తంగా ఇంటర్నెట్, ఫోన్‌లైన్లు బంద్!

టెహ్రాన్/దుబాయ్: నింగినంటుతున్న నిత్యావసర సరకుల ధరలు, పేదికకం, అవినీతి, అస్తవ్యస్త పాలనతో విసిగిపోయిన ఇరాన్ ప్రజల్లోంచి పెల్లుబికిన ఉద్యమాగ్ని మరింత ఎగసిపడుతోంది. రెండు వారాలుగా ఉద్యమిస్తున్న నిరసనకారుల శనివారం సైతం తమ ఆందోళనను కొనసాగించారు. ఉత్తర టెహ్రాన్‌లోని సాదత్ అబాద్ ప్రాంతంలో వేలాది మంది స్థానికులు రోడ్ల మీద కొచ్చి భారీ నిరసన ప్రదర్శన చేశారు. ఖమేనీ, ఆయన పాలన అంతమవ్వాలి అని నినదించారు. ఇస్ఫహాన్ నగరంలో ప్రభుత్వ కార్యాలయాలపైకి ఆందోళనకారులు గ్యాసోలిన్ బాంబులను విసిరేశారు. మహిళలు తమ హిజాబ్‌లను తొలగించి తగలబెట్టారు. నియంత పాలన నశించాలని నినదించారు. ఈ సందర్భంగా ఖమేనీ చిత్రపటానికి నిప్పంటించారు.

టెహ్రాన్‌లో ఆందోళనకారులు నిప్పంటించడంతో కాలిపోతున్న ఓ భవనం

అయితే ఆందోళనకారుల మధ్య సమన్వయాన్ని దెబ్బతీసేందుకు, తాజా సమాచారాన్ని కప్పిపుచ్చేందుకు, బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెంచేందుకు అయతొల్లా అలీ ఖమేనీ సారథ్యంలోని ఇరాన్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఇంటర్నెట్, ఫోన్ సేవలను స్తంభింపజేసింది. అయినాసరే ఆందోళనలు మరింత విస్తృతమవుతూ ఖమేనీ సర్కార్‌కు పెనుసమస్యగా మారాయి. దీంతో ఇరాన్ అటార్నీ జనరల్ మొహమ్మద్ మొవాహెదీ అజాద్ రంగంలోకి దిగి ఆందోళనకారులన తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ''ప్రభుత్వ వ్యతిరేక ర్యాలీలు, నిరసన కార్యక్రమాల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ అత్యంత కఠిన శిక్షలు విధిస్తాం. అలాంటి వాళ్లంతా దేవునికి శత్రువులే. వాళ్లకు మరణశిక్ష వేస్తాం''అని అన్నారు. మరోవైపు, ప్రభుత్వ వ్యతిరేక ర్యాలీల్లో ఇప్పటిదాకా 551 మంది చనిపోయినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోందని ఐక్యరాజ్యసమితి తెలిపింది.

హింసిస్తే దాడులు చేస్తా: ట్రంప్

ఇరాన్‌లో నిరసనకారులకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శనివారం తన మద్దతు మరోసారి ప్రకటించారు. ''శాంతియుతంగా నిరసన ప్రదర్శనలు చేస్తున్న ఇరాన్ ప్రజలపై ఖమేనీ ప్రభుత్వం విచక్షణారహితంగా బుల్లెట్ల వర్షం కురిపిస్తోంది. ఆందోళనలను అణిచివేసే క్రమంలో నిరసనకారులను పొట్టనబెట్టుకుంటోంది. ఇది ఇలాగే కొనసాగితే అమెరికా దళాలు రంగంలోకి దిగడం ఖాయం''అని ట్రంప్ అన్నారు.

ఉధృతంచేయండి: యువరాజు పిలుపు

ఇస్లామిక్ విప్లవం తర్వాత దేశాన్ని వీడిన ఇరాన్ యువరాజు రెజా పహ్లవీ శనివారం ఆందోళనకారులకు తాజాగా మరో సందేశం పంపించారు. ''అందరూ జాతీయ జెండాలు, చిహ్నాలతో వీధుల్లోకి వచ్చేయండి. శనివారం, ఆదివారం సైతం ఆందోళన కార్యక్రమాలు చేపట్టండి. కేవలం వీధుల్లోకి వస్తే సరిపోదు. నగరాల కూడళ్లను ఆక్రమించండి. నేను కూడా ఉద్యమకారునిగా మారతా. త్వరలోనే మాతృభూమిపై అడుగుపెడతా''అని వీడియో సందేశంలో పహ్లవీ పేర్కొన్నారు.

నారీ నిరసన... కొత్తగా

టెహ్రాన్: ఇరాన్‌లో అయొతొల్లా అలీ ఖమేనీ సారథ్యంలో 1979లో ఉవ్వెత్తున ఎగసిపడిన ఇస్లామిక్ చైతన్యవిప్లవంలో మహిళా హక్కులు మాడిమసైపోయినందుకు తీవ్ర నిరసనగా నేడు మహిళాలోకం కొత్త తరహాలో ఉద్యమిస్తోంది. ఖమేనీ ఫొటోకు నిప్పుపెట్టి ఆ తర్వాత తగలబడిపోతున్న అదే ఫోటోతో తమ సిగరెట్‌ను అంటించుకుంటూ అతివలు తమలోని నిరసనజ్వాలలను జనానికి తెలియజేస్తున్నారు. అనూహ్యంగా పెరిగిన ద్రవ్యోల్బణం, అవినీతి, అసమర్థ, అస్తవ్యస్త పాలనతో విసిగిపోయిన ఇరాన్ ప్రజలు గత కొద్దిరోజులుగా వీధుల్లోకి వచ్చి ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు చేస్తుండటం తెల్సిందే. వీటికితోడు మహిళాలోకం చేస్తున్న ఈ నయా నిరసనకు ఆన్‌లైన్ వేదికలు జై కొట్టాయి.

భాగస్వామికీ పింఛన్

కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు సూచన

న్యూఢిల్లీ: ఓ విశ్రాంత ప్రభుత్వోద్యోగి సహజీవన భాగస్వామికి కూడా పింఛను ఇచ్చే విషయాన్ని పరిశీలించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి ఢిల్లీ హైకోర్టు సూచించింది. భాగస్వామితో పాటు వారి పిల్లలను కూడా పింఛను చెల్లింపుల్లో, ప్రభుత్వ వైద్య సేవలు పొందే అంశంలో భాగస్వాములను చేయాలని పేర్కొంది. న్యాయమూర్తులు జస్టిస్ నవీన్ చావ్లా, జస్టిస్ మధు జైన్‌ల ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. సదరు ఉద్యోగి 2012లో రిటైరయ్యారు. సహజీవనం విషయాన్ని దాచారంటూ ఆయనకు నెలవారీ పింఛనుతోపాటు గ్రాట్యుటీ బెనిఫిట్లలో 50 శాతం మేరకు శాశ్వతంగా కోత విధిస్తూ సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ 2018లో ఆదేశాలిచ్చింది. వాటిని పక్కన పెడుతున్నట్టు ధర్మాసనం పేర్కొంది. ఉద్యోగి తన 40 ఏళ్ల సహజీవన భాగస్వామ్యాన్ని ఏనాడూ దాచలేదని అభిప్రాయపడింది. పైగా భాగస్వామి, పిల్లల పేర్లను తన కుటుంబీకుల జాబితాలో చేర్చేందుకు ప్రయత్నించడాన్ని తీవ్ర దుష్ప్రవర్తనగా పరిగణించడం దారుణమని పేర్కొంది. నిలిపేసిన పెన్షన్, గ్రాట్యుటీ మొత్తాలను 6 శాతం వడ్డీతో కలిపి మరీ తక్షణం చెల్లించాలని ఆదేశించింది. భార్య విడాకులిచ్చేందుకు నిరాకరించి తనకు దూరమైన కారణంగా 1983 నుంచి తాను మరో మహిళతో సహజీవనం చేస్తున్నట్టు పిటిషనర్ పేర్కొన్నారు. ''కానీ భార్యాపిల్లలకు అన్యాయం చేశానంటూ 1990లో తనపై అకారణంగా శాఖాపరమైన విచారణ జరిపారు. రిటైర్మెంట్‌కు ముందు 2011లో నాపై మరో క్రమశిక్షణ విచారణ జరిపారు. నా భాగస్వామికి, పిల్లలకు డిప్లమాటిక్ పాస్‌పోర్టుల కోసం దరఖాస్తు చేసే క్రమంలో తప్పుడు సమాచారమిచ్చినట్టు అభియోగాలు మోపారు''అని వాపోయారు. ఈ ఉదంతంలో పిటిషనర్ ఎక్కడా ఏ విషయమూ దాచలేదని ధర్మాసనం స్పష్టం చేసింది.

Gowtham Buddha said,

'I want a handful of mustard seeds.'

Section B(Grammar and Vocabulary)

(Question 18) Combine each pair of the following sentences using 'who/whose/whom/which/that:

1. He is the new principal. I worked with him before. (whom)
2. I read a book yesterday. It is very informative. (which)
3. A man takes away another man's freedom. He is a prisoner of hatred. (who)
4. Lencho prayed to God. His eyes see into our minds. (whose)
5. The house was the only one in the entire valley. It sat on the crest of a low hill. (which)
6. Lencho knew his fields intimately. He had done nothing else but look at the sky. (who)
7. The boys were exposing themselves to the rain. They ran out to collect the frozen pearls. (who)
8. Lencho was an ox of a man. He was working like an animal in the fields. (who)
9. One of the employees was a postman. He went to his boss laughing heartily. (who)

Answers:

1. He is the new principal whom I worked with before.
2. Yesterday, I read a book which is very informative.
3. A man who takes away another man's freedom is a prisoner of hatred.
4. Lencho prayed to God whose eyes see into our minds.
5. The house which was the only one in the entire valley is on the crest of a low hill.
6. Lencho, who knew his fields intimately, had done nothing else but look at the sky.
7. The boys who were exposing themselves to the rain, ran out to collect the frozen pearls.
8. Lencho, who was an ox of a man, was working like an animal in the fields.
9. One of the employees who was a postman went to his boss laughing heartily.

(Question 19) Change the following sentences into Passive Voice:

1. Sheela has prepared tasty dishes.
2. The teacher appreciated my success.
3. Siddhu can drive a car.
4. The woman was preparing supper.
5. The principal has signed the documents.

Answers:

1. Tasty dishes have been prepared by Sheela.
2. My success was appreciated by the teacher.
3. A car can be driven by Siddhu.
4. Supper was being prepared by the woman.
5. The documents have been signed by the principal.

(Question 20) Change the following sentences into Reported Speech:

1. The patient said to the doctor," I have bought the medicines."
2. Gowtham Buddha said, "I want a handful of mustard seeds."
3. The teacher said to the students, 'How did you write the exam?'
4. Lemov said, "I am getting a noise in my ears from excitement."
5. Valli said to the conductor, "Give me a ticket to the town."

Answers:

1. The patient told the doctor that he/she had bought the medicines.
2. Gowtham Buddha said that he wanted a handful of mustard seeds.
3. The teacher asked the students how they had written the exams.
4. Lemov said that he/she was getting a noise in his/her ears from excitement.
5. Valli asked the conductor to give her a ticket to the town.

(Question 21) Fill in the blanks with suitable prepositions:

1. The baker collected his bills _____the end of the month. (with, at, in)
2. The aeroplane had no lights ________ its wings. (for, on, by)
3. This book consists _____ forty pages. (off, of, with)
4. Your success depends ______ your hardwork. (of, for, on)
5. She applied _______ a job in collector's office. (for, with, at)

Answers:

1) at 2) on 3) of 4) on 5) for

(Question 22) Editing a passage:

1. I was still a thief when I <u>meet</u> (a) Anil. And though only 15, I was a fairly <u>successfully</u> (b) hand. Anil was watching <u>the</u> (c) wrestling match when I approached him. <u>His</u> (d) was about 25 a tall, lean fellow.
2. The bus <u>rolls</u> (a) on now cutting across a bare landscape, now rushing <u>down</u> (b) a tiny Hamlet or past <u>a</u> (c) odd wayside shop. Sometimes the bus seemed on the point of gobbling <u>to</u> (d) other vehicle.

Answers:

1. a) met b) successful c) a d)he
2. a) rolled b) through c) an d) up

(Question 23) Fill in the blanks with suitable articles:

1. I could not see ___black aeroplane.
2. The guard gave green signal and ______ train pulled out.
3. Students need to fill out _____ application form to join the course.
4. He goes to _______theatre once a month.
5. The landlord and his wife were up very early in _____ morning.
6. She uttered _____ cry of joy.

Answers:

1) the 2) the 3) an 4) the
5) the 6) a

(Question 24) Change into repeated action in the past using 'used to/would'

1. When I was a child, I played cricket every evening.
2. In my school days, our teachers felt happy teaching us.
3. When we were young, we believed there were ghosts.
4. My uncle spent his holidays by the sea.
5. When she was a student, she loved music very much.
6. In his childhood, he swam in the river every morning.

Answers:

1. WhenI wasa child, I would/used to play cricket every day.
2. In my school days, our teachers used to feel happy teaching us.
3. When we were young, we used to believe there were ghosts.
4. My uncle would/used to spend his holidays by the sea.
5. When she was a student, she used to love music very much.
6. In his childhood, he would/used to swim in the river every morning.

(Question 25) Rewrite the sentences into a single sentence using Noun-modifiers

1. I bought a mobile. It is an Android mobile and is red in colour.
2. She wore a saree. It is a Kancheepuram saree. It is blue in colour.
3. Suresh went to a house. It was decorated beautifully.
4. He made a short speech. The speech was interesting.
5. I bought a boat. It is a big one. It is a motor boat.
6. He made a speech. It was an inspiring speech. It was a long speech.

Answers:

1. I bought a red Android mobile phone.
2. She wore a blue Kancheepurm saree.
3. Suresh went to a beautifully decorated house.
4. He made a short interesting speech.
5. I bought a big motor boat.
6. He made a long inspiring speech.

(Question 26) Give a suitable advice for the situations given below

1.Your friend is interested in computers. Advise him to join a computer course.
2.Your brother is always biting nails. Advise him not to do it.
3.Your friend is coming on a bicycle to school. Suggest him/her to continue for good health.

Answers:

1. You should join a computer course.
2. You should not bite nails.
3. You should continue coming to school on bicycle.

Continued on next page..

(Question 27) Read the following paragraphs and write the synonyms of the underlined words, choosing the words given in the box .

1. | *creativity, end of life, good-looking, despair, fortunately* |
|---|

I finished my poem, and it was beautiful (a)! It was about a mother duck and a father swan with three baby ducklings who were bitten to death (b) by the father because they quacked too much. Luckily (c), Mr Keesing took the joke the right way. He read the ingenuity originality and inventiveness (d), adding his own comments, and to several other classes as well.

2. | *sharply, inviting, in front of, come down* |
|---|

His parents and his brothers and sister had landed (a) on this green flooring ahead of (b) him. They were beckoning (c) to him, calling shrilly. (d) He dropped his legs to stand on the green sea. His legs sank into it.

3. | *face, particularly, completed, characteristics, lean* |
|---|

Max was slender (a), a little less than tall, with features (b) that suggested slightly the crafty, pointed countenance (c) of a fox. There was about him - aside from the gun - nothing especially (d) menacing.

Answers:

1. a) good-looking b) end of life
   c) fortunately d) creativity
2. a) came down b) in front of
   c) inviting d) sharply
3. a) lean b) characteristics
   c) face d) particularly

(Question 28) Read the following paragraph and write the antonyms of the underlined words

1. When I casually mentioned this to a friend (a), he has casually replied (b) that I had better get one in the Tigris marshes, for there they were as common (c) as mosquitoes, and were often tamed by the Arabs. We were going to Basra to the Consulate-General to collect (d) and answer our mail from Europe.
2. Kisa Gotami became weary and hopeless (a) and sat down at the wayside watching the lights of the city, as they flickered up and were extinguished again. At last, the darkness of the night reigned everywhere. (b) And she considered the fate of men that their lives flicker up and are extinguished again. And she thought to herself, "How selfish am I in my grief! Death (c) is common to all; yet in this valley of desolation, there is a path that leads him to immortality who has surrendered all selfishness. (d)
3. He escaped easily enough (a) from the boys who followed (b) his footprints in London. But his adventures were by no means over. He had chosen a bad (c) time of the year to wander about London without clothes. It was mid-winter. The air was bitterly cold (d) and he could not do without clothes.

Answers:

1. a) enemy / foe b) enquired / asked
   c) special d) disperse
2. a) hopeful b) nowhere
   c) birth /life d) selflessness
3. a) insufficient b) led
   c) good d) hot

(Question 29) Fill the blanks with the right form of words given in the brackets.

1. We just get along somehow, my angel, thanks to your prayers, and so on. Sit down, please do. Now, you know, you shouldn't ____________(a) (forget/forgetfulness/ forgetful) all about your_____________ (b) (neighbourhood/ neighbours/ neighbouring), my darling.
2. The fiercely __________ (independence, independent, independently) people of Coorg are_______________ (possibly, possible, possibility) of Greek or Arabic descent. As one story_________(go, goes, went) a part of Alexander's army moved south along the coast and settled when return became ___________(impractically, impractice, impractical).
3. Poor Kisa Gotami now went from house to house, and the people______ (a) (pity/ pitied/pitiable) her and said, "Here is mustard seed; take it!" But when she asked, "Did a son or daughter, a father or mother_____ (b)(deadly/die/death) in your family?" they answered her, "Alas! the living are few, but the dead are many. Do not remind us of our deepest grief." And there was no house but some beloved one had died in it.

Answers:

1. a) forget b) neighbourhood
2. a) independent b) possibly
   c) goes d) impractical
3. a) pitied b) die

(Question 30) Complete the words with correct Prefixes and Suffixes given in the brackets

1. She calculated and recalculated, planned and__________planned. (re, dis)
2. The Buddhist ascetic felt sleepy during medita_________ (tions, sions).
3. Freedom is ____divisible. (un-, in-)
4. I finished my poem, and it was beauty______. (ful/full)
5. He totally ______understood what I said. (mis, dis)
6. I am surprised this phone is still function ________ (al/el)

Answers:

1) re 2) tions 3) in
4) ful 5) mis 6) al

(Question 31) Find the wrongly spelt word and write the correct spelling

1. pledge, inagaration, courage, obligation
2. compulsive, barrage, apparantly, windshield
3. ingenuity, prosperus , emperor, accustomed
4. conductor, supper, accompanied, prejudise
5. sentence, resiliance, humanity, thousand
6. beverage, beautiful, distance, officeals

Answers:

1) inauguration 2) apparently
3) prosperous 4) prejudice
5) resilience 6) officials

(Question 32) (1) Read the following dictionary entry of the word given below.

squirm /skwɜːm $ skwɜːrm/ *v* [I] **1** to twist your body from side to side because you are uncomfortable or nervous, or to get free from something which is holding you; **wriggle**: *Christine squirmed uncomfortably in her chair. | The boy tried to squirm free.* **2** to feel very embarrassed or ashamed: [+with] *He made me squirm with embarrassment.* —**squirm** *n* [singular]

Now, answer the following questions.

i) What is the part of speech of the word 'squirm'?
ii) Pick one sentence with the word 'squirm' used in it.

Answers:

i) Verb *ii)* The boy tried to squirm free

(Question 33) Use the following expressions in sentences of your own.

1. *i)* Phrasal verb: make up for
   ii) Idiomatic expression: quaking in the boots
2. *i)* phrasal verb : move up
   ii) idiomatic expression : caught my eye
3. *i)* Phrasal verb: ramble on
   ii) Idiomatic expression: for ages .

Answers:

1. *i)* The businessman is trying to make up for his loss.
   ii) Before the announcement of results, students usually quake in their boots.
2. *i)* After passing my 10th exams, I will move up to Intermediate.
   ii) When I went to the zoo, many beautiful birds caught my eye.
3. *i)* When you speak on a topic, don't ramble on.
   ii) Social evils have been going on in India for ages.

(Question 34) Match the following

1. **Part- A** **Part - B**

i) get along with ( ) **a)** to take care of
ii) stay in ( ) **b)** remain quiet
iii) look after ( ) **c)** stay in doors
iv) calm down ( ) **d)** have a good relation with

Answers:

i) d *ii)* c *iii)* a *iv)* b

C. Bhagya Sekhar Reddy
SA, English
Govt. High School
Chandragiri, Tirupati Dt

Daily Quiz 11

సమాధానాలు రాయడానికి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

1. **Choose the opposite of the underlined word in the list below from the given options.**
   She gave a startled cry and took her hand away.
   (A) Frightened (B) Shocked
   (C) Surprised (D) Unconcerned
2. **The word 'indeed' is used to:**
   (A) Qualifying (B) Sequencing
   (C) Emphasizing (D) Comparing
3. **Fill in the blank with appropriate option.**
   All teachers liked Amith because she was the __ student in class.
   (A) more studious (B) most studious
   (C) studious (D) not studious
4. **Choose the suitable question for the given sentence:**
   "He drank coffee twice a day."
   (A) How did he drink coffee?
   (B) How often did he drink coffee?
   (C) How does he drink coffee?
   (D) Where did he drink coffee?
5. **Identify the sentence pattern of the sentence below from the options given.**
   My father presented me a watch.
   (A) SVOC (B) SVOA
   (C) SVDIOIO (D) SVIODO

సెమీ ఫైనల్లో సింధు పరాజయం

మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు సెమీ ఫైనల్లో ఓటమిపాలైంది. కౌలాలంపూర్ వేదికగా శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీస్‌లో ప్రపంచ 18వ ర్యాంకర్ సింధు 16-21, 15-21తో ప్రపంచ రెండో ర్యాంకర్ వాంగ్ జి యి (చైనా)చేతిలో ఓడింది. గాయం నుంచి కోలుకొని ఈ టోర్నీ బరిలోకి దిగిన సింధు... తొలి గేమ్‌లో మంచి పోరాటం కనబర్చినా గెలవలేకపోయింది. ఇక రెండో గేమ్‌లో ఒక దశలో 11-6తో ఆధిక్యంలో ఉన్న తెలుగమ్మాయి... దాన్ని కాపాడుకోలేకపోయింది. కీలక సమయాల్లో అనవసర తప్పిదాలతో ప్రత్యర్థికి కోలుకునే అవకాశం ఇచ్చింది. ఈ ఫలితంతో టోర్నీలో భారత్ పోరాటం ముగిసినట్లైంది. 'రెండో గేమ్‌లో మంచి స్థితిలో ఉన్నప్పటికీ దాన్ని వినియోగించుకోలేకపోయా. చిన్న తప్పిదం వల్ల ప్రత్యర్థికి వీలు చిక్కింది. ఈ టోర్నీ బాగా సాగింది. సీజన్ ఆరంభంలో మంచి ప్రదర్శన కనబర్చగలిగాను. వచ్చే వారం ఇండియా ఓపెన్ సూపర్-750 టోర్నీ బరిలోకి దిగుతా. గాయం నుంచి తిరిగి కోలుకొని ఆడటం అంత సులువైన విషయం కాదు' అని సింధు పేర్కొంది.

భారత్ X న్యూజిలాండ్

- నేడు తొలి వన్డే
- జోరు మీదున్న గిల్ బృందం
- మ.1.30 నుంచి స్టార్ స్పోర్ట్స్, హాట్‌స్టార్‌లలో ప్రత్యక్ష ప్రసారం

గిల్

వడోదర: అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక వైపు వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ సాగుతుండగా...మరో వైపు కొద్ది రోజుల్లో టి20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. ఇలాంటి స్థితిలో ప్రస్తుతం వన్డే సిరీస్‌లకు చెప్పుకో దగ్గ ప్రాధాన్యత లేదు. కానీ కేవలం ఇద్దరు బ్యాటర్లు భారత వన్డే మ్యాచ్‌లను ఆసక్తికరంగా మారుస్తున్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఇటీవలి ప్రదర్శన అభిమానులకు ఆనందం పంచింది. ఆస్ట్రేలియాలో రోహిత్ చెలరేగిపోగా, దక్షిణాఫ్రికాపై కోహ్లి సత్తా చాటాడు. కెప్టెన్‌గా శుబ్‌మన్ గిల్ మళ్లీ వన్డే సిరీస్‌లో జట్టును నడిపించేందుకు సిద్ధమయ్యాడు. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా నేడు జరిగే తొలి పోరులో ఇరు జట్లు తలపడనున్నాయి. స్వదేశంలో దక్షిణాఫ్రికాపై సిరీస్ గెలిచి టీమిండియా ఫామ్‌లో ఉండగా... న్యూజిలాండ్ టీమ్‌లో అనుభవలేమి స్పష్టంగా కనిపిస్తోంది. కొటాంబి స్టేడియంలో ఇదే తొలి పురుషుల క్రికెట్ మ్యాచ్ కావడం విశేషం. ఇప్పటి వరకు ఈ మైదానంలో రెండు మహిళల వన్డేలు జరగ్గా, రెండు సార్లూ పేస్ బౌలింగ్‌కు పిచ్ అనుకూలించింది. ఈ సారి అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌కు సమంగా అనుకూలించే చక్కటి పిచ్ కనిపిస్తోంది. మ్యాచ్ రోజు వర్ష సూచన లేదు.

> నాకు ఏం రాసి పెట్టి ఉంటే అదే జరుగుతుంది. నేను ప్రస్తుతం ఎక్కడ ఉండాలో అక్కడే ఉన్నా. నేను వర్తమానంలో జీవించేవాడిని. అప్పుడు అంతా బాగానే అనిపిస్తుంది. ఏ ఆటగాడైనా దేశం తరఫున అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలనే భావిస్తాడు. సెలక్టర్లు వారి నిర్ణయం వారు తీసుకున్నారు.
>
> **టి20 వరల్డ్ కప్‌లో చోటు కోల్పోవడంపై గిల్ వ్యాఖ్య**

అయ్యర్ పునరాగమనం...

దక్షిణాఫ్రికాతో సిరీస్‌కు గాయంతో దూరమైన గిల్ మళ్లీ సారథిగా బరిలోకి దిగుతుండటంతో జైస్వాల్‌కు తుది జట్టులో చోటు లేదు. ఆస్ట్రేలియా గడ్డపై ఫీల్డింగ్‌లో గాయపడి కోలుకున్న అనంతరం శ్రేయస్ అయ్యర్ ఇప్పుడే మళ్లీ అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్నాడు. ఇక విజయ్ హజారే టోర్నీలో రెండేసి వన్డేలు ఆడిన కోహ్లి, రోహిత్ దూకుడు మీదున్నారు. మరో సారి సిరీస్‌కు వీరిద్దరే ప్రధాన ఆకర్షణ కానున్నారు. ఆల్‌రౌండర్లుగా జడేజా, సుందర్ ఖాయం కాగా... ప్రధాన స్పిన్నర్‌గా కుల్దీప్‌దే బాధ్యత. రాహుల్ కీపర్‌గా ఉంటాడు కాబట్టి మరోసారి పంత్‌కు నిరాశే. సిరాజ్ జట్టులోకి రావడంతో ప్రసిధ్ స్థానంలో అతను ఆడటం లాంఛనమే. మొత్తంగా ఎప్పటిలాగే మన జట్టు అత్యంత పటిష్టంగా కనిపిస్తోంది.

బ్రేస్‌వెల్

అనుభవలేమితో...

న్యూజిలాండ్ జట్టులోని 15 మంది సభ్యుల బృందంలో 8 మంది ఇప్పటి వరకు భారత గడ్డపై ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు! ఇద్దరు అసలు అంతర్జాతీయ మ్యాచ్‌లే ఆడలేదు. ఒకరు కేవలం టి20ల్లోనే ఆడగా, ఐదుగురు పది లోపు వన్డేలే ఆడారు. వేర్వేరు కారణాలతో అనుభవజ్ఞులైన శాంట్నర్, హెన్రీ, చాప్‌మన్, రూర్కీ, లాథమ్, విలియమ్సన్ జట్టుకు దూరమయ్యారు. ఇలాంటి టీమ్ భారత్‌కు ఏమాత్రం పోటీనిస్తుందనేది సందేహమే. టీమ్ కెప్టెన్‌గా ఉన్న బ్రేస్‌వెల్ రెండేళ్ల క్రితం హైదరాబాద్‌లో 350 పరుగుల ఛేదనలో 78 బంతుల్లో 140 పరుగులు చేసి చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడాడు. నాటి ఇన్నింగ్స్‌నుంచి అతనితో పాటు జట్టు ఏమైనా స్ఫూర్తి పొందుతుందేమో చూడాలి. 2024లో టెస్టుల్లో భారత్ కోట బద్దలు కొట్టిన న్యూజిలాండ్ ఇప్పటి వరకు ఇక్కడ వన్డే సిరీస్ గెలవలేదు.

హర్మన్‌ప్రీత్ సింగ్ మెరుపులు

ముంబై గెలుపు బోణీ • 50 పరుగులతో ఢిల్లీ చిత్తు • నాట్ సీవర్ అర్ధ సెంచరీ

ముంబై: ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ముంబై ఇండియన్స్ డబ్ల్యూపీఎల్ రెండో మ్యాచ్‌లో బోణీ కొట్టింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో 50 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై జయభేరి మోగించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 195 పరుగులు చేసింది. ఓపెనర్లు అమేలియా (0), కమలిని (16) విఫలమవగా... కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (42 బంతుల్లో 74 నాటౌట్; 8 ఫోర్లు, 3 సిక్స్‌లు), నాట్ సీవర్ బ్రంట్ (46 బంతుల్లో 70; 13 ఫోర్లు) అర్ధ సెంచరీలతో అదరగొట్టారు. ముందుగా 32 బంతుల్లో నాట్ సీవర్, తర్వాత 34 బంతుల్లో హర్మన్ అర్ధ సెంచరీలను పూర్తి చేసుకున్నారు. ఇద్దరు కలిసి మూడో వికెట్‌కు 66 పరుగులు జోడించారు. తర్వాత నికొలా కేరీ (12 బంతుల్లో 21; 4 ఫోర్లు) అండతో హర్మన్ నాలుగో వికెట్‌కు కేవలం 25 బంతుల్లోనే 53 పరుగులు జతచేయడంతో భారీ స్కోరు సాధ్యపడింది. తర్వాత కష్టసాధ్యమైన లక్ష్యాన్ని ఛేదించేందుకు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ 19 ఓవర్లలో 145 పరుగులకే ఆలౌటైంది. నిజానికి 7 ఓవర్లు ముగిసేసరికి 46 పరుగుల వద్ద 5 వికెట్లను కోల్పోయినపుడే క్యాపిటల్స్ కథ ముగిసింది. జట్టు సభ్యులంతా విఫలమైన చోట మిడిలార్డర్ బ్యాటర్ షినెల్ హెన్రీ (33 బంతుల్లో 56; 5 ఫోర్లు, 3 ఫోర్లు) ఒంటరిగా పోరాడింది. సహచరుల్లో ఏ ఒక్కరు కూడా 15 పరుగులైనా చేయలేకపోయారు. నికొలా కేరీ (3/37), అమేలియా కెర్ (3/24) ప్రత్యర్థిని దెబ్బ తీశారు.

స్కోరు వివరాలు

ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్: అమేలియా (సి) లిజెలీ (బి) హెన్రీ 0; కమలిని (సి) లిజెలీ (బి) నందని 16; నాట్ సీవర్ (సి) జెమీమా (బి) శ్రీచరణి 70; హర్మన్‌ప్రీత్ నాటౌట్ 74; నికొల (బి) నందని 21; సజన నాటౌట్ 5; ఎక్స్‌ట్రాలు 9; **మొత్తం (20 ఓవర్లలో 4 వికెట్లకు) 195. వికెట్ల పతనం:** 1–2, 2–51, 3–117, 4–170. **బౌలింగ్:** మరిజాన్ కాప్ 4–0–27–0, హెన్రీ 3–0–32–1, శ్రీచరణి 4–0–45–1, నందని శర్మ 3–0–26–2, స్నేహ్ రాణా 3–0–32–0, మిన్నుమణి 3–0–29–0.

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: లిజెలీ (సి) షబ్నిమ్ (బి) నాట్ సీవర్ 10; షఫాలీ (బి) కేరి 8; వోల్వార్డ్ (బి) కేరి 9; జెమీమా (సి) కమలిని (బి) షబ్నిమ్ 1; మరిజాన్ (సి) ఖేమ్నార్ (బి) కేరి 10; నికీ ప్రసాద్ (బి) అమెలియా 12; హెన్రీ (సి) కేరి (బి) అమెలియా 56; స్నేహ్ రాణా (సి) కేరి (బి) నాట్ సీవర్ 11; మిన్ను మణి (సి) కమలిని (బి) అమెలియా 7; శ్రీచరణి నాటౌట్ 10; నందని (సి) అమన్‌జోత్ (బి) సంస్కృతి 0; ఎక్స్‌ట్రాలు 11; **మొత్తం (19 ఓవర్లలో ఆలౌట్) 145. వికెట్ల పతనం:** 1–15, 2–32, 3–33, 4–33, 5–46, 6–86, 7–108, 8–133, 9–136, 10–145. **బౌలింగ్:** షబ్నిమ్ 4–0–14–1, నాట్ సీవర్ 3–0–29–2, నికొల కేరి 4–0–37–3, అమెలియా కెర్ 4–0–24–3, త్రివేణి 1–0–12–0, అమన్‌జోత్ 2–0–17–0, సంస్కృతి 1–0–9–1.

హర్మన్‌ప్రీత్

నేటి డబ్ల్యూపీఎల్ షెడ్యూల్: గుజరాత్ జెయింట్స్ x ఢిల్లీ క్యాపిటల్స్ రా.7:30 నుంచి స్టార్ స్పోర్ట్స్, హాట్ స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

గుజరాత్‌ను గెలిపించిన గార్డ్‌నర్, వేర్‌హామ్

10 పరుగులతో యూపీ పరాజయం • లిచ్‌ఫీల్డ్ మెరుపులు వృథా

ముంబై: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) సీజన్‌ను గుజరాత్ జెయింట్స్ విజయంతో ప్రారంభించింది. చివరి వరకు పోరాడిన యూపీ వారియర్స్ లక్ష్యానికి చేరువగా మాత్రమే రాగలిగింది. శనివారం జరిగిన భారీ స్కోర్ల మ్యాచ్‌లో గుజరాత్ 10 పరుగుల తేడాతో వారియర్స్‌పై గెలుపొందింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. ఓపెనర్ సోఫీ డివైన్ (20 బంతుల్లో 38; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), అనుష్క శర్మ (30 బంతుల్లో 44; 7 ఫోర్లు) ఆరంభం నుంచే ధాటిని కొనసాగించారు. తర్వాత కెప్టెన్ యాష్లే గార్డ్‌నర్ (41 బంతుల్లో 65; 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) వేగవంతమైన ఫిఫ్టీతో పరుగుల జోరును అమాంతం పెంచింది. ఆఖర్లో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' జార్జియా వేర్‌హమ్ (10 బంతుల్లో 27 నాటౌట్; 1 ఫోర్, 3 సిక్స్‌లు) భారీ షాట్లతో విరుచుకుపడటంతో గుజరాత్ 200 పైచిలుకు స్కోరు చేసింది. అనంతరం కష్టమైన లక్షాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన యూపీ వారియర్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 197 పరుగులు చేసి ఓడింది. ఓపెనర్ కిరణ్ నవ్‌గిరే (1) అవుటైనా... కెప్టెన్ మెగ్‌లానింగ్ (27 బంతుల్లో 30; 5 ఫోర్లు) అండతో ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (40 బంతుల్లో 78; 8 ఫోర్లు, 5 సిక్స్‌లు) లక్ష్య ఛేదనకు అవసరమైన వేగంతో పరుగులు సాధించింది. కానీ తక్కువ వ్యవధిలో లానింగ్, హర్లీన్ (0), దీప్తి శర్మ (1) అవుట్ కావడం దెబ్బ తీసింది. శ్వేత సెహ్రావత్ (25; 1 ఫోర్, 3 సిక్స్‌లు), డాటిన్ (12), సోఫీ ఎకిల్‌స్టోన్ (11)లు సైతం పెద్దగా నిలబడలేకపోయారు. ఆఖర్లో ఆశా శోభన (10 బంతుల్లో 27 నాటౌట్; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) చెలరేగినా అప్పటికే ఆలస్యమైంది.

స్కోరు వివరాలు

గుజరాత్ జెయింట్స్ ఇన్నింగ్స్: బెత్ మూనీ (బి) ఎకిల్‌స్టోన్ 13; సోఫీ డివైన్ (సి) లిచ్‌ఫీల్డ్ (బి) శిఖా 38; అనుష్క (సి) హర్లీన్ (బి) డాటిన్ 44; ఆష్లే గార్డ్‌నర్ (బి) ఎకిల్‌స్టోన్ 65; జార్జియా వేర్‌హమ్ నాటౌట్ 27; ఫుల్‌మలి నాటౌట్ 14; ఎక్స్‌ట్రాలు 6; **మొత్తం (20 ఓవర్లలో 4 వికెట్లకు) 207. వికెట్ల పతనం:** 1–41, 2–55, 3–158, 4–173. **బౌలింగ్:** క్రాంతి గౌడ్ 3–0–30–0, శిఖా పాండే 3–0–29–1, డాటిన్ 4–0–47–1, దీప్తి శర్మ 3–0–32–0, సోఫీ ఎకిల్‌స్టోన్ 4–0–32–2, ఆశా శోభన 3–0–36–0.

యూపీ వారియర్స్ ఇన్నింగ్స్: నవ్‌గిరే (బి) రేణుక 1; లానింగ్ (ఎల్బీ) (బి) వేర్‌హమ్ 30; లిచ్‌ఫీల్డ్ (సి) ఫుల్‌మలి (బి) డివైన్ 78; హర్లీన్ (సి) అండ్ (బి) వేర్‌హమ్ 0; దీప్తిశర్మ (సి) అండ్ (బి) రేణుక 1; శ్వేత (బి) రాజేశ్వరి 25; డాటిన్ (సి) ఫుల్‌మలి (బి) గార్డ్‌నర్ 12; సోఫీ ఎకిల్‌స్టోన్ (సి) కాశ్వీ (బి) డివైన్ 11; శోభన నాటౌట్ 12; శిఖా పాండే నాటౌట్ 1; ఎక్స్‌ట్రాలు 11; **మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 197. వికెట్ల పతనం:** 1–3, 2–73, 3–73, 4–74, 5–143, 6–150, 7–167, 8–182. **బౌలింగ్:** రేణుక 4–0–25–2, కాశ్వీ గౌతమ్ 4–0–38–0, సోఫీ డివైన్ 4–0–55–2, గార్డ్‌నర్ 3–0–37–1, వేర్‌హమ్ 4–0–30–2, రాజేశ్వరి 1–0–7–1.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

సాక్షి సినిమా

ఒక్కరోజుకే అందరికీ నచ్చదు

- మారుతి

• రిద్ధీ కుమార్, నిధీ అగర్వాల్, మారుతి, విశ్వప్రసాద్, మాళవిక

''ది రాజా సాబ్' సినిమాని సరికొత్త పాయింట్‌తో తీశాం. కొత్త పాయింట్‌తో వచ్చిన చిత్రం ఒక్క రోజుకే అందరికీ నచ్చి పెద్ద హిట్ కాదు. కొత్త పాయింట్ ఎప్పుడైనా ప్రేక్షకులకు చేరువయ్యేందుకు కొంత సమయం పడుతుంది. మేము చెప్పాలనుకున్న పాయింట్‌పై మేధావులు ఒకలా మాట్లాడుతున్నారు. అర్థం కాని వాళ్లు తిడుతున్నారు. మా సినిమాకి రకరకాల స్పందనలు వస్తున్నాయి. ఇలాంటి సందర్భంలో అప్పుడే ఒక మూవీ రిజల్ట్‌ని డిసైడ్ చేయొద్దు'' అని డైరెక్టర్ మారుతి తెలిపారు. ప్రభాస్ హీరోగా నటించిన చిత్రం 'ది రాజా సాబ్'. మారుతి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నిధీ అగర్వాల్, మాళవికా మోహనన్, రిద్ధీ కుమార్ హీరోయిన్లుగా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 9న ప్రేక్షకుల ముందుకొచ్చింది. శనివారం 'కింగ్ సైజ్ బ్లాక్ బస్టర్' పేరుతో హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో మారుతి మాట్లాడుతూ–''మిడ్ రేంజ్ డైరెక్టర్ అయిన నాకు ఈ అవకాశం కల్పించిన ప్రభాస్ గారికి జన్మంతా రుణపడి ఉంటాను. ప్రభాస్‌గారి అభిమానుల ఆకాంక్ష మేరకు ట్రైలర్ లో చూపించిన ఓల్డ్ గెటప్‌లోని ప్రభాస్‌గారి సన్నివేశాలను సినిమాలో యాడ్ చేస్తున్నాం. ఈ మూవీ చూసిన అల్లు అర్జున్.. ఫోన్ చేసి నన్ను అభినందించడం సంతోషంగా ఉంది'' అని చెప్పారు. టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ–''ది రాజా సాబ్' ప్రపంచవ్యాప్తంగా తొలి రోజు రూ.100 కోట్లు కలెక్ట్ చేస్తుందని ఆశించాం. మా అంచనాలు మించి రూ.112 కోట్లు వసూళ్లు దక్కడం హ్యాపీ'' అన్నారు. ''మా సినిమాకి ప్రేక్షకులు మంచి విజయం అందించారు'' అన్నారు నిధీ అగర్వాల్, రిద్ధీ కుమార్, మాళవికా మోహనన్.

పొగిడినా.. విమర్శించినా నవ్వుతా

- అనిల్ రావిపూడి

''ప్రతి సంక్రాంతికీ నా సినిమా ఉండాలని నేను కోరుకోవడం లేదు. ఈ బ్రాండ్ నాకు వద్దు. కుదిరినప్పుడల్లా సంక్రాంతికి వచ్చి కుర్రాడు ఏదో నవ్విస్తున్నాడు అనే ఫీలింగ్ ఉంటే చాలు'' అని దర్శకుడు అనిల్ రావిపూడి అన్నారు. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన తాజా సినిమా 'మన శంకర వరప్రసాద్‌గారు'. ఈ చిత్రంలో నయనతార హీరోయిన్‌గా నటించగా, వెంకటేశ్ కీలక పాత్రలో నటించారు. అర్చన సమర్పణలో సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రం రేపు(సోమవారం) రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో అనిల్ రావిపూడి పంచుకున్న విశేషాలు...

- ఈ సినిమా అంతా చిరంజీవిగారు చేసిన శంకరవరప్రసాద్ క్యారెక్టర్ పాయింట్ ఆఫ్ వ్యూలోనే సాగుతుంది. ఈ తరహా సినిమా చేయడం నాకు కూడా కొత్తే. ఈ చిత్రంలో ఫన్ ఎలిమెంట్స్‌తో పాటు ఎమోషనల్ రైడ్ కూడా ఉంది. భార్యా భర్తల మధ్య ఓ ఎమోషనల్ కాన్‌ఫ్లిక్ట్ వచ్చినప్పుడు దాన్ని ఎలా హ్యాండిల్ చేస్తారనే విషయాన్ని ఈ సినిమాలో చూపించాను. చిరంజీవిగారు సెల్ఫ్ సెటైర్స్ వేసుకున్నారు. అది ఆయన గొప్పదనం. ఇది ఆడియన్స్‌ను అలరించడానికి మాత్రమే.
- కర్ణాటకకు చెందిన మైనింగ్ బిజినెస్‌మేన్ వెంకీ గౌడ అనే పాత్రలో వెంకటేశ్‌గారు నటించారు. చిరంజీవి, వెంకటేశ్‌గార్ల కాంబినేషన్ సీన్స్ 20 నిమిషాలు ఉంటాయి. వారితో షూటింగ్ చేసిన సమయం నా లైఫ్‌లో మెమొరబుల్ మూమెంట్. మా సినిమా టికెట్ ధరలు ఫ్యామిలీ ఆడియన్స్ చూసేలా ఉండాలని, చిరంజీవిగారు స్ట్రిక్ట్‌గా చెప్పారు. దీంతో మేం నార్మల్ హైక్స్ కోసమే రిక్వెస్ట్ పెట్టుకున్నాం.
- ఈ సినిమాలోని హుక్‌స్టెప్ సాంగ్ బాగా వైరల్ అవుతోంది. అయితే ఈ పాటకు బదులు మేం ముందుగా మరో మెలోడీ ట్యూన్ అనుకున్నాం. కానీ, ఆ తర్వాత వద్దనుకుని లాస్ట్ షెడ్యూల్‌లో ఈ 'హుక్ స్టెప్' సాంగ్‌ను షూట్ చేశాం. ఫైనల్‌గా ఇలా మెగా మ్యాజిక్ జరిగింది. భీమ్స్ మంచి మ్యూజిక్ ఇచ్చారు.
- నా సినిమాల ప్రొడక్షన్, బడ్జెట్ విషయాల్లో నేను చాలా జాగ్రత్తలు తీసుకుంటాను. అయితే నా లైఫ్‌లో నేను ప్రొడక్షన్, డిస్ట్రిబ్యూషన్ చేయను. ఇక సోషల్ మీడియాలో నాపై కొన్ని విమర్శలు వస్తుంటాయి. పొగడ్తలను స్వీకరిస్తున్నప్పుడు, విమర్శలను కూడా తీసుకోవాలి. అందుకే నేను దేనికీ హర్ట్ అవ్వను. నన్ను విమర్శించినా నవ్వుతా.. పొగిడినా నవ్వుతా. చిరంజీవి, వెంకటేశ్, బాలకృష్ణగార్లతో సినిమాలు చేశాను. నాగార్జునగారితో కూడా సినిమా చేయాలని ఉంది. అవకాశం కోసం చూస్తున్నాను. నా కొత్త సినిమా ఇంకా ఖరారు కాలేదు.

• సుధాకర్ చెరుకూరి, డింపుల్ హయతి, రవితేజ, ఆషికా రంగనాథ్, కిషోర్ తిరుమల

ప్రేక్షకులందరూ ఎంజాయ్ చేస్తారు

- రవితేజ

''భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రాన్ని చాలా అద్భుతమైన ఎంటర్‌టైన్‌మెంట్‌తో తీశారు కిషోర్. ఈ సినిమా పూర్తి వినోదాత్మకంగా ఉంటుంది. ఈ నెల 13న 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' థియేటర్స్‌లో కలుద్దాం. మీరు అందరూ విపరీతంగా ఎంజాయ్ చేస్తారు''అని హీరో రవితేజ చెప్పారు. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వం వహించిన ఈ సినిమాలో డింపుల్ హయతి, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటించారు. ఎస్‌ఎల్‌వీ సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 13న రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రవితేజ మాట్లాడుతూ–''సుధాకర్ చెరుకూరి ఎక్కువ మాట్లాడరు. కానీ, సినిమాని చాలా ప్యాషన్‌తో చేశారు. అనిల్ రావిపూడి, హరీశ్ శంకర్, బాబీ, కిషోర్.. వీరి డైరెక్షన్లో ఎంజాయ్ చేస్తూ వర్క్ చేస్తాను. నెక్స్ట్ శివ నిర్వాణతో చేస్తున్నాను. మా ఆర్ట్ డైరెక్టర్ ప్రకాష్, నేను కలిసి 13 సినిమాలు చేశాం. మా సినిమాలన్నీ దాదాపు హిట్ అయ్యాయి. ఈ సినిమాలో మా హీరోస్ చాలా అందంగా కనిపిస్తారు. నన్ను కూడా చాలా అందంగా చూపించాడు కెమెరామేన్ ప్రసాద్ మూరెళ్ల. తనతో తొమ్మిది సినిమాలు చేశాను. డింపుల్, ఆషిక, సునీల్, సత్య, కిషోర్, మురళీధర్, గెటప్ శీను అద్భుతంగా చేశారు. భీమ్స్ మంచి మ్యూజిక్ ఇచ్చాడు''అని తెలిపారు. కిషోర్ తిరుమల మాట్లాడుతూ– ''ఈ సినిమాని చాలా ఎంజాయ్ చేస్తూ వర్క్ చేశాను. మా చిత్రం అందరికీ నచ్చుతుంది'' అని పేర్కొన్నారు. ''జనవరి 13న మా బీఎమ్‌డబ్ల్యూ(భర్త మహాశయులకు విజ్ఞప్తి) రైడ్‌కి వెళ్లండి.. అదిరిపోతుంది'' అని సుధాకర్ చెరుకూరి తెలిపారు. ''నాకు డైరెక్టర్‌గా జన్మ, పునర్జన్మ ఇచ్చింది రవితేజగారే. 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' బ్లాక్ బస్టర్ అవుతుంది'' అని డైరెక్టర్ హరీశ్ శంకర్ చెప్పారు. ''త్వరలోనే రవితేజగారితో సినిమా చేస్తాను'' అన్నారు డైరెక్టర్ బాబీ. ''ఈ సినిమా చాలా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను'' అని డైరెక్టర్ శివ నిర్వాణ పేర్కొన్నారు. ''ఈ మూవీతో కచ్చితంగా బ్లాక్ బస్టర్ కొడుతున్నారు'' అన్నారు డైరెక్టర్ పవన్.

• ఐశ్వర్యా రాజేష్

బర్త్ డే స్పెషల్

తిరువీర్ హీరోగా, ఐశ్వర్యా రాజేష్ హీరోయిన్‌గా రూపొందుతోన్న చిత్రం 'ఓ..! సుకుమారి'. భరత్ దర్శన్ డైరెక్టర్‌గా పరిచయమవుతున్నారు. గంగా ఎంటర్‌టైన్మెంట్స్‌పై 'శివమ్ భజే' మూవీ నిర్మించిన మహేశ్వర రెడ్డి మూలి ద్వితీయ చిత్రంగా 'ఓ..! సుకుమారి' నిర్మిస్తున్నారు. జనవరి 10న ఐశ్వర్యా రాజేష్ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆమె ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. చేతుల్లో కర్రలు పట్టుకుని వెంబడిస్తున్న గ్రామస్తుల నుంచి తప్పించుకుంటూ పరుగులు తీస్తున్నారు ఐశ్వర్య. ''హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోన్న చిత్రం 'ఓ..! సుకుమారి'. 'రజాకార్, పొలిమేర' చిత్రాలకు పనిచేసిన సి.హెచ్. కుషేందర్ మా సినిమాకి సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. ఎం.ఎం. కీరవాణి శిష్యుడు భరత్ మాచిరాజు సంగీతం సమకూరుస్తున్నారు'' అని చిత్రయూనిట్ తెలిపింది.

• శ్రీలక్ష్మి

బాబు.. చిట్టీ 2.0

తల్లాడ సాయికృష్ణ, శ్రీలక్ష్మి, పృథ్వీ, కిషోర్ దాస్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'మ్యాజిక్ మూవ్ మెంట్స్'. 'మీరు అనుకున్నది కాదు' అనేది ఉపశీర్షిక. తల్లాడ సాయికృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. దర్శకుడు దశరథ్ సమర్పణలో శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఫిలిమ్స్ బ్యానర్‌పై తల్లాడ శ్రీనివాస్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో శ్రీలక్ష్మి 'బాయి జీ' అనే పాత్రలో నటిస్తున్నట్లు చిత్రయూనిట్ పేర్కొని, ఆమె లుక్‌ని రిలీజ్ చేశారు. తల్లాడ సాయికృష్ణ మాట్లాడుతూ–''శ్రీలక్ష్మిగారు మా సినిమాలో భాగం కావడం ఆనందంగా ఉంది. జంధ్యాలగారి సినిమాల్లో ఆమె పండించిన హాస్యాన్ని మళ్లీ ఈతరం ప్రేక్షకులకు అందించాలనే ఉద్దేశంతో 'బాయి జీ' పాత్రను తీర్చిదిద్దాం. ఆమె సెట్స్‌లోకి రాగానే పాత రోజులు గుర్తొచ్చాయి. ఆమె పాత్ర ప్రేక్షకులను అలరిస్తుంది. ఒక రకంగా ఆమెకు ఇది 'బాబు.. చిట్టీ 2.0' వెర్షన్'' అని తెలిపారు.

నాతో నేను పోటీ పడుతుంటాను

- సంయుక్త

''బింబిసార, సార్, విరూపాక్ష, డెవిల్: ది సీక్రెట్ ఏంజెట్, అఖండ 2'.. ఇలా నా కెరీర్‌లో నటిగా నేను ఎప్పటికప్పుడు వైవిధ్యమైన పాత్రలే చేస్తున్నాను. భవిష్యత్‌లో బయోపిక్ సినిమాల్లో నటించాలని ఉంది. ఇటీవల హిందీలో 'హక్' (యామీ గౌతమ్ నటించారు) అనే సినిమా చూశాను. కొన్ని సన్నివేశాలకు భావోద్వేగానికి గురై ఏడ్చాను. ఈ తరహా పాత్రలూ చేయాలని ఉంది'' అని చెప్పారు హీరోయిన్ సంయుక్త. శర్వానంద్ హీరోగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో రూపొందిన సినిమా 'నారీ నారీ నడుమ మురారి'. సంయుక్త, సాక్షీ వైద్య హీరోయిన్లుగా నటించారు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 14న సాయంత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా సంయుక్త విలేకరులతో మాట్లాడుతూ–''ఈ చిత్రంలో దియా అనే పాత్రలో నటించాను. తోటి యాక్టర్స్‌తో పోలిక పెట్టుకోను. ఎప్పటికప్పుడు నన్ను నేను మెరుగుపరచుకోవడానికి నాతో నేను పోటీ పడుతుంటాను. శర్వాగారి నుంచి మంచి కామిక్ టైమ్‌ను నేర్చుకున్నాను. సాక్షితో మంచి అనుబంధం ఏర్పడింది. రామ్‌గారు క్లారిటీ ఉన్న డైరెక్టర్. అనిల్‌గారు ప్యాషనేట్ ప్రొడ్యూసర్. పూరి జగన్నాథ్–విజయ్ సేతుపతిగార్ల సినిమాలో నటించాను. నేను మెయిన్ లీడ్‌లో 'ది బ్లాక్‌గోల్డ్' మూవీ చేస్తున్నాను'' అని తెలిపారు.

లుక్ అదుర్స్

• జయకృష్ణ

సూపర్ స్టార్ కృష్ణ మనవడు, దివంగత నటుడు రమేష్ బాబు కుమారుడు ఘట్టమనేని జయకృష్ణ హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. 'ఆర్ఎక్స్ 100, మంగళవారం' చిత్రాల ఫేమ్ అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ద్వారా బాలీవుడ్ నటి రాషా తడాని తెలుగులో హీరోయిన్‌గా పరిచయమవుతున్నారు. అశ్వినీదత్ సమర్పణలో చందమామ కథలు బ్యానర్‌పై పి.కిరణ్ నిర్మిస్తున్నారు. కాగా ఈ మూవీ నుంచి తన అన్నకొడుకు జయకృష్ణ పవర్ ఫుల్ ఫస్ట్ లుక్‌ను హీరో మహేశ్‌బాబు లాంచ్ చేశారు. దుమ్ము, ధూళి ఎగసే రగ్గడ్ బ్యాక్‌డ్రాప్‌లో హై స్పీడ్‌లో బైక్ నడుపుతూ కనిపించారు జయకృష్ణ. ఓ చేత్తో బైక్‌ను పట్టుకుని, మరో చేత్తో గన్ టార్గెట్‌గా పెట్టిన విధానం, చుట్టూ మోషన్ బ్లర్, అతని కళ్లలో కనిపించే ఫోకస్.. లుక్ పవర్, ఇంటెన్సిటీ ఉన్న ఈ ఫస్ట్ లుక్ అదుర్స్ అంటూ కామెంట్ చేస్తున్నారు ఘట్టమనేని అభిమానులు.

క్లుప్తంగా...

ఐఏఎస్‌లను నియంత్రించ వచ్చని రాజకీయాల్లోకి వచ్చా

సిద్ధార్థ స్వర్ణోత్సవ సభలో సీఎం చంద్రబాబు

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు): కళాశాలలో చదువుకునే రోజుల్లో ఏం కావాలని నిర్ణయించుకునే సమయంలో ఐఏఎస్ లేదా, ప్రొఫెసర్ కావాలని గురువులు సూచించారని సీఎం చంద్రబాబు చెప్పారు. కానీ, ఎమ్మెల్యే, మంత్రిని అయితే ఐఏఎస్‌లనే నియంత్రించవచ్చనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. విజయవాడ మొగల్రాజపురం సిద్ధార్థ కళాశాల మైదానంలో సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవాలను శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరావతిని కృష్ణా నది పక్కన నిర్మిస్తున్నారని, వరదలు వస్తే నీటితో నిండిపోతుందని కొన్ని పార్టీల నాయకులు చెబుతున్నారని పేర్కొన్నారు. నదీ తీర ప్రాంతాల్లోనే నగరాలు అభివృద్ధి చెందుతాయన్నారు.

అగ్రికల్చర్ కాదు... అగ్రిటెక్ యూనివర్సిటీని స్థాపించండి

అగ్రికల్చర్ యూనివర్సిటీ స్థాపిస్తామని, నందిగామ ప్రాంతంలో స్థలం కేటాయించాలని సిద్ధార్థ అకాడమీ ప్రతినిధులు సీఎంను కోరారు. దీనికి చంద్రబాబు స్పందిస్తూ అగ్రికల్చర్ యూనివర్సిటీ కాదు... అగ్రిటెక్ యూనివర్సిటీని స్థాపించాలని, సహకారం అందిస్తానని చెప్పారు. సిద్ధార్థ అకాడమీ విద్యాసంస్థల్లో చదువుకున్న అనేకమంది విదేశాల్లో ఉన్నారని వారంతా వచ్చి అమరావతిలో కంపెనీలు స్థాపించాలని కోరారు. సభ అనంతరం సిద్ధార్థ అకాడమీ ప్రధాన దాతలు కవితా దత్, డాక్టర్ సి.నాగేశ్వరరావు, ప్రసాద్ వి.పాట్లూరి, కొమ్మారెడ్డి రాంబాబు, వి.పద్మనాభరావు, వెల్లంకి నాగభూషణరావు, పి.లక్ష్మణరావుతో పాటు అకాడమీ వ్యవస్థాపక జాయింట్ సెక్రటరీ బీఎస్ అప్పారావు, 50 ఏళ్లుగా అకాడమీకి సేవలందించిన వై.మధుసూధనరావును చంద్రబాబు సత్కరించారు.

కేంద్రం దృష్టికి శ్రీ గంధం సాగు రైతుల సమస్యలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): శ్రీగంధం సాగు చేసే రైతుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారాలను కేంద్రానికి నివేదిక అందజేసినట్లు సెంట్రల్ శాండల్ వుడ్ కమిటీ చైర్మన్ రతన్ ప్రకాష్ వతల్ తెలిపారు.విజయవాడలో శనివారం ఎర్రచందనం, శ్రీగంధం చెట్ల పెంపకందారుల సమాఖ్య జాతీయ సదస్సు జరిగింది. సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గారపాటి పూర్ణచంద్రరావు, కర్ణాటక రైతు సమాఖ్య అధ్యక్షుడు కేంపారెడ్డి అరుణ నారాయణ పాల్గొన్నారు.

సోమశిల సందర్శనపై
పోలీసుల ఉక్కుపాదం

వేకువజాము నుంచే వైఎస్సార్‌సీపీ నేతల ఇళ్లను చుట్టుముట్టిన పోలీసులు

పొదలకూరు రోడ్డుపై బైఠాయించిన కాకాణి, చంద్రశేఖరరెడ్డి, కిలివేటి తదితరులు

- మాజీ మంత్రులు కాకాణి, నల్లపరెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, ఆనం విజయకుమార్‌రెడ్డి హౌస్ అరెస్ట్
- ప్రాజెక్టు వద్దకు వెళ్తే శాంతిభద్రతల సమస్య అంటూ నోటీసులు
- పొదలకూరు రోడ్డుపై బైఠాయించిన కాకాణి, ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య
- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తత
- వైఎస్సార్‌సీపీ నేతలను నెట్టేసి.. కార్యకర్తలపై లాఠీచార్జ్
- కాకాణిని బలవంతంగా నివాసంలో దించేసిన పోలీసులు

కాకాణిని లాగేస్తున్న నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు

ఎమ్మెల్సీ చంద్రశేఖరరెడ్డిని లాక్కెళ్తున్న రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: రాయలసీమతోపాటు నెల్లూరు జిల్లా ప్రజలు, రైతుల భవిష్యత్‌ను తెలంగాణ సీఎంకు తాకట్టు పెట్టి.. సీమ ఎత్తిపోతల పథకాన్ని బాబు సర్కారు నిలిపివేయడాన్ని నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ పిలుపు మేరకు శనివారం చేపట్టిన సోమశిల ప్రాజెక్ట్ సందర్శనపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఎక్కడా లేని ఆంక్షలతో వేకువజాము నుంచే ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీమంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ, నెల్లూరు సిటీ ఇన్‌చార్జి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరు రూరల్ ఇన్‌చార్జి ఆనం విజయకుమార్‌రెడ్డి నివాసాలకు పోలీసులు చేరుకుని హౌస్ అరెస్టులతో నానాహంగామా సృష్టించారు. సోమశిల డ్యామ్ సందర్శనకు వెళ్తే శాంతిభద్రతలు అదుపు తప్పుతాయని నోటీసులు ఇచ్చి హౌస్ అరెస్ట్ చేస్తున్నామని ప్రకటించారు.

రైతుల ప్రయోజనాలు తాకట్టు

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో చీకటి ఒప్పందం చేసుకుని సీఎం చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేయడంపై శనివారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సోమశిల ప్రాజెక్టు సందర్శనకు వైఎస్సార్‌సీపీ పిలుపునిచ్చింది. జిల్లాలోని రైతులు సోమశిలకు చేరుకుని వారికి జరిగే అన్యాయంపై మీడియాతో మాట్లాడేలా కార్యక్రమానికి రూపకల్పన చేశారు. సీమ ఎత్తిపోతల పథకం నిలిపివేతతో జరిగే నష్టాలపై జిల్లా రైతులు కన్నెర్ర చేయడంతో ఎక్కడ ప్రభుత్వానికి చెడ్డ పేరొస్తుందోనని భయపడిన ప్రభుత్వ పెద్దలు ఆ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులను ప్రయోగించారు. సోమశిల ప్రాజెక్టు వద్దకు ఎవరినీ వెళ్లనివ్వకుండా అన్ని ప్రాంతాల్లో పోలీసులు కఠిన ఆంక్షలు పెట్టారు. రహదారులపై బారికేడ్లు పెట్టి రైతులను అడ్డుకున్నారు. నెల్లూరు నుంచి పొదలకూరు మీదుగా సోమశిల ప్రాజెక్టుకు వెళ్లే రహదారిపై మూడుచోట్ల, సర్వేపల్లి నియోజకవర్గంలోని రైతులను నిలువరించేందుకు రెండు ప్రాంతాలతో పాటు అనంతసాగరం మండలం ఉప్పలపాడు హైవే వద్ద బారికేడ్లు పెట్టి రైతులను వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారు. ఎక్కడికక్కడ వాహనాలను నిలిపివేసి ఉక్కుపాదం మోపారు.

కాకాణి నివాసం వద్ద ఉద్రిక్తత

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. సోమశిల ప్రాజెక్టు సందర్శన కార్యక్రమానికి వెళ్లేందుకు సిద్ధమైన కాకాణిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. సీఐ శ్రీనివాసరావు పోలీసు బలగాలతో వేకువజాము నుంచే కాకాణి నివాసం వద్ద కాపు కాశారు. ఆయనకు నోటీసు ఇచ్చి హౌస్ అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించారు. అప్పటికే ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్యతోపాటు వందలాది మంది కార్యకర్తలు కాకాణి నివాసం వద్దకు చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సోమశిల ప్రాజెక్టు సందర్శన కోసం వెళ్లడం నేరమా? అంటూ కాకాణి వాహనం వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు బలవంతంగా నెట్టేశారు. దీంతో కాకాణితోపాటు ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పోలీసు ఆంక్షలకు నిరసనగా నెల్లూరులోని పొదలకూరు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. సుమారు గంటపాటు రహదారిని దిగ్బంధించడంతో రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు నేతృత్వంలో సీఐలు, ఎస్ఐలు, అదనపు బలగాలు నేతలను పోలీసులు బలవంతంగా లాక్కెళ్లి కాకాణి నివాసంలో ఉంచి హౌస్ అరెస్ట్ చేశారు.

కార్యకర్తలపై లాఠీచార్జి

కాకాణి గోవర్ధన్‌రెడ్డిని పోలీసులు అడ్డుకునే సమయంలో కార్యకర్తలు ఆయనకు అడ్డుగా నిల్చోవడంతో పోలీసులు లాఠీలతో చితక్కొట్టారు. కొందరు కానిస్టేబుళ్లు అత్యుత్సాహం ప్రదర్శించి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను లాఠీలతో చావబాదారు. పోలీసుల అత్యుత్సాహంపై మాజీ మంత్రి కాకాణి మండిపడ్డారు. తాము శాంతియుతంగా సోమశిల ప్రాజెక్టు సందర్శన కార్యక్రమం చేపడితే పోలీసులు అత్యుత్సాహం ఏమిటని ప్రశ్నించారు. పోలీసుల ఓవర్ యాక్షన్ చేస్తే గుర్తు పెట్టుకుంటామని, ఎవరిని వదిలి పెట్టబోమని మండిపడ్డారు.

పీఎస్ఎల్వీ సీ–62 రాకెట్ ప్రయోగానికి
కౌంట్ డౌన్

నేటి మధ్యాహ్నం 12.17 గంటలకు ప్రక్రియ ప్రారంభం

సోమవారం ఉదయం 10.17 గంటలకు ప్రయోగం

ప్రయోగ వేదికపై పీఎస్ఎల్వీ సీ-62 రాకెట్

సూళ్లూరుపేట: సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లోని మొదటి ప్రయోగవేదిక నుంచి పీఎస్ఎల్వీ సీ– 62 రాకెట్ ప్రయోగంతో 2026లో భారత్ శుభారంభం చేస్తుంది. నాలుగు దశల రాకెట్ అనుసంధాన ప్రక్రియ పూర్తి చేసి ఎంఎస్‌టీ నుంచి ప్రయోగ వేదికకు అనుసంధానం చేశారు. దీనికి సంబంధించి శనివారం ఎంఆర్ఆర్ సమావేశం నిర్వహించి ప్రయోగ పనులను లాంచ్ ఆథరైజేషన్ బోర్డుకు అప్పగించారు. అనంతరం లాంచ్‌ఆథరైజేషన్ సమావేశం నిర్వహించి ప్రయోగసమయాన్ని, కౌంట్‌డౌన్ సమయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఆదివారం మధ్యాహ్నం 12.17 గంటలకు కౌంట్‌డౌన్ నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు. సోమవారం ఉదయం 10.17 గంటలకు ప్రయోగం చేయనున్నట్టు ల్యాబ్ చైర్మన్ ఈఎస్ పద్మకుమార్ ప్రకటించారు. పీఎస్ఎల్వీ రాకెట్ సిరీస్‌లో ఈ ప్రయోగం 65వది కావడం విశేషం. పీఎస్ఎల్వీ–డీఎల్ అంటే రెండు స్ట్రాపాన్ బూస్టర్లు రాకెట్ వెర్షన్‌లో ఇది ఐదో ప్రయోగం.

పీఎస్ఎల్వీ సీ-62 రాకెట్ వివరాలు

పీఎస్ఎల్వీ సీ–62 రాకెట్ 44.4 మీటర్ల పొడవు కలిగి ప్రయోగ సమయంలో 260.1 టన్నుల బరువు ఉంటుంది. ప్రయోగంలో నాలుగుదశలను 18.9 నిమిషాల్లో పూర్తి చేయనున్నారు. రాకెట్ మొదటి దశలో రెండు స్ట్రాపాన్ బూస్టర్లలో నింపిన 24.4 టన్నుల ఘన ఇంధనం, కోర్ అలోన్ దశలో నింపిన 139 టన్నుల ఘన ఇంధనంతో 112.06 సెకండ్లకు పూర్తి చేయనున్నారు. రాకెట్ దూసుకెళుతున్న తరుణంలోనే 107.86 సెకండ్లకు శాటిలైట్‌కు రక్షణ కవచంగా ఉన్న హీట్‌షీల్డ్ విడిపోతాయి. అంటే మొదటి దశ ప్రయాణ సమయంలోనే విడిపోతాయన్నమాట. అనంతరం 41.8 టన్నుల ద్రవ ఇంధనంతో 263.36 సెకెండ్ల రెండోదశ, 7.66 టన్నుల ఘన ఇంధనంతో 494.72 సెకెండ్లకు మూడో దశ, 2.5 టన్నుల ద్రవ ఇంధనంతో 984.62 సెకెండ్లకు నాలుగోదశను కటాఫ్ చేస్తారు. ఆ తర్వాత నాలుగో దశలో ద్రవ ఇంధన మోటార్‌తోనే 1074.62 సెకండ్లకు (18.9 నిమిషాల్లో) ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టి ప్రయోగాన్ని పూర్తి చేయనున్నారు.

ప్రత్యేకతలు ఇవీ

ఈ ప్రయోగంలో 1485 కిలోల బరువు కలిగిన ఈవోఎస్–ఎన్1 ఉపగ్రహాన్ని భూమికి 600 కిలో మీటర్ల ఎత్తులోని సన్ సింక్రనస్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టనున్నారు. మరో 10 సెకెండ్ల తర్వాత 14 స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలను కూడా 600 కిలోమీటర్ల ఎత్తులోనే ప్రవేశపెడతారు.

➤ అనంతరం పీఎస్–4 దశను రీస్టార్ట్ చేసి స్పెయిన్‌దేశానికి చెందిన కిడ్ అనే పేలోడ్‌ను ప్రవేశపెట్టి ఈ రెండో దశలో పసిఫిక్ మహాసముద్రంలోకి పడేలా డిజైన్ చేశారు.

ధార్మిక సంస్థల ముసుగులో దోపిడీ

- విలువైన దేవుడి భూములు కాజేసేందుకే జీఓ–15 జారీ
- వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కారుమూరు వెంకటరెడ్డి ధ్వజం

సాక్షి, అమరావతి: దేవదాయ శాఖ ఆధీనంలోని భూములు, స్థలాలను ఎలాంటి బహిరంగ వేలం లేకుండా లీజుకివ్వడం, ఇప్పటికే ఉన్న లీజులను పొడిగించేందుకు అనుమతిస్తూ కూటమి ప్రభుత్వం జారీచేసిన జీఓ–15ను చూస్తుంటే ధార్మిక సంస్థల ముసుగులో టీడీపీ నాయకులకు విలువైన భూములను పప్పుబెల్లాల్లా కట్టబెట్టేందుకు సీఎం చంద్రబాబు సిద్ధమైనట్లు స్పష్టమవుతోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరు వెంకటరెడ్డి విమర్శించారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే... దరఖాస్తు చేస్తే చాలు, భూములు ఎలా ఇస్తారు? సనాతన ధర్మ పరిరక్షకుడిగా తనను తాను ప్రమోట్ చేసుకునే డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కేబినెట్‌లో ఇలాంటి నిర్ణయాన్ని ఎలా ఆమోదిస్తారు? టీడీపీ కూటమి ప్రభుత్వంలో అడుగడుగునా హిందూ ధర్మాన్ని, ఆలయ పవిత్రతను మంట కలిపేస్తున్నారు. తప్పులన్నీ వారు చేస్తూ ఆధ్యాత్మిక విధ్వంసం చేస్తున్నారంటూ వైఎస్ జగన్‌ను నిందించడం సిగ్గుచేటు. సీఎం చంద్రబాబుకు దమ్ముంటే ఈ 18 నెలల్లో ఆలయాల్లో జరిగిన అపశ్రుతులపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలి. ఇక తిరుపతిలో దాదాపు రూ.3 వేల కోట్ల విలువచేసే టీటీడీకి చెందిన భూమిని బీఆర్ నాయుడు చైర్మన్‌గా ఉన్న బోర్డు.. కేవలం రూ.25 కోట్లకే స్వర హోటల్ ప్రైవేట్ లిమిటెడ్‌కి ధారాదత్తం చేసింది.

మూడు రోజులు కోడి పందాలు పెట్టేద్దాం

- పోలీస్ స్టేషన్‌కు రూ.10 లక్షలు ఇవ్వడానికి మాట్లాడేశాం
- సోషల్ మీడియాలో టీడీపీ నేతల వీడియో వైరల్

టాస్క్‌ఫోర్స్: సంక్రాంతికి కోడి పందాలు మూడు రోజులు పెడదాం.. పోలీస్ స్టేషన్‌కు రూ.10 లక్షలు ఇవ్వడానికి మాట్లాడేశాం.. ఇవీ విజయవాడ రూరల్ మండలం నున్న వికాస్ కాలేజీ రోడ్డులో టీడీపీ నేతలు చర్చలు. ఆ వీడియో బయటకు రావడంతో వైరల్‌గా మారింది. కోడిపందాల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లపై చర్చించడానికి నున్నలోని ఓ సహకార సంఘ భవనం పై అంతస్తును ఆ ప్రాంత టీడీపీ నాయకులు వేదికగా మార్చేశారు. మూడు రోజులు పందాలు నిర్వహించేందుకు పోలీస్‌స్టేషన్‌కు రూ.10 లక్షలు చెల్లించే విధంగా అధికారులతో మాట్లాడినట్లు ఓ నాయకుడు చెప్పడం గమనార్హం. ఎక్సైజ్, మిగిలిన వారికి ఇచ్చేది అదనం అని వెల్లడించారు. అయితే పందాలు డే అండ్ నైట్ నిర్వహించాలా, సాయంత్రం 5 గంటల వరకు పెట్టాలా అనేది ఇంకా స్పష్టత రాలేదని సదరు నేత చెప్పుకొచ్చారు. స్టాల్స్ ఎవరికి ఇవ్వాలి.. ఎంత ధర నిర్ణయించాలో కూడా చర్చ పెట్టారు. పందాలు జరిగే మూడు రోజులు సీఐ దగ్గరకు వెళ్లాల్సిందే, కేసులు రాయించుకోవాల్సిందేనని చెప్పారు. మొదటి సంవత్సరం అయితే ఏమీ మిగల లేదు. ఈ వీడియో చూసిన ప్రజలు పందాలు పెట్టి ఎవరి ఇళ్లు గుల్ల చేస్తారని మండిపడుతున్నారు.

కోడి పందాల నిర్వహణపై టీడీపీ నేతల సంభాషణ వీడియో కోసం క్యూఆర్ స్కాన్ చేయండి

ఏబీఎన్, ఆంధ్రజ్యోతిపై
తగిన చర్య తీసుకోండి

- తాడేపల్లి, విశాఖ, ఒంగోలులో పోలీసులకు వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు
- మాజీ సీఎం వైఎస్ జగన్‌పై అదే పనిగా వ్యక్తిత్వ హననం
- రాజధానిలో రైతుల ఇక్కట్లు ప్రస్తావిస్తే విషం కక్కడం దారుణం
- జగన్ అనని మాటలు అన్నట్లు వక్రీకరణ.. దుష్ప్రచారం
- ప్రభుత్వం తరఫున వకాల్తా పుచ్చుకుని దుర్భాషలు
- ఇది జర్నలిజం విలువలను మంటగలపడమే

విజయవాడలోని ఆంధ్రజ్యోతి కార్యాలయం ఎదుట ఆ పత్రిక ప్రతులను దహనం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సాక్షి, అమరావతి/తాడేపల్లి రూరల్ /అల్లిపురం/ ఒంగోలు టౌన్: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రోజూ అభ్యంతరకరమైన రాతలు రాస్తూ, వక్రీకృత వ్యాఖ్యలు చేస్తూ, కేవలం విమర్శల కోసమే డిబేట్లు నిర్వహిస్తున్న ఏబీఎన్ టీవీ, ఆంధ్రజ్యోతి అదేపనిగా ఆయన వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నాయని వైఎస్సార్‌సీపీ ఆక్షేపించింది. ఏబీఎన్, ఆంధ్రజ్యోతిపై తగిన చర్యలు తీసుకోవాలంటూ శనివారం పలు ప్రాంతాల్లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, పార్టీ గ్రీవెన్స్ సెల్ ప్రెసిడెంట్ అంకంరెడ్డి నారాయణమూర్తి తదితరులు శనివారం తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో తగిన ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై వైఎస్సార్ సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, దక్షిణ సమన్వయకర్త వాసుపల్లి గణేష్‌కుమార్, పశ్చిమ సమన్వయకర్త మళ్ల విజయప్రసాద్, గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి, అనుబంధ సంఘాల చైర్మన్లు, నాయకులతో కలిసి విశాఖ నగర పోలీస్ కమిషనరేట్‌లో అడ్మిన్, ఏడీసీపీ డాక్టర్ వి.బి.రాజ్‌కమల్‌కు ఫిర్యాదు అందజేశారు. ఒంగోలు తాలూకా పోలీసు స్టేషన్లో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చుండూరి రవిబాబు.. వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు నగరికంటి శ్రీనివాసరావు, పార్టీ నగర అధ్యక్షుడు కటారి శంకర్‌తో కలిసి ఫిర్యాదు చేశారు. కేబుల్ టీవీ నెట్‌వర్క్ చట్టం, ఐపీసీ నిబంధనల ప్రకారం యాంకర్, యాజమాన్యం రాధాకృష్ణ, చర్చలో పాల్గొని విషం చిమ్మిన విశ్లేషకుల మీద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఆంధ్రజ్యోతి పత్రిక ప్రతులు దహనం

రామవరప్పాడు: విజయవాడ రూరల్ రామవరప్పాడు ఫ్లైఓవర్ సమీపంలోని ఆంధ్రజ్యోతి కార్యాలయం ప్రధాన గేట్ వద్ద శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ వాఖ్యలను వక్రీకరించి, రాష్ట్ర ప్రజలను తప్పు దోవ పట్టిస్తోందని మండిపడ్డారు. ఏబీఎన్ డిబేట్‌లో, ఆంధ్రజ్యోతి పత్రికలో వైఎస్ జగన్‌పై విషం కక్కడాన్ని ఖండిస్తూ నినాదాలు చేశారు. ఆంధ్రజ్యోతి పత్రిక ప్రతులను దహనం చేశారు.

ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారు

ఏబీఎన్, ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణతో పాటు జర్నలిస్టు వెంకటకృష్ణ పైనా పోలీసులకు ఫిర్యాదు చేశాం. రెండు రోజుల క్రితం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ రాయలసీమ ఎత్తిపోతల, భోగాపురం ఎయిర్‌పోర్టు, పరిశ్రమలు, రాజధాని ప్రాంత రైతుల సమస్యలపై స్పష్టంగా వివరించారు. అయితే ఆ వ్యాఖ్యలను కావాలనే వక్రీకరిస్తూ, జగన్ అనని మాటలు అన్నట్లు చూపించడం ద్వారా ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారు. రాజధాని విషయంలో చంద్రబాబు ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జగన్ ప్రస్తావిస్తే, దాన్ని పూర్తిగా ఏబీఎన్, ఆంధ్రజ్యోతి వక్రీకరించాయి. ఇది జర్నలిజం విలువలకు పూర్తిగా పాతరేయడమే.

– కొమ్మూరి కనకారావు, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్,
– అంకంరెడ్డి నారాయణమూర్తి, వైఎస్సార్‌సీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు

పెళ్ళిచూపులు

వధువు కావలెను

కులపట్టింపు లేదు/హిందూ/34Y/6'ft/ M.Tech/ Software జాబ్ & బిజినెస్ 2.5 L(pm), 25Cr ప్రాపర్టీ గల వరునికి వధువు కావలెను. కట్న ప్రసక్తి లేదు (డైరెక్ట్) సంప్ర. 6304162893/9030832815 [H-983684]

రెడ్డి 34/6'/CA in Australia in Auditor Practice, వెల్ సెటిల్డ్ వరునికి, వధువు (Prefer Doctors) ఆస్ట్రేలియాలోనే ఉండేటట్టుగా కావలెను. డైరెక్ట్ ఫోన్: 9652778110 [HA-563]

బ్రాహ్మణ, ఆరోగ్యంగా ఉన్న రిటైర్డ్ Govt. ఎంప్లాయ్, Hydలో సొంత ఫ్లాట్, ఏ బాదర బంధీలేని వ్యక్తికి 55+ సం.ల పెళ్లి కాని/ డైవర్సీ/ విడో శాకాహారి మహిళ కావలెను. CNB. 7036121062 [HA-15586]

దూదేకుల 32, 5'6", వరంగల్. డిగ్రీ, ఓన్ హౌస్, ల్యాండ్స్, బిజినెస్ చేయు వరునికి తగిన వధువు కావలెను. కట్న, కుల ప్రసక్తి లేదు (Except sc) Self Ph: 8985773533 [HA-15586]

మున్నూరు కాపు, 33 Yrs/H.5'8", M.Sc, BHMCT. లెక్చరర్, Hyd, 70k PM, స్వంత ఇల్లు, మంచి ఆస్తి, గద్వాల్, ఏదైనా BC కులానికి చెందిన వధువు కావలెను. డైరెక్ట్ 9440122661 [HA-15592]

38 సం.గల బిజినెస్ చేసే వరునికి 1వ లేదా 2వ సంబంధం వధువు కావలెను పిల్లలు ఉన్నా పర్వాలేదు కుల ప్రసక్తి లేదు నో డౌరి, ఫోన్:8008440189, 6301943220 [HA-15592]

హిందూ Age 34, 5'7", హైదరాబాద్‌లో బిజినెస్ చేసే, కట్నం ఆశించని, అందమైన వరునికి, 1వ, పిల్లలు లేని 2వ మంచి సంప్రదాయ కుటుంబానికి చెందిన వధువు కావలెను ✆ 93928 18189 [B-755621]

Kamma/Converted Christain/49Y/5'7"/USA Citizen / Widower/ Very Rich & Well Settled Working as Software Architedct in USA. Seeking Bride, Caste No. Bar. Whats App: +91-7032123063 [HA-15592]

29/ M.S, Engineer, Works in Germany. Hei: 5'.10.6" employed. need a bride with good education backup. con: visweshpadala4@gmail.com [SCA25010557]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

D. V. Koti Reddy, 690, Road No : 3, Banjara Hills (TV - 9, Opp: Colony) (Near The Leela Hotel) Hyderabad. (Tuesday & Wednesday Holiday) Timings: 10 AM - 5 PM. www.avinashreddy.com + 91 98480 11818 , + 91 93933 11818

వధువు కావలెను

రెడ్డి BE, MS, 29, 5' 8", Microsoft, Very Rich Family, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Govt, BE (IIIT),28, 5'11", Hyd, Handsome. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Canada, BE, MS, 29, 5' 11", Engineer, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderbad. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి MBBS, MD, 26, 5'4", Doctor, Hyd, Rich Family, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Australia, BSc, 27, 5' 8", Manager, 30 Crores, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE MSc (BITS), 29, 5' 4", SWE, 20 L P/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (BITS), MS, 28, 6', Sr. SWE, 400 K, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (BITS), MS, 27, 5' 10", SWE, H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, Residency Doctor, 30, 5' 11", USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MRCP, 30, 6', Doctor, Rich Family, UK. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 2", Amazon, 250 K, H1, 10 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, MS, 28, 5' 5", AI Engineer, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd.9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 26, 5' 8", Doctor, Hyd, 20 Crores, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 25, 5' 5", SWE, 12 L P/A, Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderabad. 9393311818, 9848011818.

LETTER

★★

6వేల నియోగి బ్రాహ్మణ 36 సం॥ 5"7", MBA, ప్రైవేట్ జాబ్, 50వేలు PM, అనూరాధ 2వ పాదం, కౌశికస గోత్రం వరుడుకు వధువు కావలెను. శాఖ, కట్న ప్రసక్తి లేదు. 98856 91115, 81253 88109 [B-1190087]

మాల క్రిష్టియన్స్, 2nd మ్యాచ్, వయస్సు 37, 5'7"H, B.Techసాఫ్ట్‌వేర్ నెలకు 70 వేలు జీతం కలిగిన వరుడికి వధువు కావలెను ✆: 77949 11019 [R-1281644]

Reddy/ 42Yrs/ 5'.10"/ MBA/ రెండో పెళ్లి/ 1,00,000/- PM / 2 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వరుడికి వధువు కావలెను. సంప్రదించండి : 98482 30725. [T-1552]

*Christian Mala 30 B.tech Rly 5'6" *34 B.tech 5'5"Bank *32 Govt B.tech 5'4" *33 B.tech Bank 5'5" *32 B.tech 5'9" Govt.9392075379 [B-773901]

వరుడు కావలెను



కమ్మ/50Y/విడో/Air Line Job/Own Travel Agency/77 Acres Land/30 Lac Income కోట్ల ప్రాపర్టీ గల వధువుకి వరుడు కావలెను (CNB) ఫోన్: 6304494883 [HA-821228]

రెడ్డి/విడో/Govt Rtd/ రైల్వే పెన్షనర్/ సొంత ఇల్లు/ఆంధ్రాలో పొలాలు/రైస్ ఫ్యాక్టరీ/5L/-PM కలిగిన వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. 7287079096 [HA-821228]

వైశ్య/50Y/విడో/5'4"/Govt Job/1L/- PM/2 సొంత ఇల్లు/ఆంధ్రాలో పొలాలు ఎవరులేని వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. పిల్లలు లేరు. 7331146405 [HA-821228]

49/విడో/5'3"/సింగరేణిలో జాబ్/ సొంత ఇల్లు/2L/- PM/ ఫైనాన్స్ బిజినెస్/అందమైన వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. 9502169643 [HA-821228]

రెడ్డి/విడో/కుల, ఆస్తి పట్టింపు లేదు/45Y/ డిగ్రీ/ Govt. Job & స్థిర ఆస్తి కలిగిన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK)/1st & 2nd సంబంధాలు కలవు. ఫోన్: 9063623252 [HA-15586]

రెడ్డి/2nd(కుల-ఆస్తి) పట్టింపు లేదు, Age: 31 డిగ్రీ/సొంత వ్యాపారం మంచి స్థిరాస్తి గల వధుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) అన్ని వయస్సుల వారికి 1వ/2వ సంబంధాలు కలవు. ఫోన్: 8125222667 [HA-15586]

రెడ్డి/విడో/కుల, ఆస్తి ప్రసక్తి లేదు/ Age: 35/Qly: డిగ్రీ జాబ్ కలిగిన అందమైయిన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) ఫోన్: 8074131208 [HA-15586]

కుల ప్రసక్తి లేదు/50Y/ విడో/5'4"/ వధువుకి తగిన వెల్ సెటిల్డ్ any OC/BC వరుడు కావలెను. డైరెక్ట్. సం.ప్ర. 7416094972 [HA-15592]

రెండో పెళ్లి/విడో/55Y/ కరీంనగర్/ Govt టీచర్/ Own House (rents) పిల్లలు లేని ఏ బాధర బంధీలేని వధువుకు FC/BC వరుడు కావలెను (సపోర్ట్ ఉండును) ఫోన్: 8519803423 [HA-15592]

వేదికలు

150రో॥ అన్ని కులముల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. ✆ 94418 29644, 98490 58673, 94407 85888, 94936 61288 W. జిల్లాల వారీగా ఏజెంట్స్ కావలెను. [B-1096]

గౌడ,ఈడిగ,శెట్టి బలిజ బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు, మా కష్టమర్లకు సంక్రాంతి శుభాకాంక్షలు. "శుభమస్తు" మ్యారేజ్ బ్యూరో యస్ రాములు గౌడ్ లింగాల కాంప్లెక్స్ DSNR, HYD, వ్యవస్థాపకురాలు స్వర్గీయ యస్. శారదాగౌడ్. 8790690309 [HA-821228]

వాసవి విజయవాడ వారి ఆధ్వర్యంలో 26-01-26వ తేదీ ఉ॥ 10 గం॥లకు 68వ ఆర్యవైశ్య వధూవరుల ఉచిత వివాహ పరిచయ వేదిక మరియు మ॥ 2 గం॥లకు 23వ పునర్వివాహ పరిచయ వేదిక, విజయవాడ, KBN కాలేజీలో జరుగును. ✆ 99895 00130, 81064 54284 [B-1133]

Personal Service : సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్, లోకల్ అన్ని కులాలు, అన్ని ప్రాంతాల వారికి పెళ్లి సంబంధాలు చూడబడును. పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, ✆ 70937 22724. [T-1434]

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివా హవేదిక మాత్రమే. ప్రకటన దారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యా సాధ్యాలు, వధూవరుల వివరాల ను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

సాక్షి పెళ్ళిచూపులు ప్రకటనల కొరకు
3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
Telangana: 1100/- for 4 Lines (Incl. Hyd) 300/- Extra Line
Andhra Pradesh: (Incl. Hyd) 1350/- for 4 Lines 375/- Extra Line
* Color 25% Extra
గుంటూరు - 9912220356
కర్నూలు - 9010825556
తాడేపల్లిగూడెం-9912220558
తిరుపతి - 9912220586
విశాఖపట్నం - 9912220550
ఒంగోలు - 9912225431

ఆగిన బ్లోఅవుట్

ఎట్టకేలకు ఇరుసుమండలో వెల్‌కు ప్లగ్/మోరి–5 బావి మూసివేత

ఆరు రోజుల అనంతరం ఓఎన్‌జీసీ విజయం

మలికిపురం: అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలో ఈ నెల 5న సంభవించిన భారీ బ్లోఅవుట్ మంటలను శనివారం ఉదయం 10.30 గంటలకు పూర్తిస్థాయిలో అదుపు చేశారు. ఆరు రోజుల శ్రమ ఫలించడంతో ఓఎన్‌జీసీ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. శనివారం తెల్లవారుజామున మంటలు బాగా తగ్గడంతో నీరు చల్లుతూ సిబ్బంది వెల్ మౌత్ వద్దకు వెళ్లారు. పరిస్థితిని అధ్యయనం చేసి దెబ్బతిన్న భాగాలను తొలగించి.. బ్లోఅవుట్ ప్లగ్‌ను ప్రత్యేక క్రేన్‌తో వెల్‌కు అమర్చడంతో గ్యాస్ మంటలు పైకి వెళ్లడం ప్రారంభమైంది. అనంతరం ప్లగ్ ద్వారా గ్యాస్ లీకేజీని అదుపుచేశారు. దీంతో మంటలు పూర్తిగా ఆగిపోయాయి. అనంతరం విజయోత్సవాలు నిర్వహించుకున్న ఓఎన్‌జీసీ అధికారులు, సిబ్బంది, రెస్క్యూ టీమ్ స్వీట్లు పంచుకున్నారు. అనంతరం 12 గంటలకు వెల్ మూసివేత చర్యలలో భాగంగా ప్రత్యేక యంత్రాల ద్వారా బావిలోకి మడ్ పంపింగ్ ప్రక్రియ ప్రారంభించారు.

వెల్‌కు వేస్తున్న బ్లోఅవుట్ ప్లగ్

ఇది సమష్టి విజయం

ఇరుసుమండ బ్లోఅవుట్‌ను ఆరు రోజులు శ్రమించి సమష్టి కృషితో అదుపు చేశాం. సిబ్బంది, రెస్క్యూ టీమ్ అహర్నిశలూ శ్రమించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, మీడియా పూర్తిస్థాయిలో సహకరించారు. ప్రస్తుతానికి బ్లోఅవుట్ ప్లగ్ వేసి మూసేశాం. వెల్‌ను కూడా మడ్‌తో మూసివేశాం. తరువాత చర్యలు ఏంటనేది ఇప్పుడే చెప్పలేం.

– శంతన్‌దాస్, ఓఎన్‌జీసీ ఈడీ–కం–అసెట్ మేనేజర్, రాజమహేంద్రవరం

త్వరితగతిన మూసివేశాం



బ్లోఅవుట్ మంటలను చాలా తక్కువ సమయంలోనే కంట్రోల్ చేశాం. ఓఎన్‌జీసీకి సంబంధించిన సిబ్బంది సాంకేతికతతో పనిచేశారు. ఘటన సంభవించిన నాటినుంచి ఈ రోజు వరకూ అలు పెరగకుండా పని చేశాం.

– గాజుల శ్రీహరి, ఇన్‌చార్జి, క్రైసిస్ మేనేజ్‌మెంట్ టీమ్

వచ్చే నెల 15 నాటికి డిజిటలైజేషన్ పూర్తి చేయండి

- ఆ తర్వాత కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ ప్రారంభం
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీని సంస్థాగత నిర్మాణంతో ముందుకు తీసుకు వెళ్లడమే లక్ష్యంగా పార్టీ అనుబంధ విభాగాలు పని చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. పార్టీ కమిటీల నియామకాలన్నీ వెంటనే పూర్తి చేయడంలో అనుబంధ విభాగాలు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. వచ్చే నెల 15 నాటికి పార్టీ కమిటీలు, ఇతర నియామకాలకు సంబంధించిన డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి కావాలని చెప్పారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం పార్టీ ఐటీ, సోషల్ మీడియా విభాగాల జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుల వర్క్ షాప్‌లో సజ్జల మాట్లాడారు. గ్రామ, వార్డు కమిటీల సమగ్ర డేటా కూడా డిజిటలైజ్ చేసే బాధ్యతను నియోజకవర్గం డిజిటల్ మేనేజర్లతో పాటు ఐటీ, సోషల్ మీడియా విభాగాల నుంచి 10 మంది చొప్పున ఇరవై మంది తీసుకోవాలన్నారు. 175 నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం వెంటనే ప్రారంభమవ్వాలని, వచ్చే నెల 15కల్లా పూర్తి డేటాతో ఆన్‌లైన్ పోర్టల్ సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఇవన్నీ పూర్తవగానే పార్టీ క్యాడర్‌కు ఐడీ కార్డులు అందజేసే ప్రక్రియ ప్రారంభించవచ్చన్నారు. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కమిటీల నియామకాలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని చెప్పారు. ఆయన నిర్దేశించిన కాలపరిమితిలోగా కమిటీలన్నీ పూర్తి చేసి డిజిటలైజేషన్ చేయగలిగితే పార్టీ మరింత పటిష్టంగా తయారవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కార్యాలయం ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (మీడియా) పూడి శ్రీహరి, సోషల్ మీడియా వింగ్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ దొడ్డా అంజిరెడ్డి, ఐటీ వింగ్ ప్రెసిడెంట్ సునీల్ పోశింరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల విజయ్‌భాస్కర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ లావణ్య, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు పుత్తా శివశంకర్, హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమెరికాలో సంతమాగులూరు యువకుడు అదృశ్యం

పది రోజులుగా ఫోన్ స్విచ్ఛాఫ్... ఆందోళనలో తల్లిదండ్రులు

విహార యాత్రకు వెళ్లిన ప్రదేశంలో హరి

అద్దంకి: అమెరికాలో ఉన్నత విద్య కోసం వెళ్లిన తెలుగు యువకుడు విహార యాత్రకు వెళ్లి అదృశ్యమయ్యాడు. బంధువులు, స్థానికులు అందించిన సమాచారం మేరకు ప్రకాశం జిల్లా సంతమాగులూరుకు చెందిన కారసాని లక్ష్మీరెడ్డి కుమారుడు కె.హరి(24) రెండేళ్ల క్రితం బీటెక్ పూర్తి చేసి అమెరికాలోని టెక్సాస్‌లో ఎంఎస్ చేయడానికి వెళ్లాడు. అతనితోపాటు, ఇదే గ్రామానికి చెందిన ఇద్దరు, ఏల్చూరుకు చెందిన మరో ఇద్దరు ఐదుగురు కలిసి ఒకే చోట ఉంటున్నారు. హరి ఉద్యోగ వేటలో ఉన్నాడు. ఈ క్రమంలో డిసెంబరు 22న ఒక్కడే విహార యాత్ర కోసం హ్యూస్టన్ నుంచి అలాస్కాలోని డెనాలికి (తీవ్ర చలిప్రదేశం) వెళ్లాడు. అక్కడి నుంచి తల్లిదండ్రులతో డిసెంబరు 30 వరకు మాట్లాడాడు. మరుసటి రోజు తాను ఉంటున్న హోటల్‌ను ఖాళీ చేసినట్లు సమాచారం ఇచ్చిన తరువాత, హరి ఫోన్ స్విచాఫ్ అయింది. స్నేహితులు, బంధువులు ఫోన్ చేసినా అదే పరిస్థితి. దీంతో స్వగ్రామంలోని తల్లిదండ్రులు తమ కుమారుడు చలి ప్రదేశానికి విహార యాత్రకు వెళ్లి అక్కడ చిక్కుకుని ఉండవచ్చని భావిస్తున్నారు. హరి ఆచూకీ కోసం స్నేహితులు, అక్కడి తెలుగు వారు తీవ్ర ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.

చెవిరెడ్డికి వెన్నునొప్పి

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): మద్యం అక్రమ కేసులో నిందితులుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి వెన్నునొప్పితో, రాజ్ కేసిరెడ్డి ఆర్థోపెడిక్ సమస్యలతో బాధపడుతున్నారు. శనివారం వైద్య పరీక్షల నిమిత్తం చెవిరెడ్డిని ఎయిమ్స్‌కు, న్యూజీజీహెచ్‌కు తీసుకెళ్లారు. వైద్య పరీక్షల అనంతరం తిరిగి జైలుకు తరలించారు.

అంబర్‌పేట ఎస్‌ఐ భానుప్రకాశ్‌రెడ్డికి రిమాండ్

హైదరాబాద్: రికవరీ చేసిన బంగారాన్ని బాధితులకు అప్పగించకుండా తాకట్టు పెట్టిన హైదరాబాద్ మాజీ ఎస్‌ఐ భానుప్రకాశ్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. అంబర్‌పేట పోలీసు స్టేషన్‌లో భానుప్రకాశ్‌రెడ్డి డిటెక్టివ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ గతేడాది ఓ చోరీ కేసులో దొంగల నుంచి నాలుగున్నర తులాల బంగారాన్ని రికవరీ చేశాడు. దాన్ని బాధితులకు అప్పగించకుండా సొంత అవసరాల కోసం తాకట్టు పెట్టాడు. బాధితులు బంగారం కోసం ఉన్నతాధికారుల వద్దకు వెళ్లగా విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో ఎస్‌ఐ భానుప్రకాశ్‌ను సస్పెండ్ చేశారు. విచారణ తర్వాత అరెస్టు చేసి శనివారం కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు. అయితే, అతని సర్వీస్ రివాల్వర్ గురించి ఇంకా తెలియలేదు.

దుర్గగుడిలో మరో ఘోరం

శ్రీచక్ర నవావరణార్చన పూజకు వినియోగించే పాలలో పురుగులు

- అర్ధగంటపాటు కార్యక్రమం నిలిపివేత
- ఘటనపై ఐదుగురు సభ్యులతో నిజనిర్ధారణ కమిటీ
- ప్రొవిజన్స్ స్టోర్స్‌లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు
- ఆలయ ప్రాంగణంలోని గోశాల కానూరుకు తరలింపుపై విమర్శలు
- బెజవాడ ఇంద్రకీలాద్రిపై కలకలం

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ): బెజవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ సన్నిధిలో జరిగే శ్రీ చక్ర నవావరణార్చన పూజకు వినియోగించే పాలలో పురుగులు కనిపించిన ఘటన తీవ్ర కలకలం రేపింది. అమ్మవారి సన్నిధిలోని నూతన పూజా మండపంలో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకోగా శనివారం వెలుగులోకి వచ్చింది. సంఘటన జరిగిన రోజు పూజను అర్ధగంట పాటు నిలిపివేశారు. ప్రత్యామ్నాయ పాల కోసం ఆలయ అర్చకులు దేవస్థాన వాట్సాప్ గ్రూప్‌లో సందేశాన్ని పెట్టడంతో విషయం బయకొచ్చి దావానంలా వ్యాపించింది. ఆలయ అధికారులు వెంటనే దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. ఈ ఘటనపై దేవస్థాన స్థానాచార్య విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ పర్యవేక్షణలో ఓ విచారణ కమిటీని ఏర్పాటుచేశారు. ఇందులో అసిస్టెంట్ కమిషనర్ (ఏసీ), ఏఈఓలు, సూపరింటెండెంట్‌లతో కలిపి మొత్తం ఐదుగుర్ని సభ్యులుగా నియమించారు. ఈ కమిటీ శ్రీ చక్ర నవావరణార్చన పూజ జరిపించిన అర్చకుల నుంచి వివరాలను అడిగి నమోదు చేసుకుంది. నివేదికను దేవదాయ శాఖ కమిషనర్‌కు అందజేయనున్నట్లు ఆలయ ఈఓ శీనా నాయక్ తెలిపారు.

ప్రొవిజన్స్ స్టోర్స్‌లో తనిఖీలు..

ఇక పూజలో ఉపయోగించే పాలలో పురుగుల ఘటనపై విజిలెన్స్ అధికారులు శుక్రవారం ఆలయ ప్రొవిజన్స్ స్టోర్స్‌లో తనిఖీలు చేపట్టారు. దేవస్థానానికి చెందిన అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, పరిపాలనా విభాగం ఏఈఓ వాసు స్టోర్స్ సిబ్బందిని ఆరా తీశారు. టెట్రా ప్యాకెట్ల పాల సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు. అమ్మవారి అభిషేకాలు, పూజలు, మల్లేశ్వరస్వామి వారి అభిషేకాలకు వినియోగిస్తున్న టెట్రా ప్యాకెట్లలోని పాలను తనిఖీ చేశారు. పురుగులున్న ప్యాకెట్ ఏ బ్యాచ్‌కు చెందినది? పాలు వినియోగించాల్సిన గడువు తేదీ వంటి అంశాలను రికార్డు చేసుకున్నారు. దేవస్థానంలో ప్రతీరోజు నాలుగు లీటర్లకు పైగా ఆవు పాల వినియోగిస్తుండగా, అవన్నీ టెట్రా ప్యాకెట్ల రూపంలోనే సరఫరా అవుతున్నట్లు ఆలయ సిబ్బంది అధికారులకు తెలిపారు.

ఆలయ గోశాల తరలింపు పర్యవసానమేనా..!?

నిజానికి.. అమ్మవారి ఆలయంలో పూజలు, అభిషేకాల నిమిత్తం అవసరమైన ఆవుపాల కోసం దేవస్థానం ఆలయ ప్రాంగణంలోనే గోశాలను నిర్వహిస్తోంది. అందులో నాలుగు గోవులను ఓ వ్యక్తి సంరక్షించే వారు. అయితే, ఇటీవల అధికారులు తీసుకున్న నిర్ణయం విమర్శలకు దారితీయగా, దాని పర్యవసానమే ఇప్పుడు తెలుస్తోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దసరా ఉత్సవాలకు ముందు భక్తుల భద్రత పేరుతో ఆలయ గాలి గోపురం, లక్ష్మీగణపతి విగ్రహాల వద్ద ఉన్న గోవులను కానూరులోని వేద పాఠశాల ఆవరణలోకి తరలించారు. అప్పటి నుంచి ఆవుపాల కోసం దేవస్థానం టెట్రా ప్యాకెట్లను వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, గో సంరక్షణ పేరుతో భక్తుల నుంచి దేవస్థానం విరాళాలను సైతం సేకరిస్తోంది.

జంతు హింస, జూద నిరోధక చట్టాలను కఠినంగా అమలు చేయండి

జిల్లాల కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలకు హైకోర్టు ఆదేశం

కోడి పందేలను ఆపాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు తీర్పు

సాక్షి, అమరావతి: సంక్రాంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యంగా తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో విస్తృతంగా కోడి పందేలు నిర్వహిస్తున్న నేపథ్యంలో జంతుహింస నిరోధక చట్టం–1960, ఏపీ జూద నిరోధక చట్టం–1974ను కఠినంగా అమలు చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలను హైకోర్టు ఆదేశించింది. ఎక్కడైనా ఉల్లంఘనలు జరిగితే వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించింది. చట్టాల అమలులో విఫలమైతే తహసీల్దార్లు, పోలీసు అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవచ్చని స్పష్టం చేసింది. ఆయా జిల్లాల్లోని మండలాల్లో సంయుక్త తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్లను ఆదేశించింది. కోడి పందేల పేరుతో బెట్టింగ్, ఇతర చట్ట విరుద్ధ కార్యకలాపాలు నిర్వహిస్తూ యువతను వాటిలోకి లాగుతున్నారని, దీంతో వారు ఆస్తులు కోల్పోయే పరిస్థితి వస్తోందంటూ హైకోర్టులో పలువురు పిటిషన్లు దాఖలు చేశారు. పందేలను ఆపేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రాలు ఇచ్చినా పోలీసులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. గతంలోనూ హైకోర్టు పలు ఆదేశాలు జారీ చేసినా అధికారులు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని తెలిపారు. ఈ వ్యాజ్యాలపై న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప విచారణ జరిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి... జంతు హింస నిరోధక చట్టం, ఏపీ జూద నిరోధక చట్టాలను కఠినంగా అమలు చేయాలని ఆదేశిస్తూ తీర్పు చెప్పారు.

తహసీల్దార్, ఎస్‌ఐలతో తనిఖీ బృందాలు

సంయుక్త తనిఖీ బృందాల్లో తహసీల్దార్, ఎస్‌ఐ ర్యాంకుకు తగ్గని పోలీసు అధికారి, భారత జంతు సంక్షేమ బోర్డు ప్రతినిధి లేదా జంతు సంరక్షణకు పనిచేసే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సభ్యులుగా ఉండాలని కలెక్టర్లను హైకోర్టు ఆదేశించింది. వీరు తనిఖీలకు వెళ్లే సమయంలో ఇద్దరు పోలీసులు, ఒక ఫోటోగ్రాఫర్ సహాయకులుగా ఉండాలని పేర్కొంది. ''కోడి పందేలు ఎక్కడ నిర్వహిస్తున్నారు? బరులను ఎక్కడెక్కడ ఏర్పాటు చేశారు? తదితర వివరాలను తెలుసుకునేందుకు తనిఖీ బృందాలు మండలాల పరిధిలోని గ్రామాలను సందర్శించేందుకు జిల్లా అధికార యంత్రాంగం అవసరమైన ఏర్పాట్లు చేయాలి. కోడి పందేలకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం అందితే కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలు తక్షణమే చర్యలు చేపట్టాలి. అవసరమైతే 144 సెక్షన్ కింద ఉన్న అధికారాలను సైతం ఉపయోగించుకోవచ్చు. కోడి పందేల్లో ఉపయోగించిన, ఉపయోగించ తలపెట్టిన ఉపకరణాలు, పందేల సందర్భంగా వసూలు చేసిన డబ్బును జప్తు చేయవచ్చు'' అని డాక్టర్ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప తీర్పునిచ్చారు. పోలీసుల తరఫున ప్రభుత్వ న్యాయవాది (హోం) అడుసుమిల్లి జయంతి వాదనలు వినిపిస్తూ చట్ట విరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనకుండా పోలీసులు ప్రజలను చైతన్యపరుస్తున్నారని తెలిపారు.

విశాఖలో అత్యాధునిక షిప్ టెక్నాలజీ సెంటర్

- రూ.305 కోట్లతో ఏర్పాటు చేస్తున్నాం
- కేంద్ర పోర్టులు, షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్
- వైజాగ్ పోర్టు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సాక్షి, విశాఖపట్నం : దేశంలోనే అత్యాధునికమైన షిప్ టెక్నాలజీ సెంటర్‌ని విశాఖలో ఏర్పాటుచేసేందుకు ప్రణాళికలు రూపొందించామని కేంద్ర పోర్టులు, నౌకాశ్రయాలు, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడించారు. రూ.305 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ కేంద్రం ద్వారా పరిశోధనలు, అభివృద్ధి (ఆర్ అండ్ డీ), షిప్ డిజైనింగ్‌తో పాటు నౌకాదళ రంగానికి సంబంధించిన విద్యా కోర్సులు కూడా అందించనున్నామని వివరించారు. విశాఖలోని సాగరమాల కన్వెన్షన్ సెంటర్‌లో వైజాగ్ పోర్టు అథారిటీ (వీపీఏ) శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోర్టుకు సంబంధించిన నాలుగు ప్రధాన ప్రాజెక్టులకు కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్బానంద మాట్లాడుతూ.. దుగరాజపట్నం వద్ద పోర్టుతో పాటు షిప్ బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటు ప్రతిపాదన ఉందన్నారు. ఇందుకోసం త్వరలో స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పీవీ) ఏర్పాటుచేయనున్నట్లు వెల్లడించారు. విశాఖపట్నం పోర్టు దేశంలోనే ఉత్తమ పనితీరు కనబరుస్తున్న పోర్టులలో ఒకటిగా, ప్రపంచంలోని టాప్–100 పోర్టులలో స్థానం దక్కించుకోవడం గర్వంగా ఉందన్నారు. దుగరాజపట్నం పోర్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి త్వరలో శుభవార్త వస్తుందన్నారు.

కార్గో పరిమాణం పెంపు, భద్రత ముఖ్యం..

షిప్పింగ్ శాఖ కార్యదర్శి విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. పోర్టుల రంగానికి సంబంధించిన లక్ష్యాలను మారిటైమ్ ఇండియా విజన్, అమృత్ కాల్ విజన్ కార్యక్రమాల్లో స్పష్టంగా పొందుపరిచామన్నారు. కార్గో పరిమాణం పెంపుతో పాటు భద్రత కూడా అత్యంత ముఖ్యమని, ఇందుకోసం పీపీపీ, బీఓటీ ఆపరేటర్లు సహా స్టేక్‌హోల్డర్లతో సమన్వయం అవసరమని సూచించారు. ఈ సందర్భంగా వీపీఏ నిధులతో శిక్షణ పొంది కోర్సు పూర్తిచేసిన సెమ్స్ విద్యార్థులకు ధ్రువపత్రాలు, ఉద్యోగ నియామక ఉత్తర్వులను కేంద్ర మంత్రి సర్బానంద చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పోర్టు విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు, సెమ్స్, ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ (ఐఎంయూ) విద్యార్థులు హాజరయ్యారు.

వీఆర్వోలపై టీడీపీ నేత హత్యాయత్నం

- విశాఖ జిల్లా పెందుర్తి మండలం చింతగట్లలో ప్రభుత్వ భూమి దురాక్రమణ
- గ్రామస్తుల ఫిర్యాదుతో అక్రమ కట్టడం తొలగించేందుకు సిబ్బంది యత్నం
- వారిపై రాళ్లు, రాడ్‌లతో దాడి.. చంపుతామని బెదిరింపు
- ప్రాణభయంతో పరుగులు.. పోలీసులకు ఫిర్యాదు

పెందుర్తి : విశాఖ జిల్లా పెందుర్తి నియోజకవర్గంలో టీడీపీ కూటమి నేతల దుర్మార్గాలు తారస్థాయికి చేరాయి. పెందుర్తి మండలం చింతగట్లలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన ఆ పార్టీ నాయకుడు.. అందులోని నిర్మాణాలను తొలగించేందుకు వెళ్లిన సిబ్బందిపై దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇద్దరు వీఆర్వోలు, ఆక్రమణ తొలగించేందుకు వచ్చిన జేసీబీ, ఆపరేటర్‌పై రాళ్లు, రాడ్‌లతో ఆ పార్టీ సీనియర్ నేత చీపురపల్లి నరసింగరావు, అతని కుటుంబ సభ్యులు దాడికి తెగబడ్డారు. దీంతో వారు ప్రాణభయంతో పరుగులు తీశారు. పెందుర్తి పోలీస్‌స్టేషన్‌లో నరసింగరావు, అతడి కుటుంబ సభ్యులపై ఫిర్యాదు చేశారు.

అసలేం జరిగిందంటే..

చింతగట్ల రెవెన్యూ సర్వే నెంబర్ 57/1, 2లలో దాదాపు 20 సెంట్ల ప్రభుత్వ భూమిని మాడుగుల టీడీపీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అనుచరుడు చీపురపల్లి నరసింగరావు ఆక్రమించి అందులో నిర్మాణాలు ప్రారంభించాడు. దీనిపై గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదులు చేశారు. విశాఖ జిల్లా జేసీ స్పందించి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ఐ.వెంకట అప్పారావును ఆదేశించారు. ఈ క్రమంలో నరసింగరావు వద్ద ఏమైనా పత్రాలుంటే తీసుకురావాలని అధికారులు కోరారు. దీనిని పెడచెవిన పెట్టడంతో ఆ నిర్మాణాన్ని తొలగించాల్సిందిగా తహసీల్దార్ సిబ్బందిని ఆదేశించారు. వీఆర్వోలు నాగహనుమాన్ కుమార్ ధర్మేంద్ర కట్టడాలను తొలగించేందుకు సన్నద్ధమవుతుండగా నరసింగరావు, అతని భార్య చిన్నీ, కుమారుడు రాజేష్, ఇద్దరు వీఆర్వోలు, జేసీబీపైకి రాళ్లు రువ్వారు. రాడ్‌లు పట్టుకుని దుర్భాషలాడుతూ చంపుతామంటూ మీదకు దూసుకెళ్లారు. దీంతో వీఆర్వోలు, జేసీబీ ఆపరేటర్ పరుగులు తీశారు. వారి దాడిలో జేసీబీ ధ్వంసమైంది. ఘటనపై వీఆర్వోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులను పోలీస్‌స్టేషన్‌లో విచారిస్తున్నట్లు సమాచారం. గతంలో ఓ మహిళపై యాసిడ్ దాడికి పాల్పడిన కేసులో నరసింగరావు 90 రోజుల రిమాండ్ అనుభవించినట్లు సమాచారం. ఘటనపై తహసీల్దార్ వెంకట అప్పారావు మాట్లాడుతూ.. నిందితులపై కేసు నమోదు చేయాలని పోలీసులకు సూచించామని.. చట్ట ప్రకారం వారిపై తీవ్ర చర్యలు తీసుకుంటామన్నారు.

రీ సర్వేకు రెడీ, కానీ..

తగినంత సమయం, సిబ్బంది అవసరం

ఏపీ ఆర్ఎస్ఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొప్పరాజు, రామిశెట్టి

గాంధీనగర్(విజయవాడ సెంట్రల్): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే విజయవంతానికి తామంతా సిద్ధంగా ఉన్నామని.. అయితే అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ఆర్ఎస్ఏ) అధ్యక్ష, కార్యదర్శులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, రామిశెట్టి వెంకట రాజేష్ అన్నారు. గవర్నర్‌పేటలోని రెవెన్యూ భవనంలో శనివారం ఏపీ ఆర్ఎస్ఏ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఇందులో రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న వివిధ సేవల అమలు తీరుపై, అలాగే రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పరిపాలనా, సాంకేతిక సంక్షేమ సంబంధిత సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలవుతున్న రీ సర్వేలో దొర్లిన తప్పిదాలను సరిదిద్దడంలో రెవెన్యూ సిబ్బందిపై అధిక భారం పడుతోందన్నారు. రీ సర్వే విజయవంతం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అయితే, ఈ ప్రక్రియ సజావుగా, సమర్థవంతంగా సాగాలంటే తగినంత సమయం, సరిపడా సిబ్బంది, అవసరమైన సాంకేతిక మౌలిక సదుపాయాలు, స్పష్టమైన మార్గదర్శకాలు, కనీస శిక్షణ కల్పించడం అత్యవసరమని స్పష్టంచేశారు.

రాగి కలశంలో స్వర్ణాభరణాలు

కర్ణాటకలో గదగ్ జిల్లా లక్కుండిలో గంగవ్వ అనే మహిళ ఇల్లు నిర్మించడానికి పునాదులు తవ్విస్తుండగా ప్రాచీన కాలం నాటి నిధి బయటపడింది. శనివారం కూలీలు తవ్వుతుండగా రాగి చెంబు దొరికింది. దానిని తీసి చూడగా బంగారు నగలు బయటపడ్డాయి. విషయం తెలుసుకున్న జిల్లా అదనపు కలెక్టరు, ఎస్పీ, పురావస్తుశాఖ అధికారులు అక్కడకు వచ్చి చెంబును స్వాధీనం చేసుకున్నారు. ఓ రాగి చెంబు, అందులో వివిధ రకాల బంగారు గొలుసులు, కడియాలు, కాళ్ల పట్టీలు, వాచర్లు, చెవి, ముక్కు ఆభరణాలు ఉన్నాయి. అన్నీ కలిపి మొత్తం 1 కేజీ బంగారం ఉన్నట్టు అధికారులు తెలిపారు. చూడడానికి అత్యంత కళాత్మకంగా ఉండడం గమనార్హం. ఏ కాలం నాటివని నిర్ధారించడానికి పరీక్షలు చేయిస్తామన్నారు. చారిత్రక పరంగా చూస్తే ఈ నగలు వెలకట్టలేని సంపదగా చెబుతున్నారు.

– దొడ్డబళ్లాపురం

ప్రకృతి ఒడిలో పక్షుల పండుగ

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట, దొరవారిసత్రం, తడ, శ్రీసిటీ సెజ్ కేంద్రాలుగా మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్–2026 శనివారం ఘనంగా ప్రారంభమైంది. సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన పక్షుల పండుగ ప్రారంభాన్ని గ్రామీణ కళాకారుల మేళతాళాలు, తప్పెట్లు, కేరళ సంప్రదాయ నృత్యాలతో స్థానిక హోలీక్రాస్ సెంటర్ నుంచి ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రాంగణం దాకా స్వాగతం పలుకుతూ శోభాయాత్రను నిర్వహించారు. అంతకు ముందు గోపూజతో కార్యక్రమాన్ని మొదలుపెట్టారు.

– సూళ్లూరుపేట

మదురై మల్లె @ రూ.12 వేలు

తమిళనాడులోని మదురై మార్కెట్‌లో మల్లె ప్రియమైంది. శనివారం కిలో పూలు ఏకంగా రూ.12 వేలు ధర పలికాయి. ప్రత్యేక స్థానం కలిగిన ఈ మదురై రకం మల్లె దిగుబడి తగ్గడంతో ధరలు ఆకాశాన్నంటాయి. దీంతో గత వారం రోజులుగా ఈ మల్లెలు కిలో రూ.10 వేల వరకు పలికాయి.

– సాక్షి, చెన్నై

అధిక లాభాల ఉచ్చులో చిక్కి..

సైబర్ వలలో జేడీ లక్ష్మీనారాయణ సతీమణి

- స్టాక్ మార్కెట్‌లో ట్రేడింగ్ పేరుతో చీటింగ్
- తన భర్తను వాట్సాప్ గ్రూప్‌లో చేర్పించిన భార్య ఊర్మిళ
- రూ.2.58 కోట్లు మోసపోయిన బాధితురాలు

సాక్షి, సిటీబ్యూరో: కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ మాజీ జేడీ లక్ష్మీ నారాయణ సతీమణి ఊర్మిళ సైబర్ నేరస్తుల వలలో చిక్కారు. స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో భారీ లాభాలు ఆర్జించవచ్చని నేరస్తుల మాయమాటలను నమ్మి ఏకంగా రూ.2.58 కోట్లు మోసపోయారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే..బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్యే కాలనీలోని స్రవంతి రెసిడెన్సీలో నివాసం ఉంటున్న జేడీ లక్ష్మీ నారాయణ సతీమణి ఊర్మిళకు గతేడాది నవంబర్ చివరి వారంలో గుర్తు తెలియని వ్యక్తి నుంచి వాట్సాప్‌లో సందేశం వచ్చింది. స్టాక్ మార్కెట్‌లో ట్రేడింగ్‌కు చిట్కాలు ఇస్తామని, దీంతో అధిక లాభాలు ఆర్జించవచ్చని ఆ మెసేజ్ సారాంశం. అయితే ఆమెకు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో అనుభవం లేకపోయేసరికి.. తన భర్త జేడీ లక్ష్మీనారాయణను వాట్సాప్ గ్రూప్‌లో చేరమని సలహా ఇచ్చారు. దీంతో లక్ష్మీ నారాయణ నవంబర్ 29న 'స్టాక్ మార్కెట్ ప్రాఫిట్ గైడ్ ఎక్స్ఛేంజ్ గ్రూప్ 20'అనే పేరుతో ఉన్న వాట్సాప్ గ్రూప్‌లో చేరారు. ఇందులో 167 మంది సభ్యులు ఉన్నారు.

అమెరికాలో పీహెచ్‌డీ అంటూ..

దినేష్ సింగ్ అనే వ్యక్తి గ్రూప్‌లో స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ పెట్టుబడులపై సలహాలు, సూచనలు ఇస్తూ సవివరంగా వాట్సాప్ గ్రూప్‌లో మెసేజ్‌లు చేసేవారు. 'స్టాక్ మార్కెట్ ట్రెజరీ హంటింగ్ సీక్రెట్స్'పేరుతో పుస్తకాన్ని కూడా ప్రచురించనున్నానని, ఈనెల 23న ముంబైలో ఈ కార్యక్రమం ఉంటుందని దినేష్ గ్రూప్ సభ్యులకు కల్లబొల్లి మాటలు చెప్పాడు. తాను ఐఐటీ బాంబే గ్రాడ్యుయేట్ అని, అమెరికాలోని వార్టన్ వర్సిటీ నుంచి పీహెచ్‌డీ పూర్తి చేశానని, జేపీ మోర్గాన్‌లో 6 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువైన ఆస్తులను నిర్వహించిన మాజీ ఈక్విటీ అనలిస్ట్‌నని తెలుపుతూ ఓ నకిలీ లింక్‌ను పంపించాడు. అది చూసిన గ్రూప్ సభ్యులు నిందితుడిని గుడ్డిగా నమ్మారు.

నకిలీ సెబీ గుర్తింపు పత్రాలు..

ఇదే సమయంలో దినేష్ సింగ్ 'ది వెల్త్ అలయెన్స్'అనే కాన్సెప్ట్‌ను గ్రూప్ సభ్యులకు పరిచయం చేశాడు. ఒకే ఆలోచనలు, లక్ష్యాలు ఉన్న గ్రూప్ సభ్యులు కలిసి స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడితే వార్షిక ప్రాతిపదికన 500 శాతం రాబడులు వస్తాయని..అదే అలయెన్స్ లక్ష్యమని నమ్మించాడు. 5–6 వారాల్లో 200 శాతం లాభాలు అందిస్తానని హామీ ఇచ్చాడు. సభ్యులతో ఏకీకృత బ్రోకరేజ్ ఖాతాను తెరిచాడు. మెకన్లీ బ్రోకరేజ్ సర్వీసెస్ ద్వారా మాత్రమే ఇండియన్ మార్కెట్ క్యూఐబీ ట్రేడింగ్, యూఎస్ మార్కెట్ క్యూఐబీ ట్రేడింగ్, ఐపీఓ సబ్‌స్క్రిప్షన్లను నిర్వహించాలని నిందితుడు సూచించాడు. ఇందుకు కస్టమర్ సర్వీసెస్ మేనేజర్ ఖైతీ అనే మహిళను పరిచయం చేశాడు. మెకన్లీ బ్రోకరేజ్ సెబీ రిజిస్టర్డ్ సంస్థ అని నకిలీ గుర్తింపు పత్రాలను గ్రూప్ సభ్యులకు వాట్సాప్ చేశాడు. ఇండియాతో పాటు అమెరికా, హాంకాంగ్‌లలో ట్రేడింగ్ చేయడానికి అధికారం ఉందని వివరించాడు. మెకన్లీ ఖాతా ఉంటే ప్రత్యేకంగా డీమ్యాట్ ఖాతా తెరవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశాడు.

బంగారం రుణం తీసుకొని మరీ..

గ్రూప్ సభ్యులను మూడు శ్రేణులుగా విభజించిన దినేష్.. రూ.20 లక్షల కంటే తక్కువ పెట్టుబడులు ఉన్న వారికి విక్టరీ వాన్ గార్డ్స్ టీమ్–1 అని, రూ.20 లక్షల కంటే ఎక్కువ పెట్టుబడులు పెట్టేవారికి విక్టరీ వాన్ గార్డ్స్ టీమ్–2, అత్యధిక పెట్టుబడులు పెట్టేవారిని క్లోజ్డ్ డోర్ డిసిప్లే టీమ్ అని పేర్లు పెట్టాడు. ఇక్కడ గ్రూప్ సభ్యులకు వ్యక్తిగతంగా ఒకరితో ఒకరు మార్గదర్శకత్వం అందిస్తామని మాయమాటలు చెప్పాడు. గ్రూప్ సభ్యులు లాభాలు పొందేందుకు పెట్టుబడులు పెంచాలని ఒత్తిడి చేయడం ప్రారంభించాడు. లేకపోతే అప్పటికే వచ్చిన లాభాలు కోల్పోతారని భయభ్రాంతులకు గురి చేశాడు. దీంతో ఆమె పెట్టుబడుల మొత్తాన్ని పెంచారు. ఈ2ఈ రైల్, గాబియన్ టెక్నాలజీస్ ఐపీఓ(ఇన్షియల్ పబ్లిక్ ఆఫరింగ్)లలో పాల్గొనాలని, పెద్ద మొత్తంలో డిపాజిట్ చేయాలని సూచించాడు. 300 శాతం లాభాలు వస్తాయని నమ్మించాడు. దీంతో గుడ్డిగా నమ్మిన బాధితురాలు ఊర్మిళ.. తన పేరు, తన భర్త జేడీ లక్ష్మీనారాయణ పేరుతో బంగారం రుణం తీసుకొని మరీ ఐపీఓలో పాల్గొనేందుకు మెకిన్లీ ప్లాట్‌ఫామ్‌లో పెట్టుబడులు పెట్టారు. ఒకవైపు అత్యాశ వద్దని హెచ్చరించినా పట్టించుకోకుండా పెద్ద మొత్తంలో డిపాజిట్ చేశారు.

ఒక్క రోజే రూ.38 లక్షలు..

బాధితురాలు ఊర్మిళ తన భర్త జేడీ లక్ష్మీనారాయణ సహాయంతో అతని పేరు, వివరాలతో యాపిల్ స్టోర్ నుంచి 'మెక్కీ సీఎం'అనే అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, ట్రేడింగ్ ఖాతాను ప్రారంభించింది. తన బ్యాంక్ ఖాతా నుంచి తన భర్త జేడీ లక్ష్మీనారాయణకు డబ్బు బదిలీ చేశారు. గ్రూప్‌లో ఇచ్చిన సూచనల మేరకు మెకన్లీ ట్రేడింగ్ ఖాతాలోకి సొమ్మును బదిలీ చేసుకున్నారు. గతేడాది డిసెంబర్ 24న తొలుత రూ.లక్ష పెట్టుబడులు పెట్టారు. అప్పట్నుంచి ఈనెల 5 వరకు 19 దఫాలుగా మొత్తం రూ.2.58 కోట్లు పెట్టుబడులు పెట్టారు. డిసెంబర్ 26న ఒక్క రోజే ఏకంగా రూ.38 లక్షల పెట్టుబడులు పెట్టారు. బాధితురాలి యాక్సిస్ బ్యాంక్ ఖాతా నుంచి నిందితులకు చెందిన సీబీఐ బ్యాంక్‌లోని కంప కోలా బేవరేజెస్ ఖాతాకు ఈ సొమ్మును బదిలీ చేశారు. నిందితులు మాతారా ఎంటర్‌ప్రైజెస్, రిసోర్స్ గ్లోబల్ సర్వీసెస్, సమ్మిట్ ఆటోమేషన్ కంట్రోల్ సిస్టమ్ పేరుతో కరెంట్ ఖాతాలు నిర్వహిస్తున్నారు.

పలు నివేదికలు చూసి..మోసాన్ని గ్రహించి

ఈ పెట్టుబడులను పెట్టేందుకు నిందితులు పశ్చిమ బెంగాల్, అసోం, ఒడిశా, ఢిల్లీ వంటి ఇతర రాష్ట్రాలకు చెందిన కరెంట్ బ్యాంక్ ఖాతా నంబర్లను అందించారు. దీంతో అనుమానం కలిగిన ఊర్మిళ.. ఇంటర్నెట్‌లో సెర్చ్ చేశారు. దీంతో వాట్సాప్ ఆధారిత పెట్టుబడి మోసాల గురించి పలు నివేదికలను చూశారు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సీసీఆర్పీ)లో ఫిర్యాదు చేశారు. ఈనెల 6న సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బీఎన్ఎస్ చట్టం సెక్షన్ 111 (2) (బీ), 318 (4), 319 (2), 336 (3), 338, 340 (2)లతో పాటు ఐటీ చట్టంలోని 66–సీ, 66–డీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నారు.

కేరళ– కర్ణాటక మధ్య మరో వివాదం!

- కన్నడ పాఠశాలల్లో మలయాళం తప్పనిసరి
- తగదని కర్ణాటక సీఎం లేఖ

బనశంకరి: బెంగళూరులోని కోగిలులో అక్రమ ఇళ్లు, షెడ్లను తొలగించడంపై కేరళ ప్రభుత్వం అభ్యంతరం చెప్పడంతో మొదలైన కర్ణాటక– కేరళ మధ్య విభేదాలు మరింత ముదిరాయి. ఇరు రాష్ట్రాల సరిహద్దులో కేరళ పరిధిలో ఉన్న కన్నడ పాఠశాలల్లో మలయాళం భాషను తప్పనిసరి చేయడాన్ని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఖండించారు. శనివారం బెంగళూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. మలయాళం మొదటి భాషగా నేర్చుకోవడాన్ని తప్పనిసరి చేయడాన్ని నిరసిస్తూ కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు లేఖరాసినట్టు తెలిపారు. అలాంటి చట్టం తీసుకువచ్చే ముందు భాషా, అల్పసంఖ్యాక వర్గాలు, విద్యారంగ నిపుణులు, పొరుగురాష్ట్రాలతో చర్చించి ఉండాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కర్ణాటకను ఆనుకుని ఉండే కేరళ ప్రాంతం కాసరగోడులో ఎక్కువమంది కన్నడిగులు ఉన్నారని.. వారి కోసం కన్నడ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. ఆ చట్టాన్ని పునః పరిశీలించాలని కేరళ సీఎంను కోరినట్లు వివరించారు.

విద్యార్థులకు స్వేచ్ఛ: కేరళ సీఎం

మైనారిటీ విద్యార్థులు భాషను ఎంపిక చేసుకునేందుకు పూర్తి స్వాతంత్ర్యముందని కేరళ సీఎం విజయన్ తెలిపారు. సిద్ధరామయ్య లేఖపై స్పందిస్తూ.. తమ రాష్ట్రంలో చదివే ఇతర రాష్ట్రాల 9, 10 తరగతితో పాటు ఆ పై తరగతుల్లో మలయాళం భాషా పరీక్ష రాయడం తప్పనిసరి చేయలేదని చెప్పారు. కేరళ సమానత్వం, సోదరత్వం కలిగిన సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

కన్నడ రచయిత్రి ఆశా రఘు ఆత్మహత్య

ఆశా రఘు (ఫైల్)

యశవంతపుర: కన్నడ వర్ధమాన రచయిత్రి ఆశా రఘు (46) బెంగళూరులో ఆత్మహత్య చేసుకున్నారు. మల్లేశ్వరంలోని తమ నివాసంలో శనివారం ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. ఆమె పబ్లిషర్‌గా, టీవీ నటిగా, సహాయటక దర్శకురాలిగా కన్నడనాట పేరు పొందారు. రెండేళ్ల క్రితం భర్త కేసీ రఘు చనిపోయారు, అప్పటినుంచి మనోవ్యథకు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అవర్థ, గతి, మాయె చిత్తరంగ, కెంపుదాసవాళ, కాదంబరి అనే నవలలు రచించారు. 2014లో కర్ణాటక సాహిత్య అకాడమీ, సూర్యనారాయణ చడగ ప్రశస్తి, 2020లో రాయచూరు కన్నడ సాహిత్య పరిషత్ రాజలక్ష్మీ బరగూరు రామచంద్రప్ప అవార్డు, 2021లో సేడం అమ్మ, 2023లో కర్ణాటక రచయితల సంఘం త్రివేణి దత్తినిధి వంటి అనేక పురస్కారాలు ఆమెను వరించాయి.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి గుంటూరు

ఆదివారం । 11 । జనవరి । 2026

పర్యాటకుల సందడి

విజయపురిసౌత్: నాగార్జునకొండకు శనివారం పర్యాటకులు పోటెత్తారు. లాంచీస్టేషన్‌కు రూ.2,73,950 ఆదాయం సమకూరినట్లు యూనిట్ మేనేజర్ కె.మస్తాన్‌బాబు తెలిపారు.



నిమ్మకాయల ధరలు

తెనాలి: తెనాలి మార్కెట్‌యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.1500, గరిష్ట ధర రూ.3200, మోడల్ ధర రూ.2400 వరకు పలికింది.



గొల్లపాడులో చండీహోమం

గొల్లపాడు(ముప్పాళ్ల): గొల్లపాడులోని అంకమ్మ తల్లి ఆలయంలో శనివారం చండీహోమం నిర్వహించారు. పలువురు దంపతులు చండీహోమంలో పాల్గొన్నారు.

రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన

- వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యుడు టీజేఆర్ సుధాకర్‌బాబు
- ఫిబ్రవరి 18లోపు పార్టీ కమిటీల ఏర్పాటు
- కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై అలుపెరుగని పోరాటం

మాట్లాడుతున్న టీజేఆర్ సుధాకరబాబు, వేదికపై వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అంబటి, సమన్వయకర్తలు

పట్నంబజారు(గుంటూరుఈస్ట్): రాష్ట్రంలో ఒక దుర్మార్గమైన పాలన సాగుతోందని, ప్రజలు కూటమి పాలనపై పూర్తిస్థాయిలో విసిగిపోయారని వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యుడు టీజేఆర్ సుధాకర్‌బాబు పేర్కొన్నారు. గుంటూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు, గుంటూరు పార్లమెంట్ జిల్లా పరిశీలకులు పోతిన మహేష్, పార్టీ నగర అధ్యక్షురాలు, తూర్పు సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా, తెనాలి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, మంగళగిరి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, తాడికొండ సమన్వయకర్త వనమా బాలవజ్రబాబు, ప్రత్తిపాడు సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు నిమ్మకాయల రాజనారాయణ, షేక్ గులాం రసూల్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో సుధాకర్‌బాబు మాట్లాడారు. గ్రామస్థాయి నుంచి వైఎస్సార్ సీపీని బలోపేతం చేసే దిశగా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహాయజ్ఞం ప్రారంభించారని తెలిపారు. జనవరి ఐదు నుంచి ఫిబ్రవరి 18వ తేదీలోగా గ్రామ స్థాయి నుంచి డివిజన్, వార్డుల స్థాయి కమిటీల ఏర్పాటుపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా స్థానిక నేతలు, కార్యకర్తల నిర్ణయం మేరకు కమిటీలను, అధ్యక్షులను నియమిస్తామని తెలిపారు. రాష్ట్రంలో బాధ్యత కలిగిన ప్రధాన ప్రతిపక్షంగా వైఎస్సార్ సీపీ పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నాయని మండిపడ్డారు. వైఎస్సార్ సీపీ పాలనలో మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని, పదవుల్లో సైతం వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవ్వటం తథ్యమన్నారు. సోషల్ మీడియాను బలోపేతం చేసి కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై అలుపెరుగని పోరాటం చేస్తున్నామన్నారు.

సంస్థాగత నిర్మాణంపై దృష్టి

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ సంస్థాగత నిర్మాణం చేయాలని వైఎస్ జగన్ ఆదేశించారన్నారు. రానున్న 45 రోజుల్లో సంస్థాగత నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. వీటిపై ప్రత్యేక దృష్టి సారించి ముందుకు సాగుతామని వివరించారు. ఈనెల 17, 18, 19, తేదీల్లో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించి, సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారిస్తామన్నారు. ఇప్పటికే అనేక నియోజకవర్గాల్లో కమిటీ నియామకం పూర్తయ్యిందని, త్వరితగతిన మిగతావి కూడా పూర్తి చేస్తామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌బాబుకు సంస్థాగత నిర్మాణ బాధ్యతలు అప్పజెప్పారని తెలిపారు. వైఎస్ జగన్ ఎక్కడకు వెళ్లినా ప్రజలు లక్షలాది మందిగా తరలివచ్చి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. పూర్తిస్థాయిలో పార్టీ బలోపేతం దిశగా కృషి చేస్తామమని స్పష్టం చేశారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నేతలు మెట్టు వెంకటప్పారెడ్డి, ఈమని రాఘవరెడ్డి, నందేటి రాజేష్, పఠాన్ సైదాఖాన్, సీడీ భగవాన్, మామిడి రాము, పానుగంటి చైతన్య, శేషగిరి పవన్‌కుమార్, కేసరి సుబ్బులు, పల్లపు మహేష్, ఉడుముల పిచ్చిరెడ్డి, వినోద్, విఠల్, యార్లగడ్డ మదన్‌మోహన్, ఓర్సు శ్రీనివాసరావు, రమణి, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నేతలతో విస్తృత స్థాయి సమావేశం

వైఎస్సార్ సీపీ జిల్లా ముఖ్య నేతలు, జిల్లా కమిటీ నేతలతో శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో విస్తృత స్థాయి అంతర్గత సమావేశం నిర్వహించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యుడిగా నియమితులైన టీజేఆర్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ సమష్టి కృషితోనే సంస్థాగత నిర్మాణం సాధ్యపడుతుందన్నారు. ఉగాదిలోగా పార్టీ క్యాడర్‌కు ఐడీ కార్డులు ఇవ్వాలన్నదే వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు.

- పార్టీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు మాట్లాడుతూ పార్టీ జిల్లా కమిటీ నేతలు పూర్తిస్థాయిలో సంస్థాగత నిర్మాణంపై బాధ్యతగా ముందుకు సాగాలన్నారు.
- పార్టీ పార్లమెంట్ జిల్లా పరిశీలకులు పోతిన మహేష్ మాట్లాడుతూ సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయటంతోపాటు డిజిటలైజేషన్ చేయటం ద్వారా ప్రతి ఒక్కరికి ఐడీ కార్డుతోపాటు అనేక భద్రతలను కల్పించటం జరుగుతుందన్నారు.
- తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ మండలం, గ్రామం, డివిజన్, వార్డు స్థాయిల్లో గతంలో చేసిన తప్పులకు ఆస్కారం లేకుండా, అక్కడ నేతల సమ్మతితోనే సంస్థాగతంగా పార్టీ నేతలను ఏర్పాటు చేసుకుందామన్నారు.
- పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారం కోల్పోయినప్పటికీ.. పొన్నూరు వంటి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నియంతృత్వ పోకడలపై పోరాటం చేస్తూ.. ప్రజలకు అండగా నిలుస్తున్నామన్నారు.
- మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ముందుకు సాగుదామన్నారు.
- పార్టీ నగర అధ్యక్షురాలు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా మాట్లాడుతూ సంస్థాగత కమిటీ ఏర్పాటులో పూర్తిస్థాయిలో సహకరిస్తామని, పార్టీ జిల్లా, నగర కమిటీ నేతలు వారి వంతు ప్రయత్నం చేయాలని సూచించారు.

న్యూస్‌రీల్

ఆండళక్కుం మెయ్యన్ అలంకరణలో శ్రీవారు

సత్తెనపల్లి: పట్టణంలోని రైల్వేస్టేషన్‌రోడ్‌లో గల అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని శనివారం శ్రీవారిని ఆండళక్కుం మెయ్యన్‌గా అలంకరించి ప్రత్యేక పూజలు, గోత్రనామాలతో అభిషేకాలు ఆలయ ప్రధాన అర్చకుడు చిత్రకవి శ్యాము ఆచార్యులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆండళక్కుం మెయ్యన్ అంటే 'ఆండాళ్ (గోదాదేవి)కి మెయ్యన్' అని అర్థమన్నారు. నిజమైన (ప్రియమైన) వాడని అర్థమని, ఇది విష్ణువును సూచిస్తుందన్నారు. ఇది తమిళనాడులోని తిరువాదనూర్‌లో ఉన్న ఒక ముఖ్యమైన వైష్ణవ దేవాలయం అని, ఈ ఆలయంలోని ప్రధాన దైవమే ఆండళక్కుం మెయ్యన్ అన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా శ్రీవారి సేవకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అమరేశ్వరాలయంలో అవినీతి ఆరోపణలపై విచారణ జరపాలి

అమరావతి: అమరేశ్వరాలయంలోని దేవుడి సొమ్ముపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి దోషులను శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ అమరావతి మండల అధ్యక్షుడు మేకల వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల పత్రికల్లో వస్తున్న అవినీతి వార్తలు భక్తుల్లో ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. పాలకమండలి సభ్యులే అవినీతి జరిగిందని ఆరోపించినా కనీసం విచారణకు ఉన్నతాధికారులు ఆదేశించకపోవటంపై పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. దేవదాయశాఖ ఉన్నతాధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి నిజానిజాలు వెలికితీసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వీహెచ్‌పీ డిమాండ్ చేస్తుందన్నారు. అవినీతిపై దేవదాయశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోతే విశ్వహిందూ పరిషత్ లీగల్‌సెల్ తరఫున న్యాయపోరాటం చేస్తామని వీహెచ్‌పీ మండల లీగల్‌సెల్ అధ్యక్షులు బి.సుబ్బారావు అన్నారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు



సత్తెనపల్లి: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని వడ్డవల్లి శ్రీ రామాలయం, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామికి, శనివారం పండ్లతో ప్రత్యేక అలంకరణ, శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు, ఆంజనేయ స్వామిలకు నిజరూపదర్శన అలంకరణ చేసి ప్రత్యేక పూజలు, గోత్రనామాలతో అభిషేకాలు నిర్వహించారు. శ్రీవారి పాదాలను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

సరస్ మేళా ప్రాంగణంలో శిక్షణ కార్యక్రమాలు

గుంటూరురూరల్: రెడ్డి కళాశాల సమీపంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సరస్(అఖిలభారత డ్వాక్రా బజార్) మేళాలో స్వయం సహాయక సంఘాల సభ్యులు వ్యాపారవేత్తలుగా మారటానికి అవసరమైన నైపుణ్యాలపై యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్‌ఎస్‌ఈటీఐ) ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌ఎస్‌ఈటీఐ ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉచిత వసతి భోజన సౌకర్యాలతో అందించే వివిధ రకాల స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను తెలియజేశారు.

రౌడీషీటర్లతో పరేడ్ నిర్వహించిన పోలీసులు

లక్ష్మీపురం(గుంటూరు వెస్ట్): గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లకు, నేరచరిత్ర కలిగిన వారికి శనివారం పోలీస్ మార్క్ కౌన్సెలింగ్ నిర్వహించారు. సాధారణ కౌన్సెలింగ్‌గా భ్రమించి– హాజరైన రౌడీషీటర్లు, నేరచరిత్ర కలిగిన వారికి పోలీస్ మార్క్ కౌన్సెలింగ్ రుచి చూపించినట్లు అదనపు ఎస్పీ రమణమూర్తి తెలిపారు. కౌన్సెలింగ్ అనంతరం, గుంటూరు వెస్ట్ సబ్ డివిజన్ పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో లక్ష్మీపురంలోని ఎన్టీఆర్ స్టేడియం నుంచి మదర్ థెరిసా విగ్రహం వరకు పరేడ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఎవరినీ ఉపేక్షించబోమని, చట్టానికి లోబడి నడుచుకోవాలని హెచ్చరించారు. అవసరమైతే పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాలు అమలు చేస్తామని హెచ్చరించారు. జిల్లాను ప్రశాంత జిల్లాగా ఉంచడమే లక్ష్యంగా, శాంతిభద్రతల పరిరక్షణ కోసం గుంటూరు జిల్లా పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగరంలోని పలువురు సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 557.20 అడుగులకు చేరింది. ఇది 225.9508 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి కుడి కాలువకు 9,800, ఎడమకాలువకు 7,272, ప్రధాన జల విద్యుత్ కేంద్రానికి 30,150, ఎస్‌ఎల్‌బీసీకి 2,200, వరద కాలువకు 300 క్యూసెక్కులు విడుదలవుతోంది. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 49,722 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 49,722 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.

తెనాలిలో ఏసీ మెకానిక్ దారుణ హత్య

షేక్ ఫయాజ్ అహ్మద్ (ఫైల్)

తెనాలి రూరల్: తెనాలిలో ఏసీ మెకానిక్ ఒకరు దారుణ హత్యకు గురయ్యాడు. నందులపేటకు చెందిన ఏసీ మెకానిక్ షేక్ ఫయాజ్ అహ్మద్(52)ని గుర్తుతెలియని దుండగులు బండరాళ్లు, కర్రలతో కొట్టి హతమార్చారు. తెనాలి నందులపేటకు చెందిన ఫయాజ్ టెలిఫోన్ ఎక్స్ఛేంజి సమీపంలో ఏసీ మెకానిక్ దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి తెనాలి టీచర్స్ కాలనీ శివారు ప్రాంతంలో ఉంటున్న మహిళను కలిసేందుకు స్కూటీపై వచ్చాడు. కొద్ది సేపటికి తీవ్ర గాయాలతో ఇంటి సమీపంలోనే పడి ఉన్న ఫయాజ్‌ను సదరు మహిళ తెనాలి జిల్లా వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. హత్య జరిగిన ప్రదేశాన్ని డీఎస్పీ బి.జనార్ధనరావు, త్రీ టౌన్ సీఐ ఎస్. సాంబశివరావు శనివారం ఉదయం పరిశీలించారు. గుంటూరు నుంచి వచ్చిన డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం ఆధారాలు సేకరించేందుకు ప్రయత్నించింది. డీఎస్పీ మాట్లాడుతూ ఫయాజ్ తన ఇంటికి వచ్చి వెళుతుండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి చేశారని హిమబిందు తెలిపిందని, ఆమె గాయపడ్డ ఫయాజ్‌ని వైద్యశాలకు తరలించిందని చెప్పారు. గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారని చెబుతోందని, ఘటనాస్థలంలో కర్ర, బండరాయితో మోది చంపిన ఆనవాళ్లు కనపడుతున్నాయని తెలిపారు. త్రీ టౌన్ సీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ జనార్ధనరావు

కళ కళలాడుతున్న పసుపు

- రైతులకు చిక్కని భరోసా
- అధిక వర్షాల ప్రభావంతో దిగుబడి తగ్గుతుందని అంచనా
- మార్కెట్ ధరలే ఊరట

పసుపు పైరు

తెనాలి: తెనాలి ప్రాంతంలో పసుపు పైరు ఏపుగా పెరిగి పచ్చని పసిమితో కళకళలాడుతోంది. రైతులకు మాత్రం భూమిలో పసుపు దుంప చక్కగా ఊరుతుందన్న భరోసా చిక్కటం లేదు. పంట దున్నేనాటికి ఆశించిన దిగుబడి ఉండేదేమోనన్న గుబులు తొలి చేస్తోంది. ఖరీఫ్ సీజనులో అధిక వర్షాలు, మోంథా తుఫాన్ వరిని దెబ్బతీసిన విషయం తెలిసిందే. వర్షాల కారణంగా పసుపుకు దుంపకుళ్లు అక్కడక్కడా కనిపించింది. దిగుబడిపై మనసులో ఆందోళన ఉన్నా, ప్రస్తుతం మార్కెట్లో పసుపుకు మంచి ధర ఉండటం ఊరటనిస్తోంది.

రెండు వేల ఎకరాల్లో సాగు...

ఖరీఫ్ సీజనులో నాటిన పసుపు జనవరి/ ఫిబ్రవరి నెలల్లో చేతికొస్తుంది. 2023లో మార్కెట్ ధర పతనం కావటంతో ఆ ఏడాది కొందరు రైతులు సాగుకు విముఖత చూపారు. 2023–24 సీజనులో అనూహ్యంగా ధర పెరిగింది. క్వింటాలు రూ.5,000లకు కాస్త అటూ ఇటుగా ఉంటూ ధర పెరుగుతూ రూ.14,800 వరకు కొనుగోళ్లు జరిగాయి. దీంతో 2024–25 ఖరీఫ్ సీజనులో పసుపు సాగు విస్తీర్ణం కొంత పెరిగింది. ఆ ఏడాది ధర కొంత తగ్గింది. క్వింటాలు రూ.12 వేలకు అమ్ముకోగలిగారు. ప్రస్తుతం తెనాలి వ్యవసాయ సబ్‌డివిజనులో దాదాపు రెండు వేల ఎకరాల్లోనే పసుపు సాగు చేశారు. ఇందులో అధికశాతం 1500 ఎకరాల విస్తీర్ణం కొల్లిపర మండలంలోనే ఉంది.

పెట్టుబడి అధికమే..

ఇతర పంటలతో పోల్చితే పసుపు సాగుకు పెట్టుబడి ఖర్చులు అధికమని తెలిసిందే. 2024 మార్చిలో పెరిగిన మార్కెట్ ధరలతో విత్తనం ధర కూడా భారీగానే పెరిగింది. ఎకరాకు ఆరు పుట్ల చొప్పున నాటతారు. మార్కెట్ ధరల ప్రకారం విత్తన ధర ఆధారపడి ఉంటుంది. 2024లో ఒక్కో పుట్టి రూ.10 వేలకు కొనుగోలు చేశారు. 2025లో మార్కెట్ ధర తగ్గటంతో ధర దిగొచ్చింది. పుట్టి రూ.6–9 వేల వంతున అమ్మకాలు జరిగాయి. విత్తనం నాటటం నుంచి ఎండు పసుపు చేతికొచ్చేసరికి ఒక్కో ఎకరాకు కనీసం రూ.1.50 లక్షల పెట్టుబడి వ్యయం చేయాల్సి వస్తోంది. పసుపు సాగుకు కౌలు రూ.50 వేలు పైమాటగానే ఉంది.

దుంపకుళ్లు, తాటాకు తెగులు...

ఇంత పెట్టుబడితో సాగుచేస్తున్న పసుపు పైరును ఖరీఫ్ సీజనులో ఆది నుంచీ ప్రతికూల వాతావరణమే వెంటాడింది. భారీవర్షాలతో పల్లపు చేలల్లో నీరు నిలిచింది. కృష్ణానదికి వచ్చిన వరదతో లంక చేలల్లో వేసిన పైరు మునిగింది. ఈ చేలల్లో పంట చేతికొచ్చేది ఏమీ లేదని, అక్కడక్కడా దుంపకుళ్లు, తాటాకు తెగులు సోకాయి. భూమిలో దుంప ఊరే సమయంలో అల్పపీడనం కారణంగా ముసురు వాతావరణం నెలకొనటం తెలిసిందే. సూర్యరశ్మి పెద్దగా లేకపోవటం ప్రతికూలమని చెబుతున్నారు. ఈ కారణాలతో దిగుబడి ఈసారి తగ్గే అవకాశముందని భావిస్తున్నారు. దిగుబడి కొంత తగ్గినప్పటికీ మార్కెట్ ధర బాగుంటే రైతులు ఒడ్డున పడతారు.

దిగుబడి తగ్గుతుంది....

నేను ఎకరం విస్తీర్ణంలో పసుపు సాగు చేశాను. సీజనులో రెండు నెలల పాటు కృష్ణానదికి వరదలు, అధిక వర్షాల కారణంగా భూమి ఆరలేదు. ప్రతికూల వాతావరణంలో పసుపు సరిగ్గా ఊరదు. పైగా దుంపకుళ్లు ఆశించింది. గత ఏడాది ఎకరంలో 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఈసారి 20 క్వింటాళ్లకు మించదని అనుకుంటున్నా.. మార్కెట్ ధర కనీసం రూ.15–16 వేలు ఉండాలని కోరుకుంటున్నా.

– వంగా అంజిరెడ్డి, పసుపు రైతు, మున్నంగి

ప్రస్తుతం మార్కెట్‌లో ధర ఆశాజనకంగానే ఉంది. దుగ్గిరాల యార్డులో క్వింటా రూ.13–14 వేల వరకు అమ్మకాలు జరుగుతున్నాయి. పంట చేతికొచ్చేసరికి ధర పెరిగితే మేలు కలుగుతుంది. లేదా కనీసం క్వింటాలు రూ.14 వేలు ఉండాలని రైతులు కోరుకుంటున్నారు.

ఆర్టీసీకి సంక్రాంతి తాకిడి

గుంటూరు బస్‌స్టేషన్‌లో బస్సుల కోసం వేచిచూస్తున్న ప్రయాణికులు

గుంటూరులోని ఆర్టీసీ బస్‌స్టేషన్‌కు శనివారం ప్రయాణికులు పోటెత్తారు. విద్యాసంస్థలకు సంక్రాంతి సెలవులు ప్రకటించడంతోపాటు రెండో శనివారం, ఆదివారం సెలవు దినాలు కావడంతో ఉద్యోగులు, విద్యార్థులు ఇళ్లకు వెళ్లేందుకు పెద్ద ఎత్తున బస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. బస్సులు ఎక్కేందుకు ప్రయాణికులు పోటీ పడడంతో తోపులాటలు జరిగాయి. దీంతో వృద్ధులు, మహిళలు ఇబ్బందులకు గురయ్యారు.

బస్సు ఎక్కేందుకు పోటీ పడుతున్న ప్రయాణికులు

– సాక్షి ఫొటో గ్రాఫర్, గుంటూరు

గళమెత్తిన ఉపాధ్యాయులు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 51వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను శనివారం గుంటూరులోని ఏసీ కళాశాలలో నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్, పీడీఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి, ఆచార్య దేవరాజ్ మహారాజ్‌లు మాట్లాడారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీలు ఐ.వెంకటేశ్వరరావు, కేఎస్ లక్ష్మణరావు, యూటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, ఏఎన్ కుసుమ కుమారి, కోశాధికారి, రెడ్డి మోహన్‌రావు. రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మీరాజా, మురళీ మనోహర్, నవ కోటేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, ఎస్ ఎస్ నాయుడు, జీవీ రమణ, శ్రీలక్ష్మి, కిషోర్, సుభాషిణి, చక్రవర్తి, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

– గుంటూరు ఎడ్యుకేషన్

మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు, వేదికపై ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి, మాజీ ఎమ్మెల్సీలు

మట్టి నమూనా విశ్లేషణలో సాంకేతికతను వినియోగించాలి

కొరిటిపాడు: గుంటూరు నగరంలోని భూసార పరీక్షా కేంద్ర ప్రయోగశాలను శనివారం రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు డాక్టర్ మనజీర్ జిలానీసమూన్ సందర్శించారు. ప్రయోగశాలలో మట్టి నమూనాల విశ్లేషణను పరిశీలించారు. మట్టి నమూనాల స్వీకరణ నుంచి విశ్లేషణలో స్థూల, సూక్ష్మ పోషకాలలో 12 రకాల వివిధ అంశాలకు సంబంధించి విశ్లేషణ, పరికరాల పనిచేసే విధానం, చివరగా పరీక్షా ఫలితాలను సాయిల్ హెల్త్ కార్డ్ పోర్టల్‌లో నమోదు చేసే వరకు ప్రస్తుతం అమలులో ఉన్న ప్రక్రియను పూర్తిగా విపులంగా పరిశీలించారు. భూసార ఆరోగ్య పత్రం (సాయిల్ హెల్త్ కార్డు)ను పరిశీలించి, మట్టి పరీక్షా డేటా ఆధారంగా రైతులకు పంటల వారీగా ఎరువుల సిఫార్సులు ఏ విధంగా అందిస్తున్నారనేది వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూసార పరీక్ష కేంద్రంల ద్వారా రైతులకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లా ప్రయోగశాలల కొత్త భవనాల నిర్మాణానికి, తొమ్మిది కొత్త జిల్లాల్లోని భవనాల మరమ్మతులకు భూ ఆరోగ్య భూసార పథకం కింద మంజూరైన రూ.3.18 కోట్ల నిధులను సత్వరమే వినియోగించాలని ఆదేశించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ బ్రాంచి - విశాఖపట్నం
డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001
E-mail : ubin0817295@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విశాఖపట్నం అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8 (6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలు, కో-ఆబ్లిగెంట్స్, తనఖాదారులు మరియు హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విశాఖపట్నం వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ది. 28-01-2026న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.

ఇ-వేలం తేది & సమయం : 28-01-2026, మ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు
(10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)
ఇ-వేలం వెబ్‌సైట్ : https://baanknet.com

1) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : ఋణగ్రహీతలు : 1. మెస్సర్స్ గోదావరి ల్యాబ్స్ ప్రై.లి., చిరునామా : ప్లాట్ నెం. 22, ఎ.పి.ఐ.ఐ.సి. డీ నోటిఫైడ్ ఏరియా సర్వే నెం. 35పి, 36పి, 37పి, 40పి & 42పి, ఎపిసెజ్, లాలంకోడూరు (గ్రా), రాంబిల్లి, అచ్యుతాపురం, విశాఖపట్టణం. పిన్ - 531011. 2. మెస్సర్స్ గోదావరి ల్యాబ్స్ ప్రై.లి., ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఉమ్మనేని శివ నాగేశ్వరరావు, చిరునామా : # ఉమ్మనేని సదన్, 50-28-16/1, టి.పి.టి. కాలనీ, సీతమ్మధార, విశాఖపట్టణం - 530013. 3. శ్రీ ఉమ్మనేని శివ నాగేశ్వరరావు, తండ్రి : శ్రీ ఉమ్మనేని అబ్బయ్య, # ఉమ్మనేని సదన్, 50-28-16/1, టి.పి.టి. కాలనీ, సీతమ్మధార, విశాఖపట్టణం - 530013. (మరియు) శ్రీ ఉమ్మనేని శివ నాగేశ్వరరావు, తండ్రి : ఉమ్మనేని అబ్బయ్య, మేనేజింగ్ డైరెక్టర్, ప్లాట్ నెం. 22, ఎ.పి.ఐ.ఐ.సి. డీ నోటిఫైడ్ ఏరియా సర్వే నెం. 35పి, 36పి, 37పి, 40పి & 42పి, ఎపిసెజ్, లాలంకోడూరు (గ్రా), రాంబిల్లి, అచ్యుతాపురం, విశాఖపట్టణం. పిన్ - 531011. (మరియు) శ్రీ ఉమ్మనేని శివ నాగేశ్వరరావు, తండ్రి : ఉమ్మనేని అబ్బయ్య, డి.నెం. 10-52-12/34, ప్లాట్ 5బి, ఫాకోర్స్ లేఅవుట్, లత హాస్పిటల్ దగ్గర, వాల్తేరు అప్‌ల్యాండ్స్, విశాఖపట్టణం. పిన్ - 530003. 4. శ్రీమతి ఉమ్మనేని లలిత కుమారి, భర్త : శ్రీ ఉమ్మనేని శివ నాగేశ్వరరావు, # ఉమ్మనేని సదన్, 50-28-16/1, టి.పి.టి. కాలనీ, సీతమ్మధార, విశాఖపట్టణం - 530013. (మరియు) శ్రీమతి ఉమ్మనేని లలిత [illegible]

[illegible]

: 03-11-2006) మెస్సర్స్ శ్రీ లక్ష్మి గోదావరి స్పిన్నింగ్ మిల్స్ లి., పేరిట గుంటూరు జిల్లా, చేబ్రోలు గ్రామం పంచాయితీ & మండలం, సెయింట్ మేరీస్ ఇంజినీరింగ్ కాలేజీ రోడ్డు, చేబ్రోలు గ్రామం, ఎస్.నెం. 113/3, 113/4, 113/5 వద్ద ఎకరా 8.15 సెంట్లు విస్తీర్ణంలోని సెమీ అర్బన్ ఇండస్ట్రియల్ భూమి అందలి నిర్మించిన బిల్డింగ్ / సివిల్ వర్క్స్ మరియు ప్లాంట్ మరియు మెషినరీ (సోలార్ ప్లాంట్ కాకుండా) (ఒక స్పిన్నింగ్ మిల్ యూనిట్). హద్దులు : డాక్యుమెంట్ ప్రకారం : తూర్పు : సర్కారు డొంక హద్దు - 1002 లింకులు, దక్షిణం : ఉమ్మనేని అబ్బయ్య గారి భూమి హద్దు - 813 1/2 లింకులు, పడమర : ఉమ్మనేని అబ్బయ్య గారి భూమి హద్దు - 1000 లింకులు, ఉత్తరం : సర్కారు డొంక హద్దు - 814 లింకులు.

ఐటమ్-2 (ప్లాంట్ మరియు మెషినరీ - గ్రౌండ్ నందు బిగించారు)			ప్లాంట్ మరియు మెషినరీ - యూనిట్ - 2			ప్లాంట్ మరియు మెషినరీ - యూనిట్ - 3		
నెం.	వివరాలు	పరిమాణం	నెం.	వివరాలు	పరిమాణం	నెం.	వివరాలు	పరిమాణం
1	బ్లోయర్ రూమ్	01	1	బ్లోయర్ రూమ్	01	1	బ్లోయర్ రూమ్	01
2	కార్డింగ్ మెషిన్	02	2	కార్డింగ్ మెషిన్	02	2	కార్డింగ్ మెషిన్	02
3	బ్రాకర్ డ్రాయింగ్	01	3	బ్రాకర్ డ్రాయింగ్	01	3	బ్రాకర్ డ్రాయింగ్	01
4	ఎల్.ఎ.పి. ఫార్మర్	01	4	ఎల్.ఎ.పి. ఫార్మర్	01	4	ఎల్.ఎ.పి. ఫార్మర్	01
5	కాంబర్	01	5	కాంబర్	01	5	కాంబర్	01
6	ఫినిషర్ డ్రాయింగ్	01	6	ఫినిషర్ డ్రాయింగ్	01	6	ఫినిషర్ డ్రాయింగ్	01
7	స్పీడ్ ఫ్రేమ్	01	7	స్పీడ్ ఫ్రేమ్	01	7	స్పీడ్ ఫ్రేమ్	01
8	రింగ్ ఫ్రేమ్	01	8	రింగ్ ఫ్రేమ్	01	8	రింగ్ ఫ్రేమ్	01
9	ఆటో కార్నర్	01	9	ఆటో కార్నర్	01	9	ఆటో కార్నర్	01
10	ఎలక్ట్రికల్ ఇన్‌స్టలేషన్	01	10	ఎలక్ట్రికల్ ఇన్‌స్టలేషన్	01	10	ఎలక్ట్రికల్ ఇన్‌స్టలేషన్	01
11	టెస్టింగ్ ఎక్విప్‌మెంట్	02	11	టెస్టింగ్ ఎక్విప్‌మెంట్	02	11	టెస్టింగ్ ఎక్విప్‌మెంట్	02
12	యుటిలిటీస్	01	12	యుటిలిటీస్	01	12	యుటిలిటీస్	01

గమనిక : పైన పేర్కొన్న పరిమాణం సూచిక మరియు ఉప భాగాలను కలిగి ఉన్న ప్రధాన సంస్థాపనను సూచిస్తుంది మరియు భౌతికంగా ధృవీకరించబడిన జాబితాతో తనిఖీ చేయాలి.

రిజర్వు ధర : రూ. 54,00,00,000/- ధరావత్తు : రూ. 5,40,00,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 54,00,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ : https://www.unionbankofindia.co.in /auction-property/view-auction-property.aspx నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం Mail ID : ubin0817295@unionbankofindia.bank.in లలో సంప్రదించవచ్చు. కాంటాక్ట్ నెం. 93245 17291

తేది : 08-01-2026
ప్రదేశం : విశాఖపట్నం

అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విశాఖపట్నం

చంద్రబాబు స్వలాభం కోసమే అంజుమన్ భూముల కబ్జా

- వక్ఫ్ భూములను కాపాడతానన్న చంద్రబాబు ఇప్పుడు వాటిని కైంకర్యం చేయాలని చూస్తున్నారు
- వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్‌బాషా

మాట్లాడుతున్న ఖాదర్ బాషా, వేదికపై అంబటి రాంబాబు, నూరిఫాతిమా

నెహ్రూనగర్ (గుంటూరు ఈస్ట్): చంద్రబాబునాయుడు తన స్వలాభం కోసం ముస్లిం మైనార్టీలకు చెందిన అంజుమన్ భూములను కబ్జా చేసేందుకు కుట్ర పన్నుతున్నారని వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్‌బాషా మండిపడ్డారు. శనివారం గుంటూరు బస్టాండ్ వద్ద గల పార్టీ తూర్పు నియోజకవర్గ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో 71.57 ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు నోటిఫికేషన్ ఇవ్వడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు వక్ఫ్‌బోర్డు భూములను కాపాడతానని చెప్పి.. ఇప్పుడు ఆ భూములను స్వాధీనం చేసుకునేందుకు కుట్ర పన్నడం దుర్మార్గమైన చర్య అన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాగానే ఆ భూములు ఎంతటి బడా బాబుల వద్ద ఉన్నప్పటికీ స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేశారు.

మైనార్టీ ఆస్తులను కాపాడేందుకు ఉద్యమం : అంబటి

మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్‌కి భూదాహం పెరిగిపోతుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు పేర్కొన్నారు. మైనార్టీ భూములను కాజేసే కుట్రకు వైఎస్సార్ సీపీ వ్యతిరేకమన్నారు. నారా లోకేష్ ప్రోద్బలంతోనే భూములను కాజేసి ఇండస్ట్రీలకు అప్పగించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఈ నెల 23న ముస్లీం మైనార్టీలంతా ఏకమై అంజుమన్ భూముల స్వాధీనానికి వ్యతిరేకంగా ఉద్యమించి, కలెక్టర్‌కు విన్నవించేందుకు తరలి రావాలని పిలుపునిచ్చారు.

మైనార్టీల ద్రోహి ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ : నూరి ఫాతిమా

ముస్లిం, మైనార్టీల ద్రోహి తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అని వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి నూరి ఫాతిమా పేర్కొన్నారు. ముస్లిం ఎమ్మెల్యే అయి ఉండి అంజుమన్ భూముల కాపాడే అంశంపై ఎంతో హేళనగా సమాధానం చెప్పడం చూస్తుంటే నసీర్ అహ్మద్ చేతకానితనం స్పష్టంగా అర్థమవుతుందన్నారు. అంజుమన్ భూముల్లో ఎమ్మెల్యే నసీర్‌కు స్వలాభం ఉంది కాబట్టే ఆ భూములను లాగేసుకుంటున్నప్పటికీ చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ నెల 23న కలెక్టరేట్ రోడ్డులోని అంజుమన్ ఈద్గా వద్ద నుంచి భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. అంతే కాకుండా భూములను కాపాడేందుకు న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నట్లు వివరించారు.

చదువుతో పాటు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న భాష్యం రామకృష్ణ, గీతాలక్ష్మి

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రతి ఒక్క విద్యార్థి చదువుతో పాటు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వైజాగ్ జిల్లా చోడవరం సబ్ రిజిస్ట్రార్ బలగ గీతాలక్ష్మి అన్నారు. శనివారం భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో వికాస్‌నగర్‌లోని భాష్యం స్పోర్ట్స్ ఎరీనా మైదానంలో భాష్యం ఒలంపస్ పేరుతో భాష్యం సెంట్రల్ లెవల్ ఒలంపస్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సబ్ రిజిస్ట్రార్ గీతాలక్ష్మి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ జీవితాన్ని సమతుల్యం చేసుకోవాలన్నారు. క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని ఎంచుకున్న రంగంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ భాష్యం ఒలంపస్ పేరుతో మూడు రోజులపాటు క్వార్టర్ ఫైనల్స్, సెమీ ఫైనల్స్, ఫైనల్స్ జరుగుతాయన్నారు. వీటిలో త్రోబాల్, కబడ్డీ, ఖోఖో, క్యారమ్స్, చెస్, రిలే రేస్ పోటీలు జరుగుతాయని, వీటితో పాటు భాష్యం క్రికెట్ లీగ్ పోటీల్లో 8 జోనల్ జట్లు పాల్గొంటున్నాయన్నారు. తొలుత భాష్యం ఒలంపస్, భాష్యం విద్యాసంస్థల [illegible] ఎగరవేసి క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోటీల్లో గెలుపొందిన జట్లకు చైర్మన్ భాష్యం రామకృష్ణ ట్రోఫీలను అందజేశారు. భాష్యం విద్యాసంస్థల ప్రెసిడెంట్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేసీ స్కూల్స్ తపాలా పోస్టల్ కవర్ ఆవిష్కరణ

పోస్టల్ కవర్‌ను ఆవిష్కరిస్తున్న సూపరింటెండెంటు బి.శ్రీనివాసరావు, కేసీ స్కూల్స్ కరస్పాండెంట్ గాదె సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, కాశిరెడ్డి, హనుమారెడ్డి

చేబ్రోలు: చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెం గ్రామంలోని కొండవీటి కమిటీ స్కూల్స్ (కేసీ స్కూల్స్) స్థాపించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం ప్రత్యేక తపాలా పోస్టల్ కవర్‌ను ఆవిష్కరించారు. కొత్తరెడ్డిపాలెం గ్రామంలో శ్రీ విద్యాభివర్ధనీ సంఘంను 1925 డిసెంబరు 25న 1925న స్థాపించారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో కొండవీటి కమిటీ ప్రాథమిక పాఠశాల ప్రారంభమైంది. ఈ సంస్థ శత వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 11వ తేదీన ఆదివారం శత వసంతాల పండుగ నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రత్యేక తపాలా కవర్‌ను రిలీజ్ చేశారు. కార్యక్రమంలో పోస్టల్ సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు కేసీ స్కూల్స్ కరస్పాండెంట్ గాదె సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, మాదిరెడ్డి హనుమారెడ్డి, కాశిరెడ్డి పాల్గొన్నారు. పోస్టల్ అధికారులు, సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సింక్రోని గ్లోబల్ ఐటీ సొల్యూషన్స్‌తో వీవీఐటీయూ అవగాహన

అవగాహన ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న గ్లోబల్ సొల్యూషన్స్, వీవీఐటీయూ ప్రతినిధులు

పెదకాకాని: విద్యార్థులకు జనరేటివ్ ఏఐపై శిక్షణ ఇంటర్న్ షిప్ అవకాశాల కొరకు ప్రముఖ బహుళ జాతీయ ఐటీ సంస్థ సింక్రోని గ్లోబల్ ఐటీ సొల్యూషన్స్ తో వీవీఐటీ విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు వీవీఐటీయూ ప్రొ-చాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు. మండల పరిధిలోని నంబూరులోగల యూనివర్సిటీలో శనివారం ప్రొ చాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులు, అధ్యాపకులకు జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా ఇంజినీరింగ్, డేటా అనలిటిక్స్, క్లౌడ్ డేటా ఇంజినీరింగ్ సాంకేతికపై శిక్షణ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పరిశ్రమ అనుభవాన్ని అందించడానికి ఇంటర్న్‌షిప్ అందించేందుకు తోడ్పాటు ఇవ్వనున్నట్లు తెలిపారు. సింక్రోని సంస్థ సీఈఓ భాను కొంగల, వీవీఐటీయూ రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వీవీఐటీయూ రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, అకడమిక్ డీన్ డాక్టర్ కె.గిరిబాబు, ప్లేస్‌మెంట్ డైరెక్టర్ ఎ.వెంకటేష్, ప్లేస్మెంట్ బృందం పాల్గొన్నారు.

గంజాయి కేసుల్లో 11 మంది అరెస్ట్


మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

- 4.4 కిలోల గంజాయి స్వాధీనం
- పట్టుబడిన వారందరూ 30 ఏళ్ల లోపు వారే.. అందులో ఏడుగురు పాత నేరస్తులు..
- వెల్లడించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

నగరంపాలెం(గుంటూరు వెస్ట్): రెండు వేర్వేరు గంజాయి కేసుల్లో 11 మందిని నగరంపాలెం పోలీసులు అరెస్ట్ చేశారు. గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయ (డీపీఓ) ఆవరణలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో కేసుల వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ముందస్తు సమాచారంతో శుక్రవారం అంకమ్మనగర్ ఇరిగేషన్ విభాగం కార్యాలయం వెనుక ఖాళీస్థలంలో నగరంపాలెం పోలీసులు తనిఖీలు చేపట్టారన్నారు. అదే రోజు రాత్రి లాల్‌పురం డొంకరోడ్డులోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం సమీపంలోని ఖాళీ స్థలంలోనూ తనిఖీలు కొనసాగాయన్నారు. ఈ క్రమంలో వారి వద్ద గంజాయి గుర్తించారన్నారు. దీంతో మొదటి కేసులో కొరిటెపాడు నాయుడుపేట మూడో వీధిలో ఉంటున్న మేదూరి హేమసాయిచంద్ అలియాస్ చందు, గౌతమీనగర్ మూడో వీధికి చెందిన ముత్తుకూరి సాయిరామ్, తన్నీరు నాగసాయి, హనుమయ్యనగర్ రెండు, మూడు వీధుల్లో ఉంటున్న మేళం ఏసుమూర్తి, షేక్.జానీబాషా, జొన్నలగడ్డ యువరాజుని రెండో కేసులో శ్రీనివాసరావుపేట అరవై అడుగుల రోడ్డులో ఉంటున్న పాలేటి సాల్మన్‌రాజు, నగరంపాలెం ఒకటో వీధికి చెందిన గుంజి హేమంత్‌రాజు, శ్రీనివాసరావుపేట 12వ వీధికి చెందిన సుంకర వంశీకృష్ణ, పట్టాభిపురం రెండో వీధిలో ఉంటున్న పాముల రఘురామ్, అడపాబజార్‌కు చెందిన షేక్ నాగుల్‌మీరాలను అరెస్ట్ చేశామన్నారు. ఆయా కేసుల్లో 4.4 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ కేసులు ఛేధించిన నగరంపాలెం పీఎస్ సీఐ సత్యనారాయణ, ఎస్ఐలు పి.రాంబాబు, రామచంద్రరెడ్డి, హెచ్‌సీ ఎం.దాసు, కానిస్టేబుళ్లు ఎస్‌కే.జాన్‌సైదా, శ్రీనివాసరావు, సిహెచ్.ఉదయచంద్, పి.గంగరాజు, ఎస్‌కె.షకీల్‌అహ్మద్, టాస్క్‌ఫోర్స్ బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించి, ప్రశంసా పత్రాలు అందించారు. మీడియా సమావేశంలో గుంటూరు పశ్చిమ డీఎస్పీ అరవింద్ పాల్గొన్నారు.

పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

మేడికొండూరు: మేడికొండూరులో పట్టాదారు పాసు పుస్తకాలను జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పంపిణీ చేశారు. కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను మేడికొండూరు మండలం విశదల, వెలువర్తి, డోకిపర్రు గ్రామాల్లో శనివారం జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జారీ చేసిన పట్టాదారు పాసు పుస్తకంపై గల క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే భూమి వివరాలు తెలుస్తాయని చెప్పారు. ఈకేవైసీ పూర్తి అయ్యాకే పాసు పుస్తకం ముద్రించి జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 35,690 పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశామని పేర్కొన్నారు. డో శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, తహసీల్దార్ గాలం రాఘవరావు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

REAL ESTATE

■ గుంటూరు - సత్తెనపల్లి 4లైన్ల రహదారికి అనుకొని, అమరావతి ORRకు అతి చేరువలో 25 ఎకరాలలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన ప్లాట్స్ కలవు. 7995533679, 9644777888

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైన ప్లాట్స్ అ/కొ॥ సంప్ర॥ జన చైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత. 9492770739

■ గుంటూరు బుడంపాడులో 1074Sft 2BHK న్యూ ఫ్లాట్ 42ల & 1000Sft న్యూ ఫ్లాట్ 22ల & కంతేరు CRDA గ 23వేలు స్పాట్ రిజిస్ట్రేషన్. 9966960009

■ గుంటూరులో గాని గుంటూరు పరిసర ప్రాంతాలలో మీ స్థలము, పొలము, అపార్ట్‌మెంట్‌కి హైరేంజ్ అపార్ట్‌మెంట్స్ గాని విల్లాస్ ప్రాజెక్ట్ గాని, ఓపెన్ ప్లాట్స్, వెంచర్స్ గానీ డెవలప్ మెంట్‌కి అనువైనది అని మీరు అనుకుంటే మమ్మల్ని సంప్రదించండి. ఓనర్స్ మాత్రమే. Madhu infrasructure pvt limited gachibowli, hyderabad. parkvilte.in. cell: 9121286882

FLAT FOR SALE

■ అమరావతి రోడ్డు KFC దగ్గర, 1200Sft W/F, కొత్త అపార్ట్‌మెంట్, 5వఫ్లోర్, 49.5లక్షలు, అమ్మబడును. 9030807472, 1% కమీషన్ తీసుకోబడును.

PLOT FOR SALE

■ పాతగుంటూరు నందివెలుగు మెయిన్ రోడ్డు, వాటర్ ట్యాంక్ ఎదురుగా వెంకటేశ్వర స్వామి టెంపుల్ దగ్గర 139గజాల ఉత్తర ఫేసింగ్ ఖాళీ స్థలం అమ్మకం. 94911 20213

■ ఇన్నర్ రింగ్‌రోడ్డుకి దగ్గరలో ఇల్లు కట్టుకోవడానికి వీలుగా E/F స్థలం 26×54=156 అమ్మకం గజం 36000/-. 9030807472

■ సంక్రాంతి బంపర్ ఆఫర్! ఇంటి స్థలాలు, 111చ.గ కేవలం 1లక్ష రూపాయలు మాత్రమే. ఇండ్లకు అతి దగ్గరలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన ప్రదేశం. ఈ ఆఫర్ కొద్ది రోజులు మాత్రమే. 8886899212, 9398875236

■ గుంటూరు సిటీలో రెసిడెన్షియల్ ప్లాట్లు, లలిత సూపర్ స్పెషాలిటీస్ హాస్పిటల్, అన్నపూర్ణ కమర్షియల్ కాంప్లెక్స్, ప్రముఖ కాలేజీలకు దగ్గరలో చ.గ.14వేలకే. సంప్ర॥ 9618889846

■ తార్ రోడ్‌ని ఆనుకుని 30 అ. రోడ్లతో వెంచర్. 100 చ.గ. రూ. 1 లక్ష మాత్రమే. ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న దొనకొండలో స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 83175 28192

■ అతి తక్కువ ధరకే గుంటూరు జిల్లా అంగలకుదురులో నాలుగు సెంట్లు స్థలం అమ్మకానికి కలదు. ఒక సెంట్ 5లక్షలు సంప్ర॥ 9515520741

■ Hyd హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, పసుమాముల, కుంట్లూర్ మెట్టు బాటసింగారం శ్రీమిత్ర జనచైతన్య వెంచర్స్ ప్లాట్ కొన. 9553973999, 6303049720

HOUSE FOR SALE

■ తెనాలి అమరావతి ఫ్లాట్స్‌లో 168 చ.గ. నార్త్‌ఫేస్ G+2 ఇండిపెండెంట్ ఫ్లాట్ L.I.g A/40 అమ్మకం. 9885055646, 8309706440

OLD BUILDINGS

■ పాతబిల్డింగ్‌లు పెంకుటిల్లు రేకుల షెడ్‌లు పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

■ కోటి పాత బిల్డింగ్స్, పెంకుటిల్లు, రేకుల షెడ్లు పగలకొట్టి నేలమట్టం చేయబడును. పాత దర్వాజాలు, కిటికీలు, కలప, ఐరన్ కొనబడును. సెల్లార్ తీయబడును. 9949760367, 9966433122

TOLET

■ గుంటూరు అరండల్‌పేట 15/2-3లో ఫస్ట్ ఫ్లోర్ లో 3 పెద్ద గదులు, 1చిన్నగది, కిచెన్, అటాచ్డ్ బాత్ రూమ్, ఫ్యామిలీస్/ఆఫీసులకు అద్దెకు కలదు. 9885222462

SERVICES

GOLD FINANCE

■ Best Money Gold బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థల్లో తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. Nlr Dt. 9150011538, 9750497504

జనరేటర్ కావలెను

■ జనరేటర్స్ కావలెను. 82.5kv కెపాసిటీ గల Kirloskar, Cummins, Ashok Leyland కంపెనీ మాత్రమే కావలెను. వెంటనే సంప్రదించండి: 9248711160, 9248733306

WANTED

■ ఏరిస్ అగ్రో లిమిటెడ్ చెన్నకేశవ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పని చేయుటకు మార్కెటింగ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (Exp/Fresher) అర్హత ఏదీ డిగ్రీ / BSC Agri/ అగ్రి డిప్లొమా. ప్రదేశం : తెనాలి, మంగళగిరి, బాపట్ల, పొన్నూరు, రేపల్లె ఈ గ్రామాల వారికి ప్రాధాన్యత. 9963111817, 9908266391

■ గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాసు ఇన్‌ఛార్జీస్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులుకావలెను. జీతము : 14,000/- నుండి 21,000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: ఇంటర్ నుండి పి.జి వరకు, వయస్సు: 22సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్8978480435

■ తెనాలిలోని చైతన్య ఇంటీరియర్స్ ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ కావలెను. 9121819627, 9700100385

■ శ్రీ కాంతి హోమ్ కేర్ తెనాలి, గుంటూరు, రేపల్లె పనిచేయుటకు కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు(M/F) కావలెను. 7995123705, 7893145549

■ గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు హాస్టల్ ఇన్‌ఛార్జీస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12,000/- నుండి 15,000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము మరియు వసతి కల్పించబడును) విద్యార్హతలు ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22సంవత్సరములు పైన ఉండవలెను. వివరముల కొరకు ఫోన్ నెంబర్ : 8978480429

■ ప్రముఖ కంపెనీకి సంబంధించి జోనల్ ఎగ్జిక్యూటివ్‌లు మరియు కంప్యూటర్ డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పనిచేయుటకు కావలెను. జీతం: ఎగ్జిక్యూటివ్‌లకు రూ.25,000/- ఆపరేటర్లకు రూ.17,000/- ఇవ్వబడును. సంప్రదించండి: 8520001558

■ మేడికొండూరులోని మా CRDA అప్రూవ్డ్ ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు రిటైర్డ్ ఉద్యోగస్తులు, గృహిణులు, LIC ఏజెంట్స్ & ఫ్రెషర్స్ కావలెను. మంచి కమిషన్ ఇవ్వబడును. 8885556620

■ 7Hills ఆఫీసులో వర్క్ చేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. మంచి జీతం 35సం॥లోపు, గుంటూరు. సంప్ర॥ 7288877785

■ Jayabharat Solar Guntur Wanted Sales staff solar advisors, Attractive Salary / Commissions & incentives. Real Estate/ insurance Agents, House wives preferred Contact : 9392227337, 8977781651

■ ప్రముఖ సిటీలో పెద్దవారిదగ్గర కేర్‌టేకర్స్ ఆడ, మగ వెంటనే కావలెను. వంట చేయడానికి ఆడమనిషి కావలెను. రూమ్+ భోజనం ఫ్రీ. ఆకర్షణీయమైన జీతం. ఫోన్ 78931 20480

■ గుంటూరులో ఆయుర్వేదిక్ హాస్పిటల్ లో పని చేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. 10thపాస్, జీతం: 15వేలు వరకు + బోనస్. సంప్ర॥ 9440870099

■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్, ఇండ్లలో వృద్ధులు /పేషంట్లు సేవ, ఇంటి/ వంటపని, బేబీ కేర్ కొరకు వర్కర్లు కావలెను. భో + వ + జీ 16-18 వేలు. ✆ 90631 72246, 96525 31847

■ గాయత్రి ఓల్డేజ్ హోమ్, ఇండ్లలో వృద్ధులు /పేషంట్లుసేవ, ఇంటి/ వంటపని, బేబీ కేర్ కొరకు వర్కర్లు కావలెను. భో+వ+జీ 16-18 వేలు ✆ 92907 95581, 72071 37329

■ విశ్వశాంతి ట్రస్ట్, VJA. సేవ/డ్యూటీ చేయుటకు టెలికాలర్స్, వాలంటీర్స్, అన్ని రకాల స్టాఫ్ కావలెను. భో+వ+జీతము. 9491821122, 9949021122

■ టైటానిక్ శారీస్ + రెడిమేడ్స్ షోరూం నందు సేల్స్‌మెన్స్, హెల్పర్స్ (M/F)(P/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం+కమిషన్ కలదు. జిన్నా టవర్ సెంటర్ దగ్గర, గుంటూరు. 08632210927

■ గుంటూరు హాస్పిటల్‌లో స్టాఫ్ కావలెను. లేడీ రిసెప్షనిస్ట్ లోకల్-2,ANM,GNM నర్సింగ్ M/F-2 10th క్లాస్ పాస్ అయిన బాయ్స్ లోకల్‌వారు-2, ఆయాలు లోకల్‌వారు-2. ✆ 73868 17172

■ గుంటూరు మంగళగిరిరోడ్ లోని ప్రముఖ ఎక్స్‌పోర్ట్ కంపెనీ వారి గుంటూరు, చిన కొండ్రుపాడు, చిలకలూరిపేట పరిసర ప్రాంతాలలోని బ్రాంచెస్ నందు పనిచేయుటకు MS ఆఫీస్‌లో నాలెడ్జ్ ఉన్న కంప్యూటర్ ఆపరేటర్స్, అకౌంట్స్ డేటా ఎంట్రీ ఆపరేటర్స్, వెహికల్ ఇన్‌చార్జ్, IT Admin / IT మేనేజర్, HR డేటా ఎంట్రీఆపరేటర్స్ కావలెను. అర్హత, అనుభవం బట్టి జీతం ఇవ్వబడును. ఆసక్తి గల అభ్యర్థులు మీ పూర్తి బయోడేటాను 15 రోజులలో psshr.recruit@gmail.com మెయిల్‌కు పంపగలరు.

■ Reuirements as Graphic Designer Sales, Teachers, Hardware Networking, Site Engineers, Telecallers. Q: Any Graduate. loc: AP & TG. 7799261057

■ ప్రముఖ సంస్థలో Warehouse Manager, Accountant గా పనిచేయుటకు Stock (in-out), అకౌంట్స్ మెయింటెనెన్స్ చేయగల XL Tally లలో 2 సం॥ అనుభవం గల B.Com/ MBA అభ్యర్థులు కావలెను. ఫోన్ : 78937 32377

■ ప్రముఖ Pest Control సంస్థలో పనిచేయుటకు అనుభవం ఉన్న టెక్నీషియన్ కావలెను. Ph: 9848733026

■ Wanted Marketing Managers Those Who Are Serious Can Only Please Call: Salary-32,000/- At NGO Benj Circle,Vijayawada.Ph:6304328479

■ కేర్ టేకర్స్, నర్సులు విజయవాడ లోని పేషంట్ ఇంటి వద్దనే ఉండి చూసు కొనుటకు కావలెను. ఆంధ్ర హోమ్ కేర్. మంచి జీతం.✆ 9701857559 / 7815835561.

■ ప్రముఖ సిటీలో పెద్దవారిదగ్గర కేర్‌టేకర్స్ ఆడ, మగ వెంటనే కావలెను. వంట చేయడానికి ఆడమనిషి కావలెను. రూమ్+ భోజనం ఫ్రీ. ఆకర్షణీయమైన జీతం. ఫోన్ 79811 81667

గుంటూరు
7075167663
7075167541

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు వచ్చిన వాటిని ఇతరులు పరిశీలించి పెద్ద ప్రతిస్పందించాలని మా పాఠకులకు తెలియజేస్తున్నాం. ప్రకటనదారుల కేటాయింపులు చేసే వాటితో ఈ దినపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించాలి.

మంగళగిరికి తలమానికం ఎయిమ్స్

- 10 రూపాయలకే ఎయిమ్స్‌లో వైద్యం
- అమృత్ భారత్ కింద రైల్వే సౌకర్యం
- ప్రసిద్ధ ఆలయాలకూ మంగళగిరి నిలయం

మంగళగిరి టౌన్: మంగళగిరి ఎయిమ్స్ ఒక ప్రతిష్టాత్మక వైద్యసంస్థగా.. పట్టణానికి తలమానికంగా ఉంది. అత్యాధునిక వైద్య సదుపాయాలు, విద్య, తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో మంగళగిరి ఎయిమ్స్ 192 ఎకరాల్లో 2018లో స్థాపించబడింది. 2019 మార్చి 12 నుంచి మంగళగిరిలోని శాశ్వత భవనంలో ఓపీడీ సేవలు మొదలయ్యాయి. వైద్యవిద్య, పరిశోధనల్లో కీలక పాత్ర పోషిస్తూ ఇతర రాష్ట్రాల ప్రజలకు కూడా ఉన్నతస్థాయి ఆరోగ్య సేవలను అందిస్తోంది. ఓపీ రూ.10లే కాగా రోగులకు అవసరమైన మందుల కోసం అమృత్ ఫార్మసీ అందుబాటులో ఉంది. కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్‌తో పాటుగా ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ వైద్యసేవలను కూడా అనుమతిస్తున్నారు.

రూ.14.5 కోట్లతో రైల్వేస్టేషన్ ఆధునీకరణ..

కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ కింద మంగళగిరి రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేసేందుకు రూ.14.5 కోట్లు వెచ్చించింది. ఆయా నిధులతో ఇప్పటికే 1, 4 నంబర్‌ల ప్లాట్‌ఫారం షెడ్లను విస్తరించి పనులను పూర్తిచేశారు. మంగళగిరి పట్టణం నుంచి స్టేషన్‌కు చేరుకునే ప్రాంతంలో ప్యారిస్ లైట్లు, ఐమాక్స్ లైట్లను ఏర్పాటు చేసి, తూర్పువైపున స్టేషన్ బయట గల సర్క్యులేటింగ్ ఏరియాను అభివృద్ధి చేసి గ్రీనరీ ఏర్పాటు చేశారు. రాజధాని ముఖద్వారంగా ఉన్న మంగళగిరి రైల్వే స్టేషన్‌లో సుమారు 30 నుంచి 40 రైళ్లు ఆగుతాయి. రాజధానికి సంబంధించిన అన్ని రాష్ట్ర కార్యాలయాలు మంగళగిరిలో ఉండడంతో వివిధ ప్రాంతాల నుంచి ఉద్యోగులు, అధికారులు ఇక్కడకు వస్తుంటారు. వారి కోసం సికింద్రాబాద్ నుంచి ఒక రైలును ప్రత్యేకంగా నడుపుతున్నారు.

ఆహ్లాదకరమైన వాతావరణంలో మంగళగిరి ఎయిమ్స్ వైద్యశాల

ప్రసిద్ధ ఉండవల్లి గుహలు..

ప్రపంచంలోనే అద్భుత గుహాలయాలు అజంతా, ఎల్లోరా గుహలకు సాటిగా తాడేపల్లి మండలంలోని ఉండవల్లి గుహలు ప్రసిద్ధి గాంచాయి. విష్ణుకుండినల కాలంలో 4–5 శతాబ్దాల్లో వీటిని నిర్మించారు. ఈ గుహలు బౌద్ధ, హిందూ దేవాలయాల మిశ్రమ శైలిని కలిగి ఉంటాయి. ఇక్కడ ఏకశిలతో చెక్కిన 20 అడుగుల అనంత పద్మనాభస్వామి విగ్రహం, త్రిమూర్తుల ఆలయాలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ గుహలను సందర్శించడానికి దేశంలోని పలు రాష్ట్రాల సందర్శకులు అక్టోబరునుంచి మార్చి నెలల మధ్య ఎక్కువగా వస్తుంటారు.

యుగయుగాల రాయుడు నృసింహుడు..

మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం చారిత్రక ప్రదేశంగా దేశంలోనే పేరుగాంచింది. ఎగువ, దిగువ సన్నిధిలోని నృసింహుడిని దర్శించుకునేందుకు దేశం నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ఎగువ సన్నిధిలోని పానకాల స్వామి పానకం సేవించడం ఇక్కడ విశేషం. మంగళ్యాద్రిపై గండాలయ స్వామి జ్యోతి రూపంలో దర్శనమిస్తారు. చేనేత వస్త్రాలకు సైతం మంగళగిరి ప్రసిద్ధి చెందింది.

మంగళగిరి రైల్వేస్టేషన్


ప్రసిద్ధ ఉండవల్లి గుహలు

మురుగు తొలగించడం లేదని ఆందోళన

తాడికొండ: 8 నెలల కిందట నిర్మించిన డ్రెయినేజీని నిర్మించడం లేదని.. మురుగు కూడా తొలగించడం లేదని లాం గ్రామంలో ముస్లిం మహిళలు ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌ను ప్రశ్నించారు. రోడ్ల శంకుస్థాపన నిమిత్తం లాం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేను తమ ప్రాంతానికి రావాలని కోరిన మహిళలు డ్రెయిన్ పగలగొట్టి వదిలేసిన పనులను చూపించి ఇబ్బందులు పడుతున్నామని మండిపడ్డారు. కాగా ఎస్టిమేట్లు తయారు చేయాలని పీఆర్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించగా రూ.కోటికి పైగా నిధులు అవసరమని అధికారులు తెలపడం గమనార్హం.

సీఆర్డీఏ గ్రీవెన్స్‌కు 26 ఫిర్యాదులు

తాడికొండ: రాయపూడిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు మొత్తం 26 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. భూములిచ్చిన రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం రాయపూడిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో 'గ్రీవెన్స్ డే'ను నిర్వహించారు. ప్లాట్ల వీధిపోట్లు, గ్రామకంఠాలు, ఎల్‌పీఎస్ లే అవుట్లు, రిటర్నబుల్ ప్లాట్ల రీ అలాట్‌మెంట్ తదితర సమస్యలపై పలువురు రాజధాని ప్రజలు తమ అర్జీలను కమిషనర్ కె.కన్నబాబు, అడిషనల్ కమిషనర్ ఎ.భార్గవతేజలకు అందజేశారు. కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ వసంత రాయుడు, ప్లానింగ్ విభాగ డైరెక్టర్ బి.సురేష్ కుమార్, ఎస్టేట్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ వి.డేవిడ్ రాజు, డెవలప్మెంట్ ప్రమోషన్ జోనల్ జాయింట్ డైరెక్టర్ కె.ప్రవీణ, గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి పి.జయశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.శేషిరెడ్డి, కేఎస్ భాగ్యరేఖ, జి.రవీందర్, బి.సాయి శ్రీనివాస నాయక్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే ఎస్.రవీంద్ర ప్రసాద్, సామాజిక సంక్షేమ విభాగ డీసీడీవో బొర్రా శ్రీనివాసరావు, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ కన్నబాబు

108 వాహనంలో సుఖ ప్రసవం

ఫిరంగిపురం: గర్భిణిని ప్రసవం కోసం గుంటూరు వైద్యశాలకు తరలించే క్రమంలో 108 వాహనంలో సుఖ ప్రసవం అయ్యింది. ఫిరంగిపురంలోని జెండాచెట్టు ప్రాంతానికి చెందిన గర్భిణి షేక్ ఆరీఫా శనివారం ప్రసవం నిమిత్తం 108 వాహనంలో గుంటూరుకు వెళుతున్నారు. ఈ క్రమంలో నొప్పులు అధికమయ్యాయి. దీంతో వాహనంలోనే ఆమె ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ సురక్షితంగా ఉన్నట్లు వాహన ఈఎంటీ బ్రహ్మనాయక్, పైలెట్ మరియకుమార్‌లు పేర్కొన్నారు.

అంజుమన్ భూములపై స్పష్టతేది!

ఫిరంగిపురం: అంజుమన్ భూములపై కూటమి ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని వైఎస్సార్ సీపీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు జనాబ్ షేక్ మస్తాన్‌వలి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంజుమన్ భూములను ల్యాండ్ పూలింగ్ కింద తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు. లేని పక్షంలో మైనార్టీ పోరాటం చేసేందుకు సిద్ధమవుతారని చెప్పారు. సమావేశంలో పార్టీ మండల మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ అమానుల్లా, పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బోయలపల్లి సాలోమాన్, మండల మైనార్టీ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ తంగెళ్ల(జానీ) షేక్ బాజీ పాల్గొన్నారు.

113.తాళ్లూరులో వరుస దొంగతనాలు

ఫిరంగిపురం: మండలంలోని 113.తాళ్లూరు గ్రామంలో వరుసగా దొంగతనాలు జరగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. గడిచిన వారం రోజులుగా గ్రామంలోని బావులవద్ద, కొష్టాల వద్ద నీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసుకున్న మోటార్లు దొంగతనానికి గురవుతున్నాయని చెబుతున్నారు. ఇప్పటికే గ్రామానికి చెందిన పలువురి మోటార్లను దొంగలించారు. దీనిపై ఇప్పటికే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు చెబుతున్నారు.

ఫ్లెక్సీ వివాదం

దుగ్గిరాల: తమ అభిమాన హీరో చిత్రం విడుదల సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేయడంపై ఫ్లెక్సీని అధికారులు తొలగించారు. హీరో ప్రభాస్ నటించిన రాజాసాబ్ చిత్రం విడుదల సందర్భంగా మంచికలపూడిలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో రాజకీయ వివాదాస్పద వ్యాఖ్యలు ఉన్నట్లు ఫిర్యాదు అందగా పంచాయతీ సిబ్బంది తొలగించారు.దీంతో స్థానికంగా ఉద్రిక్తిత వాతావరణం నెలకొనగా పోలీసులు అక్కడివారిని హెచ్చరించారు.



ముగ్గు ముచ్చట

19 చుక్కలు
19 వరుసలు

ఎమ్. పద్మావతి
కొత్తపేట, తెనాలి

21 చుక్కలు, 11 వచ్చే వరకు
మధ్య చుక్క

అడపాల మహాలక్ష్మి,
టాటా నగర్, బెంగళూరు

9 చుక్కలు,
3 వరుసలు,
3 వచ్చేవరకు

గిద్దిగాని
సరళ లింగమూర్తి
ఎలగందల్,
కరీంనగర్.

రేపు జాతీయ
యువజన దినోత్సవం

యూత్‌ఫుల్ పవర్!

'శక్తి కోసం ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేదు. అది నీలోనే ఉంది' అని మేల్కొలుపుతూ దారి చూపుతాడు. 'మీరు ప్రయాణించే మార్గం పదునైన కత్తి అంచులాంటిది. అయినా భయపడకండి. నిస్పృహను వీడండి. గమ్యం చేరే వరకు విశ్రమించకండి' అంటూ అంతులేని ధైర్యాన్ని ఇస్తాడు. ఆ మహానుభావుడు... వివేకానందుడు. 'స్వామి వివేకానంద'... యువతరానికి ఇష్టమైన పేరు. లక్ష్య సాధనలో వేనవేల ఆయుధాల బలం ఇచ్చే పేరు. రేపు 'జాతీయ యువజన దినోత్సవం' సందర్భంగా... ఫోర్బ్స్ ఇండియా 30 అండర్ 30-2026 జాబితాలో చోటు సాధించిన వివిధ రంగాల యువదిగ్గజాల గురించి....

1.కాజల్ బేదా (29)
అడ్వర్‌టైజింగ్ అండ్ మార్కెటింగ్

అది కోవిడ్ కల్లోల కాలం. ఆ సమయంలో బ్రాండ్ స్టోరీ టెల్లింగ్ ప్రాధాన్యాన్ని, శక్తిని గ్రహించింది కాజోల్ బేదా. 2020లో ముంబైలో మార్కెటింగ్, ప్రకటన ఏజెన్సీ 'స్క్రిబుల్డ్'ను ప్రారంభించింది. యూకేలో మీడియా ప్రొడక్షన్‌లో శిక్షణ తీసుకున్న అనుభవం 'స్క్రిబుల్డ్'ను విజయవంతంగా నడపడంలో ఉపయోగపడింది. ప్రస్తుతం కంపెనీ క్లైంట్లలో నైకా, అదాని గ్రూప్, అమెజాన్ ప్రైమ్‌లాంటి పెద్ద బ్రాండ్‌లు ఉన్నాయి.

2. అనీత్ పద్దా (26)
ఎంటర్‌టైన్‌మెంట్

చిన్నప్పుడు అనీత్ పద్దా పెద్దగా మాట్లాడేది కాదు, భావవ్యక్తీకరణ కూడా అంతంత మాత్రమే. దీన్ని దృష్టిలో పెట్టుకొని తల్లి ఆమెకు కవిత్వంతోపాటు ఇతర కళలను పరిచయం చేసింది. భావోద్వేగాలు అంటే ఏమిటి? టెక్నిక్ అంటే ఏమిటి... లాంటి విషయాలను పరిచయం చేసింది. విశేషం ఏమిటంటే ఏ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ చేరకుండానే నటన స్వయంగా నేర్చుకుంది అనీత్. తనను తాను వ్యక్తపరుచుకోవడానికి అనీత్‌కు కళలు బలంగా ఉపయోగపడ్డాయి. సైయారా (2025)లో అనీత్ అద్భుతపాత్ర ఎంతోమంది దృష్టిని ఆకర్షించింది.

3. ప్రియా డాలి (29)
డిజైన్ అండ్ ఆర్కిటెక్చర్

క్రియేటివ్ డైరెక్టర్ అయిన ప్రియా డాలీ డిజైన్, స్టోరీ టెల్లింగ్, కమ్యూనిటీ బిల్డింగ్ లాంటి ఎన్నో రంగాలలో పనిచేస్తోంది. 'సృష్టి మణిపాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్ డిజైన్ అండ్ టెక్నాలజీ' నుంచి పట్టా పుచ్చుకున్న ప్రియ 2017లో మీడియా ప్లాట్‌ఫామ్ 'గైసీ ఫ్యామిలీ'లో ఇంటర్న్‌గా చేరింది. ఆ ప్లాట్‌ఫామ్‌ను మల్టీ-ఫార్మట్ క్వీర్ మీడియా, కల్చరల్ సెంటర్‌గా రూపొందించడంలో తన వంతు సహకారం అందించింది. టిండర్, గోద్రెజ్‌లాంటి బ్రాండ్‌ల కోసం పనిచేసింది. క్రియేటివ్ స్టూడియో 'ఆర్ యూ సీరియస్'కు ప్రియ డాలి కో-ఫౌండర్.

4. పూజా మాలిక్ (28)
ఫైనాన్స్ అండ్ ఫిన్‌టెక్

పూజా మాలిక్ 'ఈక్విట్రేసర్స్ వెల్త్ అడ్వైజర్స్' ఫౌండర్. వ్యక్తులు, కుటుంబ సభ్యులు క్లెయిమ్ చేయని తమ పెట్టుబడులను తిరిగి పొందడంలో సహాయపడే ఎసెట్ రికవరీ సంస్థ ఇది. రికవరీ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా ఉండేలా చూసుకునే లక్ష్యంతో పనిచేస్తుంది. మరచిపోయిన బ్యాంకు డిపాజిట్లు, ఈక్విటీ షేర్లు, డివిడెండ్లతో పాటు ఇతర ఆర్థికపరమైన ఆస్తులను ట్రాక్ చేయడం, నిజమైన వారసులను గుర్తించడానికి సంబంధించి పనిచేస్తోంది.

5. మౌమితా బసక్ (29), ఆర్ట్

మౌమితా బసక్‌కు భిన్నమైన బెంగాలీ వస్త్ర కళలు కొట్టినపిండి. సాధారణ వస్త్రాలకే తన కళతో అసాధారణ అందాన్ని తీసుకు వస్తుంది. పాతదుస్తులను ఆకట్టుకునే కళాకృతులుగా తీర్చిదిద్దుతుంది. టీ, కాఫీ రంగులను ఉపయోగించి ప్రత్యేకమైన అల్లికలు సృష్టిస్తుంది. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో స్కాలర్‌షిప్‌లు అందుకుంది. అవార్డ్‌లు అందుకుంది. మౌమితా బసక్ కళాకృతులు మన దేశంలోని పలు ప్రాంతాలతో పాటు లండన్, స్పెయిన్, పోలాండ్‌లోని గ్యాలరీలలో ప్రదర్శితమయ్యాయి.

6. సిమోన్ మోహన్ (28) ఫుడ్ అండ్ హాస్పిటాలిటీ

'సొంత ఇంట్లో ఉన్నట్లే హాయిగా ఉంది' అనే మాట గెస్ట్ నోట వినిపించాలనే లక్ష్యంతో మొదలైంది రహో హాస్పిటాలిటీస్. ప్రయాణ అనుభవాలను పునర్నిర్వచించాలని సంకల్పించింది. 'క్వాలిటీ స్టే అంటే కచ్చితంగా ఇదే' అనేలా చేయాలనుకుంది. సిమోన్ మోహన్ మాజీ రాజకీయ వ్యూహకర్త. 'రహో హాస్పిటాలిటీస్' ద్వారా హోమ్ స్టే మార్కెట్‌లోకి అడుగుపెట్టిన కొంతకాలానికే అద్భుత విజయం సాధించింది.

7. రమ్య యల్లాప్రగడ (28), లక్షయ్ సాహ్నీ (28) హెల్త్‌కేర్

రమ్య యల్లాప్రగడ, లక్షయ్ సాహ్నీ 2020లో 'మార్బుల్ హెల్త్'ను స్థాపించారు. న్యూరోటెక్నాలజీ కంపెనీ ఇది. కంపెనీకి సంబంధించి కీలక ప్రాడక్ట్ 'ఈజ్' మన దేశానికి సంబంధించి ఫస్ట్ మెడికల్లీ లైసెన్స్‌డ్ పోర్టబుల్ న్యూరోమాడ్యులేషన్ డివైజ్. ఈ పరికరాన్ని ఆస్పత్రులలో వినియోగిస్తున్నారు. 'మార్బుల్ హెల్త్' ప్రధానంగా సైకియాట్రిస్ట్‌లు, హాస్పిటల్స్‌తో కలిసి పనిచేస్తోంది. ఆందోళన, కృంగుబాటు, న్యూరోరిహబిలేషన్స్‌కు సంబంధించి విస్తృత పరిశోధనలు నిర్వహిస్తోంది 'మార్బుల్ హెల్త్'.

8.ఆకృతి రావల్ (29) డీ2సి

తల్లి ప్రేరణతో చేనేత వస్త్రాలపై ఆసక్తి పెంచుకుంది ఆకృతి రావల్. 'హౌజ్ ఆఫ్ చికంకారి' పేరుతో వాట్సాప్ వేదికగా తన బ్రాండ్‌ను ప్రారంభించింది. ఈ బ్రాండ్ లక్నో చుట్టుపక్కల ఉన్న చేనేత కళాకారులతో కలిసి పనిచేస్తోంది. ప్రామాణికమైన చికంకారి దుస్తులను కొనుగోలుదారులకు చేరువ చేస్తుంది. తన బ్రాండ్ ద్వారా ఎంతోమంది చేనేత కళాకారులకు స్థిర ఆదాయాన్ని అందిస్తోంది.

9. శీతల్‌దేవి (18)స్పోర్ట్స్

జమ్మూ కశ్మీర్‌లోని మారుమూల పర్వతగ్రామానికి చెందిన శీతల్‌దేవి మన దేశంలోని ప్రసిద్ధ పారా-ఆర్చరర్‌లో ఒకరిగా ఎదిగింది. చేతులు లేకుండా జన్మించిన శీతల్‌దేవిని సంకల్పబలమే విజయపథంలో నడిపించింది. పాదాలను ఉపయోగించి విలువిద్యలో ప్రావీణ్యం సాధించింది. అథ్లెట్ కావాలని ఎప్పుడూ కోరుకోని శీతల్‌దేవి పదిహేడు సంవత్సరాల వయసులో మన దేశంలోని అతి పిన్న వయస్కురాలైన పారాలింపిక్ పతక విజేతగా, ఆ తరువాత ప్రపంచ చాంపియన్‌గా నిలిచింది.

10. ముబస్సిరా ఖాలీద్ (26), ఫ్యాషన్

'అజ్రాఖ్ కళ అనేది పురుషులకు మాత్రమే సాధ్యం అయ్యే కళ'గా పేరు తెచ్చుకుంది. తరతరాల ఈ అప్రకటిత నిర్వచనాన్ని తిరగరాసింది ముబస్సిరా ఖాలీద్ ఖత్రీ. ఎన్నో అడ్డంకులను అధిగమించి సంక్లిష్టమైన ఈ సంప్రదాయ కళలో విజయం సాధించింది. సంప్రదాయ అజ్రాఖ్ కళారీతులను ఫ్రీహ్యాండ్ పెయింటింగ్, బ్లాక్‌ప్రింటింగ్‌తో సృజనాత్మకంగా కలిపి విలక్షణమైన డిజైన్‌లను రూపొందించింది. తన బ్రాండ్ 'ఎలిసియస్'ను ప్రపంచ స్థాయికి తీసుకు వెళ్లాలనుకుంటోంది.

11. గిరిష్ మెహతా (27), అనిష శర్మ (27)
సోషల్ ఇంపాక్ట్

గిరీష్ మెహతా, అనిషా శర్మ కేర్ లీవర్స్ ఇన్నర్ సర్కిల్ ఫోరం(సిఎల్ఐసి) కో-ఫౌండర్స్. కేర్‌లీవర్‌ల కోసం కేర్ లీవర్‌ల ద్వారా నిర్వహిస్తున్న ప్లాట్‌ఫామ్ ఇది. అనాథాశ్రమాలలో పెరిగిన వీరికి ఎన్నో అనుభవాలు ఉన్నాయి. తమ సోషల్ ఇంపాక్ట్ ప్లాట్‌ఫామ్ కేర్ లీవర్స్‌కు (బాలల సంరక్షణ గృహాల నుండి వయోజన జీవితంలోకి అడుగుపెట్టే యువతీ యువకులు) సపోర్ట్ ఇస్తుంది. ఓటర్ కార్డ్, ఆధార్... మొదలైనవి పొందడానికి, ప్రభుత్వ పథకాలు అందించడానికి, స్వయం సహాయ సంఘాలకు సంబంధించి కేర్ లీవర్స్‌కు 'సీఎల్ఐసీ' సహాయం అందిస్తోంది.

హెల్త్

● మేల్ ఈగో పక్కనబెడుతున్న మేల్స్!

hi నాన్న కోసం ఈగోకు Bye



గతంలో సంతాన లేమి అంటే ఆ బాధనూ, అందుకు బాధ్యతనూ పూర్తిగా మహిళలే తీసుకోవాల్సి వచ్చేది. మగాడిలోనూ ఏదైనా లోపం ఉండవచ్చన్న ప్రశ్ననే పురుషుడు భరించలేకపోయేవాడు. తన పురుష ప్రతిష్ఠకు భంగంగా భావించేవాడు. పురుషుడిలో లోపాలన్నవి కేవలం స్తంభనకు సంబంధించే ఉండవనీ, వీర్య కణాల్లో లోపాలూ, వాటిల్లో కదలికలు అంతగా లేకపోవడం లేదా వీర్యకణాల సంఖ్య తగ్గడం లేదా అసలేమాత్రం ఉండకపోవడం అనే పరిస్థితులూ ఉండవచ్చన్న విషయాన్నీ విస్మరించేవాడు. అందుకే తన పురుషత్వానికి లోపమన్న ప్రతి ప్రశ్నా అతడిని పరుషంగా మార్చేసేది. అయితే ఇప్పుడు పరిస్థితి చాలావరకు మారింది. నాన్న అయ్యేందుకు చాలాసందర్భాల్లో చాలామంది తమ పురుషాహంకారాన్నీ, పురుషుడన్న అహాన్ని పక్కనబెడుతున్నారు. సమాజంలో వస్తున్న ఈ మార్పుతో సంతానలేమి సమస్యను చక్కదిద్దడంలో వారూ సహకరిస్తున్నారు. సంతానలేమి విషయంలో పురుషుడిలో లోపాలేమిటి, అవి పరిష్కరించేందుకు అవసరమైన చర్యలూ, పరిష్కార మార్గాలేమిటి... వంటి అంశాలను తెలుసుకుందాం.

డాక్టర్
వి. చంద్రమోహన్
సీనియర్ యూరాలజిస్ట్
& యాండ్రాలజిస్ట్

సంతానలేమికి బాధ్యత కేవలం మహిళలు మాత్రమే కాదు... పురుషుడు కూడా. నిజానికి వైద్య పరీక్షల విషయంలో తొలి పరీక్షలు పురుషులు చేయించుకోవడమే మేలు. దాంతో సగం సమస్య చక్కబడుతుంది. మనది అనాదిగా పితృస్వామ్య సమాజం కావడంతో మగవాడికి సమస్య ఉందన్న ఊహనే భరించడం కష్టం. అందుకే చాలా సందర్భాల్లో గొడ్రాలనే పేరిట మహిళనే ఈ సమస్యకు బాధ్యులను చేస్తుంటారు. ఇప్పటికి ఈ దృక్పథంలో పూర్తిగా మార్పు వచ్చిందని చెప్పలేనప్పటికీ... ఇటీవల చాలావరకు పురుషులూ ఇందుకు తామూ బాధ్యులం కావచ్చనే విషయాన్ని గ్రహిస్తున్నారు. వైద్య పరీక్షలకు ముందుకు వచ్చేందుకు సహకరిస్తున్నారు.

సంతానలేమి సమస్యలో తొలి పరీక్షలు పురుషులు చేయించుకోవడమే చాలావరకు మంచిది. ఇలా చేయడం వల్ల పరిష్కారాలు కనుగొనడం చాలా సులువవుతుంది. పైగా పురుషులకు చేసే పరీక్షలకు వ్యయం చాలా తక్కువ. తొలుత పురుషులే పరీక్షలు చేయించుకుంటే చాలా సమయం, డబ్బూ ఆదా అయ్యే అవకాశాలెక్కువ.

పురుషుల్లో లోపాలు తెలుసుకోవడం అన్నది సాధారణంగా ఐదు దశల్లో కొనసాగవచ్చు. అవి...

1) తొలుత కౌన్సెలింగ్‌లో సంకోచాలు లేకుండా చెప్పగలగడం...

పురుషుల్లో లోపాలను తెలుసుకోడానికి డాక్టర్ అడుగుతున్న ప్రశ్నలకు ఎలాంటి సంకోచాలూ, బిడియాలూ లేకుండా సమాధానాలు ఇవ్వడమే తొలి పరీక్ష. ఇందులో డాక్టర్లు చాలా రకాల ప్రశ్నలు అడుగుతారు. మన దేశంలో లైంగిక విజ్ఞానం తక్కువ కావడం చేత... ఈ రకమైన ప్రశ్నలూ, వాటికి సమాధానాల విషయంలో చాలా నిరోధాలు (స్టిగ్మా) ఉన్నాయి. దాంతో సమాధానాలిచ్చేందుకు పురుషులు వెనకాడుతుంటారు. నిజానికి సైంటిఫిక్‌గా చూస్తే డాక్టర్లు అడిగే ప్రశ్నలు ఒక నిర్దిష్టమైన క్రమబద్ధతను (సీక్వెన్స్‌ను) ఫాలో అవుతూ చాలా విషయాలను రాబట్టేలా ఉంటాయి. అవి...

● పురుషుల్లో సంతానలేమికి కారణాలు కనుక్కునే ముందుగా తొలుత పురుషుడిలో అంగస్తంభన సమస్యలేమైనా ఉన్నాయా, లేవా అన్నది అడిగి తెలుసుకుంటారు. ● ఒక నెలలో తన పార్ట్‌నర్‌కు రుతుస్రావం మొదలైన 11వ రోజు నుంచి 18వ రోజు వరకు తప్పకుండా కలుస్తున్నారా లేదా అని తెలుసుకుంటారు. ● ఇక స్త్రీ పురుషుల కలయిక బాగానే జరుగుతున్నప్పుడు కలయిక తర్వాత పురుషుడి వీర్యం మహిళలోకి సక్రమంగా వెళ్తోందా అన్న విషయాన్ని అడిగి తెలుసుకుంటారు. ఎందుకంటే వీర్యం యోనిలోకి ప్రవేశించకపోతే... మహిళకు ఎన్ని పరీక్షలూ, చికిత్సలు చేయించినా ప్రయోజనం ఉండదు. అందుకే ఇవి తొలి ప్రశ్నలవుతాయి.

2) ప్రశ్నల తర్వాత పురుషుడికి చేయాల్సింది భౌతిక పరీక్ష

రెండో దశలో పురుషుడిని ఫిజికల్‌గా పరీక్షిస్తారు. ఇందులో పురుషుడి తాలూకు సెకండరీ సెక్సువల్ కారెక్టర్స్ సరిగానే ఉన్నాయా అని చూస్తారు. అంటే... అతడిలో మీసాలు గడ్డాలు బాగానే పెరిగి ఉన్నాయా, పురుషాంగం పరిమాణం, వృషణాల సైజ్ ఇవన్నీ సాధారణంగా ఉండాల్సినంతగానే ఉన్నాయా లేదంటే వాటిలో ఏవైనా లోపాలు కనిపిస్తున్నాయా అన్న అంశాలను ఫిజికల్ ఎగ్జామినేషన్స్‌లో పరీక్షిస్తారు. ఎందుకంటే కొన్నిసార్లు ఈ ఫిజికల్ ఎగ్జామినేషన్స్‌లోనే సంతానలేమికి అసలు కారణం దొరకవచ్చు.

3) ఇప్పుడు చేయించాల్సింది వీర్యపరీక్ష...

తొలి రెండు దశల తర్వాత ఇప్పుడు వాస్తవంగా ఒక వైద్యపరీక్ష అవసరమవుతుంది. అదే వీర్యపరీక్ష. ఈ పరీక్ష ద్వారా వైద్యులు వీర్యకణాల సంఖ్య, నాణ్యత, కదలికలను తెలుసుకుంటారు. ఒక్కోసారి ఒక వీర్యపరీక్షకూ మరో వీర్యపరీక్షకూ తేడాలు రావచ్చు. అందుకే ఒకటి రెండు పరీక్షలు చేయించడం మంచిది. మొదటి పరీక్షలోనే వీర్యకణాల విషయంలో ప్రతికూల ఫలితమేదైనా కనిపిస్తే కుంగిపోకూడదు. చాలా రకాల అంశాలు వీర్య పరీక్ష ఫలితాలపై ప్రభావం చూపిస్తాయి. ఉదాహరణకు... కొందరిలో మామూలు జ్వరం వచ్చాక కొద్దిరోజుల పాటు వీర్యకణాల ఉత్పత్తి తగ్గవచ్చు. అందుకే పురుషుడు... పూర్తిగా ఆరోగ్యంగా, ఆనందంగా, ఉల్లాసంగా ఉన్నప్పుడే వీర్యపరీక్ష ఫలితాలు చేయించాలి.

సిగరెట్ స్మోకింగ్, ఆల్కహాల్ అలవాటు ఉన్న వారిలో వీర్యకణాల సంఖ్య తగ్గుతుంది. ఒత్తిడి కూడా వీర్యకణాల సంఖ్యను ప్రభావితం చేస్తుంది.

4) అటు తర్వాత చేయాల్సినవి హార్మోన్ పరీక్షలు...

స్ఖలనం తర్వాత వీర్య రాశిలో దాని నాణ్యతా, వీర్య కణాల సంఖ్యా, వీర్య కణాల కదలికలు (మొటిలిటీ) బాగున్నప్పటికీ మహిళకు గర్భం రాకపోతే అప్పుడు హార్మోన్ పరీక్షలు చేయించాల్సి ఉంటుంది. వాటిల్లో... ఎఫ్ఎస్‌హెచ్, ఎల్‌హెచ్, ప్రొలాక్టిన్, టెస్టోస్టెరాన్ (ఈ పరీక్షలను మహిళలకూ చేస్తారు)... ఈ నాలుగు పరీక్షలూ చేయించడం వల్ల హార్మోన్‌ల సమతౌల్యత సక్రమంగా ఉందా లేదా అన్న విషయం తెలుస్తుంది.

ఒకవేళ హార్మోన్ పరీక్షల్లోనూ అంతా నార్మల్ అని వచ్చి... వీర్యంలో శుక్రకణాల సంఖ్య కూడా నార్మల్‌గా ఉంటే కొన్ని రోజులు విటమిన్ టాబ్లెట్స్ ఇచ్చి మళ్లీ వీర్యకణాల టెస్ట్ చేయించాలి. అప్పుడు డాక్టర్లు మరోసారి వీర్యపరీక్ష చేయిస్తారు.

5) వీర్యకణాల సంఖ్య తగ్గినట్టు తేలితే...

ఒకవేళ వీర్యరాశిలో వీర్యకణాల సంఖ్య తగ్గినట్లు ఫలితాల్లో తేలినా లేదా వీర్యకణాలు నార్మల్‌గానే ఉన్నప్పటికీ సంతాన లేమి సమస్య అలాగే కొనసాగుతున్నా డాక్టర్లు... 'డాప్లర్ అల్ట్రాసౌండ్ స్క్రోటమ్' అనే ఓ స్కానింగ్ పరీక్ష చేయిస్తారు. ఇది ఏమాత్రం నొప్పి లేని సాధారణ పరీక్ష. దీనిలో వృషణాల పరిమాణం, వేరికోసిల్ అనే సమస్య ఉందా అనే విషయాలు తెలుస్తాయి.

వేరికోసిల్ అంటే... వృషణాల్లోని రక్తనాళాల వాపు. ఇది ఉన్నవారిలో చెడు రక్తం తీసుకెళ్లే రక్తనాళాలు ఉబ్బిపోతాయి. దాంతో రక్త ప్రవాహం సరిగా లేకపోవడంతో వీర్యకణాల సంఖ్య, నాణ్యత తగ్గుతాయి. ఈ సమస్యను చాలా చిన్నదీ, చాలా సాధారణమైనదీ అయిన ఓ శస్త్రచికిత్స ద్వారా చక్కదిద్దుతారు. వేరికోసిల్ ఆపరేషన్ పూర్తయ్యాక దాదాపు 70 శాతం మంది పురుషుల్లో వీర్యకణాల సంఖ్య బాగా పెరిగే అవకాశం ఉంటుంది.

ఈ ఐదు దశల తర్వాత ఇక ఆ తదుపరి అడ్వాన్స్‌డ్ పరీక్షలకూ లేదా వైద్య చికిత్స ప్రక్రియలకు వెళ్లాల్సి ఉంటుంది. అది ఏయే దశల్లో ఎలాంటి అడ్వాన్స్‌డ్ మెథడ్స్‌కు వెళ్లాలో తెలుసుకుందాం...

ఒకవేళ వీర్యరాశిలో వీర్యకణాలన్నవే లేకపోతే...

నిజానికి వీర్యం అనేది వీర్యకణాలు జీవించి ఉండటానికీ, అవి చురుగ్గా కదలడానికి అవసరమైన ఒక మీడియం మాత్రమే. వాస్తవానికి వృషణాల్లో తయారైన వీర్యకణాలు ప్రోస్టేట్ గ్రంథి తయారు చేసే ఓ ద్రవంలో ఈదుతూ మనుగడ సాగిస్తుంటాయి. ఏవైనా కారణాల వల్ల కొందరి వీర్యంలో అసలు వీర్యకణాలే లేని కండిషన్ కూడా ఉండవచ్చు. ఆ కండిషన్‌ను 'అజూస్పెర్మియా' అంటారు. ఈ అజూస్పెర్మియా కండిషన్‌కు ఖచ్చితమైన కారణాన్ని కనుగొని, వాటికి పరిష్కార మార్గాలను అనుసరిస్తే... అతడి పార్ట్‌నర్ గర్భం దాల్చే అవకాశాలూ పెరుగుతాయి. ఇప్పుడీ సమస్యను అధిగమించడానికి అనేక మేలైన మార్గాలున్నాయి. అవి...

పురుషుడిలో వీర్యకణాలు లేవని రిపోర్టు వచ్చాక... మొదటి నెలలో అతడికి విటమిన్ మాత్రలు ఇచ్చి... నెల తర్వాత మళ్లీ ఒకసారి పరీక్ష చేయించాలి. అప్పుడు కూడా వీర్యకణాలు లేవనే అంటూ రిపోర్ట్ వస్తే అప్పుడు టెస్టిక్యులార్ బయాప్సీ అనే పరీక్ష చేయించాలి. ఇందులో వృషణాల్లోంచి ఒక చిన్న ముక్కను తీసి పరీక్షించి... అసలు వృషణాల్లో వీర్యకణాల ఉత్పత్తి జరుగుతోందా లేదా అన్న విషయాన్ని నిర్ధారణ చేసుకోవాలి.

వీర్యకణాలు ఉత్పత్తి అవుతూ... అవి వీర్యరాశిలోకి చేరకపోతే...

వృషణాల్లో వీర్యకణాల ఉత్పత్తి జరుగుతూ ఉండి, అవి ప్రోస్టేట్ స్రవించే వీర్యరాశి తాలూకు ద్రవంలోకి రాలేని కండిషన్ కూడా కొందరిలో ఉండవచ్చు. ఇలాంటప్పుడు వీర్యకణాలను ప్రోస్టేట్ నుంచి స్రవించే ద్రవమైన వీర్యరాశి వరకు తీసుకొచ్చే నాళాన్ని (వాస్)ని రిపేర్ చేయడం ద్వారా వాటిని బయటకు వచ్చేలా చేయవచ్చు. అయితే ఇది చాలా సంక్లిష్టమైన శస్త్రచికిత్స.

ఒకవేళ వీర్యకణాల తయారీ బాగుంటే... ఆరోగ్యకరమైన కొన్ని వీర్యకణాలను సేకరించి, ల్యాబ్‌లోని ఫ్రిజ్‌లో (క్రయో ప్రిజర్వేషన్ పద్ధతిలో) నిల్వ చేసి నెలనెలా టెస్ట్‌ట్యూబ్ బేబీ ప్రక్రియ కోసం వీటిని ఉపయోగించవచ్చు.

యాండ్రాలజిస్టులూ లేదా యూరాలజిస్టులనే సంప్రదించాలి...

సంతానలేమితో బాధపడేవారు కొన్ని రకాల మోసానికి గురయ్యే అవకాశాలెక్కువ. లైంగిక సమస్యలతోనూ, అలాగే సంతానలేమితో బాధపడే కొందరు పురుషులు తమ అమాయకత్వంతో 'సెక్సాలజిస్టు' పేరిట ప్రాక్టీస్ చేసే నకిలీ డాక్టర్ల ఉచ్చులో పడుతుండటం చాలా సాధారణం. నిజానికి వైద్యశాస్త్రంలో సెక్సాలజిస్టు అనే కోర్సుగానీ, డిగ్రీగానీ ఉండదు. యూరాలజీ అనే విభాగంలో అడ్వాన్స్‌డ్ కోర్సులు చేసిన వారికే పురుషుల లైంగిక సమస్యలను పరిష్కరించే విద్యార్హతలుంటాయి. అందుకే బాధితులు అనుభవజ్ఞులైన యూరాలజిస్టులు / యాండ్రాలజిస్టులనే సంప్రదించడం మేలు. సంతానలేమికి కారణమయ్యే అంశాల విషయానికి వస్తే అందుకు బాధ్యత కేవలం మహిళలు మాత్రమే కాదు... పురుషులు కూడా. మనది అనాదిగా పితృస్వామ్య సమాజం కావడంతో మగవాడికి సమస్య ఉందన్న ఊహనే భరించడం కష్టం. అందుకే చాలా సందర్భాల్లో గొడ్రాలనే పేరిట మహిళనే ఈ సమస్యకు బాధ్యులను చేస్తుంటారు. ఇప్పటికి ఈ దృక్పథంలో పూర్తిగా మార్పు వచ్చిందని చెప్పలేనప్పటికీ... ఇటీవల చాలావరకు పురుషులూ ఇందుకు తామూ బాధ్యులం కావచ్చనే విషయాన్ని గ్రహిస్తున్నారు. వైద్య పరీక్షలకు ముందుకు వచ్చేందుకు సహకరిస్తున్నారు. నిజానికి ఇదొక మంచి పరిణామం అలాగే ఆహ్వానించదగిన పరిణామం కూడా.

– నిర్వహణ: యాసీన్

క్లుప్తంగా...

బోధనా సామర్థ్యం పెంపునకు టెట్‌తో సంబంధం లేదు

● ఏపీటీఎఫ్

సాక్షి, అమరావతి: ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యానికి టీచర్ల ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) కొలమానం కాదని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.హృదయరాజు, ఎస్.చిరంజీవి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం ప్రకటించిన టెట్ ఫలితాల్లో ఇన్ సర్వీస్ టీచర్లు 31,886 మంది పరీక్ష రాస్తే 15,239 మంది(47.82%) మాత్రమే ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ తరగతి గది బోధనలో అపారమైన అనుభవం గలవారు 52% మంది ఉత్తీర్ణత సాధించలేదంటే ఇచ్చిన ప్రశ్నలకు, వాస్తవ బోధనకు పొంతన లేకపోవడమే ప్రధాన కారణమన్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు కూడా ఓసీ, బీసీ, ఎస్సీ కేటగిరీ వారీగా 90, 75, 60 మార్కులు కటాఫ్ పెట్టడం మరింత ఆశ్చర్యంగా ఉందన్నారు. ఉత్తీర్ణతకు 35% మార్కులను నిర్ధారించి కమ్యూనిటీతో సంబంధం లేకుండా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల ఫలితాలను తిరిగి ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దేశంలోని ముఖ్యమంత్రులందరిలో చంద్రబాబే సంపన్నుడు

కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

డాబాగార్డెన్స్: దేశంలో ఉన్న ముఖ్యమంత్రులందరిలో చంద్రబాబే సంపన్నుడని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు 15 ఏళ్ల పాలనలో ఉత్తుత్తి మాటలు.. ఉపన్యాసాలే తప్ప.. చేసిందేమీలేదన్నారు. విశాఖలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలు నానాటికీ భ్రష్టు పట్టిపోతున్నాయని అన్నారు. చంద్రబాబు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రయోజనాలు కాపాడలేకపోయారని విమర్శించారు. భూస్వాముల కాళ్ల కింద రైతు కూలీలను బానిసలుగా చేసేందుకు బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలో మార్పులు చేసిందని ఆరోపించారు.

సరిహద్దున బ్లాక్ దందా

శ్రీసత్యసాయి జిల్లా సరిహద్దులో 'బ్లాక్' దందా జోరుగా సాగుతోంది. జిల్లాలోని చాలా మండలాలు కర్ణాటక సరిహద్దులో ఉండటంతో పొరుగు రాష్ట్రంలోని సరుకు యథేచ్ఛగా జిల్లాలోకి వచ్చి చేరుతోంది. ముఖ్యంగా నిషేధిత గుట్కాతో పాటు డీజిల్, పెట్రోల్ సరిహద్దు మండలాలను ముంచెత్తుతోంది. ఈ దందా అంతా అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే జరుగుతుండటంతో అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

బెంగళూరు నుంచి విపరీతంగా గుట్కా దిగుమతి

- హిందూపురం, మడకశిర కేంద్రాలుగా విక్రయాలు
- కర్ణాటక నుంచి విచ్చలవిడిగా డీజిల్ దిగుమతి
- 'పచ్చ' నేతల ఆధ్వర్యంలో డీజిల్, పెట్రోల్ వ్యాపారం
- నెలకు రూ.కోట్లలో అక్రమ వ్యాపారం
- నామమాత్రపు జరిమానాలతో సరిపెడుతున్న అధికారులు

సాక్షి, పుట్టపర్తి : శ్రీ సత్యసాయి జిల్లాలో కర్ణాటక సరిహద్దున నిఘా లేకపోవడంతో గుట్కా దందా, డీజిల్, పెట్రోల్ అక్రమ రవాణా గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్నాయి. రామగిరి, చెన్నేకొత్తపల్లి, తనకల్లు, గోరంట్ల, హిందూపురం, మడకశిర, చిలమత్తూరు తదితర ప్రాంతాల్లో విచ్చలవిడిగా విక్రయాలు జరుగుతున్నాయి. నెలవారీ 'మామూళ్ల'తో అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పచ్చ నేతల సిండికేట్..

టీడీపీకి చెందిన కొందరు సిండికేటుగా మారి అక్రమ వ్యాపారాలకు తెరదీసినట్లు తెలుస్తోంది. కొందరు ఖాకీలు మామూళ్లకు అలవాటు పడటంతో అక్రమ వ్యాపారులు కాలర్ ఎగరేసి తిరుగుతున్నారు. ముఖ్యంగా నిషేధిత గుట్కా, ఇతర పొగాకు ఉత్పత్తులు బెంగళూరు నుంచి నేరుగా హిందూపురం, మడకశిరకు వస్తున్నాయి. అక్కడి రహస్య ప్రాంతంలో సరుకు డంప్ చేసి గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. ఇక పెనుకొండ సమీపంలో 'కియా' కార్ల పరిశ్రమలో ఎక్కువగా ఉత్తరాది కార్మికులు పనిచేస్తుండటం...వారంతా గుట్కాలకు అలవాటు పడిన నేపథ్యంలో ఈ ప్రాంతంలో గుట్కా విక్రయాలు విపరీతంగా జరుగుతున్నట్లు తెలిసింది.

గుట్టుచప్పుడు కాకుండా డీజిల్ దందా..

పెట్రోలు, డీజిల్ ఆంధ్రాతో పోలిస్తే కర్ణాటకలో లీటరుపై కనీసం రూ.7 తక్కువగా ఉంటోంది. దీంతో అధికార పార్టీలోని కొందరు నేతలు కర్ణాటక నుంచి డీజిల్, పెట్రోల్‌ను జిల్లాకు తీసుకువచ్చి అమ్ముకుంటున్నారు. డీజిల్ పావగడ నుంచి రామగిరికి ఎక్కువగా రవాణా అవుతున్నట్లు తెలుస్తోంది. తెల్లవారుజామున 3 నుంచి 5 గంటల సమయంలో పోలీసుల నిఘా ఉండదన్న ఉద్దేశంతో ఆ సమయంలోనే అక్రమ రవాణా ఎక్కువగా సాగిస్తున్నట్లు సమాచారం. కొడికొండ చెక్‌పోస్టు నుంచి జాతీయ రహదారి మీద పలు చోట్ల డీజిల్ దుకాణాలు వెలిశాయి. వాటన్నింటిలో కర్ణాటకకు చెందిన ఇంధనమే అమ్ముతున్నట్లు సమాచారం.

నెలకు రూ.100 కోట్ల వ్యాపారం..

మత్తు పదార్థాలకు చాలా మంది బానిస కావడంతో గుట్టు చప్పుడు కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో గుట్కాను అధిక ధరలకు విక్రయిస్తూ లాభాలు ఆర్జిస్తున్నారు. అదేవిధంగా కర్ణాటకలో పెట్రోల్, డీజిల్ రేట్లు ఆంధ్ర కంటే తక్కువగా ఉండటంతో రాత్రిపూట తీసుకొచ్చి.. పగటి పూట అమ్ముతున్నట్లు తెలిసింది. జిల్లా వ్యాప్తంగా నెలకు రూ.100 కోట్ల లావాదేవీలు జరుగుతున్నట్లు అంచనా. డిమాండ్‌కు అనుగుణంగా అక్రమ వ్యాపారం యథేచ్ఛగా సాగుతోంది. ఇరుకు సందుల్లో అద్దెకు గదులు తీసుకుని గోదాములుగా వినియోగిస్తున్నారు. అక్కడి నుంచి ఏజెంట్ల ద్వారా గ్రామీణ ప్రాంతాల వరకు గుట్కా అక్రమంగా సరఫరా అవుతోంది. అదేవిధంగా కొడికొండ చెక్‌పోస్టు నుంచి పెనుకొండ, చెన్నేకొత్తపల్లి, ఎన్ఎస్ గేటు, మామిళ్లపల్లి వరకు డీజిల్ అమ్మకాల దుకాణాలు కనిపిస్తున్నాయి.

ప్రత్యేక బృందాలతో తనిఖీ

నిషేధిత పొగాకు ఉత్పత్తుల గురించి సమాచారం వచ్చిన వెంటనే దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నాం. ప్రత్యక్షంగా.. పరోక్షంగా గుట్కా అక్రమ వ్యాపారానికి సంబంధం ఉన్న వారిని గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. గుట్కా వ్యాపారుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాం. అదేవిధంగా డీజిల్, పెట్రోల్ అక్రమ సరఫరా నేరం. అక్రమంగా ఇంధనం తరలించే వారిపై ప్రత్యేక నిఘా పెడతాం. – ఎస్.సతీష్ కుమార్, ఎస్పీ

నామమాత్రపు జరిమానాతో సరి..

నిషేధిత పొగాకు ఉత్పత్తులు, అక్రమ డీజిల్, పెట్రోల్ పట్టుబడితే అధికారులు కేసు నమోదు చేసి నామమాత్రపు జరిమానా విధించి వదిలేస్తున్నారు. దీంతో ఈ అక్రమ వ్యాపారాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. గుట్కా, ఖైనీ హోల్‌సేల్ వ్యాపారులు, డీజిల్ అక్రమంగా విక్రయించే వాళ్లు జిల్లా వ్యాప్తంగా సుమారు 70 మంది ఉన్నట్లు తెలిసింది. వీళ్లందరూ సరుకును కావాల్సిన ప్రాంతానికి పంపిస్తారు. అప్పుడప్పుడూ ఎవరైనా నిఘా పెట్టి పోలీసులకు ఫోన్ చేసినా.. ఏదో రూపంలో మాయమాటలు చెప్పి తప్పించుకుంటున్నారు. లేదంటే జరిమానా కట్టి వెళ్లిపోతున్నారు. అక్రమంగా సరుకు తరలిస్తూ ఎవరైనా పట్టుబడినా రూ.2 వేల నుంచి రూ.10 వేలలోపు జరిమానా విధిస్తున్నారు. దీంతో రూ.లక్షల్లో సంపాదించే వారికి రూ.వేలు లెక్క లేకుండా పోయింది.

'మామూళ్ల' ముసుగులో అడ్డుకోకుండా..

నిషేధిత గుట్కా అక్రమ రవాణా జరుగుతున్నా.. పోలీసు అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. నిందితులు పట్టుబడినప్పటికీ.. అరకొర జరిమానా విధించి వదిలేస్తున్నారు. దీనికి తోడు కొందరు అధికారులు మామూళ్లు తీసుకుని చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. కొందరు అధికారుల సహకారంతోనే గుట్కా అక్రమ వ్యాపారం యథేచ్ఛగా సాగుతున్నట్లు స్పష్టం అవుతోంది. అంతేకాకుండా కొన్ని చోట్ల సరుకు పట్టుబడినా.. అంతో ఇంతో డబ్బులు తీసుకుని వదిలేస్తున్నారని ప్రజలే చెబుతున్నారు. రామగిరి ప్రాంతానికి చెందిన కొందరు టీడీపీ నేతలు సిండికేటుగా మారి డీజిల్, పెట్రోల్ అక్రమ వ్యాపారం చేస్తున్నట్లు తెలిసింది.

నిల్వ మాంసం కలకలం

- శీతలీకరణ కేంద్రాల్లో భారీగా నిల్వలు
- తింటే వ్యాధులు వచ్చే ప్రమాదమంటున్న అధికారులు

మేక మాంసం విక్రయిస్తున్న దృశ్యం (ఫైల్)

భీమవరం అర్బన్: సంక్రాంతి పండుగ, ఉగాది, జాతరల సీజన్ కావడంతో మాంస ప్రియులు జాగ్రత్తగా ఉండాలని పశు, వైద్యశాఖాధికారులు హెచ్చరిస్తున్నారు. వ్యాపారులు తమ స్వలాభం కోసం శీతలీకరణ కేంద్రాల్లో ఎక్కువ రోజులు నిల్వ ఉంచిన మాంసాన్ని విక్రయించి జేబులు నింపుకోవడంతో మాంసాహార ప్రియుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అంటున్నారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలంతో పాటు పట్టణంలో సుమారు 400కు పైగా మాంసం దుకాణాలల్లో రోజు వారీ విక్రయాలతో పాటు, శుభకార్యాలకు ఒక్కరోజులో సుమారు 15 టన్నులకు పైగా కోడి, మేక, ఇతర మాంసం విక్రయిస్తున్నట్లు ప్రాథమిక అంచనా. పండుగలు, జాతరల సీజన్ రావడంతో కోళ్లు, మేకలు, గొర్రెల పెంపకాలపై వ్యాపారులు దృష్టి సారించారు. పండుగల సీజన్ కావడంతో రాత్రి వరకూ బిర్యానీ, ఫ్రైడ్ రైస్, చికెన్ పకోడి వివిధ రకాల మాంస విక్రయాలు చేస్తున్నారు.

శీతలీకరణ కేంద్రాల్లో మాంసం నిల్వలు

మాంసం దుకాణాల్లో చాలా వరకు వినియోగదారులకు అమ్మగా మిగిలిన మాంసాన్ని శీతలీకరణ కేంద్రాల్లో నిల్వ చేయడం పరిపాటిగా మారింది. అంతేకాకుండా నిల్వ ఉంచిన మాంసాన్ని వంటకాలలో వివిధ రకాల ఫ్లేవర్ మసాలాలతో హోటల్స్, రెస్టారెంట్లు విక్రయిస్తుండగా ఫుడ్ సేఫ్టీ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తున్నారు. వ్యాపారస్తులు ఇచ్చే మామూళ్ల మత్తులో జోగుతున్నట్లు పలువురు నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిల్వ ఉన్న మాంసంపై బ్యాక్టీరియా, వైరస్‌లు వ్యాప్తి చెందుతాయని వీటి కారణంగా మాంసంలో విష పదార్థాలు చేరి ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉందని పశు సంవర్ధక శాఖాధికారులు హెచ్చరిస్తున్నారు. మాంసాహార ప్రియులు మాంసం వినియోగం, కొనుగోళ్లపై జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

మాంసం నిల్వ ఉంటే మార్పులు

మాంసాన్ని సక్రమంగా నిల్వ చేయకుంటే పాడై పోతుంది. సూక్ష్మజీవులు, శిలీంధ్రాల వల్ల మాంసంలోని కొవ్వులు, మాంసకృత్తులు విచ్ఛిన్నమై కొన్ని మార్పులు జరుగుతాయి. సూక్ష్మజీవులు, శిలీంధ్రాల చర్యల వల్ల బ్యూటరిక్, ప్రోపియోనిక్‌లు ఏర్పడి మాంసం దుర్వాసన వస్తుంది. నిల్వ చేసిన మాంసంలో సూక్ష్మజీవులు స్రవించే రంగుల వల్ల మాంసం ఆకుపచ్చ లేదా గోధుమ రంగులోకి మారుతుంది. బ్యాక్టీరియాల వల్ల మాంసంపై పలుచని జిగురు వంటి పొర ఏర్పడుతుంది. మాంసంపై శిలీంధ్రాల వల్ల నలుపు, తెలుపు, ఆకుపచ్చని మచ్చలు, రంగు మచ్చలు ఏర్పడతాయి. ప్రోటీన్లు విచ్ఛిన్నం జరిగితే చేదు రుచి, చెడు వాసన కలుగుతుంది.

గుర్తించడం సులభం

రంగు, మెత్తదనం, వాసన, నీటిని పీల్చే గుణాన్ని బట్టి మాంసం నాణ్యతను నిర్ధారించవచ్చు. సాధారణంగా మాంసం ఎరుపు రంగులో ఉంటుంది. గొడ్డు మాంసం ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. గొర్రె, మేకల మాంసం మధ్యస్థ ఎరుపులోనూ, పంది మాంసం తెలుపు రంగులో ఉంటుంది. చిన్న వయస్సు ఉన్న పశువుల మాంసంతో పోలిస్తే పెద్ద వయస్సు ఉన్న పశువుల మాంసం ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ప్రతి జంతువు మాంసానికి ఒక ప్రత్యేకమైన వాసన ఉంటుంది. దానిని బట్టి మాంసాన్ని గుర్తించవచ్చు.

రెక్కలు రాని ప్రేమలు

టెక్నాలజీతో తెలివిమీరుతున్న పిల్లలు

సోషల్‌మీడియాతో హద్దులు దాటుతున్న మైనర్లు

తెనాలి: పదవ తరగతి విద్యార్థి ప్రేమపాఠాలు...ఆ పేరుతో డబ్బు వసూలు...నూతన సంవత్సరం వేడుకలకు చేయి కోసుకుంటాననీ, టీసీ తీసుకు వెళ్లిపోతానని బెదిరింపులు...ఆ ఒత్తిడి తట్టుకోలేక, డబ్బులు ఇవ్వలేక మానసిక క్షోభకు గురైన తొమ్మిదవ తరగతి విద్యార్థిని ఎలుకల మందు తిని ఆసుపత్రి పాలైంది. ఏడు రోజులపాటు నరకం చూసి చివరకు మృతి చెందింది. కన్న తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగిల్చింది.

- ఓ ఇంజినీరింగ్ విద్యార్థిని, తోటి విద్యార్థి ప్రేమ వలలో పడింది...అతడు అడిగితే కాదనకుండా హోటళ్లకూ వెళ్లింది...సన్నిహితంగా ఉన్న ఫొటోలు, వీడియోలతో బెదిరించటంతో బెంబేలు పడి పోలీసులకు ఫిర్యాదుచేసింది.
- మరో ఇంజినీరింగ్ విద్యార్థిని కాలేజీకని వెళ్లి, ఇంటికి తిరిగిరాలేదు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. 42 రోజుల తర్వాత పోలీసులు తీసుకొచ్చారు. అదికూడా ప్రేమ పైత్యమేనని వెల్లడైంది.
- తెనాలిలో కొత్త సంవత్సరంలో 9వ తరగతి విద్యార్థిని ఆత్మహత్యతో కొన్ని నెలల వ్యవధిలో జరిగిన పై ఘటనలు మనసున్న వారిని కలచివేస్తున్నాయి. రెక్కలు రాని పసికూనల నుంచి మైనారిటీ తీరని యువతుల వరకు పలువురు ప్రేమ మైకంలో మునిగి తేలుతున్నారు. అభం శుభం తెలియని వయసులో అబ్బాయిలతో స్నేహాలు వారి కొంపలు ముంచుతున్నాయి. జీవితాలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. కుటుంబాలకు తీరని కడుపుకోతను మిగుల్చుతున్నాయి.

మైనారిటీ తీరకుండానే ప్రేమపురాణాలు ..

తెనాలి నియోజకవర్గంలో గత పది నెలల్లో దాదాపు 22 మంది బాలికలు అదృశ్యమైనట్టు కేసులు నమోదయ్యాయి. ఇద్దరు పెళ్లి చేసుకుని తిరిగొచ్చారు. మిగిలిన వాటిలో ఒకటి మినహా అన్నీ తెలిశాయి. వీటిలో ఎక్కువశాతం ప్రేమ నేపథ్యమే.

- ఇంటర్ చదువుతున్న ఓ బాలిక గత అక్టోబరు–నవంబరులో కనిపించకుండా పోయింది. తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. ఆ బాలిక ఆచూకీ ఇప్పటికీ తెలియలేదు.
- ఇంజినీరింగ్ ప్రథమ ఏడాది చదువుతున్న మరో యువతి ఇంటి నుంచి వెళ్లిపోవటంతో చేసేది లేక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. రెండురోజులకు ఆటోడ్రైవర్‌ను వివాహం చేసుకుని నవదంపతులు పోలీసుల ఎదుట ప్రత్యక్షమయ్యారు. ఆ అమ్మాయి చదువు ఆగిపోయింది. తల్లిదండ్రులు ఆ వివాహాన్ని అంగీకరించలేదు.
- తెనాలి సమీప గ్రామానికి చెందిన ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థిని ప్రేమపురాణం గురించి తల్లిదండ్రులకు తెలిసింది. నయాన భయాన చెప్పి చూశారు. మాట వినే రకంగా కాదని 'నీ ఇష్టం వచ్చినవాడిని పెళ్లి చేసుకో... ఇంజినీరింగ్ పూర్తిచేశాక' అని స్పష్టంగా చెప్పారు. సరేనని నమ్మకంగా చెప్పిన ఆ విద్యార్థిని ఓ మంచిరోజు చూసుకుని, ఆ అబ్బాయితో సహా అదృశ్యమైంది.
- టెక్నాలజీతో తెలివిమీరిన ఆ పిల్లలు, తమ ఆచూకీ ఎవరికీ తెలియకుండా సెల్‌ఫోన్లు వాడటం ఆపేశారు. ఎట్టకేలకు శ్రమపడి పోలీసులు వారి జాడ తెలుసుకున్నారు. 42 రోజుల తర్వాత ఇంటికి చేరిందా అమ్మాయి. ప్రేమ పేరుతో పెళ్లి చేసుకున్నా, చదువుతున్న ఇంజినీరింగ్ కూడా పూర్తిచేయని ఆ ఇద్దరూ 'ఏం ఉద్యోగం చేస్తారు? ఎలా జీవనం సాగిస్తారు?' అనుకుంటూ కుటుంబ సభ్యులు పడిన ఆవేదన అంతా ఇంతా కాదు.
- తెనాలికి చెందిన మరో విద్యార్థిని యూనివర్శిటీలో ఇంజినీరింగ్ చేస్తోంది. డిసెంబరు మొదటివారంలో కాలేజీకని బయలుదేరిన కుమార్తెను తండ్రి తన వాహనంపై తీసుకొచ్చి బస్టాండులో వదిలిపెట్టారు. ఆ అమ్మాయి కాలేజీకి వెళ్లకుండా ప్రేమికుడితో వెళ్లి, పెళ్లి చేసుకుని మరీ ఇంటికి రావటంతో ఆ పెద్దలకు నోటమాట రాలేదు.
- ఇక ప్రేమ పేరుతో సన్నిహితంగా ఉంటే, ఆ ఫొటోలు, వీడియోలు జీవితాంతం వెంటాడతాయని తెలిసినా కొందరు గీత దాటుతున్న దుష్టాంతాలు వెలుగుచూస్తునే ఉన్నాయి. ఇందుకు కారణాలు ఒకప్పుడు టీవీ, సినిమాలు అని చెప్పుకున్నా ఇప్పుడు ఎక్కువశాతం సోషల్ మీడియానే కారణమనే భావన వ్యక్తమవుతుంది.

ప్రేమ పేరుతో భవిష్యత్ నాశనం చేసుకోవద్దు...

విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలి. బంగారు భవిష్యత్ కోసం ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని చేరుకునేలా కష్టపడాలి. ప్రేమ అంటూ చిన్న వయసులో భవిష్యత్తును నాశనం చేసుకోకూడదు. ప్రేమ పేరిట మైనర్‌ను వేధించినా, ఇద్దరికీ ఇష్టమేనని ప్రేమ పేరుతో మైనర్ల వెంట పడినా పోక్సో కేసు నమోదు చేస్తాం. మైనర్‌ను పెళ్లి చేసుకున్నా నేరమే. పోక్సో యాక్టు కింద శిక్ష తప్పదు. – బి.జనార్దనరావు, తెనాలి డీఎస్పీ

పోర్టు ఐటీ.. వెరీ పిటీ!

అప్రెంటిస్‌లను సొంత పనులకు వాడుకుంటున్న అధికారులు

- విశాఖ పోర్టు ఐటీ విభాగంలో గ్రూపుల గోల
- ఉన్నతాధికారులపైనా పెత్తనం చెలాయించేలా వ్యవహారశైలి
- చైర్మన్ లేకపోవడంతో గాడి తప్పిన పోర్టు పాలన
- డిప్యూటీ డైరెక్టర్‌ను బదిలీ చేసిన డిప్యూటీ చైర్‌పర్సన్

సాక్షి, విశాఖపట్నం: కొద్ది నెలల కిందట వరకు మేజర్ పోర్టులతో పోటీ పడుతూ ప్రగతి పథంలో సాగిన విశాఖపట్నం పోర్టు అథారిటీ(వీపీఏ).. ఇప్పుడు వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతోంది. ఇన్‌చార్జి చైర్మన్ పాలన, కీలకమైన ఉన్నతాధికారుల నియామకంలో జాప్యం కారణంగా పోర్టు పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా తయారైంది. ఇదే సమయంలో పోర్టు ఐటీ విభాగంలో గ్రూపు రాజకీయాలు పెరిగిపోయి, పరస్పర ఫిర్యాదుల పర్వం మొదలైంది. ఈ నేపథ్యంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ చైర్‌పర్సన్ ఐటీ విభాగం ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు.

గాడి తప్పిన పరిపాలన

విశాఖ పోర్టులో పరిపాలన గాడి తప్పింది. పాలన సాగించాల్సిన కీలక అధికారులు బదిలీ కావడంతో కార్యకలాపాలు అస్తవ్యస్తంగా మారాయి. ప్రస్తుతం పోర్టు ఇన్‌చార్జి చైర్మన్‌గా ఉన్న డా. అంగముత్తు.. తన సమయాన్ని సింహభాగం ముంబయి పోర్టు చైర్మన్ బాధ్యతలకే కేటాయిస్తున్నారు. దీంతో ఇక్కడ పర్యవేక్షణ లోపించింది. ఇటీవలే డిప్యూటీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన రోష్ని అపరాంజి, విభాగాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ పోర్టు వ్యవహారాలపై పట్టు సాధించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఐటీ విభాగంలో నెలకొన్న గ్రూపు రాజకీయాలు బట్టబయలయ్యాయి. ఐటీ వింగ్‌లో పలువురు అధికారుల మధ్య విభేదాలు తారస్థాయికి చేరాయని, కొందరు అధికారుల హోదాను అడ్డం పెట్టుకుని కింది స్థాయి సిబ్బందిని లక్ష్యంగా చేసుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

సొంత పనులకు అప్రెంటిస్‌లు

పోర్టులో అప్రెంటిస్‌గా చేరిన వారిని ఐటీ విభాగంలోని కొందరు అధికారులు తమ సొంత పనులకు వాడుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇద్దరు అధికారుల మధ్య విభేదాలు ముదరడంతో ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారని సమాచారం. ఓ ఐటీ అధికారి అయితే ఏకంగా ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖాతరు చేయడమే కాకుండా, వారిని బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల డిప్యూటీ చైర్‌పర్సన్ నిర్వహించిన సమీక్ష సమావేశంలోనూ అధికారులు కాన్ఫరెన్స్ హాల్‌లోనే ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ పోర్టు పరువు తీశారన్న విమర్శలున్నాయి. ఈ పరిణామాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన డిప్యూటీ చైర్‌పర్సన్.. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఐటీ విభాగంలో డిప్యూటీ డైరెక్టర్‌గా ఉన్న ఓ అధికారిని తక్షణం ట్రాఫిక్ విభాగానికి బదిలీ చేసినట్లు తెలిసింది. అయితే, సదరు అధికారి తప్పేమీ లేదని, ఐటీ విభాగం అంతా గ్రూపులుగా విడిపోయి ఒకరినొకరు ఇబ్బంది పెట్టుకుంటున్నారని మరికొందరు వాదిస్తున్నారు. కేవలం సొంత ప్రయోజనాలపైనే దృష్టి సారించి, పోర్టు వ్యవహారాలను పక్కన పెట్టేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారుల కొరత కారణంగా ఫైళ్లు ముందుకు కదలక, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా తయారైంది. వీలైనంత త్వరగా విభాగాధిపతులను నియమించి, పోర్టును తిరిగి గాడిలో పెట్టాలని ఉద్యోగులు కోరుతున్నారు.

తాగి పడి ఉన్న వ్యక్తిని పీక్కుతిన్న కుక్కలు!

● శంషాబాద్‌లో దారుణం

శంషాబాద్: తాగిన మైకంలో స్పృహ లేకుండా పడి ఉన్న ఓ వ్యక్తి గొంతును కుక్కలు పీక్కుతిన్న సంఘటన శంషాబాద్ సర్కిల్‌లోని మధురానగర్ కాలనీలో చోటు చేసుకుంది. ఆర్‌జీఐఏ పోలీసుల కథనం ప్రకారం.. తమిళనాడు రాష్ట్రం వేలూరు అక్కలాయక్కన్‌పట్టి గ్రామానికి చెందిన చిన్నారసు (36) ఇటీవల విమానాశ్రయంలో ఉద్యోగం చేయడానికి శంషాబాద్ వచ్చాడు. అక్కడ మరికొందరితో కలిసి ఓ గదిలో నివాసముంటున్నాడు. శుక్రవారం రాత్రి బాగా మద్యం తాగిన అతడు మధురానగర్ కాలనీ సంతోషిమాతా ఆలయం వీధి మూలమలుపుపై పడిపోయాడు. రాత్రి 9.30 గంటల సమయంలో రోడ్డుపై పడి ఉన్న అతడిని స్థానికులు కొందరు పక్కకు తీసుకెళ్లి పడుకోబెట్టారు. ఇదిలా ఉండగా శనివారం ఉదయం 6 గంటల సమయంలో అతను శవమై కనిపించాడు. పారిశుద్ధ్య సిబ్బంది చిన్నారసు మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. తొలుత హత్యగా భావించినప్పటికీ చిన్నారసు గొంతు భాగం పూర్తిగా కొరికేసినట్లుగా ఉండటంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. గొంతుభాగంలో ఎక్కువగా మాంసం కోల్పోయి ఉండటంతో కుక్కలు పీక్కుతిన్నట్లు అనుమానించారు. ఆ దిశగా సమీపంలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా.. స్పృహలేకుండా పడి ఉన్న చిన్నారసును మధ్యరాత్రి సమయంలో కుక్కలు చుట్టిముట్టినట్లు గుర్తించారు. అయితే కుక్కల కన్నా ముందే అతడి గొంతును పందికొక్కులు లేదా పందులు కొరికి ఉండవచ్చని, ఆ తర్వాత కుక్కలు పీక్కుతిని ఉండవచ్చని వైద్యుల పరిశీలనలో తేలినట్లు తెలుస్తోంది.

జై జై నాయిక..!

తెలుగులో విరివిగా ఉమెన్ సెంట్రిక్ సినిమాలు

ఒకవైపు హీరోయిన్‌గా సినిమాలు చేస్తూనే, సమయం దొరికినప్పడల్లా ఉమెన్ సెంట్రిక్ సినిమాలూ చేస్తున్నారు కొందరు కథానాయికలు. సందేశాత్మక చిత్రాలే కాదు.. ఫుల్ యాక్షన్ చిత్రాలకూ సై అంటున్నారు. మరి.. ఏ హీరోయిన్ ఏ సినిమా చేస్తున్నారు? తొలిసారిగా లేడీ ఓరియంటెడ్ మూవీస్ చేస్తున్న హీరోయిన్స్ ఎవరు? అనే అంశాలపై ఓ లుక్ వేయండి.

సమంత

రష్మిక

సంయుక్త

శోభిత

లావణ్యా త్రిపాఠి, దేవ్

సాయిపల్లవి

అనుపమ పరమేశ్వరన్

మా ఇంటి బంగారం

'ఓ.. బేబీ' వంటి సూపర్ హిట్ మూవీ తర్వాత హీరోయిన్ సమంత, దర్శకురాలు నందినీరెడ్డి కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. ఇటీవల ఈ సినిమా టీజర్ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. ఇందులో సమంత ఓ గృహిణి పాత్రలో నటిస్తున్నారు. అంతే కాదు..ఈ చిత్రంలో సమంత క్యారెక్టరైజేషన్‌లో డిఫరెంట్ షేడ్స్ ఉన్నట్లుగా, ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్ ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ఇక ఈ సినిమాలో సమంత పాత్ర వివాహం చేసుకుని, అత్తగారిఇంటికి వెళ్లడం, ఆమె ఊహించుకున్న కొన్ని పరిస్థితులు, అంచనాలు తలకిందులు కావడం, మరోవైపు సడన్‌గా సమంత ఫైట్స్ చేయడం వంటి విజువల్స్ కూడా కనిపించాయి. ఈ చిత్రంలో దిగంత్, గుల్షన్ దేవయ్య, గౌతమి, మంజూషా ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై సమంత రూత్ ప్రభు, రాజ్ నిడిమోరు, హిమాన్క్ దువ్వూరు 'మా ఇంటి బంగారం' సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఈ ఏడాదే విడుదల కానుందని తెలిసింది. మరోవైపు 2023లో విజయ్‌దేవరకొండ, సమంత కలిసి 'ఖుషి' సినిమాలో నటించారు. ఈ చిత్రం తర్వాత సమంత ఫుల్ లెంగ్త్ రోల్ చేసిన మరో మూవీ ఆడియన్స్ ముందుకు రాలేదు. సమంత నిర్మించిన 'శుభం' సినిమా గత ఏడాది మేలో విడుదలైంది. ఈ చిత్రంలో సమంత గెస్ట్ రోల్ మాత్రమే చేశారు. మరి..సమంత చేస్తున్న 'మా ఇంటి బంగారం' సినిమా ఈ ఏడాది థియేటర్స్‌లో విడుదలైతే, కొంతగ్యాప్ తర్వాత సమంతను ఓ ఫుల్ లెంగ్త్ రోల్‌లో ఆడియన్స్, ఆమె ఫ్యాన్స్ హ్యాపీ ఫీలవుతారని ఊహించవచ్చు.

పవర్‌ఫుల్ మైసా

రష్మికా మందన్నా నటించిన తొలి ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్ 'ది గర్ల్‌ఫ్రెండ్' గత ఏడాది విడుదలై, సూపర్‌హిట్ టాక్ తెచ్చుకుంది. అంతేకాదు..ఈ చిత్రంలో రష్మిక మందన్నా నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. ఈ జోష్‌లో 'మైసా' అనే మరో లేడీ ఓరియంటెడ్ ఫిల్మ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు రష్మిక. ఈ ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమాకు రవీంద్ర పుల్లే దర్శకత్వం వహిస్తున్నారు. అన్ ఫార్ములా ఫిల్మ్స్ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. ఈ చిత్రంలో ఈశ్వరీ రావు, గురు సోమసుందరం, రావు రమేష్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా కోసం రష్మికా మందన్నా అద్భుతంగా మేకోవర్ అయ్యారు. గోండ్ తెగకు చెందిన శక్తివంతమైన మహిళగా ఇందులో నటిస్తున్నారు రష్మిక. తెలంగాణ, కేరళలోని దట్టమైన అడవుల్లో 'మైసా' చిత్రీకరణ జరిపారు. ఈ సినిమా ఈ ఏడాదే విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటివరకు సిల్వర్‌స్క్రీన్‌పై రష్మిక మందన్నా ఎక్కువగా రొటీన్ గ్లామర్ రోల్స్, కాలేజీ అమ్మాయి, గృహిణి.. వంటి పాత్రలు చేశారు. నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే ఇప్పుడు రష్మిక మందన్నా తొలిసారి ఓ పూర్తి స్థాయి యాక్షన్ సినిమా చేస్తుండటంతో, 'మైసా' సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు ఉన్నాయి.

ది బ్లాక్‌గోల్డ్

'బింబిసార, సార్, విరూపాక్ష, డెవిల్: ది బ్రిటిష్ సీక్రెట్ ఏజెంట్' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలతో నటిగా మంచి పేరు సంపాదించు కున్నారు హీరోయిన్ సంయుక్త. ఈ సక్సెస్‌లతో ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారామె. అయితే ఈ బ్యూటీ తొలిసారిగా ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్స్ జానర్‌లో ఎంట్రీ ఇచ్చి, 'ది బ్లాక్‌గోల్డ్' అనే మూవీ చేస్తున్నారు. ఈ చిత్రంలో పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నారు సంయుక్త. యోగేష్ కేఎమ్‌సీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో ఏకకాలంలో ఈ సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. ఈ చిత్రం ఈ ఏడాదే ప్రేక్షకుల ముందుకు రానుంది. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌పై ఓ క్లారిటీ వస్తుంది. ప్రస్తుత సమాజంలోని ఓ బర్నింగ్ ఇష్యూని టచ్ చేస్తూ, 'ది బ్లాక్‌గోల్డ్'ను తెరకెక్కిస్తున్నారట యోగేష్. సంయుక్త పూర్తిస్థాయి యాక్షన్ చేస్తున్న ఈ 'ది బ్లాక్ గోల్డ్' సినిమాపై ఆడియన్స్‌లో అంచనాలు ఉన్నాయి.

భార్యాభర్తల గొడవలు

భార్యాభర్తల గొడవలు, వారి అనుబంధాలు, గిల్లి కజ్జాలు, విడాకులు... వంటి అంశాల నేపథ్యంతో రూపొందుతున్న సినిమా 'సతీ లీలావతి'. ఈ సినిమాలో లావణ్యా త్రిపాఠి ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. మరో ప్రధాన పాత్రలో దేవ్ మోహన్ నటిస్తున్నారు. ఈ చిత్రంలో దేవ్, లావణ్య భార్యాభర్తలు నటించారు. 'భీమిలీ కబడ్డీ జట్టు', 'ఎస్ఎంఎస్' (శివ మనసులో శృతి) చిత్రాల ఫేమ్ తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నారు. వీటీవీ గణేష్, సప్తగిరి, మొట్ట రాజేంద్రన్ ఈ సినిమాలోని ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు. ఆ్రలెడీ ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రం ఈ ఏడాదే థియేటర్స్‌లో రిలీజ్ కానుంది. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీపై ఓ క్లారిటీ రానుందని తెలిసింది.

శ్రీలీల

వరుస సినిమాలతో టాలీవుడ్‌లో వన్నాఫ్ ది టాప్ హీరోయిన్‌గా దూసుకెళ్తున్నారు హీరోయిన్ శ్రీలీల. అయితే ఈ యంగ్ బ్యూటీ ఇప్పటి వరకు ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్స్ జానర్‌లో సినిమా చేయలేదు. అయితే 'ఆర్ఎక్స్ 100' ఫేమ్ అజయ్ భూపతి డైరెక్షన్‌లో సూపర్‌హిట్ ఫిల్మ్ 'మంగళవారం' చిత్రానికి సీక్వెల్ రానుందని, ఈ చిత్రంలో శ్రీలీల మెయిన్ లీడ్ రోల్ చేస్తారనే ప్రచారం తెరపైకి వచ్చింది. అలాగే అనుష్కా శెట్టి నటించిన బ్లాక్‌బస్టర్ సినిమా 'అరుంధతి' హిందీలో రీమేక్ కానుందని, ఈ చిత్రంలో శ్రీలీల నటించనున్నానే ప్రచారం సాగింది. అయితే ఈ విషయాలపై పూర్తి స్థాయి అధికారిక సమాచారం అందాల్సి ఉంది.

లెజెండరీ సింగర్ ఎంఎస్ సుబ్బులక్ష్మి బయోపిక్ రూపకల్పనకు సన్నాహాలు మొదలైనట్లుగా తెలిసింది. నిర్మాత రాక్‌లైన్ వెంకటేశ్ ఈ బయోపిక్‌కు సంబంధిన పనులపై వర్క్ చేస్తున్నారని, ఈ సినిమా నిర్మాణంలో తాను అసోసియేట్ అవుతానన్నట్లుగా ఇటీవల 'ఈషా' సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా నిర్మాత బన్నీ వాసు పేర్కొన్నారు. ఈ రకంగా ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలైనట్లుగా తెలుస్తోంది. అయితే ఈ బయోపిక్‌లో ఎంఎస్ సుబ్బలక్ష్మిగా ఎవరు నటించనున్నారు? అనే విషయంపై సరైన స్పష్టత రావడం లేదు. హీరోయిన్ సాయి పల్లవి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అలాగే దర్శకుడిగా గౌతమ్ తిన్ననూరి పేరు తెరపైకి వచ్చింది. మరి.. వెండితెరపై ఎంఎస్ సుబ్బలక్ష్మిగా సాయిపల్లవి నటిస్తారా? లేక మరోక హీరోయిన్ ఎవరైనా ఈ పాత్రను చేస్తారా? అన్న అంశాలపై క్లారిటీ రావాలంటే మరికొన్ని రోజులు ఎదురు చూడక తప్పదు.

సస్పెన్స్ థ్రిల్లర్

హీరోయిన్ శోభిత ధూళిపాళ్ల ప్రధాన పాత్ర చేసిన సినిమా 'చీకటిలో..'. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వంలో సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై డి.సురేష్‌బాబు ఈ సినిమాను నిర్మించారు. ఈ చిత్రంలో సంధ్య అనే పాత్రలో నటించారు శోభిత. సంధ్య వద్ద శిక్షణ పొందుతున్న ఓ వ్యక్తి అనుమానాస్పదంగా చనిపోతాడు. ఈ మరణం గురించి సంధ్యకు కొన్ని షాకింగ్ విషయాలు తెలుస్తాయి. అవి ఏంటి? అనేది సినిమాలో చూసి తెలుసుకోవాలి. ఈ క్రైమ్ అండ్ సస్పెన్స్ థ్రిల్లర్ డ్రామా జనవరి 23 నుంచి ప్రైమ్ వీడియో ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది.

క్రేజీ కల్యాణం

పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథ, కథనాలతో రూపొందుతున్న సినిమా 'క్రేజీ కల్యాణం'. ఈ చిత్రంలో అనుపమా పరమే శ్వరన్ లీడ్ రోల్ చేస్తుండగా, నరేష్ వీకే, తరుణ్ భాస్కర్, అఖిల్ ఉడ్డెమారి ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. బద్రప్ప గాజుల దర్శకత్వంలో బూసం జగన్ మెహన్ రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో ఈ సినిమా చిత్రీకరణను జరుపుతున్నారు. వీలైనంత త్వరగా షూటింగ్ పూర్తి చేసి, ఈ ఏడాదే ఈ సినిమాను రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇక ఈ సంగతి ఇలా ఉంచితే.. గత ఏడాది 'పరదా' అనే ఉమెన్ సెంట్రిక్ సినిమా చేశారు అనుపమా పరమేశ్వరన్. ఈ సినిమాకు మంచి పాజిటివ్ రెస్పాన్స్ లభించింది.

ఆనంది

గరివిడి లక్ష్మి

ఆంధ్రప్రదేశ్‌కి చెందిన ప్రముఖ జానపద గాయని, కళాకారిణి గరివిడి లక్ష్మి జీవితం వెండితెరపైకి వస్తోంది. 'గరివిడి లక్ష్మి' టైటిల్‌తో ఆమె బయోపిక్ తెరకెక్కుతోంది. హీరోయిన్ ఆనంది టైటిల్ రోల్ చేస్తున్నారు.1990 నేపథ్యంతో ఈ సినిమా కథనం సాగుతుంది. ఉత్తరాంధ్ర బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ సినిమాకు గౌరి నాయుడు జమ్ము దర్శకత్వం వహిస్తున్నారు. టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాను ఈ ఏడాదే రిలీజ్ చేయాలనుకుంటున్నారు. త్వరలోనే ఈ మూవీ విడుదల తేదీపై సరైన స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

భాగ్యశ్రీ బోర్సే

రవితేజ 'మిస్టర్ బచ్చన్', విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్', దుల్కర్ సల్మాన్ 'కాంత', రామ్ 'ఆంధ్రాకింగ్ తాలూకా' చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు చేరువ అయ్యారు హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే. కాగా తాజాగా ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్ జానర్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నారట ఈ హీరోయిన్. 'చుక్కలు తెమ్మన్నా తెంచుకురానా' అనే టైటిల్‌తో ఓ లేడీ ఓరియెంటెడ్ సినిమా రానుందని, ఈ చిత్రంలో భాగ్యశ్రీ మెయిన్ లీడ్ రోల్ చేయనున్నారనే టాక్ తెరపైకి వచ్చింది. ఈ సినిమాను రమేష్ అనే ఓ నూతన దర్శకుడు తెరకెక్కించనున్నారనే టాక్ వినిపిస్తోంది. మద్యపాన నిషేధం నేపథ్యంతో సాగే ఈ పీరియాడికల్ సినిమా ప్రేక్షకులను అలరించేలా ఉంటుందని ఫిల్మ్‌నగర్ సమాచారం. స్వప్న సినిమా నిర్మాణంలో ఈ చిత్రం తెరకెక్కనుందనే ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉంటే.. ఈ సినిమాపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

ఇలా ఈ కోవలో మరికొన్ని ఉమెన్ సెంట్రిక్ సినిమాలు రూపుదిద్దుకుంటున్నాయి. మరి.. జై జై నాయిక అంటూ ప్రేక్షకులు, హీరోయిన్ల అభిమానులు ఈ తరహా చిత్రాలను ఈ ఏడాదిలో ఎంత మేరకు ఆదరిస్తారో చూడాలి.

- ముసిమి శివాంజనేయులు

పొంగల్‌కి...

విజయ్

తమిళ హీరో విజయ్ ఫ్యాన్స్‌కి శుభవార్త. ఆయన నటించిన 'తేరి' సినిమాని సంక్రాంతి కానుకగా ఈ నెల 15న రీ రిలీజ్ చేస్తున్నారు మేకర్స్. విజయ్, పూజా హెగ్డే జోడీగా హెచ్.వినోద్ దర్శకత్వం వహించిన చిత్రం 'జన నాయగన్'(తెలుగులో జన నాయకుడు). కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కె.నారాయణ నిర్మించిన ఈ సినిమా పొంగల్ కానుకగా ఈ నెల 9న విడుదల కావాల్సి ఉండగా, సెన్సార్ సమస్యల కారణంగా వాయిదా పడిన సంగతి తెలిసిందే. దీంతో విజయ్ అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆ సినిమా రిలీజ్ పోస్ట్‌పోన్ అయినప్పటికీ.. 'తేరి' సినిమాని రీ రిలీజ్ చేస్తున్నట్లు నిర్మాత కలైపులి ఎస్.థాను ప్రకటించడంతో విజయ్ అభిమానుల్లో ఆనందం నెలకొంది. విజయ్ హీరోగా అట్లీ దర్శకత్వం వహించిన చిత్రం 'తేరి'. ఈ మూవీలో సమంత, అమీ జాక్సన్ హీరోయిన్లుగా నటించారు. కలైపులి ఎస్.థాను నిర్మించిన ఈ సినిమా 2016 ఏప్రిల్ 14న విడుదలై, సూపర్‌హిట్‌గా నిలిచింది. ఈ చిత్రం తెలుగులో 'పోలీసోడు' పేరుతో రిలీజైంది. ఈ సినిమాని తమిళనాడులో జనవరి 15న రీ రిలీజ్ చేస్తున్నట్లు కలైపులి ఎస్.థాను సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ''తేరి' సినిమా విడుదలై పదేళ్లు అవుతున్న సందర్భంగా ఈ పొంగల్‌కి రీ రిలీజ్ చేస్తున్నాం'' అని తెలిపారాయన.

కొత్త కారు... టాప్ గేరు

నూతన సంవత్సరంలో పలు కొత్త కార్లు సందడి చేయనున్నాయి. ముఖ్యంగా స్పోర్ట్ యుటిలిటీ వెహికల్(ఎస్‌యూవీ) విభాగపు కార్ల హడావిడి అధికంగా ఉండనుంది. ఇప్పటికే కొన్ని కార్లను ప్రవేశపెట్టగా మరికొన్నింటిపై కంపెనీలు కసరత్తు చేస్తున్నాయి. దిగ్గజ కంపెనీలైన మహీంద్రా అండ్ మహీంద్రా, కియా ఇండియా, రెనో, నిస్సాన్ మొదలైనవి తమ ఎస్‌యూవీ మోడళ్లకు అప్‌డేటెడ్, ఫేస్‌లిఫ్ట్ వెర్షన్లతో పాటు గతంలో ప్రజాదరణ పొందిన కార్లను మళ్లీ మార్కెట్లోకి విడుదల చేసేందుకు సిద్ధమయ్యాయి. ఎకానమీ నుంచి లగ్జరీ సెగ్మెంట్ వరకూ అన్ని ధరల రేంజ్‌లో లభించనున్నాయి. మొత్తంగా ఈ ఏడాది భారతీయ ఎస్‌యూవీ మార్కెట్ అత్యంత రద్దీగా ఉంటుందని ఆటో పరిశ్రమ నిపుణులు చెబుతున్నారు.

- **లేటెస్ట్ మోడల్స్, ఫేస్‌లిఫ్ట్‌లు, రీ–ఎంట్రీలతో వేడెక్కనున్న** దేశీ ఆటో మార్కెట్
- ఎకానమీ నుంచి లగ్జరీ వరకు అన్ని సెగ్మెంట్లలో కొత్త కార్లు
- డిమాండ్‌కు తగ్గట్టు లాంచింగ్‌లకు ఆటో దిగ్గజాలు రెడీ

ఎస్‌యూవీల దూకుడు

ఎస్‌యూవీ కార్లకు డిమాండ్ కొనసాగుతూనే ఉంది. హ్యాచ్‌బ్యాక్‌లు, సెడాన్‌లు, మల్టీ–పర్పస్ వెహికల్స్ (ఎమ్‌పీవీలు)ను అధిగమించి ఆటో మార్కెట్‌పై ఎస్‌యూవీ విభాగం ఆధిపత్యం చూపుతోంది. విస్తృతమైన ఇంటీరియర్స్, మెరుగైన గ్రౌండ్ క్లియరెన్స్, రోజువారీ వినియోగానికి పనికివచ్చే సౌకర్యాల కారణంగా 'ఎస్‌యూవీ'లు కస్టమర్లకు తొలి ఎంపికగా మారుతోంది. ఆటో కంపెనీలు ఈ డిమాండ్‌ను అందిపుచ్చుకునేందుకు సన్నద్ధమయ్యాయి. ఎంట్రీ లెవల్ నుంచి ప్రీమియం ధరల శ్రేణిలో కొత్త మోడళ్లు, ప్రధాన ఫేస్‌లిఫ్ట్‌లను అందుబాటులోకి తెస్తున్నాయి.

మారుతీ సుజుకి ఈ–విటారా

మారుతీ సుజుకి ఈ–విటారా కూడా జనవరిలోనే లాంచ్ అవుతోంది. మారుతీ ఫస్ట్ ఫుల్ ఎలక్ట్రిక్ ఎస్‌ఈవీ కారుగా రానుంది. 49కేడబ్ల్యూహెచ్, 61కేడబ్ల్యూహెచ్ రెండు బ్యాటరీ ప్యాక్‌లు ఉంటాయి. 543 కిలోమీటర్ల వరకు రేంజ్ కలిగి ఉందని నివేదికలు చెబుతున్నాయి. డ్యూయల్ స్క్రీన్ సెటప్, 360–డిగ్రీ కెమెరా లెవల్ 2 ఏడీఏస్ వంటి ఫీచర్లు ఈ–విటారాను మరింత మోడ్రన్ ఈవీగా ఈ కారు ధర రూ. 15 లక్షల నుంచి రూ. 25 లక్షల మధ్య ఉంటుందని అంచనా.

టాటా సఫారీ, హ్యారియర్

టాటా మోటార్స్ ఏళ్ల నిరీక్షణకు తెరతీస్తూ తన ప్రసిద్ధ సఫారీ, హారియర్ ఎస్‌యూవీలకు పెట్రోల్ ఇంజిన్ వెర్షన్లను పరిచయం చేసింది. 1.5 లీటర్ సామర్థ్యంతో కొత్త టర్బో–పెట్రోల్ ఇంజిన్‌ను టాటా మోటార్స్ ఈ రెండు ఎస్‌యూవీలకు అందిస్తోంది. కొత్త టర్బో–పెట్రోల్ ఇంజిన్ స్మార్ట్ ట్రిమ్ నుంచి ప్రారంభమై సఫారీ, హారియర్‌లలో వరుసగా అకంప్లిష్డ్ అల్ట్రా, ఫియర్‌లెస్ అల్ట్రా వేరియంట్‌ల వరకు అందుబాటులో ఉంది. హ్యారియర్ పెట్రోల్ ధర రూ. 12.80 లక్షల నుంచి సఫారీ రేటు రూ. 13.29 లక్షల నుంచి (ఢిల్లీ ఎక్స్ షోరూం) ప్రారంభమవుతుంది.

న్యూ–జెన్ సెల్టోస్

కియా ఇండియా సెల్టోస్ కొత్త వెర్షన్‌గా 'న్యూ–జెన్ సెల్టోస్' పేరుతో అధికారంగా లాంచ్ అయ్యింది. హెచ్‌టీఈ నుంచి జీఎస్‌ఎక్స్(ఏ), ఎక్స్–లైన్ వరకు వివిధ వేరియంట్లలో ఇది లభిస్తుంది. అప్‌గ్రేడ్ చేసిన ఫీచర్లతో, పూర్తిగా రీడిజైన్ చేసిన ఇంటీరియర్స్ ఇందులో ఉన్నాయి. ప్రారంభ ధర రూ.10.99 లక్షలుగా ఉంది. టాప్ ఎండ్ వేరియంట్ ధర రూ.19.99 లక్షల వరకు ఉంటుంది.

స్కోడా కుషాక్ ఫేస్‌లిఫ్ట్

స్కోడా కుషాక్ ఫేస్‌లిఫ్ట్ వెర్షన్ జనవరి మధ్యలో లాంచ్ కానుంది. ఈ అప్‌డేట్‌లో ఫ్రంట్ గ్రిల్, బంపర్లు ఎల్‌ఈడీ టెయిల్‌లైట్‌లను మరింత షార్ప్‌గా చేస్తున్నారు. పనోరమిక్ సన్‌రూఫ్, 360–డిగ్రీ కెమెరా, లెవెల్ 2 అడాస్ వంటి ఫీచర్లు క్యాబిన్‌ని మరింత ప్రీమియంగా కనిపించేలా చేస్తాయి. ఈ కారు ధర రూ. 11 లక్షల నుంచి రూ.19 లక్షల మధ్య ఉండే అవకాశం ఉంది.

మహీంద్రా ఎక్స్‌యూవీ 7ఎక్స్‌ఓ

మహీంద్రా తన ఫ్లాగ్‌షిప్ ఎస్‌యూవీ 'ఎక్స్‌యూవీ700'ని పూర్తిగా రీబ్రాండ్ చేసి ఫేస్‌లిఫ్ట్ వెర్షన్ 'ఎక్స్‌యూవీ 7ఎక్స్‌ఓ'గా లాంచ్ చేసింది. డ్యాష్‌బోర్డ్‌పై మూడు స్క్రీన్లు, టూ–స్పోక్ స్టీరింగ్ వీల్ వంటి లగ్జరీ ఫీచర్లు ఇందులో ఉన్నాయి. పానోరమిక్ సన్‌రూఫ్, అంబియంట్ లైటింగ్, బాస్ మోడ్ వంటి ఫీచర్లు ఉన్నాయి. దీని ధర రూ. 13.89 లక్షల నుంచి ప్రారంభమవుతుంది.

రెనో డస్టర్

సబ్–కాంపాక్ట్ ఎస్‌యూవీ అయిన రెనో డస్టర్, భారత మార్కెట్లోకి రీ–ఎంట్రీ ఇస్తోంది. ఇది ఈ నెలలో (జనవరి) కొత్త మోడల్‌తో లాంచ్ అవుతోంది. కొత్త జనరేషన్ డస్టర్ సీఎంఎఫ్–బీ ప్లాట్‌ఫామ్‌పై తయారయ్యే డస్టర్ .. లుక్ మరింత ప్రొఫెషనల్‌గా ఉంటుంది. లోపలి భాగంలో 10.1–అంగుళాల టచ్‌స్క్రీన్, ప్రీమియం ఇంటీరియర్ ఫుల్ అడాస్ ప్యాకేజీని కలిగి ఉంటుందని భావిస్తున్నారు.

బిజినెస్ రీల్

ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్‌బ్యాంక్ వాటా విక్రయం

న్యూఢిల్లీ: జపనీస్ మల్టీ నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ సాఫ్ట్‌బ్యాంక్ తన ఇన్వెస్ట్‌మెంట్ వెహికల్ ఎస్‌వీఎఫ్ ఐఐ ఆస్ట్రిచ్(డీఈ) ఎల్‌ఎల్‌సీ ద్వారా ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీలో 2.15 శాతం వాటా విక్రయించింది. గతేడాది సెప్టెంబర్ 3 నుంచి ఈ జనవరి 5 తేదీల మధ్య పలు దఫాల్లో ఎస్‌వీఎఫ్ ఐఐ ఆస్ట్రిచ్(డీఈ) మొత్తం 9.46 కోట్ల ఈక్విటీ షేర్ల(2.15%)ను అమ్మినట్లు ఓలా ఎలక్ట్రిక్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. వాటా విక్రయం తర్వాత, ఓలా ఎలక్ట్రిక్‌లో ఎస్‌వీఎఫ్ ఐఐ ఆస్ట్రిచ్(డీఈ) వాటా 15.68% నుంచి 13.53 శాతానికి దిగివచ్చింది.

టై హైదరాబాద్ ప్రెసిడెంటుగా మురళి కాకర్ల

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: గ్లోబల్ ఎంట్రప్రెన్యూర్ల నెట్‌వర్క్ టై హైదరాబాద్‌కి 2026కి గాను కొత్త ప్రెసిడెంటుగా మురళి కాకర్ల, వైస్ ప్రెసిడెంటుగా రవి చెన్నుపాటి ఎన్నికయ్యారు. ఇన్నోబాక్స్ సిస్టమ్స్ వ్యవస్థాపకుడైన మురళికి టెక్నోక్రాట్‌గా, ఎంట్రప్రెన్యూర్‌గా దాదాపు మూడు దశాబ్దాల అనుభవం ఉంది. ఏఎండీ, ఎన్‌విడియా తదితర సంస్థల్లో ఇంజినీరింగ్ బృందాలకు సారథ్యం వహించారు. అటు ఈజోన్ సెక్యూరిటీ సొల్యూషన్స్ ఎండీ రవికి టెక్నాలజీ, హెల్త్‌కేర్ తదితర రంగాల్లో రెండు దశాబ్దాల పైగా అనుభవం ఉంది.

అల్ట్రాటెక్ యూనిట్‌కి అసోచాం అవార్డు

న్యూఢిల్లీ: అల్ట్రాటెక్‌కి చెందిన ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్ (ఏపీసీడబ్ల్యూ)కి అసోచాం పురస్కారం లభించింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా అనంతపురం, నంద్యాలలో నీటి లభ్యతను, వ్యవసాయ ఉత్పాదకతను పెంచే దిశగా సంస్థ తీసుకున్న చర్యలకు గాను 'కమ్యూనిటీ వాటర్ ఇనీషియేటివ్స్ బై ఇండస్ట్రీ' విభాగంలో దీన్ని దక్కించుకుంది. న్యూఢిల్లీలో జరిగిన అసోచాం ఇండియా వాటర్ లీడర్‌షిప్ సదస్సులో ఈ పురస్కారాన్ని అందించారు. నీటి హార్వెస్టింగ్ సదుపాయాలు, ఆర్‌వో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడంతో పాటు మిల్లెట్స్ ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ మొదలైన వాటిలో మహిళలకు సంస్థ శిక్షణనిచ్చింది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

11-1-2026

విశాఖ	585-00
చిత్తూరు	603-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	585-00
విజయవాడ	600-00
రిటైల్ ధర (డజను)	84.00
హైదరాబాద్	560-00
వరంగల్	562-00
రిటైల్ ధర	6.20

మళ్లీ మొబైల్ చార్జీల మోత

- జూన్ నాటికి 15 శాతం పెరిగే అవకాశం
- జియో ఐపీవోతో పరిశ్రమ వేల్యుయేషన్‌కి ఊతం
- జెఫ్రీస్ నివేదిక

న్యూఢిల్లీ: టెలికం చార్జీల మోతకు రంగం సిద్ధమవుతోంది. ఈ ఏడాది జూన్ నాటికి టారిఫ్‌లను టెల్కోలు సుమారు 15 శాతం పెంచే అవకాశం ఉంది. దీనితో వచ్చే ఆర్థిక సంవత్సరంలో పరిశ్రమ ఆదాయ వృద్ధి రెట్టింపు కానుంది. ఆర్థిక సేవల సంస్థ జెఫ్రీస్ ఒక నివేదికలో ఈ విషయాలు పేర్కొంది. 2026 ప్రథమార్ధంలో జియో ప్రతిపాదిత ఐపీవోతో టెలికం పరిశ్రమ వేల్యుయేషన్ పెరుగుతుందని రిపోర్టును రూపొందించిన ఈక్విటీ అనలిస్ట్ అక్షత్ అగర్వాల్ పేర్కొన్నారు. గతంలో ధోరణులకు తగ్గట్లుగా దాదాపు రెండేళ్ల తర్వాత దేశీయంగా జూన్‌లో మొబైల్ టారిఫ్‌లు 15 శాతం మేర పెరగవచ్చని అంచనా వేస్తున్నట్లు వివరించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో పరిశ్రమ ఆదాయ వృద్ధి 16 శాతానికి చేరొచ్చని తెలిపారు. డేటా, పోస్ట్‌పెయిడ్ వినియోగం పెరుగుతుండటంతో మొబైల్ ఏఆర్‌పీయూ (యూజరుపై సగటున వచ్చే ఆదాయం) పెరుగుతోందని నివేదిక తెలిపింది.

నివేదికలో మరిన్ని విశేషాలు..

- ఇన్వెస్టర్లకు రెండంకెల స్థాయిలో రాబడిని ఇచ్చేందుకు, భారతి ఎయిర్‌టెల్‌కి దాదాపు సరిసమానమైన వేల్యుయేషన్‌ని పొందేందుకు జియో సుమారు 10–20 శాతం మేర మొబైల్ టారిఫ్‌లు పెంచవచ్చు.
- ఏజీఆర్ బాకీలపై ప్రభుత్వం 5 ఏళ్ల మారటోరియం ఇవ్వడం వల్ల 2026–30 ఆర్థిక సంవత్సరాల మధ్య ప్రభుత్వానికి వొడాఫోన్ ఐడియా చెల్లించాల్సిన మొత్తం.. 35–85 శాతం మేర తగ్గుతుంది. అయినప్పటికీ చెల్లింపులు జరిపేందుకు 2027–2030 ఆర్థిక సంవత్సరాల మధ్య మొబైల్ సర్వీసుల రేట్లు 45 శాతం మేర పెంచాల్సి ఉంటుంది.
- పెట్టుబడి వ్యయాలు తగ్గడం వల్ల టెల్కోల మార్జిన్లు పెరగవచ్చు. 5జీ నెట్‌వర్క్ విస్తరణ దాదాపు పూర్తయ్యింది. 2025 ఆర్థిక సంవత్సరం నుంచే పెట్టుబడి వ్యయాలు నెమ్మదిగా తగ్గడం మొదలైంది. 2026–27 ఆర్థిక సంవత్సరంలో కూడా ఇదే తీరు కొనసాగే అవకాశం ఉంది.

పోకో ఎం8 5జీ వచ్చేసింది..!

ధర రూ. 18,999 నుంచి ప్రారంభం

హైదరాబాద్: స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ 'పోకో' భారత మార్కెట్లో 'పోకో ఎం8 5జీ' పేరుతో 5జీ స్మార్ట్‌ఫోన్ విడుదల చేసింది. మిడ్‌రేంజ్ ధర విభాగపు కస్టమర్లే లక్ష్యంగా వచ్చిన ఈ స్మార్ట్‌ఫోన్‌లో శక్తివంతమైన ప్రాసెసర్, అధునాతన కెమెరా సెటప్, భారీ బ్యాటరీ ప్రధాన ఆకర్షణలుగా ఉన్నాయి. ఇందులో క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 6 జెన్ 3 చిప్‌సెట్‌ను అమర్చారు. 6.77 అంగుళాల 3డీ కర్వ్‌డ్ డిస్‌ప్లే ఉంది. ఇది 120హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్, 240హెచ్‌జెడ్ టచ్ శాంప్లింగ్ రేట్, 3,200 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌కు సపోర్ట్ చేస్తుంది. వెట్ టచ్ టెక్నాలజీని కలిగి ఉంది. దీంతో తడిచేతులతో ఉపయోగించినా, తేలికపాటి వర్షంలోనూ పనిచేస్తుంది. వెనుక భాగంలో 50ఎంపీ ప్రైమరీ కెమెరాతో పాటు 2ఎంపీ లైట్ ఫ్యూజన్ 400 సెన్సర్ అందించారు. ముందు భాగంలో 20ఎంపీ సెల్ఫీ కెమెరా ఉంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లో 5,520ఎంఏహెచ్ సామర్థ్యం కలిగిన భారీ బ్యాటరీ ఉంది. ఇది 45డబ్ల్యూ ఫాస్ట్ వైర్డ్ ఛార్జింగ్, అలాగే 18డబ్ల్యూ రివర్స్ వైర్డ్ ఛార్జింగ్‌కు సపోర్ట్ ఇస్తుంది. నాలుగేళ్ల పాటు ఓఎస్ అప్‌డేట్స్, ఆరేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్లు ఉంటాయి. మొత్తం మూడు వేరియంట్లలో లభిస్తుంది. 6జీబీ ర్యామ్+128 జీబీ స్టోరేజ్ ధర రూ.18,999గా కంపెనీ నిర్ణయించింది. 8జీబీ ర్యామ్ + 128జీబీ స్టోరేజ్ ధర రూ.21,999గా.. 8జీబీ ర్యామ్ + 256జీబీ స్టోరేజ్ ధర రూ. 21,999గా ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, ఎస్‌బీఐ క్రెడిట్, డెబిట్ కార్డులపై రూ.2,000 వరకు డిస్కౌంట్ లభిస్తుంది. జనవరి 13 నుంచి ఫ్లిప్‌కార్ట్‌లో ఈ ఫోన్ విక్రయాలు ప్రారంభం కానున్నాయి.

ఆయిల్ పామ్ సాగుపై పెరుగుతున్న ఆసక్తి

జీఏవీఎల్ సీఈవో నియోగి

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: వంటనూనెల పంటలతో పోలిస్తే అయిదు రెట్లు అధిక దిగుబడి, దాదాపు 30 ఏళ్ల వరకు ఉత్పాదకత ఉండే ఆయిల్ పామ్ సాగుపై రైతుల్లో ఆసక్తి పెరుగుతోందని గోద్రెజ్ ఆగ్రోవెట్ సీఈవో (ఆయిల్ పామ్ బిజినెస్) సౌగత నియోగి తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీలు, ధరలకు హామీ, ప్రోత్సాహకాలను ఇస్తుండటం తదితర చర్యలు దీనికి సానుకూలంగా ఉంటున్నాయని చెప్పారు. దీనికి సంబంధించిన జాతీయ మిషన్ కింద 2019–20లో 3.5 లక్షల హెక్టార్లుగా ఉన్న ఆయిల్ పామ్ సాగును 2025–26 నాటికి 10 లక్షల హెక్టార్లకు పెంచుకోవాలని లక్ష్యాలు ఉన్నాయని నియోగి తెలిపారు. అయితే, గతేడాది నవంబర్ నాటికి ఇది లక్ష్యాని కన్నా తక్కువగా 6.20 లక్షల హెక్టార్లకు మాత్రమే చేరినప్పటికీ, సాగుపై రైతుల్లో ఆసక్తి పెరుగుతుండటం సానుకూల అంశమన్నారు. విస్తరణకు తగ్గట్లుగా మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం, పర్యావరణహితమైన సాగు విధానాల్లాంటివి అమలైతే రైతులకు మరింత ప్రయోజనకరంగా ఉంటుందని నియోగి చెప్పారు. ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన, లాభదాయకమైన పంటగానే కాకుండా దేశీయంగా వంటనూనెల భద్రత సాధనకు కూడా ఉపయోగపడగలదని వివరించారు.

పెర్ఫ్యూమ్ బ్రాండ్లకు నిధుల పరిమళం

- దేశీ ఫ్రాగ్రెన్స్ మార్కెట్‌పై ఇన్వెస్టర్ల ఆసక్తి
- 6 మిలియన్ డాలర్లు సేకరించిన మియోలా
- ఫ్రాగానోట్స్‌కి 1 మిలియన్ డాలర్లు

సాక్షి, బిజినెస్ డెస్క్:

కొంతకాలంగా దేశీ ఫ్రాగ్రెన్స్ మార్కెట్‌పై ఇన్వెస్టర్లలో ఆసక్తి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో కొత్త తరం లగ్జరీ పెర్ఫ్యూమ్ బ్రాండ్లు పెద్ద ఎత్తున నిధులను సమీకరిస్తున్నాయి. న్యూఢిల్లీకి చెందిన ఫ్రాగానోట్స్ గతేడాది ఆగస్టులో రుకమ్ క్యాపిటల్ నుంచి ప్రీ–సిరీస్ ఫండింగ్ కింద 1 మిలియన్ డాలర్లు సమీకరించింది. అటు బెంగళూరు కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న హిరా ఫ్రాగ్రెన్సెస్ మాతృ సంస్థ మియోలా గతేడాది అక్టోబర్‌లో ప్రీ–సిరీస్ ఎ రౌండ్ కింద 6 మిలియన్ డాలర్లను సమకూర్చుకుంది. ఇక ఇండోర్‌కి చెందిన హౌస్ ఆఫ్ ఈఎం5 సంస్థ బోట్ సహవ్యవస్థాపకుడు అన్ గుప్తా నుంచి నిధులు సేకరించింది. ఇప్పటివరకు రూ. 5–6 కోట్లు ఇన్వెస్ట్ చేసింది. మరోవైపు, గుజరాత్‌కి చెందిన అదిల్ ఖాద్రి బ్రాండ్.. షార్క్ ట్యాంక్ ఇండియా షోలో రూ. 50 లక్షల ఫండింగ్ దక్కించుకుంది. 2023లో ఏర్పాటైన గుడ్‌మెల్స్ అనే బ్రాండ్ కూడా అనికట్ క్యాపిటల్ నుంచి ప్రీ–సీడ్ ఫండింగ్‌ని సమకూర్చుకుంది.

భారీగా కార్యకలాపాల విస్తరణ..

శశాంక్ చౌరీ ప్రారంభించిన హౌస్ ఆఫ్ ఈఎం5 తొలి ఏడాదిలో (2022–23) కేవలం 900 ఆన్‌లైన్ ఆర్డర్లను ప్రాసెస్ చేసింది. ప్రస్తుతం రోజుకు 2,000 ఆర్డర్లు, నెలకు దాదాపు 80,000 పైగా బాటిల్స్‌ని విక్రయిస్తోంది. కంపెనీ కస్టమర్లలో అత్యధిక శాతం వాటా 28–45 ఏళ్ల వారిదే ఉంటోంది. గత మూడేళ్లలో హౌస్ ఆఫ్ ఈఎం5 సుమారు రూ. 200 కోట్ల టర్నోవరు సాధించింది. వచ్చే మూడేళ్లలో రూ. 500 కోట్లు లక్ష్యంగా పెట్టుకుంది. అటు ఆఫ్‌లైన్‌లో కూడా కార్యకలాపాలను విస్తరించే ప్రణాళికల్లో ఉంది. ఆ తర్వాత అమెజాన్ ఫస్ట్ ద్వారా గ్లోబల్‌గా కూడా అవకాశాలను అందిపుచ్చుకోవాలని భావిస్తోంది. తమ కంపెనీ లాభాల్లోనే కొనసాగుతోందని, ఇన్వెస్టర్లు ఆసక్తిగానే ఉన్నా, ప్రస్తుతం మరిన్ని నిధులు సమీకరించాల్సిన తక్షణ అవసరమేమీ లేదని శశాంక్ తెలిపారు. మరోవైపు, 2018లో ప్రారంభమైన ఆదిల్ ఖాద్రి ప్రీమియం సెగ్మెంట్‌పై ప్రధానంగా దృష్టి పెడుతోంది. ప్రస్తుతం ప్రతి నెలా రూ. 11–12 కోట్ల ఆదాయం ఆర్జిస్తోంది. థర్డ్ పార్టీ తయారీ సంస్థ భాగస్వామ్యంతో నాలుగైదు నెలలకు సరిపడ నిల్వలను ఉత్పత్తి చేసి పెట్టుకుంటోంది. అంతర్గతంగా నిధులతోనే విస్తరణ చేపడుతోంది. హైదరాబాద్‌తో పాటు ముంబై, లక్నో, జైపూర్, సూరత్, అహ్మదాబాద్ తదితర నగరాల్లో దాదాపు 50 స్టోర్స్ నిర్వహిస్తోంది. వచ్చే రెండున్నర–మూడేళ్లలో స్టోర్స్ సంఖ్యను 111కి పెంచుకునే యోచనలో ఉంది.

2 బిలియన డాలర్ల మార్కెట్..

దేశీఫ్రాగ్రెన్స్ మార్కెట్ పరిమాణం ప్రస్తుతం సుమారు 2 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉంటుందని మోతీలాల్ ఓస్వాల్ ఓ నివేదికలో తెలిపింది. ఇది 2030 నాటికి 4.08 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో పెర్ఫ్యూమ్ బ్రాండ్లు అవకాశాలను అందిపుచ్చుకోవడంపై మరింతగా దృష్టి పెడుతున్నాయి.

2022లో గరిమా కక్కర్ ప్రారంభించిన ఫ్రాగానోట్ వచ్చే రెండేళ్లలో మెట్రోల్లో ఆఫ్‌లైన్ కార్యకలాపాలను మరింత పటిష్టం చేసుకునే ప్రయత్నాల్లో ఉంది. అలాగే వారణాసి, సోలన్‌లాంటి ప్రాంతాల్లోనూ విస్తరిస్తోంది. అటు అంతర్జాతీయ మార్కెట్లపైనా దృష్టి పెడుతోంది. ప్రధానంగా వచ్చే మూడేళ్లలో ప్రీమియం అఫోర్డబుల్ సెగ్మెంట్లో స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని భావిస్తోంది. అటు హీరా ఫ్రాగ్రెన్సెస్ మాతృ సంస్థ మియోలా కూడా వచ్చే 12–18 నెలల్లో కార్యకలాపాలను విస్తరించే యోచనలో ఉంది. ఇటీవలే సమీకరించిన నిధుల్లో నుంచి సుమారు 2–2.2 మిలియన్ డాలర్లను ఇందుకోసం వెచ్చించనున్నట్లు సంస్థ తెలిపింది.

నిఖత్, హుసాముద్దీన్ పసిడి పంచ్

లవ్లీనా బొర్గోహైన్‌కి స్వర్ణం ● 'బెస్ట్ బాక్సర్'గా జాదుమణి సింగ్
జాతీయ 'ఎలైట్' బాక్సింగ్ చాంపియన్‌షిప్

నిఖత్

హుసాముద్దీన్

నిఖత్

గ్రేటర్ నోయిడా: జాతీయ సీనియర్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ బాక్సర్లు సత్తా చాటారు. రెండుసార్లు ప్రపంచ చాంపియన్ నిఖత్ జరీన్ (51 కేజీలు), మొహమ్మద్ హుసాముద్దీన్ (60 కేజీలు) పసిడి పతకాలతో మెరిశారు. గత కొన్నాళ్లుగా గాయాలతో సతమతమవుతున్న ఈ ఇద్దరూ తాజా టోర్నమెంట్‌లో చక్కటి ప్రదర్శనతో అదరగొట్టారు. మహిళల 51 కేజీల ఫైనల్లో శనివారం హరియాణాకు చెందిన నీతు గంగాస్‌పై నిఖత్ ఏకపక్ష విజయం సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో భారీ అంచనాల మధ్య బరిలోకి దిగి విఫలమైన నిఖత్... తన పంచ్ పవర్‌తో ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేసింది. రెండు సార్లు ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన నిఖత్ ధాటి ముందు నీతు నిలువలేకపోయింది. **దీంతో రిఫరీ బౌట్‌ను నిలిపివేసి తెలంగాణ బాక్సర్‌ను విజేతగా ప్రకటించాడు.** 'కొత్త ఏడాదిని పసిడి పతకంతో ప్రారంభించడం ఆనందంగా ఉంది. నా ప్రత్యర్థి ప్రపంచ చాంపియన్ అని భావించి రింగ్‌లోకి అడుగుపెట్టా. శక్తి మేరకు ప్రయత్నించా. ఈ టోర్నీలో నాణ్యమైన బాక్సర్లను ఎదుర్కొని విజయాలు సాధించడం నా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించింది' అని నిఖత్ పేర్కొంది.

లవ్లీనా అలవోకగా...

2020 టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత లవ్లీనా బొర్గోహైన్ (75 కేజీలు) ఫైనల్లో 5–0 పాయింట్ల తేడాతో సనమచా చానుపై నెగ్గింది. నిఖత్ తరహాలోనే లవ్లీనా కూడా గతేడాది పెద్దగా రాణించలేకపోయింది. **గాయాల నుంచి కోలుకున్న ఇద్దరు స్టార్లు ఈ టోర్నీతో తిరిగి ఫామ్** అందుకున్నారు. ఈ ఏడాది కామన్వెల్త్ గేమ్స్, ఆసియా క్రీడల నేపథ్యంలో... భారత బాక్సింగ్‌కు ఇది శుభ పరిణామం. మహిళల 48 కేజీల విభాగంలో మీనాక్షి హూడా 54 కేజీల విభాగంలో ప్రీతి పన్వర్ కూడా బంగారు పతకాలు సాధించారు. 80 కేజీల ఈవెంట్‌లో హరియాణా సీనియర్ బాక్సర్ పూజా రాణి పదోసారి పసిడి పతకం నెగ్గింది. ఫైనల్లో పూజ 5–0తో నైనా పై నెగ్గింది. ఇతర విభాగాల్లో ప్రాచీ (57 కేజీలు), ప్రియా (60 కేజీలు), అల్ఫియా ఖాన్ (80+కేజీలు), ప్రాంజల్ యాదవ్ (65 కేజీలు), అరుంధతి చౌదరి (70 కేజీలు) పసిడి పతకాలు సాధించారు.

హుసాముద్దీన్ సూపర్

పురుషుల 60 కేజీల విభాగంలో హుసాముద్దీన్ 3–2 పాయింట్ల తేడాతో డిఫెండింగ్ చాంపియన్ సచిన్ సివాచ్‌పై గెలుపొందాడు. గాయాల కారణంగా గత కొన్నాళ్లుగా పెద్దగా ఆకట్టుకోలేకపోతున్న హుసాముద్దీన్... ఫైనల్ బౌట్‌లో తన అనుభవాన్ని చాటాడు. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం నెగ్గిన ఈ తెలంగాణ బాక్సర్... వరుస పంచ్‌లతో ప్రత్యర్థిపై విరుచుకుపడ్డాడు. సరీ్వసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు (ఎస్ఎస్‌సీబీ)కు ప్రాతినిధ్యం వహిస్తున్న 31 ఏళ్ల హుసాముద్దీన్ తొలి రౌండ్‌లో కాస్త వెనుకబడ్డా... ఆ తర్వాత తేరుకొని చక్కటి పంచ్‌లు విసిరాడు. సమయానుకూలంగా హుక్ పంచ్‌లు వాడుతూ ప్రత్యర్థిపై కౌంటర్ అటాక్‌కు దిగి ఫలితం సాధించాడు. బౌట్ అనంతరం **రిఫరీ పొరబాటున సచిన్‌ను విజేతగా ప్రకటిం**చాడు. అయితే ఆ వెంటనే తప్పు దిద్దుకొని హుసాముద్దీన్ గెలిచినట్లు వెల్లడించాడు. 'ఈ టైటిల్ నాకు ఎంతో ముఖ్యమైంది. ఈ ఏడాది వరుసగా టోర్నమెంట్‌లు జరగనున్నాయి. గాయం నుంచి కోలుకొని వచ్చాక నన్ను నేను నిరూపించుకునేందుకు ఇది చక్కటి అవకాశంగా నిలిచింది. ఇక మీద కూడా ఇదే జోరు కొనసాగిస్తూ వరుస విజయాలు సాధించాలనుకుంటున్నా'అని స్వర్ణం నెగ్గిన అనంతరం హుసాముద్దీన్ వెల్లడించాడు.

'బెస్ట్ బాక్సర్'గా జాదుమణి సింగ్

పురుషుల 55 కేజీల విభాగంలో జాదుమణి సింగ్ పసిడి పతకం కైవసం చేసుకున్నాడు. సెమీఫైనల్లో ప్రపంచ మాజీ చాంపియన్ అమిత్ ఫంగాల్‌పై గెలిచిన జాదుమణి... శనివారం ఫైనల్లో పవన్ బర్‌్త్వల్‌ను చిత్తుచేసి చాంపియన్‌గా నిలిచాడు. టోర్నీ ఆసాంతం రాణించిన 21 ఏళ్ల జాదుమణికి 'అత్యుత్తమ పురుష బాక్సర్'అవార్డు దక్కింది. 65 కేజీల విభాగంలో ఆదిత్య ప్రతాప్ 3–2 పాయింట్ల తేడాతో డిఫెండింగ్ చాంపియన్ అభినాశ్ జమ్వాల్‌పై గెలుపొందాడు. గతేడాది నిలకడగా రాణించి వరల్డ్ కప్‌లో మూడు రజత పతకాలు నెగ్గిన అభినాశ్... జాతీయ చాంపియన్‌షిప్‌లో అదే జోరు కొనసాగించడంలో విఫలమయ్యాడు. ఈ చాంపియన్‌షిప్‌లో సర్వీసెస్ బాక్సర్లు అత్యధికంగా 12 స్వర్ణాల (పురుషులు 9; మహిళలు 3) తో సత్తాచాటారు.

రెండో స్థానంలో అర్జున్

టాటా స్టీల్ బ్లిట్జ్ చెస్ టోర్నమెంట్

కోల్‌కతా: టాటా స్టీల్ బ్లిట్జ్ చెస్ టోర్నమెంట్‌లో భారత స్టార్, తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఇరిగేశి రెండో స్థానంలో ఉన్నాడు. శనివారం తొలి రోజు పోటీలు ముగిసే సమయానికి అర్జున్ 6.5 పాయింట్లతో ద్వితీయ స్థానంలో కొనసాగుతున్నాడు. అమెరికా గ్రాండ్‌మాస్టర్ వెస్లీ సో 7 పాయింట్లతో ఆధిక్యంలో ఉన్నాడు. పది మంది గ్రాండ్‌మాస్టర్‌లు పాల్గొంటున్న ఈ టోర్నీలో... మొత్తం 18 రౌండ్‌లు జరగనుండగా... తొలి రోజు 9 రౌండ్‌లు ముగిసే సరికి వెస్లీ సో 'టాప్'లో నిలిచాడు. ఇదే టోర్నీ ర్యాపిడ్ విభాగంలో విజేతగా నిలిచిన నిహాల్ సరీన్ 5.5 పాయింట్లతో మూడో స్థానంలో ఉండగా... చెస్ దిగ్గజం, ఐదుసార్లు ప్రపంచ చాంపియన్ విశ్వనాథన్ ఆనంద్ 5 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నాడు. విదిత్ సంతోష్ గుజరాతీ (5 పాయింట్లు) ఐదో స్థానంలో ఉండగా... ప్రజ్ఞానంద (4 పాయింట్లు) ఆరో స్థానం దక్కించుకున్నాడు. చైనా గ్రాండ్‌మాస్టర్ వెయి యి, హన్స్ నెయిమన్ (అమెరికా) చెరో 3.5 పాయింట్లతో ఏడో, ఎనిమిదో స్థానాల్లో ఉన్నారు. వొలోడర్ ముర్జిన్ (రష్యా) 2.5, భారత గ్రాండ్‌మాస్టర్ అరవింద్ చిదంబరం చెరో 2.5 పాయింట్లతో తొమ్మిదో, పదో స్థానాల్లో కొనసాగుతున్నారు.

డబ్ల్యూపీఎల్‌కు యస్తిక దూరం

ముంబై: ఉమెన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో గుజరాత్ జెయింట్స్ వికెట్ కీపర్ యస్తిక భాటియా ఈ సీజన్‌లో టోర్నీ నుంచి తప్పుకుంది. గత అక్టోబరులో ఏసీఎల్ శస్త్రచికిత్స చేయించుకున్న అనంతరం ఆమె గాయం నుంచి పూర్తిగా కోలుకోలేదు. దాంతో లీగ్‌కు దూరమవుతున్నట్లు ప్రకటించింది. నిజానికి డబ్ల్యూపీఎల్ వేలానికే ముందే యస్తిక ఈ ఏడాది ఆడటం సందేహంగానే అనిపించింది. అప్పటికి కూడా గాయంతో బాధపడుతూనే ఉంది. దీనిపై లీగ్ గవర్నింగ్ కౌన్సిల్ స్పష్టత కూడా ఇచ్చింది. ఒక వేళ ఎవరైనా యస్తికను వేలంలో తీసుకుంటే ఆమె స్థానంలో మరో ప్లేయర్‌ను అనుమతించమని స్పష్టం చేసింది. అయినా సరే వేలంలో గుజరాత్, యూపీ వారియర్స్ ఆమె కోసం పోటీ పడగా...చివరకు గుజరాత్ రూ. 50 లక్షలకు సొంతం చేసుకుంది. డబ్ల్యూపీఎల్ తొలి మూడు సీజన్లలో యస్తిక ముంబై ఇండియన్స్ తరపున 28 మ్యాచ్‌లు ఆడింది.

పూజ రెండు వారాల పాటు...

మరో వైపు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ప్లేయర్ పూజ వస్త్రకర్ కూడా లీగ్‌లో ఆరంభ మ్యాచ్‌లకు దూరం కానుంది. తొడ కండరాల గాయంతో బాధపడుతున్న పూజ ఇంకా పూర్తిగా కోలుకోలేదని, కనీసం రెండు వారాల పాటు ఆమె బరిలోకి దిగే అవకాశం లేదని ఆర్‌సీబీ హెడ్ కోచ్ మలోలన్ రంగరాజన్ వెల్లడించారు. ఈ సీజన్ కోసం వేలంలో పూజ వస్త్రకర్‌ను ఆర్‌సీబీ రూ. 85 లక్షలకు తీసుకుంది.

సెమీఫైనల్లో స్నేహిత్

వడోదర: వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) ఫీడర్ లెవెల్ టోర్నమెంట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్ ప్లేయర్ స్నేహిత్ సూరావజ్జుల సెమీఫైనల్‌కు దూసుకెళ్లాడు. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 118వ ర్యాంకర్ స్నేహిత్ 11–9, 11–9, 11–7తో భారత్‌కే చెందిన అంకుర్ భట్టాచార్జీపై విజయం సాధించాడు. తన సర్వీస్‌లో 18 పాయింట్లు సాధించిన స్నేహిత్... ప్రత్యర్థి సర్వీస్‌లో 15 పాయింట్లు ఖాతాలో వేసుకున్నాడు. అంతకుముందు ప్రిక్వార్టర్స్‌లో స్నేహిత్ 11–6, 8–11, 11–6, 11–9తో దివ్యాన్ష్ శ్రీవాస్తవ (భారత్)పై విజయం సాధించాడు. మరో క్వార్టర్ ఫైనల్లో టాప్ సీడ్ మానుష్ షా 12–10, 11–5, 4–11, 11–8తో ప్రియానుజ్ భట్టాచార్య (భారత్)పై గెలిచాడు. ఆదివారం జరగనున్న సెమీస్‌లో మానుష్ షాతో స్నేహిత్ తలపడనున్నాడు. పాయస్ జైన్, ఆకాశ్ పాల్ కూడా సెమీఫైనల్‌కు చేరారు. ఇక పురుషుల డబుల్స్‌లో స్నేహిత్–హర్మీత్ దేశాయ్ (భారత్) జోడీ సెమీఫైనల్లో పరాజయం పాలైంది. మూడో సీడ్ స్నేహిత్–హర్మీత్ జంట 11–9, 9–11, 11–3, 8–11, 5–11తో టాప్ సీడ్ అంకుర్ భట్టాచార్జీ–పాయస్ జైన్ ద్వయం చేతిలో ఓడింది.



భారత లాయర్స్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా సునీల్ గౌడ్

సాక్షి, హైదరాబాద్: భారత లాయర్స్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా తెలంగాణ హైకోర్టుకు చెందిన సునీల్ గౌడ్ ఎంపికయ్యారు. శనివారం న్యూఢిల్లీ వేదికగా జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఢిల్లీ హైకోర్టుకు చెందిన కుల్దీప్ పరిహార్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక కాగా... సునీల్ గౌడ్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వేలు మురుగన్ (తమిళనాడు హైకోర్టు), ఆదిత్య చౌదరి (సుప్రీంకోర్టు) ఉపాధ్యక్షులుగా ఎన్నిక కాగా... కేరళ హైకోర్టుకు చెందిన నవీన్ సంయుక్త కార్యదర్శిగా వ్యవహరించనున్నారు. కర్ణాటక లాయర్ సునీల్ కోశాధికారిగా ఎన్నిక కాగా... అజయ్ (పంజాబ్, హరియాణా హై కోర్టు), రాహుల్ (అలహాబాద్ హై కోర్టు) ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎన్నికయ్యారు.

చాంపియన్ ఎస్‌జీ పైపర్స్

ఫైనల్లో బెంగాల్ టైగర్స్‌పై గెలుపు ● ముగిసిన హాకీ ఇండియా లీగ్ మహిళల టోర్నీ

రాంచీ: హాకీ ఇండియా లీగ్ (హెచ్ఐఎల్) మహిళల టోర్నీలో ఎస్‌జీ పైపర్స్ జట్టు విజేతగా నిలిచింది. శనివారం జరిగిన ఫైనల్లో పైపర్స్ 'షూటౌట్'లో టైగర్స్‌ను చిత్తు చేసింది. నిర్ణీత సమయంలో ఇరు జట్లు 1–1 గోల్‌తో సమంగా నిలిచాయి. టైగర్స్ తరఫున 16వ నిమిషంలో లాల్‌రెమిసియామి గోల్ కొట్టగా, పైపర్స్ తరఫున 53వ నిమిషంలో ప్రీతి దూబే గోల్ సాధించింది. అనంతరం జరిగిన షూటౌట్‌లో పైపర్స్ 3–2తో టైగర్స్‌ను ఓడించింది. పైపర్స్ తరఫున కెప్టెన్ నవనీత్ కౌర్, జుయానా కాస్టెలారో, లోలో రైరా గోల్స్ కొట్టారు. పైపర్స్ గోల్ కీపర్ బన్సారి సోలంకి అద్భుత ప్రదర్శనతో ప్రత్యర్థి గోల్స్‌ను సమర్థంగా నిలువరించగలిగింది. విజేతగా నిలిచిన పైపర్స్‌కు రూ.1.5 కోట్లు, టైగర్స్‌కు రూ.1 కోటి, మూడో స్థానంలో నిలిచిన రాంచీ రాయల్స్‌కు రూ.50 లక్షలు ప్రైజ్‌మనీగా లభించాయి. 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్'గా నిలిచిన పైపర్స్ కెప్టెన్ నవనీత్ కౌర్‌కు రూ.20 లక్షల బహుమతి లభించింది. బన్సారీ సోలంకి బెస్ట్ గోల్ కీపర్‌గా, అగస్టినా గోర్జెలానీ టాప్ గోల్ స్కోరర్‌గా, సునేలితా టోప్పో అప్‌కమింగ్ ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్‌గా నిలవగా... రాంచీ రాయల్స్‌కు ఫెయిర్‌ప్లే అవార్డు లభించింది.

కోచ్‌కు గుడ్‌బై చెప్పిన నీరజ్ చోప్రా

న్యూఢిల్లీ: భారత స్టార్ జావెలిన్ త్రోయర్, ఒలింపిక్స్‌లో రెండు పతకాలు నెగ్గిన నీరజ్ చోప్రా... దిగ్గజ కోచ్ జాన్ జెలెన్జీ (చెక్ రిపబ్లిక్) నుంచి వేరయ్యాడు. ఏడాది కాలంగా జెలెన్జీ వద్ద శిక్షణ పొందిన నీరజ్ సానుకూల వాతావరణంలోనే దారులు మార్చుకున్నట్లు శనివారం వెల్లడించాడు. జావెలిన్ త్రోలో ప్రపంచ రికార్డు సాధించిన ఈ చెక్ రిపబ్లిక్ అథ్లెట్... కెరీర్‌కు వీడ్కోలు పలికిన తర్వాత కోచ్‌గా మారాడు. అతడి శిక్షణలో మరింత రాటుదేలిన నీరజ్ చోప్రా గతేడాది కెరీర్‌లో తొలిసారి 90 మీటర్ల మార్క్ అందుకున్నాడు. చిన్నప్పటి నుంచి ఆరాధించిన జెలెన్జీ వద్ద శిక్షణ పొందడం ఎంతో గొప్ప విషయమని నీరజ్ పేర్కొన్నాడు. 'జెలెన్జీ వద్ద శిక్షణతో ఎన్నో విషయాల్లో నా ఆలోచన సరళి మారింది. టెక్నిక్, రిథమ్ వంటి వాటిలో అతడి ప్రోత్సాహం మరవలేనిది. ఒక్క సీజన్‌లోనే జెలెన్జీ నుంచి ఎంతో నేర్చుకున్నా. జీవితం మొత్తం ఆరాధించిన వ్యక్తి ఒక స్నేహితుడిగా మారి మార్గనిర్దేశం చేయడం ఎప్పటికీ మరవలేను. అతడు కేవలం అత్యుత్తమ జావెలిన్ త్రోయర్ మాత్రమే కాదు. అంతకుమించి మంచి మనిషి' అని నీరజ్ పేర్కొన్నాడు. వచ్చే ఏడాది ప్రపంచ చాంపియన్‌షిప్‌తో పాటు 2028 లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడమే లక్ష్యంగా సాధన కొనసాగిస్తున్నట్లు నీరజ్ వెల్లడించాడు. మరోవైపు దీనిపై జెలెన్జీ స్పందిస్తూ... 'నీరజ్ వంటి అథ్లెట్‌తో కలిసి పనిచేయడం గొప్ప అనుభూతి. అతడిని కలవడం సంతోషంగా ఉంది. నా శిక్షణ కాలంలో అతడు 90 మీటర్ల మార్క్ దాటడం సంతృప్తినిచ్చింది. భవిష్యత్తులోనూ అతడితో బంధం కొనసాగుతుంది' అని 59 ఏళ్ల జెలెన్జీ పేర్కొన్నాడు.

రన్నరప్ తన్వీ రెడ్డి

ఆలిండియా జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నీ

రిథిమ, సరయు

చరణ్ రామ్, హరికృష్ణ

తన్వీ రెడ్డి

సాక్షి, హైదరాబాద్: ఆలిండియా జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో తెలంగాణ యువ షట్లర్ తన్వీ రెడ్డి రన్నరప్‌గా నిలిచింది. హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ అండర్–19 బాలికల సింగిల్స్ ఫైనల్లో తన్వీ రెడ్డి 21–23, 16–21తో ఒడిశా ప్లేయర్ తన్వీ పత్రి చేతిలో ఓడింది. బాలుర అండర్–19 ఫైనల్లో దేవ్ రుపరేలియా (మహారాష్ట్ర) 21–19, 22–20తో నిశ్చల్ చంద్ (ఉత్తర ప్రదేశ్)పై గెలిచి టైటిల్ చేజిక్కించుకున్నాడు. అండర్–19 బాలికల డబుల్స్‌లో తెలంగాణ ప్లేయర్లు లక్ష్మి రిథిమ–సరయూ సూర్యనేని రన్నరప్‌గా నిలిచారు. ఫైనల్లో రిథిమ–సరయూ జోడీ 11–21, 12–21తో దియా (కర్ణాటక)–బరుని (హరియాణా) ద్వయం చేతిలో ఓడింది. అండర్–19 బాలుర డబుల్స్‌లో ఆంధ్రప్రదేశ్ షట్లర్లు చరణ్ రామ్ తిప్పన–హరి కృష్ణ వీరమ్ రెడ్డి చాంపియన్స్‌గా నిలిచారు. శనివారం ఫైనల్లో చరణ్‌రామ్–హరికృష్ణ జోడీ 21–12, 23–21తో అనన్య బోరా (అస్సాం)–మల్సాహ్లువా (మిజోరాం) జంటపై గెలిచింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో జైసన్ (కేరళ)–దియా (కర్ణాటక) జంట 21–14, 21–17తో పునీత్–దీపక్ రాజ్ అదితి (కర్ణాటక)పై గెలిచి టైటిల్ ఖాతాలో వేసుకుంది. విజేతలకు హార్ట్‌ఫుల్‌నెస్ గ్లోబల్ గైడ్ కమలేశ్ పటేల్ (దాజీ) బహుమతులు అందజేశారు. భారత బ్యాడ్మింటన్ సంఘం (బాయ్) ఆధ్వర్యంలో 8 రోజుల పాటు జరిగిన ఈ టోర్నమెంట్‌లో దేశం నలుమూలల నుంచి 1100 మందికి పైగా షట్లర్లు పాల్గొన్నారు.

జర్మనీలోని హనోవర్‌లోని మాష్‌సీ సరస్సుతో పాటు అక్కడున్న పెడల్ బోట్లు సైతం గడ్డకట్టుకుపోయాయి

గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్ సందర్భంగా ఆకాశంలో విహరిస్తున్న పతంగులు

శ్రీనగర్‌లోని ప్రఖ్యాత దాల్ సరస్సులో గడ్డకట్టుకుపోయిన నీటిలో దారి చేసుకుంటూ పడవ ప్రయాణం..

వెల్‌కమ్ బ్యాక్ మై ఫ్రెండ్!

48 ఏళ్ల నిశ్శబ్దాన్ని చీల్చిన ఒకే ఒక్క ఈమెయిల్!

అది టోక్యో వీధి.. మధ్యాహ్నపు ఎండ.. నిత్యం కిటకిటలాడే ఆ నగరంలో ఒక వృద్ధుడు ఆత్రంగా ఎదురు చూస్తున్నాడు. అతని కళ్లలో ఒక తరం కిందటి జ్ఞాపకం మెరుస్తోంది. సరిగ్గా 48 ఏళ్ల క్రితం విడిపోయిన తన ప్రాణ మిత్రుడు కనిపిస్తాడా? అసలు ఆ పాత ఈమెయిల్ చిరునామా ఇంకా పని చేస్తోందా?

అమ్మ దాచిన అపురూప నిధి

కథ అమెరికాలోని నార్త్ కరోలినాలో మొదలైంది. వాల్టర్ అనే వ్యక్తి.. తన తల్లి మరణానంతరం ఆమె పాత వస్తువులను సర్దుతున్నప్పుడు ఒక అద్భుతం జరిగింది. చనిపోవడానికి ముందు ఆమె రాసుకున్న పాత కాగితాల మధ్య.. ఒక చిరునామా, ఒక పాత ఈమెయిల్ ఐడీ కనిపించింది. అది 48 ఏళ్ల క్రితం తన ఇంట్లో ఎక్స్ఛేంజ్ స్టూడెంట్‌గా ఉన్న జపాన్ మిత్రుడు కజుహికోది. అతను వాల్టర్ ఇంట్లోనే ఉండి చదువుకున్నాడు. అలా వాల్టర్, కజుహికోలు చిన్నప్పుడే మంచి మిత్రులయ్యారు. వాల్టర్ తల్లికి కజుహికో అంటే చాలా ఇష్టం. ఆ అబ్బాయి సొంత కొడుకులా ఉండేవాడు. అందుకే ఆమె పాత కాగితాల్లో కజుహికో వివరాలను, ఆఖరికి అతని పాత ఈమెయిల్ చిరునామాను కూడా భద్రంగా రాసి పెట్టుకుంది.

ఆఖరి ప్రయత్నం ఫలించింది

నిజానికి 48 ఏళ్ల తర్వాత ఆ ఈమెయిల్ పని చేస్తుందని ఎవరూ అనుకోరు. కానీ జపాన్ వెళ్లే విమానం ఎక్కడానికి కొద్ది నిమిషాల ముందు, వాల్టర్ ఒక చిన్న సాహసం చేశాడు. 'ఆ ఈమెయిల్ ఐడీ ఇప్పుడు పనిచేస్తుందో లేదో.. ఆ మిత్రుడు బతికే ఉన్నాడో లేదో'.. అన్న సందేహంతోనే ఒక మెయిల్ పంపాడు. విమానం దిగేసరికి అద్భుతం జరిగింది.. నాలుగు దశాబ్దాల నిశ్శబ్దాన్ని బద్ధలు కొడుతూ.. అవతలి వైపు నుండి సమాధానం వచ్చింది. జపాన్‌లో ఉన్న కజుహికో స్పందించాడు. కానీ వారి మధ్య భాష సమస్య ఎదురైంది. వాల్టర్ మిత్రుని భార్య నోబుకో మధ్యవర్తిగా మారి, వారిద్దరి మధ్య సందేశాలను అనువదించింది. చివరికి టోక్యోలో ఒక లంచ్ మీటింగ్ ఖరారైంది.

కన్నీటి ఆలింగనం

నిర్దేశించిన ప్రదేశంలో ఇద్దరూ కలుసుకున్నారు. 48 ఏళ్ల క్రితం యవ్వనంలో చూసుకున్న ఆ ఇద్దరి కనులు.. ఇప్పుడు ముడతలు పడ్డ ముఖాల్లో ఒకరినొకరిని గుర్తు పట్టాయి. ఇంకేమీ మాట్లాడలేదు.. ఒకరినొకరు గట్టిగా హత్తుకున్నారు. ఆ ఆలింగనంలో అర్ధ శతాబ్దపు ఎడబాటు, ఆనందం, కన్నీళ్లు అన్నీ కలిసిపోయాయి. ఈ దృశ్యం చూసిన వారందరి కనులు చెమర్చాయి.

స్నేహానికి 'ఎక్స్‌పైరీ డేట్' లేదు!

వాల్టర్ కుమార్తె మెరెడిత్ డీన్ ఈ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది క్షణాల్లో వైరల్ అయ్యింది. వారి ఆలింగనం చూసి సోషల్ మీడియా ప్రపంచం మొత్తం ఫిదా అయిపోయింది. చితికిపోయిన కాగితం మీద దొరికిన అక్షరం.. విడిపోయిన ఇద్దరు మిత్రులను కలిపింది. ప్రపంచం ఎంత వేగంగా మారుతున్నా, స్వచ్ఛమైన స్నేహానుబంధం ఏనాటికీ వాడిపోదని ఈ సంఘటన నిరూపించింది.

- సాక్షి, నేషనల్ డెస్క్

అక్షర జాతరకు అంకురార్పణ

- న్యూఢిల్లీ ప్రపంచ పుస్తక ప్రదర్శన ప్రారంభం
- భారత సైనిక వైభవమే ప్రధాన ఆకర్షణ

పుస్తక ప్రదర్శనకు పెద్ద సంఖ్యలో వచ్చిన సందర్శకులు

న్యూఢిల్లీ: దేశ రాజధానిలోని భారత్ మండపంలో 53వ 'న్యూఢిల్లీ ప్రపంచ పుస్తక ప్రదర్శన' శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ఏడాది 'ఇండియన్ మిలిటరీ హిస్టరీ: వేలర్ అండ్ విజ్డమ్ @75' అనే ప్రత్యేక ఇతివృత్తంతో పుస్తక మేళా జరుగుతోంది. నేషనల్ బుక్ ట్రస్ట్ నిర్వహిస్తున్న ఈ వార్షిక వేడుకను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రారంభించారు. పుస్తక ప్రదర్శన చరిత్రలోనే తొలిసారిగా అందరికీ ఉచిత ప్రవేశం కల్పించారు. దేశ స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుండి భారత ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ త్యాగాలను, వారి ధైర్య సాహసాలను ఈ ప్రదర్శన గౌరవిస్తోంది.

సైనిక దళాలకు సగౌరవంగా..

డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీ స్ఫూర్తితో ఏర్పాటు చేసిన ఈ పెవిలియన్‌లో 500కు పైగా పుస్తకాలు, అర్జున్ ట్యాంక్, ఐఎన్ఎస్ విక్రాంత్, ఎల్‌సీఏ తేజస్ యుద్ధ విమానాల నమూనాలను ప్రదర్శనకు ఉంచారు. 21 మంది పరమవీర చక్ర విజేతలకు నివాళులర్పించడంతో పాటు, 1947 బద్గాం యుద్ధం నుండి 'ఆపరేషన్ సిందూర్' వరకు కీలక సైనిక చర్యలపై చర్చలు నిర్వహిస్తారు. 'వందేమాతరం' 150 ఏళ్ల వేడుక, సర్దార్ పటేల్ జీవిత విశేషాలపై ప్రదర్శనలు ఉంటాయి.

జ్ఞానం కంటే పవిత్రమైనదేదీ లేదు

పుస్తక ప్రదర్శన ప్రారంభోత్సవంలో మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. 'జ్ఞానం కంటే పవిత్రమైనది ఏదీ లేదని భగవద్గీత చెబుతోంది. ఈ పుస్తక ప్రదర్శన కేవలం సేకరణ మాత్రమే కాదు, ఇది ఆలోచనల సమ్మేళనం. ప్రపంచ ప్రచురణ రంగంలో భారత్ ప్రస్తుతం మూడో స్థానంలో ఉంది, ఇది మన సాంస్కృతిక బలానికి నిదర్శనం'.. అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్పెయిన్ సాంస్కృతిక మంత్రి ఎర్నెస్ట్ ఉర్తాసున్ డొమెనెచ్, ఖతార్ రాయబారి మహమ్మద్ హసన్ జాబిర్ అల్–జాబిర్, ఖతార్ సాంస్కృతిక శాఖ మంత్రి షేక్ అబ్దుల్ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

35కు పైగా దేశాలు.. వెయ్యికి పైగా ప్రచురణకర్తలు

పుస్తక ప్రదర్శన జనవరి 10 నుండి 18 వరకు తొమ్మిది రోజుల పాటు జరగనుంది. 35కు పైగా దేశాల నుండి 1000 మందికి పైగా ప్రచురణకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా 3000కు పైగా స్టాళ్లు, 600కు పైగా సాహిత్య కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది ఖతార్ 'గౌరవ అతిథి' దేశంగా ఉండగా, స్పెయిన్ 'ఫోకస్ కంట్రీ'గా వ్యవహరించనుంది. పుస్తకాలతో పాటు సాయంత్రం వేళల్లో రాజస్థానీ మంగనియార్ కళాకారుల ప్రదర్శనలు, ఆర్మీ బ్యాండ్ సంగీతం అలరించనున్నాయి. పిల్లల కోసం ప్రత్యేకంగా కథలు చెప్పడం, వేద గణితం, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ వర్క్‌షాప్‌లు ఏర్పాటు చేశారు. దాదాపు 20 లక్షల మంది సందర్శకులు హాజరౌతారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. పీయూష్ మిశ్రా, స్మృతి ఇరానీ, హేమమాలిని, కైలాష్ సత్యార్థి, రికీ కేజ్ వంటి ప్రముఖులు ఈ వేడుకలో సందడి చేయనున్నారు.

ఎన్నికలప్పుడే విపక్షాలపై ఈడీ దాడులా?

కేంద్రంపై కపిల్ సిబల్ ధ్వజం

దర్యాప్తు సంస్థల పరిధిపై సుప్రీంకోర్టు విచారణకు డిమాండ్

న్యూఢిల్లీ: ఎన్నికలు సమీపించిన సమయంలోనే కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విపక్ష నేతలపై దాడులు చేయడం వెనక మతలబు ఏమిటని రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ ప్రశ్నించారు. అసలు కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణ పరిధిని సవాలు చేస్తూ దాఖలైన రివ్యూ పిటిషన్లన్నింటినీ తక్షణం విచారణకు స్వీకరించాల్సిందిగా సుప్రీంకోర్టును అభ్యర్థించారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. పశ్చిమబెంగాల్‌లో ఈడీ తాజా దాడుల ఉద్దేశం కేవలం విపక్ష నేతలను వేధించమేనని స్పష్టంగా కన్పిస్తోందన్నారు. ఒక సంస్థ కార్యాలయంలోకి చొరబడి కనిపించిన డాక్యుమెంట్లనల్లా జప్తు చేసేస్తామనడం సమంజసమా అని ప్రశ్నించారు. కేవలం రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడి అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్‌ను ఓడించలేమనే కడుపు మంటతో, ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఎలాగైనా ఇబ్బందులపాలు చేసేందుకే మోదీ ప్రభుత్వం ఇలా ఈడీని ఉసిగొల్పిందని సిబల్ ఆరోపించారు. గతంలో బిహార్‌లో లాలుప్రసాద్, తేజస్వీ యాదవ్, జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్‌పైనా సరిగ్గా అసెంబ్లీ ఎన్నికల ముందే ఈడీ దాడులకు దిగిందని గుర్తు చేశారు. బెంగాల్‌లో ఐప్యాక్ సంస్థపై దాడుల తర్వాత ఈడీ ఇప్పుడు ఇంకే విచారిస్తోందని ప్రశ్నించారు.

..అస్సలు అనుకోలేదు!

యూపీఏ హయాంలో 2004–14 మధ్య ఇలా విపక్షాలు, విపక్ష నేతలపై ఇష్టారాజ్యంగా దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పడం ఎప్పుడూ జరగలేదని సిబల్ అన్నారు. ''ఇప్పుడు మాత్రం ఈడీ సర్వాంతర్యామిగా మారిపోయింది. దేశంలో ఎప్పుడైనా, ఎక్కడికైనా ఇట్టే వెళ్లి వాలిపోతోంది. విచారణ పేరుతో అడ్డగోలు దాడులకు దిగుతోంది. రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూల్చే పనులతో సమాఖ్య వ్యవస్థనే కదలబారుస్తోంది''అంటూ దుయ్యబట్టారు. యూపీఏ హయాంలో ఈడీని ఏర్పాటు చేసినప్పుడు ఇలాంటి పరిణామాన్ని మేం ఊహించలేదు''అంటూ ఆవేదన వెలిబుచ్చారు.

పావుగంటలో పట్టుకొచ్చారు..

థాంక్యూ సార్

- ఎల్పీజీ సిలిండర్ వేగవంత డెలివరీపై గృహిణి సంతోషం
- ప్రధాని మోదీకి లేఖ
- ప్రతిస్పందించిన ప్రధాని

లఖీంపూర్ ఖేరీ(యూపీ): గతంతో పోలిస్తే నేడు ఆన్‌లైన్ బుకింగ్ వంటి సౌకర్యాలకారణంగా వంటగ్యాస్ సిలిండర్‌ను కేవలం 15 నిమిషాల్లోనే ఇంటి వద్ద డెలివరీ తీసుకోగలిగానని ప్రధాని మోదీకి ఒక గృహిణి తన అమితానందాన్ని ఒక లేఖ ద్వారా వ్యక్తంచేశారు. ఈ వివరాలను శనివారం ప్రధాని మోదీ స్వయంగా అందరితో పంచుకున్నారు. దీంతో గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన ఘటన తాలూకు వివరాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. ఉత్తర ప్రదేశ్‌లోని లఖీంపూర్ పట్టణానికి చెందిన అరుణశ్రీ డాన్ బాస్కో స్కూల్‌లో ఉపాధ్యాయురాలు. గత ఏడాది డిసెంబర్‌లో ఎల్పీజీ సిలిండర్‌ను బుక్ చేయగా కేవలం 15 నిమిషాల్లో డెలివరీ బాయ్ సిలిండర్‌ను ఇంటి వద్దకు పట్టుకొచ్చాడు. ఆశ్చర్యపోయిన ఆమె ప్రధానికి లేఖ రాశారు. ''ఆనందం, ఉద్వేగంతో ప్రధానికి లేఖ రాశా. జీవితాలను ఇంత సులభతరంగా మార్చినందుకు మోదీకి కృతజ్ఞతలు తెలిపా. నా చిన్నతనంలో ఎల్పీజీ కనెక్షన్ తీసుకోవాలన్నా, సిలిండర్ మార్చుకోవాలన్నా ఎంతో ప్రయాసతో కూడిన వ్యవహారం. ఆకాలం పోయి ఒక్క ఫోన్‌కాల్‌తో సిలిండర్ ఇంటి వద్దే ప్రత్యక్షమవుతోంది. ఈ ఘనత ప్రధాని మోదీ, ఆయన ప్రభుత్వానిదే'' అని ఆమె అన్నారు. లేఖపై మోదీ స్పందించారు. మహిళా సాధికారత కోసం తామెన్నో కేంద్ర పథకాలను అమలుచేస్తున్నామని మోదీ గుర్తుచేశారు.

మన నినాదం స్వదేశీ, స్వభాష

- స్వదేశీ ఉత్పత్తులు ఉపయోగించుకోవాలి
- ఇంట్లో పిల్లలతో మాతృభాషలో మాట్లాడాలి
- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపు



జోద్‌పూర్/జైపూర్: ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనకు స్వదేశీ, స్వభాషకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. దేశ ప్రజలు స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేసి, ఉపయోగించుకోవాలని, ఇంట్లో మాతృభాషలోనే మాట్లాడుకోవాలని సూచించారు. మనదేశంలోనే తయారైన ఉత్పత్తులను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఒక సమాజాన్ని, సంస్కృతిని, మతాన్ని కాపాడుకోవాలంటే భాష అత్యంత కీలకమని ఉద్ఘాటించారు. ఆధునిక ప్రపంచంలో మనుగడ సాగించడానికి, జీవితంలో ప్రగతి సాధించడానికి ఇతర భాషలు నేర్చుకోవడం, మాట్లాడడం అవసరమని తెలిపారు. ఇంట్లో మాత్రం పిల్లలతో మాతృభాషలో సంభాషించాలని చెప్పారు. దానివల్ల వారికి తమ మూలాలతో అనుబంధం మరింత బలపడుతుందన్నారు. స్వదేశీ, స్వభాష మనందరి నినాదం కావాలని స్పష్టంచేశారు. రాజస్తాన్‌లోని జోద్‌పూర్‌లో శనివారం మహేశ్వరి అంతర్జాతీయ సదస్సులో అమిత్ షా ప్రసంగించారు. దేశ విదేశాల్లో స్థిరపడిన మహేశ్వరి వర్గం ప్రజలు హాజరయ్యారు. పిల్లలతో మాతృభాషలో మాట్లాడితే వారు స్వస్థలంతో, సొంత చరిత్రతో అనుసంధానమవుతారని అమిత్ షా వివరించారు. సమాజాన్ని, మతాన్ని సజీవంగా ఉంచేది, సంస్కృతిని ముందుకు నడిపించేది భాషేనని స్పష్టంచేశారు. 2047 నాటికి 'అభివృద్ధి చెందిన భారత్' మన ధ్యేయమని పునరుద్ఘాటించారు. ఆ దిశగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మనకు అవసరమైన ఉత్పత్తులను మన దేశంలోనే తయారు చేసుకోవాలన్నారు. ఇప్పటిదాకా మనదేశంలో ఉత్పత్తి కానివాటిని తయారు చేయడానికి ముందుకు రావాలని కంపెనీలకు సూచించారు. దేశ అభివృద్ధిలో మహేశ్వరి వర్గం ప్రజల కృషిని అమిత్ షా ప్రశంసించారు. ప్రత్యేక పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు.

రాజస్తాన్‌లో పేపర్ లీక్‌లు బంద్

ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ నేతృత్వంలో రాజస్తాన్ అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్తోందని అమిత్ షా పేర్కొన్నారు. శనివారం జైపూర్‌లోని రాజస్తాన్ పోలీసు అకాడమీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కొత్తగా ఎంపికైన కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటేనే ఏ రాష్ట్రమైనా ప్రగతి సాధిస్తుందని అన్నారు. భజన్‌లాల్ శర్మ ప్రభుత్వం చక్కగా పనిచేస్తోందని చెప్పారు. క్రైమ్ రేటు చాలావరకు తగ్గిపోయిందని, పేపర్ లీక్‌లు ఆగిపోయానని తెలిపారు. లంచాలు, సిఫార్సుల బెడద లేకుండా యువతకు ఉద్యోగాలు లభిస్తున్నాయని చెప్పారు.

పాలస్తీనా వాసిపై దాడి దృశ్యం

వెస్ట్‌బ్యాంక్‌లో పాలస్తీనా వాసిపై దాడి

ముసుగు ధరించిన సాయుధుల దుశ్చర్య

టెల్ అవీవ్: ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని ఓ నర్సరీపై ముసుగు ధరించిన సాయుధులు దాడి చేశారు. ఒక పాలస్తీనా వాసిని దారుణంగా కొట్టారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. దెయిర్ షరాఫ్ గ్రామానికి సమీపంలోని ఓ మొక్కల నర్సరీ ఉంది. ఇందులో పాలస్తీనా వాసి అయిన 67 ఏళ్ల బధిరుడు బసిమ్ సలేహ్ యాస్సిన్ పనిచేస్తున్నాడు. సెటిలర్లయిన కొందరు వ్యక్తులు ముసుగులు, ఆయుధాలు ధరించి గురువారం ఆ నర్సరీ వద్దకు వచ్చారు. వారిని చూసి నర్సరీలో పనిచేసే వారంతా దూరంగా వెళ్లిపోయారు. వెళ్తూ వారు బధిరుడైన బసిమ్‌కు హెచ్చరికలు చేశారు. వినిపించకపోవడంతో అతడు అక్కడే ఉండిపోయాడు. దుండగులు వచ్చీ రావడంతోనే అక్కడ కనిపించిన బసిమ్‌పై కాళ్లతో తన్నుతూ కర్రలతో కొట్టారు. అతడు నేలపై పడిపోయేదాకా కొట్టి, వదిలేసి వెళ్లిపోయారు. ఈ దాడిని ప్రత్యక్షంగా చూసిన వారు సెల్‌ఫోన్లలో బంధించి ఆన్‌లైన్‌లో ఉంచారు. బసిమ్ చేతి వేళ్లు విరిగిపోయాయని, శరీరమంతటా గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్టు నర్సరీ నిర్వాహకులు తెలిపారు.

సరిహద్దుల్లో అనుమానాస్పద కపోతం

జమ్మూ: పాకిస్తాన్ సరిహద్దుల్లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న పావురమొకటి పోలీసుల చేతికి దొరికింది. అఖ్నూర్ సెక్టార్‌లో నియంత్రణ రేఖకు సమీపంలో ఉన్న ఖరాహ్ గ్రామానికి చెందిన 13 ఏళ్ల బాలుడు ఆర్యన్ శనివారం ఉదయం లేత బూడిదరంగులో ఉన్న ఓ పావురాన్ని పట్టుకున్నాడు. కుటుంబసభ్యులకు దాన్ని చూపాడు. అనుమానాస్పదంగా కనిపించడంతో వారు ఆ పావురాన్ని పల్లన్‌వాలా పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. పావురం రెండు రెక్కలపై నల్లటి చారలు, కాళ్లకు ఎరుపు, పసుపు రంగు రింగులున్నాయి. రింగులపై రహ్మత్ సర్కార్, రిజ్వాన్ 2025 అనే పేర్లతో పాటు కొన్ని అంకెలు, రెక్కలపై కొన్ని స్టాంపులు వేసి ఉన్నాయి. పాక్ పావురాలను గూఢచర్యం కోసం వాడిన ఉదంతాలు గతంలోనూ వెలుగుచూశాయి. దీంతో లోతుగా విచారిస్తున్నారు. సంఘటన తర్వాత సరిహద్దు గ్రామాల్లో భద్రతా బలగాలు మరింత అప్రమత్తమయ్యాయి.

బీఎన్‌పీ చైర్మన్‌గా తారిఖ్ రహ్మాన్

ఢాకా: బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బీఎన్‌పీ) చైర్మన్‌గా తారిఖ్ రహ్మాన్(60) ఎన్నికయ్యారు. ఈయన తల్లి, బీఎన్‌పీ చైర్‌పర్సన్ అయిన ఖలేదా జియా ఇటీవల అస్వస్థతతో కన్నుమూయడం తెల్సిందే. ఈ నేపథ్యంలోనే పార్టీ స్టాండింగ్ కమిటీ శనివారం ఢాకాలో సమావేశమై, తారిఖ్ రహ్మాన్‌ను పార్టీ చీఫ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. సమావేశం అనంతరం బీఎన్‌పీ సెక్రటరీ జనరల్ మిర్జా ఫఖ్రుల్ ఇస్లాం అలంగీర్ ఈ విషయం ప్రకటించారు. పార్టీ చీఫ్‌గా తారిఖ్ రహ్మాన్ బాధ్యతలు చేపట్టినట్లు అనంతరం బీఎన్‌పీ ఒక ప్రకటనలో తెలిపింది. అనంతరం జరిగిన అభినందన సమావేశంలో తారిఖ్ రహ్మాన్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 2024 ఆగస్టు 5వ తేదీన షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వం పడిపోవడానికి ముందున్న రాజకీయ వాతావరణం దేశంలో తిరిగి నెలకొనాల్సిన అవసరం ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. పాత వ్యవస్థలోని నియంతృత్వ పోకడలను కోరుకోవడం లేదని, ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యమన్నారు. లండన్‌లో దాదాపు 17 ఏళ్లపాటు అజ్ఞాతంలో గడిపిన తారిఖ్ డిసెంబర్ 25న స్వదేశానికి తిరిగి రావడం తెల్సిందే.

ఆస్పత్రిలో శబరిమల ప్రధాన పూజారి

తిరువనంతపురం: కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలో బంగారు తరుగు కేసులో అరెస్టయిన ప్రధాన పూజారి(తాంత్రి) కందరారు రాజీవరు శనివారం అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరారు. తిరువనంతపురంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆస్పత్రి ఐసీయూలో ఆయన్ను చేర్పించారు. రాజీవరు హృదయ స్పందనల్లో వ్యత్యాసాలను గమనించినట్లు వైద్యులు తెలిపారు. ఆయనకు ఎటువంటి ప్రధాన ఆరోగ్య సమస్యలు లేవన్నారు. శుక్రవారం రాత్రి పోలీసులు ఆయనను ప్రత్యేక జిల్లా సబ్–జైలుకు తరలించారు. శనివారం ఉదయం తనకు అసౌకర్యంగా ఉందని జైలు అధికారులకు తెలపడంతో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి మెడికల్ కాలేజీకి తరలించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య రాజీవరును ఆస్పత్రికి తీసుకువచ్చారు. ఆ సమయంలో విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన బదులివ్వలేదు.

పాకిస్తాన్ నేవీ క్షిపణి ప్రయోగం

ఇస్లామాబాద్: పాకిస్తాన్ నావికా దళం శనివారం భూమి పైనుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే క్షిపణిని పరీక్షించింది. ఎల్‌వై–80(ఎన్) క్షిపణిని అరేబియా సముద్ర జలాలపైకి ప్రయోగించామని, ఇది గగనతలంలోని లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించిందని ఆర్మీ ఒక ప్రకటనలో తెలిపింది. పాక్ నేవీ గగనతల రక్షణ సామర్థ్యాలను ఈ క్షిపణి మరింతగా పెంచనుందని పేర్కొంది. అన్‌మ్యాన్డ్ సర్ఫేస్ వెస్సెల్(యూఎస్‌వీ)ను సైతం సముద్ర జలాలపైకి విజయవంతంగా పరీక్షించి చూశామంది.

రాజస్తాన్ 'మధ్యాహ్నభోజనం'లో కుంభకోణం

త్వరలో కేసు నమోదు: ఈడీ

న్యూఢిల్లీ: రాజస్తాన్‌లో గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమలైన మధ్యాహ్న భోజన పథకంలో రూ.2 వేల కోట్ల మేర అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై త్వరలో మనీ లాండరింగ్ కేసు నమోదు చేయనున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) తెలిపింది. ఈ కేసులో 21 మందిని నిందితులుగా పేర్కొంటూ ఈ నెల 7వ తేదీన రాజస్తాన్ ఏసీబీ కేసు నమోదు చేసింది. నిందితుల జాబితాలో పలువురు రిటైర్డు అధికారులు, ప్రైవేట్ వ్యక్తుల పేర్లతోపాటు కొన్ని సంస్థలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 2020–23 మధ్యకాలంలో రాష్ట్రంలోని స్కూళ్లలో చదివే 3 కోట్లకు పైగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా అందజేసే పప్పులు, వంట నూనె, మసాలా దినుసుల ప్యాకెట్ల కొనుగోళ్ల కోసం రూ.2 వేల కోట్లు వెచ్చించింది. ఇందులో భారీగా అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఈడీ ఆరోపిస్తోంది.

అమెరికాలో కాల్పులు..ఆరుగురు మృతి

వెస్ట్ పాయింట్: అమెరికాలోని మిస్సిస్సిప్పి రాష్ట్రంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకున్న కాల్పుల ఘటనల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలకు కారకుడని అనుమానిస్తూ పోలీసులు శనివారం ఉదయం ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇతడొక్కడే టార్గెట్‌గా చేసుకున్న వారిని వేర్వేరు చోట్ల కాల్చి చంపినట్లు భావిస్తున్నారు. అలబామా–మిస్సిస్సిప్పి సరిహద్దులకు సమీపంలోని వెస్ట్ పాయింట్ టౌన్‌లో చోటుచేసుకుంది. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందన్న క్లే కౌంటీ షరీఫ్ ఎడ్డీ స్కాట్..త్వరలోనే వివరాలను వెల్లడిస్తామన్నారు. నిందితుడికి సంబంధించిన విషయాలేవీ తెలపలేదు.

రష్యా ఆయిల్ డిపోపై డ్రోన్ దాడి

కీవ్: రష్యాలోని వొల్గొగ్రాడ్ ప్రాంతంలోని ఝుటొవ్‌స్కయా చమురు నిల్వ కేంద్రంపై శుక్రవారం రాత్రి డ్రోన్ దాడి జరిగింది. దీంతో, డిపోలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. డిపో చుట్టుపక్కల ప్రాంతాల వారిని ముందు జాగ్రత్తగా ఖాళీ చేయించినట్లు గవర్నర్ ఆండ్రీ బుచారోవ్ చెప్పారు. నష్టం వివరాలను ఆయన వెల్లడించలేదు. ఝుటొవ్‌స్కయా డిపోపై తామే దాడి చేశామని ఉక్రెయిన్ ఆర్మీ ప్రకటించింది. రష్యా ఆర్మీకి ఇక్కడి నుంచి ఇంధన సరఫరా జరుగుతోందని పేర్కొంది. నష్టాన్ని అంచనా వేస్తున్నామంది. జపొరిజియాలోని రష్యా డ్రోన్ల నిల్వ కేంద్రం, పొక్రొవ్‌స్కలోని డ్రోన్ కమాండ్, కంట్రోల్ పాయింట్‌లపై దాడి చేశామని పేర్కొంది. రష్యా దండయాత్రకు ఆర్థికంగా దన్నుగా నిలుస్తున్న ఇంధన వనరులను ఉక్రెయిన్ లక్ష్యంగా చేసుకుని, డ్రోన్లతో దాడులు చేస్తుండటం తెల్సిందే. అదే క్రమంలో, ఈ శీతాకాలంలో ఉక్రెయిన్‌లో విద్యుత్, ఇంధన సరఫరా వ్యవస్థలను ధ్వంసం చేయడం ద్వారా ఉక్రెయిన్ ప్రజల్లో భయాందోళనలను వ్యాప్తి చేసే లక్ష్యంతో రష్యా క్షిపణి, డ్రోన్ దాడులను కొనసాగిస్తోంది. కాగా, శుక్రవారం రాత్రి కూడా రష్యా 121 డ్రోన్లు, ఒక ఇస్కాందర్–ఎం బాలిస్టిక్ క్షిపణిని ఉక్రెయిన్‌లోని లక్ష్యాలపైకి ప్రయోగించింది.

బుర్ఖాతో వచ్చినా.. ముఖం చూపించాలి

- లేదంటే వారికి నగలను విక్రయించం
- వారణాసి నగల దుకాణదారుల నిర్ణయం

వారణాసి: మాస్క్, ముసుగు, బుర్ఖా, హెల్మెట్ వంటివి ధరించి వచ్చే కొనుగోలుదారులకు నగలను విక్రయించరాదని యూపీలోని వారణాసి జిల్లా నగల దుకాణదారుల సంఘం నిర్ణయించింది. ఇటీవల పలు జిల్లాల్లో బుర్ఖా, ముసుగులతో వచ్చిన చోరులు దుకాణాల్లో నగలను దోచుకోవడం, మోసాలకు పాల్పడటం వంటి ఘటనలు వెలుగు చూసిన నేపథ్యంలో ముందు జాగ్రత్తగా ఈ మేరకు నిషేధం విధించినట్లు యూపీ జువెల్లర్స్ అసోసియేషన్(యూపీజేఏ) వారణాసి జిల్లా అధ్యక్షుడు కమల్ సింగ్ చెప్పారు. 'ముఖాన్ని కప్పుకుని దుకాణానికి వచ్చే వినియోగదారులకు నగలను విక్రయించం. ముఖాన్ని కప్పుకుని వచ్చే వారు ఏదైనా నేరానికి పాల్పడితే, గుర్తించి పట్టుకోవడం కష్టమవుతోంది. అందుకే, మేం మాస్క్, బుర్ఖా, హెల్మెట్, ముసుగు ధరించి వచ్చే వారికి నగలను అమ్మబోమంటూ దుకాణాల వద్ద బోర్డులు ఏర్పాటు చేశాం. ఇదంతా మా భద్రత కోసం మాత్రమే. ఏ మతాన్ని ఉద్దేశించింది కాదు'అని అన్నారు. ఇకపై కొనుగోలుదారు ఎవరైనా దుకాణంలోకి ప్రవేశించేందుకు ముందుగా ముఖంపై ఉన్న ఆచ్ఛాదనాన్ని తప్పనిసరిగా తొలగించాకనే లోపలికి అడుగు పెట్టాల్సి ఉంటుందన్నారు. దీనివల్ల ఆ కొనుగోలుదారు గుర్తింపు సులభమవుతుందని చెప్పారు. ఇలాంటి నిషేధం యూపీలోని ఝాన్సీ తదితర జిల్లాల్లో ఇప్పటికే అమలవుతోందని యూపీజేఏ అధ్యక్షుడు సత్య నారాయణ్ సేథ్ చెప్పారు.

విజయనగర రాజుల రాజ లాంఛనం ఏది?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ చరిత్ర

విజయనగర సామ్రాజ్యం

ఆర్థిక వ్యవస్థ

భూమి పన్ను, వివిధ వృత్తి పన్నులు, సామంతులు చెల్లించిన కప్పాలు, శత్రు రాజ్యాల నుంచి దోపిడీ చేసిన సొమ్ము, రాజ ప్రతినిధులు చెల్లించే రాజాభరణాలు, బహుమతులు, విజయనగర సామ్రాజ్యానికి ప్రధాన ఆదాయ వనరులు. భూమిని నాలుగు రకాలుగా విభజించారు. మాగాణీ పొలాన్ని 'నీరాంబరం', మెట్ట పొలాన్ని 'కాడాంబరం'గా పేర్కొన్నారు. ఈ కాలంలో పన్నులు అధికంగా ఉండేవని న్యూనిజ్ పేర్కొన్నాడు.

పన్నుల స్వరూపం: పంట పొలం, సారం, దిగుబడుల ఆధారంగా పన్ను మదింపు చేసేవారు. సాధారణంగా ఫలసాయంలో ఆరో వంతును పన్నుగా వసూలు చేసేవారు. భూమిని 'కీసరపాటిగడ'తో కొలిచేవారు. ఆముక్తమాల్యద ప్రకారం రాజుకు లభించే ఆదాయాన్ని నాలుగు భాగాలుగా విభజించి ఖర్చు చేసేవారు. రాజు దానాలు, రాజు వ్యక్తిగత వ్యయం, గుర్రాల నిర్వహణ, దండయాత్రలు, దేశాభివృద్ధి, రక్షణకు ఆదాయాన్ని ఖర్చు చేసేవారు.

భూమి, వృత్తి, వివాహం, పారిశ్రామిక ఉత్పత్తులపై పన్నులుండేవి. ఒకే స్థలంలో అమ్మకానికి వచ్చే సరకులపై 'స్థలాదాయం' పన్ను, ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి తీసుకుపోయే వస్తువులపై 'మార్గాదాయం' పన్ను, ఇతర రాజ్యాలకు ఎగుమతి చేసే వస్తువులపై 'మామూలాదాయం' పన్ను, నేత మగ్గాలపై 'మగ్గరి' పన్ను ఉండేది. దూదిని ఏకి దారం తీసేవాళ్లు 'పంజుణి సిద్ధాయం' అనే పన్ను చెల్లించేవారు. విజయనగర రాజ్యంలో కొన్ని సీమల్లో పెళ్లి సుంకాలను రద్దు చేసిన మొదటి రాజు తుళువ వీరనరసింహుడు. శ్రీకృష్ణదేవరాయలు సామ్రాజ్యమంతటా వివాహ సుంకాలను రద్దు చేశారు. ఇంటిపై 'ఇల్లం', పశువులు మేసే పచ్చిక బయళ్లపై 'పుల్లం', అంగళ్లపై 'మడిగె' లేదా 'అడికాసు' పన్ను, స్థలంపై 'మన', తృణధాన్యాలు, కూరగాయలపై 'మల భ్రమ', కుల తగువుల ద్వారా 'సమయసుంకం' అనే పన్నులు వసూలు చేసేవారు. శ్రీకృష్ణదేవరాయలు వేయించిన కొండవీడు శాసనంలో వివిధ వస్తువులపై విధించిన పన్నుల వివరాలు ఉన్నాయి. వేశ్యలపై పన్ను విధించి దాంతో రక్షక భటులకు జీతాలు చెల్లించేవారని డొమింగోపయస్ అనే చరిత్రకారుడు పేర్కొన్నాడు. యాచక వృత్తి (బిచ్చగాళ్ల)పై పన్నును 'గణాచారి' పన్ను అని పిలిచేవారు. పుత్రులు లేని కుటుంబీకుల ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేది. కోటల నిర్వహణకు 'దుర్గనివర్తన', 'దుర్గదణ్నాయి' అనే పన్నులుండేవి. ఈ పన్నుల వివరాలను రాసేవారిని 'రాయలేఖకులు'గా పిలిచేవారు. వారి సేవలకుగాను రాజులు తగిన హోదా, గౌరవాలు ప్రసాదించారు. భూములు సర్వే చేయడానికి 20 అడుగుల పొడవున్న మానదండాన్ని ఉపయోగించేవారు. వివిధ ఉత్సవాలు, దేవాలయ నిర్మాణాలు, పూజా క్రతువులకు దానాలు, బహుమతులు ఇవ్వడం, వ్యవసాయ ఉత్పత్తుల పెరుగుదలకు అవసరమైన నీటి కాల్వలు, చెరువులు నిర్మించడం లాంటి మంచి పనులు చేసేవారు. సంగీత, సాహిత్య కృత్యాల్లో ప్రావీణ్యం ఉన్న వారిని సముచితంగా గౌరవించేవారు.

న్యాయవ్యవస్థ – శిక్షలు

చక్రవర్తే న్యాయ వ్యవస్థకు ఉన్నతాధికారి. అత్యున్నత న్యాయస్థానం రాజాస్థానం. న్యాయాధీశులను 'ప్రాడ్వివాకులు'గా పిలిచేవారు. సివిల్ నేరాలను ధనోద్భవ, క్రిమినల్ నేరాలను హింసోద్భవ అని పిలిచేవారు. కొన్ని నేరాలకు శిక్షలు కఠినంగా, క్రూరంగా ఉండేవని న్యూనిజ్ పేర్కొన్నాడు. చిన్న చిన్న దొంగతనాలకు పాల్పడేవారి కాలు, చెయ్యి నరికేసేవారు. పెద్ద దొంగతనాలకు గొంతు కింద కర్రగుచ్చి వేలాడదీసేవారు. రాజద్రోహం చేసిన వారికి శూలాలతో పొత్తికడుపులో గుచ్చడం లాంటి శిక్షలుండేవి. బ్రాహ్మణులకు మరణశిక్ష అమల్లో లేదు. కానీ కనుగుడ్లు తీయడం, గాడిదలపై ఊరేగించడం లాంటి శిక్షలుండేవి. అట్టడుగు కులాలవారు నేరాలు చేస్తే శిరోముండనం చేసేవారు. అపరాధులను ఏనుగులతో తొక్కించేవారు. అల్ప నేరాలకు పాల్పడిన వారి వీపులపై బండరాళ్లు ఎత్తించేవారు. కింది తీర్పులపై రాజువద్ద పునర్విమర్శ ఉండేది. సత్యప్రమాణం చేయించి శాస్త్రాలు చూసి న్యాయం నిర్ణయించేవారు. గ్రామచావడి, దేవాలయ ప్రాంగణం, ఊరి మధ్య రచ్చబండల వద్ద తీర్పులు చెప్పేవారు.

సామాజిక పరిస్థితులు

అల్లసాని పెద్దన మనుచరిత్ర, విదేశీ యాత్రికుల యాత్రాకథనాలు నాటి సామాజిక పరిస్థితులను వివరిస్తున్నాయి. సమాజంలో వర్ణ వ్యవస్థ, దానికి అనుగుణంగా అనేక కులాలు, ఉపకులాలు ఏర్పడ్డాయి. బ్రాహ్మణాధిక్యత ఉండేది. యజ్ఞాలు, యాగాలు, దానాలు, క్రతువులు విరివిగా చేసేవారు. కవి పండిత సభలు జరిగేవి. యుద్ధాల్లో క్షత్రియులు, వాణిజ్యంలో వైశ్యులు పేరు పొందారు. శూద్రులను తక్కువ కులంగా భావించేవారు. శ్రమశక్తి అంతా వీరిదే. గ్రామాల్లో కుల ప్రాతిపదికన ప్రజలు వేర్వేరుగా నివసించేవారు. మాలలు, మాదిగలను గ్రామాలకు దూరంగా ఉంచేవారు. పాదరక్షలు, చాంతాళ్లు నేయడం, తోలుసంచులు తయారు చేయడం వీరి వృత్తి. విప్రవినోదులు వివిధ వేషాలతో ప్రజలను ఆహ్లాదపరిచేవారు. దేవదాసీలు, వేశ్యావ్యవస్థ, సతీ సహగమనం, ఆత్మార్పణలు, జంతుబలులు లాంటి దురాచారాలు ఉండేవని న్యూనిజ్ పేర్కొన్నాడు. రాజులు విలాసమైన జీవితం గడిపేవారు. రాజ ప్రసాదానికి ఆనుకొని 72 కార్యాలయాలు (నియోగాలు) ఉండేవి. యుక్తవయసులో ఉన్న స్త్రీలను రాజుకు రక్షక భటులుగా కూడా నియమించేవారు. కన్యలను ఇతర దేశాల నుంచి కూడా దిగుమతి చేసుకునేవారు. సమాజంలో భోగ స్త్రీలకు గౌరవం ఉండేది. వారు సంగీతం, నాట్యంలో నిష్ణాతులని పయస్ పేర్కొన్నాడు. వివాహాలు ఎనిమిది విధాలుగా జరిగేవి. కట్నాలు, కానుకలుండేవి. పురాణాలు, ఇతిహాసాలు యక్షగానాలు సామాన్య ప్రజల్లో ప్రాచుర్యం పొందాయి. శరన్నవ రాత్రులు పదిరోజుల పాటు వైభవంగా జరిగేవి. తొలి విజయనగర రాజులు శైవభక్తులు. తర్వాత రాజులు వైష్ణవ మతాన్ని ఆదరించారు. సంస్కృత నాటకాలు, తెలుగు, కన్నడ యక్షగానాలు, బొమ్మలాటలు, కోడి, గొర్రెపోతు పందేలు నాటి ముఖ్యమైన వినోదాలు. విజయనగర రాజుల కులదైవం విరూపాక్షస్వామి. వీరి రాజ లాంఛనం వరాహం.

శ్రీకృష్ణదేవరాయలు విద్యాగోష్ఠులు జరిపే సభాభవనం పేరు 'భువన విజయం'. ఆయన నివసించే మందిరం 'మలయకూటం'. సాహిత్య సదస్సులో అష్టదిగ్గజాలు విద్వత్తు ప్రదర్శించేవారు. విజయనగరం అత్యంత జన సాంద్రత ఉన్న నగరం. వర్తక వ్యాపారాలకు ప్రధాన కేంద్రం. చైనా నుంచి పట్టు వస్త్రాలు దిగుమతి అయ్యేవని పోర్చుగీసు యాత్రికుడు బార్బోసా పేర్కొన్నాడు. కర్పూరం, చందనం, మిరియాలు, ఏలకులు లాంటి సుగంధ ద్రవ్యాలకు మలబారు తీరం ప్రసిద్ధి చెందింది. గోవా రేవు ద్వారా అరేబియా గుర్రాలు దిగుమతి అయ్యేవి. రాట్నాలపై నూలు వడికేవారు. సాలివారిలో సాలి,పద్మశాలి,పట్టుశాలి,ఆగశాలి లాంటి శాఖలుండేవి.అనంతపురంలోని'వజ్రకరూర్' వజ్రాలకు ప్రసిద్ధి చెందింది. వస్త్రాలకు నీలి, మంజిష్ఠ, కరక్కాయి, ఇంగిలికం లాంటి రంగులు అద్దేవారు. కంసాలి, కమ్మరి, కుమ్మరి తదితరులు కులవృత్తులపై జీవించేవారు.

సంఘంలో వరహాలు, మాడలు, ఫణాలు, ప్రతాపులు (బంగారు నాణేలు), చిన్నము, తార్ లేదా తారం (వెండి నాణేలు), జితల్ (రాగి నాణేలు) రూపంలో డబ్బు చెలామణి అయ్యేది. ధనాన్ని భూమిలోపల బిందెలలో దాచి పెట్టేవారు. ధాన్యాన్ని సోల, తూము, మానికల్లో కొలిచేవారు. ఈ కాలంలో అందగత్తెల వ్యాపారం కూడా జరిగేది. వీరిని 'చంద్రవణామణులు' అని పిలిచేవారు. వీరిని విదేశాల నుంచి దిగుమతి చేసుకునేవారు. ప్రజలకు జాతరలు, అలంకరణపై మోజు ఎక్కువ.

బ్రాహ్మణులకు దానంగా ఇచ్చిన గ్రామాలను 'బ్రహ్మదేవ గ్రామాలు'గా పిలిచేవారు. వీటిపై పన్ను మినహాయింపు ఉండేది. రాజోద్యోగులు, పండితులు, కవులు, శాస్త్రవేత్తలకు ఇచ్చిన గ్రామాలను 'ఉంబళి గ్రామాలు'గా పిలిచేవారు. నిత్య పూజా పునస్కారాలు, ఉత్సవాల నిర్వహణకు పూర్తిగా పన్నులు మినహాయించి ఇచ్చిన గ్రామాలను 'దేవాదాయ గ్రామాలు'గా గుర్తించేవారు. శైవ, వైష్ణవ మతాధిపతులకు దానమిచ్చిన గ్రామాలను 'మఠాపుర గ్రామాలు' అని పిలిచేవారు. రాజగ్రామాలను 'భండారవాడ' గ్రామాలని పిలిచేవారు.

సాహిత్యం – కళలు

ఈ యుగంలో తెలుగు, కన్నడ, తమిళ, సంస్కృత భాషల్లో సాహిత్యం వికసించింది. కుమార కంపన భార్య గంగాదేవి సంస్కృతంలో 'మధురా విజయం' రచించింది. తిరుమలాంబిక 'వరదాంబిక పరిణయం', రామభద్రాంబిక 'రఘునాథాభ్యుదయం', రాజనాథ డిండిముడు 'సాళువాభ్యుదయం', రెండో దేవరాయలు బ్రహ్మసూత్రాలపై వ్యాఖ్యానం, శ్రీకృష్ణదేవరాయలు 'జాంబవతీ పరిణయం', 'ఉషా పరిణయం', 'మదాలస చరిత్ర', 'ఆముక్తమాల్యద' గ్రంథాలు రచించారు. విద్యారణ్యుడు 'సంగీతసారం', బండారు లక్ష్మీనారాయణ 'సంగీత సూర్యోదయం', నారాయణ తీర్థులు 'కృష్ణ లీలాతరంగిణి' రచించారు.

బహమనీ సుల్తానులు

ఢిల్లీ సుల్తాన్ మహ్మద్ బిన్ తుగ్లక్‌పై తిరుగుబాటు చేసి, దక్కన్‌లో బహమనీ అమీర్లు క్రీ.శ. 13వ శతాబ్దంలో స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు. పద్నాలుగు మంది బహమనీ సుల్తాన్లు సుమారు 175 ఏళ్లు దక్కన్‌ను పాలించారు. విజయనగర రాజులు వీరికి సమకాలీకులు. క్రీ.శ. 1347లో దౌలతాబాద్ కేంద్రంగా హసన్ గంగూ అనే అబుల్ ముజాఫర్ సుల్తాన్, అల్లా ఉద్దీన్ హసన్ మహ్మద్‌షా బహమనీ పేరుతో సింహాసనాన్ని అధిష్ఠించి బహమనీ రాజ్యాన్ని స్థాపించాడు. ఇతడినే అల్లా ఉద్దీన్ బహమనీషా అని కూడా పిలుస్తారు. గుల్బర్గా ఇతడి రాజధాని. ఇతడు తన రాజ్యాన్ని బీరార్ నుంచి కృష్ణానది దక్షిణ ప్రాంతం వరకు, తూర్పు దిశలో వరంగల్, తెలంగాణా ప్రాంతాలు, పశ్చిమ తీరంలో గోవా, దభోల్ ఓడరేవు ప్రాంతాల వరకు విస్తరించాడు. ఇతడికి 'సికిందర్ ఇసానీ' అనే బిరుదు ఉంది. అంటే రెండో అలెగ్జాండర్ అని అర్థం. ఇతడు రాజధాని గుల్బర్గాను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాడు. రాజ్యాన్ని గుల్బర్గా, దౌలతాబాద్, బీదర్, బీరార్ అనే నాలుగు తరాఫ్‌లు(రాష్ట్రాలు)గా విభజించి తరాఫ్‌దార్ల (గవర్నర్లు)ను నియమించాడు. అల్లా ఉద్దీన్ బహమనీ షా మలేరియా జ్వరంతో 1358లో మరణించాడు. ఈ వివరాలు బుర్హన్ – ఎ – మసీర్ గ్రంథం ద్వారా తెలుస్తున్నాయి.

మహ్మద్‌షా (1358–1377)

ఇతడు అల్లా ఉద్దీన్ బహమనీషా పెద్ద కుమారుడు. దక్షిణ హిందూ పాలకులైన ముసునూరి నాయకులు, విజయనగర రాజులతో నిరంతరం యుద్ధాలు చేశాడు. విజయనగర సంగమ వంశ రాజు మొదటి బుక్కరాయలతో ముద్గల్ కోట కోసం యుద్ధం చేశాడు. వరంగల్ కాటయ నాయకునిపై దాడి చేశాడు. మహ్మద్ షా తన రాజ్యంలో శాంతి భద్రతలు కాపాడాడు. ఎనిమిది మంది మంత్రులున్న సభ ద్వారా పరిపాలన నిర్వహించేవాడు. షేక్ ఉల్ మషాయు జైనుద్దీన్, ఐసుద్దీన్ లాంటి పండితులు ఉండటం వల్ల ఇతడి ఆస్థానం పండిత కేంద్రంగా ఉండేదని 'బహమనీస్ ఆఫ్ దక్కన్' గ్రంథంలో వివరించారు.

రెండో మహ్మద్‌షా (1377–97)

రెండో మహ్మద్‌షా శాంతి కాముకుడిగా పేరు పొందాడు. విద్యాగోష్ఠులు, విద్వాంసులతో ఎక్కువ కాలం గడిపేవాడు. ప్రసిద్ధ పారశీక కవి హాఫీజ్‌ను తన ఆస్థానానికి ఆహ్వానించాడు. హాఫీజ్‌ను ప్రజలు రెండో అరిస్టాటిల్ (గ్రీకు తత్వవేత్త)గా కీర్తించారు. ఇతడి కాలంలోనే రెండో హరిహరరాయలు అంతర్వేది ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నాడు. అనేక మసీదులు, పేదల వసతి గృహాలు, పాఠశాలలను రెండో మహ్మద్‌షా నిర్మించాడు. గుల్బర్గా, బీదర్, ఎలిచ్‌పూర్, దౌలతాబాద్‌లో అనాథలకు ఉచిత పాఠశాలలు నిర్మించాడు.

బహమనీ రాజ్యంలో 1387–97 ప్రాంతంలో తీవ్ర క్షామం సంభవించింది. పదివేల ఎద్దులను ఉపయోగించి, మాళ్వా, గుజరాత్ నుంచి ఆహార ధాన్యాలను తెప్పించి తక్కువ ధరలకు అమ్మించాడు. కానీ ఈ పథకాలన్నీ మహ్మదీయులకు మాత్రమే పరిమితమైనట్లు తెలుస్తోంది.

'ఆమె కడవతో వడి వడి అడుగులతో గడప దాటింది'

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

తెలుగు

అలంకారాలు

డీఈఈసెట్ పరీక్షలో అలంకారాలపై తప్పనిసరిగా ప్రశ్నలు వస్తాయి. అందువల్ల అభ్యర్థులు శబ్దాలంకారాలైన వృత్త్యనుప్రాసం, ఛేకానుప్రాసం, లాటానుప్రాసం, అంత్యాను ప్రాసం, యమకం, ముక్తపదగ్రస్థం లాంటి వాటి గురించి తెలుసు కోవాలి. అర్థాలంకా రాలైన ఉపమ, ఉత్ప్రేక్ష, రూపకం, అతిశయోక్తి, శ్లేష, దృష్టాంతం, అర్థాంతరన్యాసం, స్వభావోక్తి, సమాసోక్తి తదితరాలను చదవాలి.

శబ్దాలంకారాలు

శబ్ద వైచిత్రీ రమణీయత వల్ల కావ్యానికి సౌందర్యాన్ని చేకూర్చేవి శబ్దాలంకారాలు. ఇవి శ్రవణ లాలిత్యంతో పాఠకులకు ఆహ్లాదం కలిగిస్తాయి.

1. **వృత్త్యనుప్రాసం:** ఒకే వర్ణం లేదా రెండు, మూడు వర్ణాలు పునరుక్తాలై ఆహ్లాదం కలిగిస్తే అది వృత్త్యనుప్రాసం.

ఉదా: చిట్ట పట్ట చినుకులు పట్ట పట్ట మని
పడుతున్న వేళ...

పై ఉదాహరణలో 'ట' కారం అనేకసార్లు ఆవృతమైంది. కాబట్టి ఇది వృత్త్యనుప్రాసం.

2. **ఛేకానుప్రాసం:** అర్థ భేదంతో రెండేసి హల్లులను వ్యవధానం లేకుండా ప్రయోగిస్తే దాన్ని ఛేకానుప్రాసం అంటారు.

ఉదా: అనాథ నాథ! నీకు వంద వందనాలు

'నాథ, వంద' అనే హల్లుల జంటలను అర్థ భేదంతో ప్రయోగించారు. అందువల్ల ఇది ఛేకానుప్రాసం.

3. **లాటానుప్రాసం:** తాత్పర్య భేదంతో కూడిన రెండేసి హల్లులను వెంటవెంటనే ప్రయోగిస్తే దాన్ని లాటానుప్రాసం అంటారు.

ఉదా: కమలాక్షు నర్చించు కరములు కరములు పై ఉదాహరణలో 'కరములు' పదాన్ని తాత్పర్య భేదంతో ప్రయోగించారు. అందువల్ల ఇది లాటానుప్రాసం.

4. **అంత్యానుప్రాసం:** ఒక పదం లేదా పాదం లేదా వాక్యం చివరన ఒకే అక్షరం లేదా వర్ణాల సమూహం వస్తే దాన్ని 'అంత్యానుప్రాసం' అంటారు.

ఉదా: కొందరికి రెండు కాళ్లు
రిక్షావాళ్లకి మూడు కాళ్లు
ఉన్నవాళ్లకి నాలుగు కాళ్లు

ప్రతి పాదం చివరన 'కాళ్లు' పదం ఆవృతమైంది. కాబట్టి ఇది అంత్యానుప్రాసం.

5. **యమకం:** సమానమైన స్వర సహితాలైన వ్యంజనాలు అర్థభేదంతో అవ్యవహితంగా పునరుక్తాలైతే దాన్ని 'యమకం' అంటారు.

ఉదా: 'మన సుభద్ర మనసు భద్రమయ్యె'

సుభద్ర అనే పదం అర్థ భేదంతో వచ్చింది. కాబట్టి ఇది యమకం.

6. **ముక్తపదగ్రస్థం:** ఒకే పద్య పాదంలో లేదా వాక్యంలో చివరన వాడిన పదాన్ని రెండో పాదంలో మొదటిపదంగా ఉపయోగిస్తే దాన్ని 'ముక్తపదగ్రస్థం' అంటారు. ముక్తపదగ్రస్థం అంటే 'విడిచిన పదాన్ని గ్రహించడం' అని అర్థం.

ఉదా: మన వేటికి నూతనమా
తనమానిని ప్రేమఁదనకుఁ దక్కితినసుమా

మొదటి పాదంలో చివరి పదం 'తనమా' అనేది రెండో పాదంలో మొదటి పదంగా వచ్చింది. అందువల్ల ఇది ముక్తపదగ్రస్థం.

అర్థాలంకారాలు

అర్థ సౌందర్యంతో కావ్యశోభను ఇనుమడించేవి అర్థాలంకారాలు. ఇవి అర్థ ప్రధాన మైనవి.

1. **ఉపమాలంకారం:** ఉపమాన ఉపమే యాలకు మనోహరమైన సాదృశ్యాన్ని వర్ణిస్తే అది ఉపమాలంకారం. ఇందులో ఉపమేయం (ప్రస్తుతం), ఉపమానం (అప్రస్తుతం), సమానధర్మం (ఉపమాన ఉపమేయాల్లో సమానంగా ఉండేది) ఉంటాయి. ఉపమావాచకం ఉపమేయ, ఉపమానాలకు, సమన్వయాన్ని సూచిస్తుంది. వలెన్, పోలెన్, ఎంతయున్, కైవడి, భంగి లాంటివి ఉపమావాచకాలు. పైన పేర్కొన్న అన్ని అంశాలుంటే దాన్ని 'పూర్ణోపమాలంకారం' అంటారు. ఏదైనా ఒక అంశం లోపిస్తే దాన్ని 'లుప్తోపమాలంకారం' అంటారు.

ఉదా: 'ఓ కృష్ణా! నీ కీర్తి ఆకాశగంగలో హంస వలె మునుగుతూ ఉంది'.

పై ఉదాహరణలో 'కీర్తి' ఉపమేయం, 'హంస' ఉపమానం, 'మునుగుతూ ఉండటం' సమానధర్మం, 'వలె' ఉపమావాచకం. అన్ని అంశాలు ఉన్నాయి కాబట్టి ఇది పూర్ణోపమాలంకారం.

2. **ఉత్ప్రేక్షాలంకారం:** జాతి, గుణ, ధర్మ సామ్యంతో ఉపమేయాన్ని ఉపమానంగా ఊహిస్తే అది ఉత్ప్రేక్షాలంకారం. తలంచె దన్, ఎంచెదన్, భావించెదన్, అనన్ మొదలైనవి ఉత్ప్రేక్ష వాచకాలు.

ఉదా: 'ఈ చీకటిని చక్రవాక విరహాగ్ని నుంచి పుట్టిన ధూమమో అని తలంతును'

ఉపమేయమైన 'చీకటి'ని ఉపమానమైన 'ధూమం'గా ఊహించడం వల్ల ఇది ఉత్ప్రేక్ష అలంకారం.

3. **రూపకాలంకారం:** ఉపమేయంలో ఉప మాన ధర్మాన్ని ఆరోపించి వర్ణించినా లేదా ఉపమేయ ఉపమానాలకు భేదం లేనట్లు వర్ణించి చెప్పినా అది రూపకాలంకారం.

ఉదా: 'లతాలలనలు రాజుపై కుసుమాక్షతలు చల్లిరి'. ఇందులో ఉపమేయమైన లత లలో ఉపమానమైన లలనల ధర్మాన్ని ఆరోపించారు. ఉపమేయమైన కుసు మాల్లో ఉపమానమైన అక్షతల ధర్మాన్ని ఆరోపించారు. అందువల్ల ఇది రూపక అలంకారం.

4. **అతిశయోక్తి అలంకారం:** లోకస్థితిని మించి అతిశయించి వర్ణిస్తే అది అతిశయోక్తి అలంకారం. ఇందులో గోరంతను కొండత చేసి వర్ణిస్తారు.

ఉదా: 'దేవాలయ గోపుర శిఖరాలు ఆకాశాన్ని తాకుతున్నాయి'. గోపుర శిఖరం మిక్కిలి ఎత్తైందనే విషయాన్ని అతిశయించి చెప్పడం వల్ల ఇది అతిశయోక్తి అలంకారం.

5. **అర్థాంతరన్యాసాలంకారం:** సామాన్యాన్ని విశేషంతో లేదా విశేషాన్ని సామాన్యంతో సమర్థించి చెబితే అది అర్థాంతర న్యాసాలంకారం.

ఉదా: 'హనుమంతుడు సముద్రాన్ని లంఘించాడు. మహాత్ములకు సాధ్యం కానిది లేదు గదా!'

ఇందులో హనుమంతుడు సముద్రాన్ని దాటడం విశేష విషయం. దీన్ని 'మహాత్ములకు సాధ్యం కానిది లేదు గదా!' అనే సామాన్య విషయంతో సమర్థించారు. కాబట్టి ఇది అర్థాంతరన్యాసాలంకారం.

6. **స్వభావోక్తి అలంకారం:** జాతి, గుణ క్రియాదుల స్వభావాలను ఉన్నవి ఉన్నట్లు సహజసిద్ధంగా, మనోహరంగా వర్ణించి చెబితే అది 'స్వభావోక్తి' అలంకారం.

ఉదా: 'ఆ ఉద్యానవనంలో లేళ్లు చెవులు రిక్కించి చంచల నేత్రాలతో.. అటూ, ఇటూ గంతులేస్తున్నాయి'. ఇందులో లేళ్ల స్థితిని ఉన్నది ఉన్నట్లు సహజంగా వర్ణించారు. అందువల్ల ఇది స్వభావోక్తి అలంకారం.

7. **దృష్టాంతాలంకారం:** ఉపమాన ఉపమేయాల్లో ఉన్న భిన్న ధర్మాలను 'బింబ ప్రతిబింబ భావం'తో వర్ణిస్తే అది దృష్టాంత అలంకారం.

ఉదా: ఓ రాజా! నీవే కీర్తిమంతుడవు
చంద్రుడే కాంతిమంతుడు

ఇందులో కీర్తిమత్వ కాంతిమత్వాలు భిన్న ధర్మాలైనా వాటి బింబ ప్రతిబింబ భావాలు వర్ణించారు. కాబట్టి ఇది దృష్టాంతాలంకారం.

8. **శ్లేషాలంకారం:** ఒక వాక్యంలో అనేక అర్థాలు వచ్చేట్లు పదాలను కూర్చడాన్ని శ్లేషాలంకారం అంటారు.

ఉదా: 'రాజు కువలయానందకరుడు'. ఇందులో 'రాజు' శబ్దానికి పాలకుడు, చంద్రుడు అనే అర్థాలున్నాయి. కువలయం అంటే భూమి, కలువ పువ్వు అనే అర్థాలున్నాయి. 'రాజు భూప్రజలకు పాలనతో ఆనందం కలిగించేవాడు' అని ఒక అర్థం, చంద్రుడు కలువలను వికసింపజేసి ఆనందాన్ని కలిగిస్తాడని మరో అర్థం వచ్చినందు వల్ల ఇది శ్లేషాలంకారం.

9. **సమాసోక్తి అలంకారం:** ప్రస్తుత వర్ణనతో అప్రస్తుత విషయం స్ఫురిస్తే అది సమాసోక్తి అలంకారం.

ఉదా: 'చంద్రుడు రక్తుడై ఐంద్రీముఖాన్ని ముద్దాడుచున్నాడు'. ప్రస్తుత వర్ణన వల్ల పరాకాంతాచుంబనాభిలాషుడైన కాము కుడు స్ఫురిస్తున్నందు వల్ల ఇది సమాసోక్తి అలంకారం.

మాదిరి ప్రశ్నలు

1. 'కుముదినీ రాగరసబద్ధ గుళికయనగ చంద్రుడుదయించె కాంతిని స్తంద్రుడగుచు' వాక్యంలోని అలంకారం ఏది?
   1) ఉపమాలంకారం
   2) ఉత్ప్రేక్ష అలంకారం
   3) రూపకాలంకారం 4) అతిశయోక్తి
2. 'ఆ తోరణం శత్రువులతో రణానికి కారణమైంది' వాక్యంలోని అలంకారం ఏది?
   1) లాటానుప్రాసం 2) ఛేకానుప్రాసం
   3) యమకం 4) వృత్త్యనుప్రాసం
3. ఉపమాన ఉపమేయాలకు చక్కని సాదృశ్యాన్ని చెబితే అది ఏ అలంకారం?
   1) ఉపమా 2) ఉత్ప్రేక్ష
   3) స్వభావోక్తి 4) సమాసోక్తి
4. అర్థభేదం లేకుండా తాత్పర్య భేదంతో కూడిన రెండు హల్లుల జంటలు వెంట వెంటనే ప్రయోగిస్తే అది ఏ అలంకారం?
   1) వృత్త్యనుప్రాసం 2) ముక్తపదగ్రస్థం
   3) ఛేకానుప్రాసం 4) లాటానుప్రాసం
5. 'సుదతీ నూతనమదనా
   మదనా గతురంగపూర్ణ మణిమయసదనా!' లో ఉన్న అలంకారం ఏది?
   1) యమకం 2) ముక్తపదగ్రస్థం
   3) లాటానుప్రాసం 4) అంత్యానుప్రాసం
6. 'రంగధరాతిభంగ ఖగరాజతురంగ విపత్వరం పరోత్తుంగ' పద్య పాదంలో ఉన్న అలంకారం ఏది?
   1) ఛేకానుప్రాసం 2) వృత్త్యనుప్రాసం
   3) యమకం 4) అంత్యానుప్రాసం
7. 'చుక్కలు తలపూవులుగా
   అక్కజముగమేనుపెంచి యంబరవీథిన్' పద్య పాదాల్లో ఉన్న అలంకారం ఏది?
   1) స్వభావోక్తి 2) అర్థాంతరన్యాసం
   3) అతిశయోక్తి 4) ఉత్ప్రేక్ష
8. 'హరిభజియించు హస్తములు హస్తములు' వాక్యంలోని అలంకారం ఏది?
   1) ఛేకానుప్రాసం 2) లాటానుప్రాసం
   3) వృత్త్యనుప్రాసం 4) యమకం
9. 'మిమ్ము మాధవుడు రక్షించుగాక!' వాక్యం లో ఉన్న అలంకారం ఏది?
   1) అర్థాంతరన్యాసం 2) స్వభావోక్తి
   3) సమాసోక్తి 4) శ్లేష
10. ప్రస్తుత వర్ణనతో అప్రస్తుత విషయం స్ఫురిస్తే అది ఏ అలంకారం?
    1) సమాసోక్తి 2) అప్రస్తుత ప్రశంస
    3) రూపకం 4) ఉపమా
11. 'శివాజీ కల్యాణిదుర్గాన్ని జయించాడు వీరులకు సాధ్యంకానిది లేదు కదా!' వాక్యాల్లో ఉన్న అలంకారం ఏది?
    1) అతిశయోక్తి 2) అర్థాంతరన్యాసం
    3) సమాసోక్తి 4) స్వభావోక్తి
12. 'పగయ కలిగెనేని పాము న్న యింటిలో ఉన్నయట్లు కాక యూఅడిల్లి ఉండునెట్లు చిత్తము?' – పాదాల్లో ఉన్న అలంకారం?
    1) ఉత్ప్రేక్ష 2) రూపకం
    3) ఉపమా 4) అతిశయోక్తి
13. 'ఆమె కడవతో వడి వడి అడుగులతో గడప దాటింది' వాక్యంలో ఉన్న అలంకారం?
    1) వృత్త్యనుప్రాసం 2) ఛేకానుప్రాసం
    3) లాటానుప్రాసం 4) యమకం
14. 'మానవ జీవితం సుకుమారమైంది' వాక్యంలో ఉన్న అలంకారం ఏది?
    1) స్వభావోక్తి 2) శ్లేష
    3) సమాసోక్తి 4) ఉత్ప్రేక్ష
15. 'ఆ రాజు సాక్షాత్తు ఈశ్వరుడే' – ఈ వాక్యంలో ఉన్న అలంకారం ఏది?
    1) అనన్వయం 2) రూపకం
    3) ఉత్ప్రేక్ష 4) అతిశయోక్తి

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 4
5) 2	6) 2	7) 3	8) 2
9) 4	10) 1	11) 2	12) 3
13) 1	14) 2	15) 2	

విద్య, ఉద్యోగ సమాచారం

డిజిటల్ ఇండియా కార్పొరేషన్‌లో గ్రాఫిక్ డిజైనర్ పోస్టులు

ఢిల్లీలోని డిజిటల్ ఇండియా కార్పొరేషన్‌లో తాత్కాలిక ప్రాతిపదికన గ్రాఫిక్ డిజైనర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 02.
» **అర్హత:** సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 21.01.2026
» **వెబ్‌సైట్:** https://dic.gov.in

హెచ్ఎల్ఎల్ లైఫ్‌కేర్ లిమిటెడ్‌లో 11 అప్రెంటిస్‌లు

హెచ్ఎల్ఎల్ లైఫ్‌కేర్ లిమిటెడ్ ఒప్పంద ప్రాతిపదికన ఎంబీఏ, గ్రాడ్యుయేట్, ఐటీఐ ట్రైనీ అప్రెంటిస్‌ల ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 11.
» **ఖాళీల వివరాలు:** ఎంబీఏ ట్రైనీ అప్రెంటిస్–01, గ్రాడ్యుయేట్ ట్రైనీ–05, ఐటీఐ ట్రైనీ–05.
» **అర్హత:** సంబంధిత విభాగం/ట్రేడుల్లో ఎంబీఏ, బీఎస్సీ, ఐటీఐ ఉత్తీర్ణులవ్వాలి.
» **స్టైపెండ్:** నెలకు ఎంబీఏ ట్రైనీలకు మొదటి ఏడాది రూ.11,500, రెండో ఏడాది రూ.13,000, మూడో ఏడాది రూ.15,000, గ్రాడ్యుయేట్ ట్రైనీలకు మొదటి ఏడాది రూ.10,000, రెండో ఏడాది రూ.11,000, మూడో ఏడాది రూ.12,500, ఐటీఐ ట్రైనీలకు మొదటి ఏడాది రూ.9,500, రెండో ఏడాది రూ.10,500, మూడో ఏడాది రూ.12,000.
» **దరఖాస్తు విధానం:** జనరల్ మేనేజర్ ఆపరేషన్స్ అండ్ యూనిట్ చీఫ్, హెచ్ఎల్ఎల్ లైఫ్ కేర్ లిమిటెడ్, కర్ణాటక.
» **దరఖాస్తులకు చివరితేది:** 23.01.2026.
» **వెబ్‌సైట్:** www.lifecarehll.com

హెచ్ఓసీఎల్, కేరళలో 40 అప్రెంటిస్‌లు

కేరళలోని హిందూస్థాన్ ఆర్గానిక్ కెమికల్స్ లిమిటెడ్(హెచ్ఓసీఎల్) గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్‌ల ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. » **మొత్తం ఖాళీల సంఖ్య:** 40.
» **ఖాళీల వివరాలు:** గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌లు –08, టెక్నీషియన్ అప్రెంటిస్‌లు–32.
» **విభాగాలు:** ఫైర్ అండ్ సేఫ్టీ, మెకానికల్, సివిల్, కెమికల్, కమర్షియల్ ప్రాక్టీస్, ఎలక్ట్రికల్, మెకానికల్.
» **అర్హత:** సంబంధిత ఇంజనీరింగ్ విభాగల్లో డిప్లొమా, డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. **వయసు:** 01.01.2026 నాటికి 18 ఏళ్లు నిండి ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, రాతపరీక్ష/స్కిల్ టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేది:** 08.01.2026
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:**20.01.2026
» **వెబ్‌సైట్:** www.hoclindia.com

నాలుగు గదుల గుండె ఉండే సరీసృపం?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

బయాలజీ

మాదిరి ప్రశ్నలు

1. 'కెరటో మలేసియా' వ్యాధి ఏ విటమిన్ లోపం వల్ల వస్తుంది?
   1) రెటినాల్
   2) నియాసిన్
   3) బయోటిన్
   4) ఆస్కార్బిక్ ఆమ్లం
2. కిందివాటిలో కొవ్వులో కరగని విటమిన్ ఏది?
   1) D 2) E 3) B 4) K
3. కిందివాటిలో స్వేచ్ఛాయుత రక్తప్రసరణ ఉండే జీవి ఏది?
   1) వానపాము
   2) చేప
   3) కప్ప
   4) బొద్దింక
4. లెగ్యుమినేసి మొక్క, రైజోబియం బ్యాక్టీరియాల మధ్య సంబంధం?
   1) పరాన్న జీవత్వం
   2) సహజీవనం
   3) పరభక్షకం
   4) కమెన్సాలిజం
5. కిందివాటిలో ప్రత్యక్ష స్పర్శ వల్ల సంక్ర మించని వ్యాధి ఏది?
   1) క్షయ 2) డిఫ్తీరియా
   3) ధనుర్వాతం 4) గజ్జి
6. 'రెనిన్' ఎంజైమ్ చేసే పని ఏమిటి?
   1) కొవ్వులను కొవ్వు ఆమ్లాలుగా మార్చడం
   2) అమైనో ఆమ్లాలను ప్రోటీన్లుగా మార్చడం
   3) పిండి పదార్థాలను మాల్టోజ్‌గా మార్చడం
   4) పాలను పెరుగుగా మార్చడం
7. అయోడిన్ లోపం వల్ల సంక్రమించే వ్యాధి?
   1) రక్తహీనత
   2) క్వాషియోర్కర్
   3) థైరాయిడ్ వాపు
   4) మెరాస్మస్
8. జలగ ఏ రకమైన జీవి?
   1) పూతికాహార జీవి
   2) అంతర పరాన్న జీవి
   3) స్వయం పోషక జీవి
   4) బాహ్య పరాన్న జీవి
9. నాలుగు గదుల గుండె ఉండే సరీసృపం ఏది?
   1) బల్లి
   2) కప్ప
   3) మొసలి
   4) నాగుపాము
10. ప్రౌఢ మానవుని దంతాల్లో కుంతకాల సంఖ్య ఎంత?
    1) 8 2) 4 3) 12 4) 2
11. కిందివాటిలో వేరు మొగ్గలు కలిగిన మొక్క?
    1) చేమంతి 2) కరివేపాకు
    3) రణపాల 4) గులాబీ
12. చెరకు పంటకు సాధారణంగా వచ్చే తెగులు ఏది?
    1) తిక్కా తెగులు
    2) ఎండు తెగులు
    3) ఎర్రకుళ్లు తెగులు
    4) అగ్గి తెగులు
13. 'అంగోరా' జాతి కిందివాటిలో దేనికి సంబంధించింది?
    1) మేక 2) గొర్రె 3) గేదె 4) ఎద్దు
14. డి.డి.టి. అనేది ఒక ...?
    1) క్రిమిసంహారిణి 2) శిలీంధ్రనాశిని
    3) వైరస్ నాశిని 4) పైవన్నీ
15. కప్ప టాడ్‌పోల్ లార్వా శ్వాసేంద్రియం ఏది?
    1) చర్మం
    2) ఊపిరితిత్తులు
    3) మొప్పలు
    4) వాయునాళాలు
16. కిరణజన్య సంయోగక్రియను సూచించే సరైన సమీకరణం ఏది?
    1) $12CO_2 + 12H_2O \rightarrow C_6H_{12}O_6 + 6O_2 + 6H_2O$
    2) $6CO_2 + 6H_2O \rightarrow C_6H_{12}O_6 + 6O_2 + 6H_2O$
    3) $6CO_2 + 12H_2O \rightarrow C_6H_{12}O_6 + 6O_2 + 6H_2O$
    4) $12CO_2 + 6H_2O \rightarrow C_6H_{12}O_6 + 6O_2 + 9H_2O$
17. 'కేంపర్' ఏ మొక్క నుంచి లభిస్తుంది?
    1) నల్లమందు మొక్క
    2) నక్స్‌వామిక
    3) ఆసిమమ్ సాంక్టమ్
    4) సింకోనా అఫిసినాలిస్
18. నిమ్మ, ఉసిరి, జామకాయలు తినటం వల్ల ఏ వ్యాధి రాదు?
    1) రికెట్స్
    2) రేచీకటి
    3) బెరిబెరి
    4) స్కర్వీ
19. నిల్వ చేసే ప్రక్రియలో క్యూరింగ్ అంటే ఏమిటి?
    1) ఈస్ట్‌ను ఉపయోగించి ఆల్కహాల్ తయారు చేయడం
    2) పాలను పెరుగుగా మార్చి నిల్వ చేయడం
    3) పాలను వేడి చేసి మీగడను వేరు చేయడం
    4) కాటేజ్ జున్నును కొన్ని పద్ధతుల ద్వారా మార్చడం
20. కిరణజన్య సంయోగక్రియ జరిగిందని తెలుసుకోవడానికి చేసే పరీక్ష ఏది?
    1) KOH పరీక్ష
    2) గ్లిజరిన్ పరీక్ష
    3) అయోడిన్ పరీక్ష
    4) లైట్‌స్క్రీన్ పరీక్ష
21. కిందివాటిలో నిజ ఫలం కానిది ఏది?
    1) మామిడి 2) ఆపిల్
    3) నిమ్మ 4) జామ
22. బంగాళాదుంపలో ఏ భాగాన్ని ఉపయోగించి పంట సాగు చేస్తారు?
    1) పత్రాలు 2) విత్తనాలు
    3) కన్నులు 4) పొరలు
23. చింతకాయ విత్తనాన్ని పగులగొడితే రెండు భాగాలవుతాయి. అవి ఏమిటి?
    1) అండాలు
    2) స్త్రీ బీజకణాలు
    3) బీజదళాలు
    4) సహకణాలు
24. విత్తనం మొలకెత్తాలంటే నీరు, గాలితో పాటు అవసరమయ్యే కారకం ఏది?
    1) కాంతి
    2) ఖనిజ లవణాలు
    3) ఉష్ణోగ్రత
    4) పైవన్నీ
25. 'ఊపిరితిత్తి చేపలు'గా పేర్కొనే చేపలు కిందివాటిలో ఏ వర్గానికి చెందినవి?
    1) క్రాసొటెరిజి
    2) డిప్నాయ్
    3) టీలియోస్ట్
    4) కాండ్రాస్టీ
26. రుబెల్లా వ్యాధిని కలిగించే సూక్ష్మజీవి ఏది?
    1) ప్లాస్మోడియం
    2) శిలీంధ్రం
    3) బ్యాక్టీరియా
    4) వైరస్
27. కిందివాటిలో రక్తప్రసరణ వ్యవస్థ లేని జీవులు ఉన్న వర్గం ఏది?
    1) అనెలిడ
    2) నిమటోడ
    3) ఆర్థ్రోపొడ
    4) మొలస్కా
28. విటమిన్ B_3 రసాయనిక నామం ఏమిటి?
    1) నియాసిన్
    2) రైబోఫ్లేవిన్
    3) సయనోకోబాలమిన్
    4) పైరిడాక్సిన్
29. మానవుని జీర్ణవ్యవస్థలో జీర్ణక్రియ జరగని భాగం ఏది?
    1) నోరు
    2) జీర్ణాశయం
    3) ఆంత్రమూలం
    4) ఆహారవాహిక
30. నెఫ్రాన్ అనే భాగం ఏ అవయవ వ్యవస్థకు సంబంధించింది?
    1) నాడీ వ్యవస్థ 2) విసర్జక వ్యవస్థ
    3) అంతస్రావ వ్యవస్థ 4) కండర వ్యవస్థ
31. కిందివాటిలో చెడు రక్తం కలిగిన రక్తనాళం?
    1) పుపుస ధమని 2) పుపుస సిర
    3) బృహద్ధమని 4) ఊర్ధ్వ బృహత్ సిర
32. 'బోంబెక్స్' మోరి అనేది ఏ జీవి శాస్త్రీయ నామం?
    1) లక్కకీటకం 2) సీసీ ఫ్లై
    3) పట్టుపురుగు 4) ఈగ
33. 'ఒరైజా సటైవా' అనేది ఏ మొక్క శాస్త్రీయ నామం?
    1) జొన్న 2) వరి 3) గోధుమ 4) పత్తి
34. కిందివాటిలో అధిక శాతం ప్రోటీన్లు ఉండే విత్తనాలేవి?
    1) బఠాణి
    2) పొద్దుతిరుగుడు
    3) వేరుశనగ
    4) సోయా చిక్కుడు
35. శ్వాసక్రియలో అంత్య పదార్థాలుగా ఏర్ప డేవి?
    1) O_2, CO_2 మిశ్రమం
    2) CO_2, N_2
    3) CO_2, H_2O
    4) H_2O, O_2
36. ఆంత్రరసంలో మాత్రమే ఉండే ఎంజైమ్ ఏది?
    1) ఎమిలాప్సిన్
    2) ఎంటరోకైనేజ్
    3) ట్రిప్సిన్
    4) కీమోట్రిప్సిన్
37. 'మొక్క ఆహార కర్మాగారం'గా ఏ భాగాన్ని పేర్కొంటారు?
    1) విత్తనం
    2) ఫలం
    3) పత్రం
    4) కాండం
38. వైద్యుడు ఒక వ్యక్తిలో అలసిపోవడం, శ్లేష్మంతో కూడిన దగ్గు, బరువు తగ్గడం లక్షణాలను గుర్తించాడు. అతడికి ఏ వ్యాధి ఉంటుందని నిర్ధారించవచ్చు?
    1) కుష్టు
    2) క్షయ
    3) మలేరియా
    4) కోరింతదగ్గు
39. బ్యాక్టీరియా వేగంగా వృద్ధి చెందడానికి తగిన ఉష్ణోగ్రత ఎంత ఉండాలి?
    1) 20°C - 40°C 2) 60°C - 80°C
    3) 80°C - 100°C 4) 5°C - 10°C
40. నాలుక వెనుక భాగంలో ఉండే రుచి గ్రాహకాలు ఏ రుచిని గ్రహిస్తాయి?
    1) పులుపు 2) తీపి
    3) ఉప్పు 4) చేదు
41. 'ప్రోటోజోవా' అని నామకరణం చేసిన వారెవరు?
    1) లీవెన్ హాక్
    2) వాన్ సీ బాల్డ్
    3) గోల్డ్‌ఫస్
    4) హైమన్
42. రాబర్ట్ గ్రాంట్ కిందివాటిలో ఏ వర్గానికి చెందిన పేరు ప్రతిపాదించాడు?
    1) అనెలిడ
    2) ఎకైనోడెర్మెటా
    3) ప్లాటీహెల్మింథిస్
    4) పొరిఫెరా
43. ఎడారి మొక్కల్లో కొన్నింటిలో పత్రాలు ముళ్లుగా మారి ఉంటాయి. దీనికి కారణం?
    1) జంతువుల నుంచి రక్షణ
    2) బాష్పోత్సేకాన్ని అరికట్టడం
    3) కిరణజన్య సంయోగక్రియ తగ్గించడం
    4) నీటిని ఎక్కువగా పీల్చుకోవడం
44. వాలిస్నేరియా అనేది కిందివాటిలో ఏ మొక్కలకు ఉదాహరణ?
    1) జీరోఫైట్లు
    2) హైడ్రోఫైట్లు
    3) మీసోఫైట్లు
    4) లైకేన్‌లు
45. ఏకలింగ పుష్పాల్లో కిందివాటిలో ఏ భాగం లోపించి ఉంటుంది?
    1) ఆకర్షక పత్రావళి లేదా రక్షక పత్రావళి
    2) పుష్పవృంతం లేదా కీలాగ్రం
    3) కేసరావళి లేదా అండకోశం
    4) కేసర దండాలు లేదా ఫల వృంతాలు

సమాధానాలు

1) 1; 2) 3; 3) 4; 4) 2; 5) 3;
6) 4; 7) 3; 8) 4; 9) 3; 10) 1;
11) 2; 12) 3; 13) 1; 14) 1; 15) 3;
16) 3; 17) 2; 18) 4; 19) 4; 20) 3;
21) 2; 22) 3; 23) 3; 24) 3; 25) 2;
26) 4; 27) 2; 28) 1; 29) 4; 30) 2;
31) 1; 32) 3; 33) 2; 34) 4; 35) 3;
36) 2; 37) 3; 38) 2; 39) 1; 40) 4;
41) 3; 42) 4; 43) 2; 44) 2; 45) 3.

Recently deleted files are stored in..?

BANK EXAMS

COMPUTER AWARENESS

1. What is the shortcut key to show font dialog box in MS Word?
   a) Ctrl + D b) Ctrl + Shift + F
   c) Ctrl + Shift + P
   d) All of the above
   e) None of the above
2. How to remove all character formats in MS Word?
   a) Shift + Spacebar
   b) Shift + Enter
   c) Ctrl + Spacebar
   d) Ctrl + Enter
   e) None of the above
3. A(n) ______ is a private corporate network, used exclusively by company employees.
   a) Internet
   b) Local area network
   c) Peer-to-peer
   d) Intranet
   e) Ethernet
4. When you save a file as a Web page, Word converts the contents of the document into ______.
   a) Java
   b) Perl
   c) HTML
   d) Unix
   e) Linux
5. By default, Word automatically formats each heading in a table of contents as _______
   a) Bookmarks
   b) Cross -references
   c) Hyperlinks d) word-fields
   e) HTML rags
6. LAN is an abbreviation for?
   a) Large Access Network
   b) Local Access Network
   c) Large Area Network
   d) Local Area Network
   e) None of the above
7. Which of the following hardware components is the most important to the operation of a database management system?
   a) High-resolution video display
   b) Printer
   c) High speed, large-capacity disk
   d) Plotter
   e) Mouse
8. If you want to group the records in the abc database, you could use the Job code as the
   a) Delete b) Update
   c) Sort Keyd) Index e) Insert
9. Frames from one LAN can be transmitted to another LAN via the device:
   a) Router b) Bridge c) Repeater
   d) Modem e) NetWare
10. How many bits internet address is assigned to each host on a TCP /IP internet which is used in all communications with the host?
    a) 16 - bits b) 32 - bits
    c) 48 - bits d) 64 - bits
    e) None of the above
11. When a hyperlink is created, Word formats the Web address as:
    a) Italicized and coloured red
    b) Italicized and coloured blue
    c) Underlined and coloured red
    d) Underlined and coloured blue
    e) a and b
12. To select a block of text, click at the beginning of the selection, scroll to the end of the selection, position the mouse pointer at the end of the selection, hold down the ______ key, and then click (or drag through the text).
    a) Ctrl b) Alt c) Shift
    d) Tab e) None of the above
13. With the _____, Word notifies that a smart tag is available by displaying a smart tag indicator on the screen.
    a) Auto Correct Options and Paste Options
    b) Smart Tag Actions and Copy Actions
    c) Auto Correct Options and Smart Tag Actions
    d) Paste Options and Copy Actions
    e) All the above
14. When the same word is used in multiple locations or a word is used that was not quite appropriate, a thesaurus can be used to look up a (n) _____ or a word similar in meaning.
    a) synonym b) homonym
    c) antonym d) metonym
    e) pynonym
15. Which of the following option in File pull down menu is used to close a MS Word document?
    a) Quit b) Close c) Exit
    d) New e) Insert
16. _____ shares characteristics with both hardware and software.
    a) Operating system
    b) Software c) Data
    d) File
    e) Hard ware
17. Recently deleted files are stored in
    a) Recycle Bin
    b) Desktop
    c) Taskbar
    d) My computer
    e) Documents
18. Which is not a system tool?
    a) Folder
    b) Backup
    c) Scandisk
    d) Format
    e) Edge
19. Virtual stores for B2C electronic commerce are also known as:
    a) Auctions
    b) Houses
    c) Web storefronts
    d) Internet buyers
    e) None of the above
20. This type of e-commerce often takes the form of an electronic version of the classified ads or an auction.
    a) B2C b) C2C c) G2C
    d) B2B e) B2P
21. This type of electronic commerce involves the sale of a product or service to the general public.
    a) B2C b) B2P c) C2C
    d) B2B e) G2C
22. Buying and selling goods over the Internet is called _______
    a) hyper-marketing
    b) cyber-selling c) e-commerce
    d) euro-conversion
    e) All of the above
23. Before you submit a contribution to a discussion group, you should first ___
    a) lurk b) signal c) queue
    d) ping e) router
24. A popular chat service is called
    a) IM-Chat b) UseNet Chat
    c) Internet Protocol Chat
    d) Internet Relay Chat
    e) None of the above
25. What is the shortcut key to Close Active Document in Microsoft Word?
    a) Ctrl + F4 b) Shift + F4
    c) Ctrl + Shift + F4
    d) Ctrl + Alt + F4
    e) None of the above
26. Which of the following is not the layer of TCP/IP protocol?
    a) Application Layer
    b) Session Layer
    c) Transport Layer
    d) Internetwork layer
    e) Mac layer
27. What is the name given to the temporary storage area that a web browser uses to store pages and graphics that it has recently opened?
    a) Niche
    b) Cellar
    c) Webspace
    d) Cache
    e) Junk
28. IP address is currently
    a) 4 bytes long
    b) available in plenty
    c) 6 bytes long
    d) not assigned as it is all used up
    e) any long
29. A computer on the Internet that hosts data, that can be accessed by web browsers using HTTP is known as:
    a) Web Rack b) Web Space
    c) Web Server
    d) Web Computer
    e) Web client
30. Linux is
    a) A Web Browser
    b) A Web Server
    c) An Operating System
    d) An nonprofit organization
    e) Web site
31. Microsoft Windows is
    a) A Web Browser
    b) A Web Server
    c) An Operating System
    d) A Spreadsheet Package
    e) Package
32. A domain name ending with "org" is
    a) An organization
    b) A commercial website
    c) A network site
    d) A site which has very high traffic
    e) None of the above
33. At which of the following sites would you most probably buy books?
    a) www.hotmail.com
    b) www.amazon.com
    c) www.sun.com
    d) www.msn.com
    e) All of the above
34. Internet requires
    a) An international agreement to connect computers
    b) A local area network
    c) A commonly agreed set of rules to communicate between computers
    d) A world wide web
    e) A LAN
35. The maximum size of a write file is limited to only
    a) Name of the file
    b) Extension of the file
    c) The amount of memory in your computer
    d) All of the above
    e) None of the above
36. Each computer connected to the internet must
    a) be an IBM PC
    b) have a unique IP address
    c) be internet compatible
    d) have a modem connection
    e) be bytes PC
37. In normal view, automatic page breaks
    a) do not display
    b) display on the screen as a single dotted horizontal line
    c) display on the screen above the header and beneath the footer
    d) display on the screen as a line separated by the words Page Break
    e) display on the screen as a double dotted horizontal line
38. Although it is not shown in normal view, to view a header, click _____ on the menu bar and then click Header and Footer.
    a) View
    b) Edit
    c) Format
    d) Tools
    e) References

Answers

1) d; 2) c; 3) d; 4) c; 5) c;
6) d; 7) c; 8) c; 9) b; 10) b;
11) d; 12) a; 13) d; 14) a; 15) b;
16) a; 17) a; 18) a; 19) c; 20) b;
21) a; 22) c; 23) a; 24) d; 25) a;
26) b; 27) d; 28) a; 29) c; 30) c;
31) c; 32) a; 33) b; 34) c; 35) c;
36) b; 37) c; 38) c.